ఆదివారం
గత వారంరోజులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

6-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 34, పేజీలు : 10+6 వెల : 6.50

జకార్తాలో భారీ అగ్నిప్రమాదం
16 మంది దుర్మరణం

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టుకు రంగం సిద్ధం

# పకడ్బందీగా 'దిశ' అమలు

## అత్యాచారాల నిందితులను వెంటనే అదుపులోకి..
## కఠిన శిక్షలు పడేవిధంగా 'దిశ' పరిధిలో విచారణ
## కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు: సిఎం జగన్



**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా రక్షణకు భద్రతకు మరింత పకడ్బందీ దిశ చట్ట పరిధిలో కేసుల విచారణ చేపట్టనున్నారు. నిందితులను తక్షణం అరెస్ట్ చేయడంతో పాటు వారి విచారణను దిశచట్ట తరహాలో జరపనున్నారు. నేరస్తులపై వెంటనే చర్యలు తీసుకునేందుకు వేగవంతంగా కచ్చితమైన సాక్షాధారాలు, ఇతర అంశాలతో ఎఫ్ఐఆర్‌లు, చార్జిషీట్లు ఫైల్ చేస్తారు. బాలికలు, యువతులు విధిగా దిశ యాప్‌ను తమ స్మార్ట్ ఫోన్లల్లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని తీసుకునేందుకు ఎపి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. ఇప్పటికే ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం, అవగాహన సదస్సుల నిర్వాహణతో సుమారు రెండు కోట్ల వరకు స్మార్ట్ ఫోన్ యాప్ డౌన్‌లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు.

మహిళలకు రక్షణ కల్పించే దిశలో ఈ యాప్‌ను దాదాపు స్మార్ట్ ఫోన్ అక్కచెల్లెమ్మలు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా విధిగా ప్రతిపాఠశాల, కళాశాలపై, ఆపై విద్యాసంస్ధలతో పాటుగా, బస్‌స్టాప్‌లు, కీలక కూడళ్లు, మార్కెటింగ్ సెంటరుల్లో ప్రత్యేక పోలీసు బృందాల ద్వారా చర్యలు చేపట్టాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు. వర్కింగ్ ఉమెన్ నుంచి మాల్స్ పనిచేసే సెల్స్ గరల్స్, భవన ఇతర కార్మికరంగాల్లో వున్న మహిళలకు, చిరు వ్యాపారాలు చేసే స్త్రీలకు దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని నిర్ణయించింది. ఎస్‌వోఎస్ గురించి వివరించాలని నిర్ణయించింది. ఇతర మహిళా రక్షణ సదుపాయాల వివరించాలని సిఎం ఆదేశాల మేరకు చర్యలు చేపట్టింది. ఈ అంశంపై పోలీసు, స్త్రీ సంక్షేమశాఖ, సిఎంవో అధికారయంత్రాంగం అందించిన వివరాలను అనుసరించి అక్క చెల్లెమ్మల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసారు. తమ ప్రభుత్వం స్త్రీల పక్షపాత ప్రభుత్వమని, వారి రక్షణ కల్పించే విషయంలో రాజీపడేప్రస్తావనే లేదన్నారు. ఎపిమహిళ దేశానికే ఆదర్శవంతంగానిలిచే విధంగా ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందన్నారు. దిశ యాప్ మొబైల్‌యాప్‌లో ఉంటే చాలు, అక్క చెల్లెమ్మలకు అనుక్షణ ఓ అన్నయ్య తోడు ఉన్నట్లేనని వ్యాఖ్యానించారు. సిఎం జగన్ మాట్లాడుతూ దిశ పరిధిలో కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కోర్టులు ఏర్పాటు చేయాలనుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఇందుకోసం గౌరవనీయ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపేందుకు సిఎం జగన్ ఆదేశాలు మేరకు చర్యలు తీసుకున్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణాలో దిశ అనే యువతి దారుణంగా అత్యాచారానికి గురై, హత్య గురైన సందర్భంలో అటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో చోటుచేసుకోకూడదనుకున్నామన్నారు. ఆ ఉద్దేశంతోనే దిశ చట్టం చేసామన్నారు. ఇది కేంద్ర, రాష్ట్రల పరిధిలోని

≫2



## డయాఫ్రం వాల్ మరమ్మతు ఈ సీజన్‌లోనే చేపడతాం

### పోలవరంలో మంత్రి అంబటి

**పోలవరం, మార్చి 5, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు అతి ముఖ్యమైన డయాఫ్రమ్ వాల్ పారదర్శకంగా అక్కడక్కడ మాత్రమే పోయిందని డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ నిపుణులు తేల్చి చెప్పారని జలవనురుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.

ఆదివారం ప్రాజెక్టులోని డయాఫ్రమ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ డయాఫ్రమ్ వాల్ గత వరదలకు ఎంత వరుకు పోయింది, లేక మొత్తం పోయిందా అనే విషయాన్ని ప్రజలు ఆసక్తికరంగా చూస్తున్నారని వారికి సామాధానం చెప్పవలసిన బాద్యత ప్రభుత్వానికి ఉందన్నారు. 400 వందల కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన డయాఫ్రం వాల్ వల్ల 2 వేల కోట్లు నష్టం జరిగిందన్నారు. వరద సమయంలో ఎగువ, దిగువ కాపర్ డ్యాం పనులు పూర్తి చేయకుండా డయాఫ్రమ్ వాల్ కట్టడం వల్ల ఇంత నష్టం జరిగిందన్నారు. వరదల సమయంలో నీటిని దిగువకు కాపర్ డ్యాం ద్వారా తరలించే ప్రయత్నంలో డయాఫ్రం వాల్ ప్రాంతం వద్ద గుంతలు పడి ఇసుక, సమాగ్రీ అంతా కొట్టుకుపోయిందని దీని వల్ల 2 వేల కోట్లు నష్టం జరిగిందన్నారు. ఇదంతా గత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పిదమేనన్నారు.

ఈ సీజన్‌లో డయాఫ్రం వాల్ పనులు మొదలు పెట్టి ప్రతిష్టాత్మకంగా చేపడతామన్నారు. ఈ పనులకు ఇప్పటికే 48 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసర ఉండగా 28 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలించడం జరిగిందని అన్నారు. డయాఫ్రం వాల్ గ్యాప్ 2లో నాలుగు చోట్ల దెబ్బ తిన్నా ఎంత ఖర్చు అవుతుందో ఇప్పటి రేట్లును బట్టి చెప్పలేమని ఎస్టిమేషన్ వేస్తారని అది త్వరలో చెబుతామన్నారు. ఈఎంసీ పి నారాయణరెడ్డి, ఇఇ ఆదిరెడ్డి ఉన్నారు.

## 30,137 ఎకరాల చుక్కల భూములకు విముక్తి

### నిషిద్ధ జాబితానుండి తొలగింపు
### ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** నిషిద్ధ జాబితా నుంచి 30,137 చుక్కల భూములను తొలగిస్తూ ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి రెవెన్యూశాఖ ఉత్తర్వులను గెజిట్ రూపంలో ఇచ్చింది. పల్నాడు జిల్లాలోని 30,137 ఎకరాల చుక్కల భూముల నిషిద్ధ జాబితా 22(1)(ఇ) నుంచి రాష్ట్ర ప్రభుతం తప్పించింది. గతంలో ఈ భూములన్ని నిషిద్ధ జాబితా పరిధిలోకి చేర్చారు. వీటితో పాటు కొన్ని ప్రభుత్వ దేవాదాయ, వక్ఫ్, సిలింగ్, ఎసైన్‌మెంట్ ల్యాండ్ సీలింగ్ భూములను ఆయా కేటగిరిల్లో కాకుండా (1),(ఇ)లో చేర్చారు. ఈ మేరకు గతంలో ఇచ్చిన జీవో సవరిస్తూ ఇప్పుడు గెజిట్‌ను విడుదల చేసారు. ఇందులో ఉన్న ప్రకారం 30,137.69 ఎకరాల చుక్కల భూములను నిషిద్ధ జాబితాలోని 1(ఇ) కేటగిరి నుంచి తప్పిస్తున్నట్లు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం పల్నాడు జిల్లా కలెక్టరు నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి ఈ ఉత్తర్వులను ఇస్తున్నట్లు తెలిపారు. (1)(బీ)లోని 4,892.22 ఎకరాలు (1),(సి)లోని 12869.44 ఎకరాలు (1),(సి)లోని 9.80 ఎకరాలు, (1),(డి)లోని 86.76 ఎకరాలు, (1),(డి)లోని 86.76 ఎకరాలను వాటి కేటగిరిని అనుసరించి ప్రభుత్వ, ఎసైన్డ్, వక్ఫ్/ దేవాదాయ ల్యాండ్ సీలింగ్ భూముల పరిధిలోనికి తీసుకువచ్చారు. ఒక జిల్లాలో ఒకేసారి 30వేల ఎకరాలకుపైగా నిషేధిత భూముల జాబితా నుంచి తొలిగించడం చర్చనీయాంశంగామారింది. త్వరలో గుంటూరు జిల్లాలో ఉన్న చుక్కల భూములకుకుడా ఉత్వర్వులు వెలువడే అవకాశం ఉంది.

## వరంగల్లులో మహిళా కానిస్టేబుల్ అనుమానాస్పద మృతి

**వరంగల్ క్రైం ప్రభాతవార్త 05:** మహబూబాబాద్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న మౌనిక ఆదివారం తన స్వగృహంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన ఉమ్మడి జిల్లాలో పోలీస్ శాఖలో కలకలం సృష్టించింది. నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేణు రావు కాలనీ తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడంపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తన కూతురు ఆత్మ హత్య చేసుకునేంత పిరికిది కాదని తన చావుకు కారణమైన తన భర్గ శ్రీధర్ ఓ ఫైనాన్సర్ అని మౌనిక చావు వెనక ఏదో బలమైన కారణం ఉందని పోలీసులు విచారణ జరిపి నిందుతునపై కఠిన చర్యలు తీపుకోవాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసిన మట్టెవాడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని విచారణ అనంతరం శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తీరు మార్చుకోండి..



- నిరంకుశ పాలన వైపు వెళ్లడం మంచిదికాదు..
- సమాఖ్య స్ఫూర్తికి ప్రమాదం తెస్తున్న గవర్నర్లు
- విపక్షాలను వేధిస్తున్న దర్యాప్తు సంస్థలు
- ఫెడరలిజానికి వ్యతిరేకంగా కేంద్రం చర్యలు
- ప్రధాని మోడీకి ప్రధాన విపక్షాల ఉమ్మడిలేఖ
- కెసిఆర్, మమత, కేజ్రీవాల్, భగవంత్, తేజస్వి, ఫరూక్, శరద్, ఉద్ధవ్, అఖిలేష్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** ప్రతిపక్ష పార్టీల నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను పచ్చిగా దుర్వినియోగ పరచడం, భారతదేశం ప్రజాస్వామ్య నుంచి నిరంకుశ పాలన దిశగా పరిణామం చెందుతున్నట్లుగా అనిపిస్తోందని ప్రతిపక్ష పార్టీల నేతలు, విపక్షాలకు చెందిన ఆయారాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంకా ప్రజాస్వామిక విలువలను పాటించేదేశమేనని ప్రధాని నరేంద్రమోడీ అంగీకరిస్తారని తాము నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రధాని నరేంద్రమోడీకి ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు సంయుక్త లేఖ రాశారు. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆర్‌జేడీ నేత, బిహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్, జమ్మూకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత, మాజీ కేంద్ర మంత్రి ఫరూక్ అబ్దుల్లా, ఎన్‌సీపి అధినేత, మాజీ కేంద్ర మంత్రి శరద్ పవార్, శివసేన (యుబిటీ) పార్టీ నేత, మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే, సమాజ్‌వాద్ పార్టీ అధినేత, మాజీ సిఎం అఖిలేష్ యాదవ్ ఉమ్మడిగా నాలుగు పేజీల లేఖ నాలుగు పేజీల లేఖరాశారు. ఆలేఖలో రాజ్యాంగబద్ధమైన గవర్నర్ కార్యాలయాలను, కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తూ ఎన్నికలక్షేత్రానికి వెలుపల తలపడటాన్ని తీవ్రంగా ఖండిస్తు

≫13

## 'ఇప్పటం'లో పర్యటించిన నాదెండ్ల

### ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు పరామర్శ

**తాడేపల్లి, మార్చి 5,ప్రభాతవార్త :** సిఎం జగన్మోహనరెడ్డి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని జనసేన పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఇప్పటం గ్రామంలో జనసేన పార్టీ నేతలతో కలసి గ్రామ వీధుల్లో కలియ తిరిగారు. ఈ సందర్భంగా ఇళ్ల కూల్చివేతల్లో నష్టపోయిన బాధితులను వివరాలు అడిగి తెలుసుకునానరు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రజలు శోకంలో ఉంటే సైకో జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు. కావాలని సమస్య సృష్టించి రాక్షసానందంతో బతికే వ్యక్తి జగన్ అని అన్నారు. ఒక ఇంట్లో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ, మరోచోట పెళ్లి పెట్టుకున్న ఇంటిని కూలగొట్టారని అన్నారు. పాత మార్కింగ్ సమయంలో స్వచ్ఛందంగా ప్రజలే ప్రహరీ పడగొట్టుకున్నారని ఇప్పుడు కాల్వలు దాటి కొత్త మార్కింగ్

≫2

## వైజాగ్ సమ్మిట్ అంతా జగన్నాటకమే

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్

**పీలేరు, మార్చి 5 ప్రభాతవార్త:** గత రెండు రోజులు క్రితం వైజాగ్‌లో జరిగిన పారిశ్రామిక వేత్తల (సమ్మిట్) అంతా జగన్నాటకమేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరులో ప్రవేశించి పీలేరులో జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరాచకాలకు అడ్డాగా మారిందని, గుండాగిరి, దౌర్జన్యాలతో కాలం గడుపుతున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నికలు సమీపిస్తున్న విషయాన్ని గ్రహించి పారిశ్రామిక వేత్తల కాళ్లు పట్టుకుని ఇండస్ట్రీయల్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి సభ ఏర్పాటుచేయడం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆక్రమించుకున్న భూములు రేట్లు పెంచుకోవడానికే అదేవిధంగా సొంత కంపెనీలు అభివద్ధి చేసుకోవడానికి ఎత్తుగడ వేసి పారిశ్రామిక వేత్తల సభను నిర్వహించడం చూస్తే రాష్ట్ర ప్రజలను ఎంతమోసం చేస్తున్నారో గ్రహించవచ్చునని లోకేష్ అలన్నారు. టిడిపి హయాంలో రాష్ట్రంలో బడా కంపెనీలు ప్రారంభిస్తే వైఎస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉన్న కంపెనీలను తరిమివేయడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పిస్తున్న గల్లా కంపెనీలను సైతం అనేక ఇబ్బందులకు గురిచేసి రాష్ట్రం నుంచి తరిమివేయడం కూడా ఆయన చేస్తున్న అరాచకాలకు చిరునామా అని ఆయన అన్నారు.

టిడిపి పరిపాలనలో విదేశాల నుంచి వివిధ రకాల పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి రాష్ట్రంలో ఇండస్ట్రీల్ కంపెనీలను ప్రారంభించిన ఘనత గత టిడిపిదే అనిఆయన గుర్తుచేశారు. రాబోయే ఎన్నికలలో టిడిపి విజయఢంకా మోగించడం ఖాయం అని తిరిగి రాష్ట్రంలో పేద ప్రజలకు కూడు, గుడ్డతో పాటు ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

≫2

## మోడీ వల్లే విద్యాసంస్కరణలు

### వినూత్న మార్పులు తెచ్చిన ఘనత ప్రధానిదే
### రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం జరగడంలేదు
### -కేంద్రమంత్రి లోకనాథన్ మురుగన్



మీడియా సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతున్న దృశ్యం

**నెల్లూరు మార్చి 5, ప్రభాతవార్త:** ఏ దేశంలోని విధంగా మన దేశంలో విద్యారంగంలో వినూత్నంగా, పెనుమార్పులను తీసుకొచ్చిన ఘనత ఒక్క ప్రధానమంత్రి నరేంద్రమోడీకే దక్కుతుందని కేంద్ర పశుసంవర్ధక, మత్స్య, సమాచార ప్రసార శాఖామాత్యులు లోకనాథన్ మురుగన్ కొనియాడారు. ఆదివారం రూరల్ నియోజకవర్గం గాంధీనగర్ రోడ్డులో ఉన్న బిజెపి నాయకుడు, ఎమ్మెల్సీ వాకాటి.నారాయణరెడ్డి నివాసానికి లోకనాథన్ విచ్చేశారు. ఆ ప్రాంతంలో పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ భారతీయ జనతా పార్టీ బలపరచిన అభ్యర్థి సన్నారెడ్డి.దయాకర్‌రెడ్డిని మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. నూతన విద్యా విధానంలో మాతృ భాషకు అధిక ప్రాధాన్యం ప్రధాని ఇచ్చారని లోకనాథన్ వెల్లడించారు. అలాగే వైద్య రంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోందని ఆయన వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటి ఏ పార్టీ చేయని విధంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు 10లక్షల పైచిలుకు ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించి మాట మీద నిలబడిన వ్యక్తి ఏవరైనా ఉన్నారంటే అది ప్రధాని నరేంద్రమోడీకే సాధ్యమైందన్నారు. మోడీ పాలన ప్రజారంజకంగా సాగుతోందన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు 15 అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలను మోడీ నెలకొల్పారన్నారు. 2014 వరకు ఏడు ఎయిమ్స్ సంస్థలు మాత్రమే ఉండేవని మంత్రి గుర్తుచేశారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత 219 వైద్య కళాశాలలు దేశంలో ఏర్పడ్డాయన్నారు. అదే విధంగా గతంలో 16 ఐఐటిలు ఉండగా కొత్తగా ఏడు ఐఐటిలను కేంద్రం నెలకొల్పిందన్నారు. ఐఐఎంలలలో కూడా ఏడు సంస్థలను ఏర్పాటు చేసిందని మురుగన్ తెలిపారు. అలాగే క్రీడలను ప్రోత్సాహించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమాన్ని చేపట్టి గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్నవారిని గుర్తించి శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయికి ఎదిగేలా చూస్తున్నామన్నారు. ప్రతి నెల రోజ్‌గారి మేళాను నిర్వహిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయకపోవడం కడు శోచనీయమన్నారు. దాని వలనే త్రిపుర, నాగాలాండ్‌లలో బిజెపి మొన్న జరిగిన ఎన్నికల్లో విజయఢంకా మోగించిందన్నారు. ఆంధ్రాకి మోడీ మత్స్య, పశుసంవర్ధక శాఖ రంగాల అభివృద్ధి కోసం అన్ని రకాలుగా సహకరిస్తూ, అనేక నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. పాడి పరిశ్రమ, విద్యారంగానికి సంబంధించి అనేక సంస్కరణలను ఏనలేనికృషి చేస్తూ, అనేకమార్పులను తీసుకురావడం

≫2

## మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సిద్ధం



### నల్లమలగుండా కాలిబాటన వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు
### ఉగాది మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు

**శ్రీశైలంప్రాజేక్టు, మార్చి5 ,ప్రభాతవార్త:** శ్రీశైలం మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సన్నద్ధం అవుతున్నట్లు శ్రీశైల దేవస్థానం ఇఒ ఎస్.లవన్న తెలిపారు. ఈక్రమంలోనే ఈ నెల 19 నుండి 23వ తేదివరకు జరిగే ఉగాది మహోత్సవాలకు కర్ణాటక, మహా రాష్ట్రల నుండి తరలివచ్చే భక్తులకు అనువైన సౌకర్యాలను ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నేపధ్యాంలోనే నల్లమల గుండా కాలిబాటన వచ్చే భక్తులకు వెంకటపురం, నాగలూటి, దామేర్లకుంట, పెద్ద చెరువు, మఠంబావి, బీముని కొలను, కైలాసద్వారం, దారివెంట చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం, దాతలచే అన్నప్రసాద వితరణ, ఉచిత వైద్యశిబిరాలు, భక్తులకు అనువైన మంచి దర్శన ఏర్పాట్లు, తదితర ఏర్పాట్లను చేసేందుకు గాను ఇప్పటికే తమ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందని వివరించారు. ఉత్సవాలలో స్వామి, అమ్మవార్లకుజరిగే ఆయా కైంకర్యాలన్ని ఎలాంటి లోపం

≫2

06-03Pg2exHMNWJQE:Layout 1 3/6/23 12:48 AM Page 1





రాష్ట్రపతి ముర్ము ఆహ్వానంతో ఆదివారం 'అమృత్ ఉద్యాన్'ను సందర్శించిన ఢిల్లీ హైకోర్టు సిజె, జడ్జిలు

## 'ఇప్పటం'లో పర్యటించిన నాదెండ్ల

≫ పెట్టడం దుర్మార్గమని అన్నారు. జనసేన సభకు పొలాలు ఇచ్చారని కక్ష కడతారా అని ప్రశ్నించారు. మాకు సహకరించిన ప్రజలకు మేము అండగా ఉంటామని అన్నారు. మరోసారి అధికారులు ఇక్కడ హడావిడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. మచిలీపట్నం సభకు ఆటంకాలు కలిగించేందుకు ఇక్కడ ఇబ్బంది పెడతారా అని మాపార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి జగన్‌కు పిచ్చెక్కిందని అన్నారు. రోజు కూలీ చేసుకునే వారిపై ప్రతాపం చూపించడం మంచి పద్ధతి కాదన్నారు. 151మంది ఎమ్మెల్యేలను ఇచ్చింది ఈలాంటి దాడి చేయమనా ఇంకా 175ఎమ్మెల్యేలను మీకిస్తే ప్రజలను బతకనిస్తారా అని ఎద్దేవ చేశారు. దమ్ముంటే అంటున్నారుగా...వైఎస్సార్సీ నాయకులు ఇక్కడికి రండి...వీళ్లని చూడండి అధికారులకు కూడా తప్పు చేస్తున్నామని అర్థం అయ్యింది. మా అధినేత బాధ్యతగా ఇక్కడకు వచ్చారు. ధ్వంశాలు, విధ్వంశాలు చేయడమే జగన్ పాలన అని విమర్శించారు. పేదల కన్నీటిని చూసేందుకు జగన్ పాలన చేస్తున్నారని పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ సైకో సియం వచ్చే ఎన్నికల తర్వాత తప్పకుండా ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. పర్యటనలో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా నాయకులు పోతిన మహేష్, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రావిరమ, బడే కోమలి, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, చవ్వాకుల కోటేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## హిప్నాటిజంలో కెసిఆర్ దిట్ట: పొంగులేటి

**తిరుమలాయపాలెం, మార్చి 5, ప్రభాతవార్త:** అమలుకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టడంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మించిన మాంత్రికుడు మరొకరు లేరని ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ర ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్, బిజెపిలను కాదని ప్రజలు రెండుసార్లు బీఆర్ఎస్‌కు పట్టం కడితే బంగారు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని ఆయన ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం సమీపంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ప్రజల నుద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రం సుమారు రూ. 5లక్షల కోట్లు అప్పుల్లో కూరుకుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మనిషిపై రూ.1,35,000 అప్పు ఉందన్నారు. స్వరాష్ట్రం సాధించుకున్న సమయంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు అప్పులలో ఉందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో భారీ ప్రాజెక్టుగా చెప్పుకుంటున్న సీతారామ ప్రాజెక్టు నీళ్లతో పాలేరు ప్రజలు కాళ్ళు ఎప్పుడు కడుగుతారో చెప్పాలని అధికార పార్టీ నేతలను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభల్లోనూ అసెంబ్లీ సాక్షిగా చేసిన వాగ్దానాలు అమలు కాలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ను నమ్మి టీఆర్ఎస్‌లో చేరానని, ఆ తర్వాత చెప్పిన మాటలు విని తనను ఇబ్బందులకు గురి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే దానికి సమాధానం చెబుతారని తెలిపారు.

# 'దిశ' అమలు

≫ అంశంగా ఉందన్నారు. ఈ చట్టానికి కేంద్రం నుంచి అనుమతి రావాల్సి వుందన్నారు. అయితే రాష్ట్రంలో దిశ పరిధిలో మహిళలకు రక్షణను కల్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. దీనికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో పాటుగా నాలుగు అవార్డులు లభించాయన్నారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే యువతులు, మహిళలు ఆపదలో ఉన్నామని భావించినప్పుడు దీని ద్వారా పోలీసులతో పాటుగా ఐదుగురు కుటుంబ సభ్యులు, స్నేహితులకు సమాచారం ఇచ్చే వెసులుబాటు కల్పించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రయాణ సమయాల్లో రక్షణ మార్గనిర్దేశనం కోసం "ట్రాక్ మై ట్రావెల్" ఆప్షన్ ఏర్పాటు యాప్‌లో ఉందన్నారు. తాము చేరాల్సిన గమ్యస్థానాన్ని అందులో నమోదు చేస్తే అనుక్షణం ట్రాకింగ్ జరుగుతుందన్నారు. ప్రయాణిస్తున్న వాహనం దారి తప్పితే వెంటనే ఆ సమాచారాన్ని దిశ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు, వారి బంధుమిత్రులకు చేరవేసి రక్షణ కల్పించే అవకాశం ఉందన్నారు, దిశ యాప్‌తో డయల్100, డయల్ 112 నంబర్లతో పాటుగా పోలీసు ఉన్నతాధికారుల, సమీపంలోని పోలీసు స్టేషన్లు, ఆసుపత్రులు, మెటర్నిటీ(ప్రసూతి కేంద్రాలు) సెంటర్లు, అత్యవసర వైద్యసేవలను అందించే ట్రామా కేర్ సెంటర్లు, బ్లడ్‌బ్యాంకులు, మందుల దుకాణాల వివరాలను సైతం తెలుసుకునేందుకు ప్రత్యేక ఆప్షన్లు అందుబాటులో ఉంటాయన్నారు. పోలీసు ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోలు సెంటరు పరిధిలో పుషబటన్ ఆప్షన్ ఉంటుందన్నారు. ఈ ఆప్షన్ దా ్వరా పోలీసులు యాప్ వినియోగదారులకు ఏకకాలంలో సూచనలు, సలహాలు అందించి, వారిని జరుగబోయే ప్రమాదాల గురించి అప్రమత్తం చేసే ఏర్పాటు ఉంటుందన్నారు. దిశ యాప్ పరిధిలో ఉన్న ప్రతి సదుపాయాన్ని ప్రయోజనాన్ని గ్రామవాలంటరీలు, గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పోలీసు మిత్రలు విస్తృతంగా ఇంటింటికి తిరిగి అవగాహనే కలిగించాలన్నారు. ప్రకాశం బ్యారెజీ వద్ద జరిగిన సంఘటన గమనించినప్పుడు ఎంతగానో బాధకలిగిందన్నారు. ఒక అమ్మాయి ఏ టైంలోనైనా బయటకు వెళ్ళినప్పుడు అనుకోకుండా ఏదైనా సంభవించివచ్చునన్నారు. జనసందోహం లేనప్పుడు వాళ్ళ పరిస్థితి ఏమిటనేదానికి నిదర్శనం తాడేపల్లి సంఘటన అన్నారు. విజయవాడ, గుంటూరులో యువతులను ప్రేమ పేరిట కామోనా మ్రదులు దాడి చేసిన ఘటనల్లో నిందితులను వెంటనే అదపులో తీసుకుని, క్రిమినల్ చర్యలు తీసుకున్నా మన్నారు. ఇటువంటి నేరాలు మనం ఏలా ఆపగలమనే ఆలోచన నుంచి దిశ యాప్‌ను అభివృద్ధి చేసా మన్నారు. అలా అభివృద్ధి చేసిన ఈ దిశాయాప్‌ను ఎంత ఎక్కువమంది అక్కచెల్లెమ్మలతో డౌన్లోడ చేయించగలిగితే అంత ఎకు ్కవగా అక్క చెల్లెమ్మలకు సహాయం చేయగలుగుతామన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో స్మార్ట్ ఫోన్ వాడుతున్న ప్రతి అక్క, చెల్లెమ్మ వాళ్ళందరి ఫోన్లో దిశయాప్ డౌన్‌లోడ్ కావాలనా ్నరు.. మన ప్రభుత ్వంలో ప్రతి అడుగు కుడా అక్కచెల్లెమ్మలకు మేలు చేసే విషయంలో ఎక్కడా కుడా వెనకడుగు వేసే ప్రసక్తి ఉండకూడదని సీఎం జగన్ స్పష్టీకరించారు. 900 మొబైల్ పెట్రోలింగ్ ద్విచక్ర మోటారు వాహనాల ఇటీవల అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఈ వారంలో మరిన్ని వాహనాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. దీని ద్వారా మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టే దిశలో మరింత నిఘాను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

అట్టడుగు వర్గాల్లో తమ ప్రభుత్వం అత్యంత విశ్వసనీయతను కలిగిస్తోందన్నారు. ఈ రాష్ట్రంలో హోంమంత్రి ఒక దళితురాలన్నారు. తన చెల్లెలన్నారు., అట్టడుగు వర్గాల్లో విశ్వాసం కలిగించేందుకు తాను ఈ విషయాన్ని చెప్పాల్సి వుందన్నారు. అట్టడుగు వర్గాల్లో కుడా తమకు పోలీసులు దగ్గరకు వెళ్ళితే న్యాయం కలుగుతుందనే విషయాన్ని తెలియచేయడానికి ఈ ప్రస్తావనన్నారు. పోలీసులు దగ్గరకు వెళ్లడానికి భయపడాల్సిన అవసరం లేదు, పోలీసులు మనకు మేలు చేసే ఆప్తులు అనే సందేశం పోవడానికి ఈ విషయం ఉపయోగపడుతుందన్నారు. ఈయాప్‌ను అభివృద్ధి చేసే విషయంలో సుచరితమ్మ కుడా కీలక పాత్రను వహించారన్నారు. దిశకు సంబంధించిన ఇద్దరు మహిళా అధికారులు నియమించామన్నారు. పోలీసు నుంచి ఐపీఎస్ అధికారి దీపికా పాటిల్, మహిళా సంక్షేమం నుంచి ఐఎఎస్ అధికారి కృతికా శుక్లా వీరిద్దరిని నియమించామన్నారు. ప్రత్యేకంగా దిశకు సంబంధించిన కార్యక్రమాల పైనే వీరు పనిచేస్తున్నారన్నారు. అక్కచెల్లెమ్మలకు భద్రతకు సంబంధించి అధిక ప్రాధాన్యతనిచ్చే విషయంలో ఎక్కడాకుడా జాప్యం లేకుండా అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13జిల్లాల్లో జిల్లాకొకటి తక్కువగా కాకుండా 18 దిశా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసామన్నారు. వీటిలో పోలీసు ఉద్యోగులందరు మహిళలేనన్నారు. ఎవరికైనా సైబర్ క్రైమ్‌గాని, ఎటువంటి సమస్యఉన్నా అక్కడికివెళితే సిబ్బంది అంతా మహిళలుకాబట్టి మనస్ఫూర్తిగా ఫిర్యాదిదారులతో మాట్లాడుతూ వారి సమస్యలు వింటారన్నారు. ఫిర్యాదును స్వీకరిస్తారన్నారు. దిశ కేసులను ప్రత్యేకంగా చూడ్డానికి ప్రతి జిల్లాలోను మహిళా పబ్లిక్ ప్రాసిక్యూటర్లును నియమించామన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వ కట్టుబడి వుందని స్పష్టంచేసారు.




ప్రెస్ అకాడమీ నిర్వహించిన సభలో మాట్లాడుతున్న మంత్రి అంబటి

# నిజాన్ని ఎంతో కాలం తొక్కిపెట్టలేం

## నిజం నత్తలా నడుస్తుంది, అబద్ధం మెరుపువేగంతో పరుగులుదీస్తుంది: మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ, మార్చి5, ప్రభాతవార్తప్రతినిధి:** నిజం నత్తలా నడిస్తే అబద్ధం మెరుపు వేగంతో పరుగులుదీస్తుందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మీడియా రాసే, చెప్పే కథనాలు నిజానికి నిలువుటద్దంగా ఉండాలన్నారు. వాస్తవాలకు ప్రాధన్యత నిచ్చినప్పుడు పాత్రికేయం ప్రజాహితమవుతుందన్నారు. సామాజిక మాధ్యమాలు మంచి సాధనాలైనప్పటికి సత్యశీలతను కాపాడుకోలేని పరిస్థితుల్లో ఉంటాయన్నారు. సత్యశోధన జర్నలిజానికి మూలమన్నారు. ప్రతికూలతతో ఆలోచించే కన్నా సానుకూలతతో వాస్తవాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాస్వామిక విలువలు పెంచే దిశలో జర్నలిస్టులుండాలన్నారు. జర్నలిజం మౌలిక సూత్రాలు- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మీడియా అంశంపై ఆదివారం ఆర్టీసీ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయడంలో పత్రికలు, ప్రసార మాధ్యమాలు ప్రధాన పాత్ర వహిస్తున్నాయని కొనియాడారు. కొన్ని పత్రికలు నిజాన్ని తొక్కి పెట్టి వక్రీకరణతో వార్తలు రాస్తున్నాయన్నారు. అబద్ధం ఎంతో కాలం ఆగదని, నిజం తెలిసినప్పుడు ఆ పత్రికలు విలువలు కోల్పోతాయన్నారు. ఇటీవల కొన్ని సంఘటనల్లో వాటి నిజస్వరూపం బయట పడిందన్నారు. నిష్పక్షపాత జర్నలిజానికి ఎప్పటికి ఆదరణ ఉంటుందన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సైనికుడి చేతిలో గన్ను లాంటిది విలేకరి చేతిలో పెన్ను అన్నారు. విలేకరుల రాసిన పుస్తకాలను గ్రంథాలయాల కోసం కొనుగోలు చేస్తామని రాష్ట్ర గ్రంథాలయ సమితి అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు తెలిపారు. అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి. విజయబాబు, ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు, ఎన్నార్జీఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
**DrawDate on:05/03/23**

| DAY - SINGAM SERIES Dr No:176 | DAY - KUIL SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.100000/- 859493 | 1st Prize Rs.100000/- 325486 |
| 2nd Prize Rs.7000/- 24729 | 2nd Prize Rs.7000/- 38111 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22422 22795 35712 48081 48337 | 01706 08565 22375 41523 56648 |
| 54791 55204 62437 70184 92522 | 64842 76438 79922 94630 96181 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2765 3742 4326 4701 5914 6216 8552 | 0625 1130 2714 3197 3221 4196 4987 |
| 9115 9503 9702 | 5452 5581 7362 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0008 0803 3603 3908 4533 4897 6460 | 1383 3703 5245 6255 7244 7699 7857 |
| 8139 8779 9464 | 8618 9699 9979 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1365 3347 4464 5987 7377 9172 | 0040 1390 2585 3827 5552 7645 9103 |
| 0194 1617 3376 4565 5989 7437 9180 | 0111 1414 2752 4177 5630 7681 9244 |
| 0253 1721 3380 4622 6285 7526 9258 | 0158 1501 2904 4181 6056 7739 9339 |
| 0400 1781 3412 4711 6363 7543 9297 | 0236 1521 2948 4353 6500 7743 9476 |
| 0421 2082 3636 4747 6373 7738 9325 | 0294 1589 3044 4381 6522 7762 9581 |
| 0463 2308 3642 4752 6429 8074 9539 | 0345 1694 3045 4515 6582 7863 9814 |
| 0472 2310 3757 4810 6433 8277 9613 | 0481 1707 3139 4619 6619 7995 9816 |
| 0600 2358 3780 4850 6687 8370 9813 | 0530 1864 3146 4625 6646 8132 9924 |
| 0611 2425 3787 5224 6713 8432 9933 | 0565 1922 3158 4872 6833 8144 9947 |
| 0680 2488 3833 5231 7103 8536 9941 | 0581 1986 3165 4879 6841 8188 9975 |
| 0709 2649 3861 5305 7119 8605 | 0593 2016 3167 4898 6934 8422 |
| 1003 2764 3885 5565 7142 8862 | 0894 2169 3356 5016 7010 8541 |
| 1094 3133 4029 5628 7297 9056 | 1037 2268 3416 5041 7160 8950 |
| 1120 3175 4119 5886 7299 9084 | 1070 2401 3581 5331 7178 9034 |
| 1231 3177 4362 5890 7362 9090 | 1140 2525 3684 5353 7318 9085 |

**ROSA DEAR SILVER SUNDAY**
**DrawDate on:05/03/23**

| DAY - ROSA SERIES Dr No:176 | DAY - DEAR SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.100000/- 994539 | 1st Prize Rs.100000/- 762954 |
| 2nd Prize Rs.7000/- 10451 | 2nd Prize Rs.7000/- 41897 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01683 24387 25303 27855 28085 | 06297 06347 21073 37164 63400 |
| 36471 52082 53499 57834 99059 | 78073 80077 80972 88943 90258 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0899 0995 2123 3998 5508 7115 7563 | 0768 1289 1907 2675 4338 7049 7710 |
| 7770 7974 9902 | 8773 9079 9501 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2002 3115 3152 3873 4039 4867 6749 | 0949 2841 3647 4195 4329 5754 6185 |
| 8804 9296 9514 | 7026 8957 9483 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0144 1161 2594 4235 6096 7783 9065 | 0118 1841 3415 4268 5924 7046 9154 |
| 0216 1217 2693 4431 6119 7838 9162 | 0147 1859 3451 4539 6072 7283 9179 |
| 0406 1282 2711 4521 6271 8024 9200 | 0177 2140 3558 4555 6150 7351 9346 |
| 0495 1349 2742 4609 6378 8125 9387 | 0282 2279 3559 4706 6178 7378 9347 |
| 0510 1493 2841 4647 6582 8238 9415 | 0494 2383 3576 4766 6228 7706 9477 |
| 0544 1501 2975 4768 6614 8271 9444 | 0510 2729 3692 4880 6318 7963 9485 |
| 0618 1548 3166 4784 6672 8279 9530 | 0698 2731 3758 4923 6325 8251 9518 |
| 0680 1639 3190 4935 6713 8459 9856 | 0785 2932 3895 5066 6406 8309 9522 |
| 0746 1671 3225 4995 6780 8571 9917 | 0810 3107 3897 5124 6487 8533 9662 |
| 0759 1679 3485 5472 6812 8601 9960 | 0951 3131 3976 5168 6659 8760 9761 |
| 0800 1829 3643 5713 7247 8630 | 1025 3196 3987 5200 6676 8815 |
| 0817 1991 3671 5810 7373 8645 | 1082 3204 4042 5302 6705 8831 |
| 0838 2065 3723 5814 7424 8664 | 1404 3332 4153 5739 6864 8833 |
| 1011 2279 3773 5948 7758 8703 | 1430 3363 4163 5743 7010 8879 |
| 1129 2315 4176 5984 7766 9050 | 1833 3380 4258 5749 7018 9040 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
**DrawDate on:05/03/23**

| DAY - THANGAM SERIES Dr No:176 | DAY - VAIRAM SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.100000/- 162125 | 1st Prize Rs.50000/- 328247 |
| 2nd Prize Rs.7000/- 82649 | 2nd Prize Rs.7000/- 37128 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06657 07607 35644 53357 55256 | 31903 35124 41105 64325 64581 |
| 56103 71869 90769 91944 94359 | 71002 71695 77820 91305 98422 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3070 3383 4181 4192 4547 4751 6873 | 0054 0469 1705 3744 5465 5581 6444 |
| 7060 7182 9087 | 7129 8006 8629 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0152 0520 0894 2406 2696 3256 3465 | 0419 0914 2238 4981 5438 6682 7319 |
| 5765 7577 8233 | 7571 9045 9407 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1109 2869 4297 5795 7421 8889 | 0124 1709 3071 4232 5957 7374 9077 |
| 0057 1260 3001 4317 5801 7535 8960 | 0509 1773 3116 4271 5985 7514 9273 |
| 0067 1384 3066 4557 5949 7551 8971 | 0531 2060 3130 4287 6077 7597 9495 |
| 0376 1637 3114 4600 6028 7642 8988 | 0534 2206 3136 4444 6128 7668 9557 |
| 0398 1800 3135 4650 6077 7676 9049 | 0577 2405 3263 4564 6233 7860 9606 |
| 0427 1812 3257 4670 6126 7721 9364 | 0605 2451 3316 5264 6284 7909 9749 |
| 0459 2088 3525 4922 6260 8047 9466 | 0684 2469 3449 5408 6400 8222 9779 |
| 0595 2168 3577 5065 6424 8125 9738 | 0746 2492 3564 5446 6477 8266 9792 |
| 0705 2349 3645 5070 6588 8325 9828 | 0760 2554 3675 5490 6526 8270 9804 |
| 0755 2360 3646 5076 6751 8328 9868 | 0860 2707 3698 5607 6624 8293 9894 |
| 0798 2475 3714 5232 6903 8360 | 0931 2743 3716 5659 6912 8675 |
| 0805 2532 3883 5249 7147 8508 | 1030 2759 3968 5662 6931 8792 |
| 0855 2620 4056 5646 7183 8587 | 1043 2794 4023 5742 6991 8895 |
| 0891 2798 4109 5673 7215 8686 | 1176 2992 4035 5882 7106 8918 |
| 1085 2829 4254 5783 7298 8837 | 1445 3052 4163 5950 7143 9058 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
**DrawDate on:05/03/23**

| DAY - NALLANERAM SERIES Dr No:176 | DAY - MANI SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.50000/- 965271 | 1st Prize Rs.50000/- 151581 |
| 2nd Prize Rs.7000/- 45377 | 2nd Prize Rs.7000/- 27864 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00850 17257 20173 28390 28484 | 13586 24916 35505 42809 58407 |
| 43244 75292 83079 88465 89653 | 63425 69118 84245 94076 98138 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0198 4221 4606 5054 5627 5981 6087 | 0161 0702 1103 2186 3629 4000 5237 |
| 7829 8837 9761 | 5301 7553 8076 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0250 1033 1777 1815 2294 2554 5232 | 1901 3560 5455 5926 6408 7110 7984 |
| 5246 6022 8303 | 8757 9083 9897 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 2342 3241 4382 6028 7674 9284 | 0032 1978 3490 4771 5801 7098 8341 |
| 0291 2400 3340 4468 6342 7702 9289 | 0190 2019 3561 4804 5824 7106 8374 |
| 0319 2423 3412 4553 6383 7760 9366 | 0313 2056 3695 4821 5872 7210 8534 |
| 0389 2424 3563 4721 6465 8001 9370 | 0325 2178 3746 4822 6074 7216 8535 |
| 0417 2446 3598 4918 6580 8137 9402 | 0819 2199 3759 4896 6203 7316 8698 |
| 0664 2517 3686 5104 6800 8356 9551 | 0857 2431 3791 4951 6306 7378 8971 |
| 0669 2626 3727 5193 6857 8401 9696 | 0892 2498 4079 5051 6356 7453 9229 |
| 1007 2628 3845 5331 6899 8478 9709 | 1071 2558 4116 5112 6373 7758 9390 |
| 1426 2680 3867 5334 6948 8599 9720 | 1213 2730 4170 5215 6392 7789 9544 |
| 1752 2736 3902 5636 7111 8792 9856 | 1309 2814 4273 5265 6453 7809 9790 |
| 1795 2760 3974 5675 7247 8885 | 1380 2912 4367 5500 6475 7878 |
| 1843 2899 3981 5838 7325 9002 | 1550 2994 4489 5598 6720 7993 |
| 2156 2978 4025 5878 7378 9091 | 1618 3240 4562 5681 6792 8073 |
| 2266 3114 4081 5938 7389 9110 | 1746 3337 4615 5734 6833 8106 |
| 2273 3147 4306 5982 7491 9127 | 1935 3428 4658 5752 6847 8190 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
**DrawDate on:05/03/23**

| DAY - KUMARAN SERIES Dr No:176 | DAY - VISHNU SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.50000/- 235787 | 1st Prize Rs.50000/- 538334 |
| 2nd Prize Rs.7000/- 84974 | 2nd Prize Rs.7000/- 48895 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02483 08536 11036 31140 55201 | 19672 32999 37496 40595 51085 |
| 61821 64141 71786 78785 93697 | 66647 74062 85151 87141 92173 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0582 1535 1811 2446 3478 3782 3878 | 0527 1301 1580 2653 3249 5398 5826 |
| 5127 6288 6638 | 9509 9573 9727 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2233 2870 4949 5449 5450 5581 5593 | 0966 2939 3472 4444 5356 6133 6930 |
| 6173 7458 8551 | 7591 7787 9880 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0228 2272 4087 5749 6765 7607 8836 | 0088 1692 3234 4902 6767 7521 9157 |
| 0443 2366 4100 5959 6828 7736 8924 | 0146 1948 3449 5075 6798 7679 9158 |
| 0485 2508 4301 5981 6886 7951 9070 | 0188 2016 3480 5507 6938 7691 9200 |
| 0644 2515 4327 6061 7008 7965 9117 | 0208 2161 3551 5591 6940 8102 9223 |
| 0731 2741 4459 6123 7117 8043 9190 | 0234 2200 3612 5737 6973 8144 9289 |
| 1253 2991 4619 6281 7133 8239 9357 | 0258 2257 3644 5745 7043 8162 9432 |
| 1458 3083 4701 6302 7295 8268 9388 | 0416 2315 3904 5766 7056 8241 9576 |
| 1482 3301 4709 6338 7318 8311 9479 | 0578 2322 4250 5881 7103 8404 9622 |
| 1680 3342 5056 6500 7393 8372 9680 | 0682 2714 4363 6067 7148 8579 9769 |
| 1710 3370 5112 6555 7455 8520 9740 | 0699 2841 4433 6074 7175 8697 9914 |
| 1832 3376 5116 6562 7459 8537 | 1149 2932 4472 6330 7268 8789 |
| 1850 3426 5143 6633 7475 8602 | 1224 2966 4518 6597 7311 8825 |
| 1909 3551 5348 6748 7482 8608 | 1287 3010 4586 6656 7457 8955 |
| 1964 3614 5490 6756 7512 8686 | 1496 3043 4728 6705 7501 8993 |
| 2062 3998 5550 6762 7525 8803 | 1587 3109 4869 6741 7517 9058 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
**DrawDate on:05/03/23**

| SWARNALAXMI SERIES Dr No:176 | DAY - LION SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.50000/- 863129 | 1st Prize Rs.50000/- 795233 |
| 2nd Prize Rs.7000/- 74345 | 2nd Prize Rs.7000/- 51744 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17533 28756 39615 41302 41902 | 16706 27433 27993 38275 49310 |
| 52754 63501 74895 85478 96832 | 51230 62556 73558 84133 95333 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0764 2156 2193 3254 3614 4600 5903 | 0074 0627 1257 2986 4586 5267 7476 |
| 7178 7343 8847 | 7691 7822 8818 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1004 1243 2094 2680 3785 4403 5750 | 0187 3817 3999 5836 7013 7117 7546 |
| 7875 8380 9040 | 8144 9606 9621 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0131 1267 3109 4719 5746 6780 8610 | 0194 1210 3025 4121 5502 7792 9361 |
| 0207 1270 3260 4866 5800 7036 8886 | 0200 1538 3033 4462 5512 7829 9397 |
| 0236 1279 3481 4877 5856 7049 8974 | 0277 1735 3059 4468 5653 7832 9499 |
| 0259 1309 3604 4899 5887 7374 9022 | 0362 1757 3167 4494 5790 7866 9519 |
| 0265 1417 3626 4936 5930 7421 9138 | 0453 1936 3272 4502 5965 8313 9522 |
| 0452 1459 3781 4992 6019 7476 9139 | 0607 2014 3345 4523 6066 8450 9627 |
| 0462 1730 3998 4997 6068 7596 9626 | 0652 2127 3414 4577 6169 8523 9804 |
| 0538 1843 4023 5038 6087 7615 9693 | 0658 2259 3491 4623 6747 8552 9825 |
| 0600 2019 4087 5248 6170 7922 9811 | 0686 2344 3766 4726 7151 8648 9881 |
| 0604 2259 4180 5286 6201 7962 9998 | 0714 2492 3770 4760 7565 8729 9985 |
| 0606 2651 4374 5288 6356 8014 | 0760 2634 3909 4813 7616 8754 |
| 0759 2722 4426 5315 6435 8457 | 0869 2643 3981 4890 7673 8809 |
| 0851 2834 4503 5424 6609 8478 | 0990 2718 3995 4936 7701 8982 |
| 1230 2866 4627 5511 6635 8520 | 0997 2720 4059 5187 7723 9161 |
| 1253 2910 4714 5711 6763 8549 | 1031 2737 4101 5428 7737 9257 |

# కన్నడిగుల సంబరాలకు సిద్ధం

≫ లేకుండా పరిపూర్ణంగా జరగాలని పూజాదికాలన్ని నిర్దేశించిబడిన సమాయానికంతా ప్రారంభిచడం జరుగుతుందని వివరించారు. క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారాన్ని అందజేసే విధంగా సిబ్బంది పనిచేయడం జరుగుతుందని చెప్పారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లు చేసినట్లుగానే భక్తులు సేద తీరేందుకు ఉగాది మహోత్సవాలలో కూడా పలు చోట్ల చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు. భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని అందుకు అనుగుణంగా నీటిసరఫరాకు అవసరమైన చర్యలను ప్రణాళికను రూపొందించి సాక్షిగణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం, మరియు కైలాసద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు కూడా ట్యాంకర్ల ద్వార మంచినీటి అందించడం జరుగుతుందని అదే విధంగా క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. భక్తులకు సేవలందించేందుకు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛందసేవకుల సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీశైలక్షేత్ర పరిదిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుండి అవసరమైన సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని చెప్పారు. భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని శ్రీశైలమంతటా పలు ఆరుబయలు ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాట్లు వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో తాత్కలిక లైటింగును ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. లక్షాలాది సంఖ్యాలో భక్తులు వస్తున్నకారణంగా అవసరానికి సరిపడ మేరకు దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేరకు ఔషదాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకు గాను కార్యచరణ ప్రణాళిక రూపొందించి ఆ దిశలో చర్యలు తీసుకొవడం జరుగుతుందని పేర్కన్నారు. భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్నిచోట్ల కూడా కన్నడబాషలో విస్తృతంగా సూచికబోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఉత్సవాలలో భక్తులను అలరింపజేసేందుకు కన్నడ భక్తి సంగీతవిభావరి, కన్నడ ప్రవచనాలు, భక్తినాటకాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థమై నందిసర్కిల్, కల్యాణకట్ట, పాతళగంగ మెట్లమార్గం, సాక్షిగణపతి, హేమారెడ్డి మల్లమ్మ మందిరం, యజ్ఞవాటిక, దేవస్థానం వైద్యశాల మొదలైన చోట్ల తాత్కలిక సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఉత్సవాలలో భద్రత పరమైన అంశాలపై కర్ణాటక ప్రభుత్వం సకారంతో పోలీస్ బలగాలను ఎక్కువ మంది విధులను నిర్వరి ్తంచేందుకు అవకాశం కల్పించేందుకు సహకారం కొరడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా నంధ్యాల జిల్లా యంత్రాంగం, స్థానిక యంత్రాగం సహకారం, సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని విదాలుగా సహకారం తీసుకోవడం జరుగుతుందని వ్యాక్యనించారు. ఉగాది మహోత్సవాలకు తరలివచ్చే భక్తులందరు శ్రీస్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులవుతూ దేవస్థానంకు సహకరించాలని చెప్పారు.

## ఈశాన్య రాష్ట్రాలను మోడీ అష్టలక్ష్మి రాష్ట్రాలుగా అభివృద్ధి చేస్తున్నారు: బిజెపి ఎంపి డా. లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** దేశంలో ఈశాన్య రాష్ట్రాలను ప్రధానమంత్రి నరేంద్రమోడి అష్టలక్ష్మి రాష్ట్రాలుగా అభివృద్ధి చేస్తున్నారని బిజెపి ఎంపి డా. లక్ష్మణ్ అన్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మాత్రం చిన్నచూపు చూసిందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగ అస్సాం రాజధాని గుహవటిలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల నుంచి తీవ్రవాదాన్ని తొలగించి, వెనుకబాటు తనాన్ని తొలగించి అభివృద్ధిని కొత్త పరుగులను పెట్టిస్తున్నారన్నారు. అందుకే త్రిపుర, నాగాలాండ్, మేఘాలయా రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలకు బిజెపికి బ్రహ్మరథం పట్టారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏలినంత కాలం మాఫియా, గుండాయిజం రాజ్యామేలితే హిమంత బిశ్వశర్మ వచ్చిన తరువాత దేశభక్తి, అభివృద్ధి కనిపిస్తుందన్నారు.

# మోడీ వల్లే విద్యాసంస్కరణలు

≫ జరిగిందన్నారు. నేడు దేశంలో ప్రతి పేద విద్యార్థి చదువుకుంటున్నాడంటే అది మోదీ తీసుకొచ్చిన మోడీ తీసుకొచ్చిన మార్పుతోనేనన్నారు. జగన్ పాదయాత్రలో నిరుద్యోగులకు ప్రతి ఏడాది ఉద్యోగాలను ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పాడన్నారు. జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేస్తానని చెప్పి భారీఎత్తున ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని కల్లబొల్లి మాటలు, అబద్ధాలతో అధికారంలోకి వచ్చాడన్నారు. జగన్ రాష్ట్రంలోని నిరుద్యోగులను నిలువునా ముంచేసి జాబ్ క్యాలెండర్‌ని అడ్రస్సు లేకుండా చేశాడని దుయ్యబట్టారు. ప్రతి ఏడాది కేంద్రం జాబ్ క్యాలెండర్‌ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ద్వారా ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్న ఘనత మోదీకే దక్కుతుందన్నారు. అంతేకాక పదవీ విరమణ వయస్సును చంద్రబాబునాయుడు 60 ఏళ్లకు పెంచితే జగన్ 62కు పెంచి యువతకి అన్యాయం చేశాడని విమర్శించారు. గత 9సంవత్సరాల్లో దేశం అన్ని రంగాల్లోత ముందుకు సాగుతోందనడంలో ఏలాంటి అతిశయోక్తి లేదన్నారు. తెలుగురాష్ట్రాల్లో అభివృద్ధి తిరోగమనంలో ఉందని, ఈ ముఖ్యమంత్రులు మాటల్లో తప్ప చేతల్లో చేసింది శూన్యమని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సన్నారెడ్డి. దయాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి. సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. సురేంద్రరెడ్డి. అధికార ప్రతినిధి కర్నాటి. ఆంజనేయరెడ్డి, గుండ్లపల్లి. భరత్‌కుమార్‌యాదవ్, కందుకూరు. సత్యనారాయణ, కాకు. విజయలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి. మండ్ల. ఈశ్వరయ్య, గడ్డం. విజయకుమార్, విజయభాస్కర్‌రెడ్డి, యర్రబోలు. రాజేష్, కుడుముల. సుధాకర్‌రెడ్డి, వంశీధర్ రెడ్డి, యశ్వంత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాటకమే

≫ గతంలో ప్రభుత్వం ఇండస్ట్రీల్‌ను ఏర్పాటుచేసేందుకు వేల ఎకరాల కొనుగోలు చేసిన భూములలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పీలేరు నియోజకవర్గంలో కంపెనీలను ఏర్పాటుచేసి నియోజకవర్గ నిరుద్యోగ సమస్యను పూర్తిగా తీరుస్తామని కిషోర్‌కుమార్‌రెడ్డితో కలిసి పీలేరు నియోజకవర్గంలో పూర్వవైభవం కల్పిస్తామని అన్నారు.

### వారం - వర్జ్యం

**6-3-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాభాద్ర
చతుర్దశి మ.03-55; మఖ రా.11-56
వర్జ్యం ఉ.10-42 ల 12-27
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. అధికారుల ఒత్తిడి.

**వృషభం:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** ఖర్చులుంటాయి. శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**కర్కాటకం:** ఆందోళన చెందుతారు. మిత్రులతో మనస్పర్థలు.

**సింహం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక ఒత్తిడి ఉంటుంది.

**కన్య:** వాహన ప్రాప్తి. వ్యాపారులకు స్వల్ప నష్టాలుంటాయి.

**తుల:** వ్యాపారులకు బాగుంటుంది. ముఖ్యమైన విషయంలో సందిగ్ధత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగాల్లో ఉన్నవారికి ప్రతికూల వాతావరణం ఉంటుంది.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు అధిక శ్రమ ఉంటుంది.

**మకరం:** సామాన్య ధన లాభాలుంటాయి. కుటుంబ సౌఖ్యం.

**కుంభం:** సంతాన ప్రాప్తి. వ్యాపారులకు బాగుంటుంది. ధన లాభ సూచన.

**మీనం:** వాహన యోగం. వ్యాపారాభివృద్ధి ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

06-03Pg3exHMNWJQE:Layout 1 3/6/23 12:47 AM Page 1



# టిడిపి నేత రాజా కన్నుమూత

## ప్రభుత్వ వేధింపులే రాజా మృతికి కారణం: చంద్రబాబు నాయుడు



వరుపులరాజా మృతిదేహం వద్ద నివాళర్పిస్తున్నన్న జాతీయ అద్యక్షలు నారాచంద్రబాబునాయడు

**ప్రత్తిపాడు, మార్చి5 ,ప్రభాతవార్త:** జనహృదయనేత ప్రత్తిపాడు నియెజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ వరుపుల రాజామృతిని నియెజకవర్గ టిడిపి శ్రేనులు జీర్ణించుకోలేకపొతున్నారు. చక్కని చిరుహసంతొ ప్రతిఒక్కరిని పేరుపేరునపలకరించే నేత, ఇకలేరు అని తెలిసి నియజకవర్గ వ్యాప్తంగానే కాకుండా జిల్లా వ్యాప్తంగా గల రాజా అభిమానులు, టిడిపి కార్యకర్తలు భారీగా ప్రత్తిపాడు తరలివచ్చారు. సాలూరు, బోబ్బిలి నియెజకవర్గాలలొ ఉత్తారాంధ్రా ఏమ్మేల్సే ఎన్నికల పరిశీలకుడిగా నియమించడంతొ గత నాలుగురోజులుగా అయ నియెజకవర్గ ఇంచార్జులతొ కలిసిప్రచారంలో జోరుగా పాల్గొన్నారు. శనివారం ప్రత్తిపాడు చేరుకోని కుటుంబీకులు కార్యకర్తలతొ ముచ్చటించారు. అనంతరం గుండెల్లొ అస్వస్థతతగా ఉండటంతొ హుటాహుటినా కాకినాడ సూర్యగ్లోబుల్‌కు తరలించారు. కోన్ని వైద్యపరిక్షల అనంతరం అపోలొ అసుపత్రికి తరలించారు.

అపోలో వద్ద కారుదిగగానే కుప్ప కూలారని రాజావెంట ఉన్నవారు తెలిపారు. అపోలో వైద్యబృందం స్పందించి గంటకు పైగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించిన తరువాత మృతదేహాన్ని ప్రత్తిపాడులొ కార్యకర్తల సందర్శనార్ధం ఉంచారు.

### శోకసంద్రంలొ ప్రత్తిపాడు టిడిపి కార్యకర్తలు

### అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

అశేషంగా తరలివచ్చిన కార్యకర్తలతొ రాజా స్వగృహం ప్రాంతం నిండిపోయింది. విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ జాతీయ అద్యక్షలు నారాచంద్రబాబునాయడు ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకోని అక్కడనుండి రోడ్డుమార్గంలో ప్రత్తిపాడు వచ్చారు. వరుపులరాజా మృతదేహంపై పార్టీ జెండాకప్పి ఘన నివాళర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగడసంతాపం వ్యక్తంచేసారు, మృతి వివరాలు రాజా తాత మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావుని అడిగి తెలుసుకున్నారు. ఏ విషయంలో నైనా అండగా ఉంటానని రాజా భార్య సత్యప్రభ, కుమార్తె మాధురి, కుమారుడు తర్షిత్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

ఈ సంద ర్భంగా చంద్రబాబునాయడు మాట్లాడుతు పార్టీ అదేశించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేవాడని, ప్రతికార్యక్రమంలొను చురుగ్గా పాల్గొనే జనహృదయనేత రాజా మృతి పార్టికి తీరని లొటున్నారు, ప్రభుత్వ వేదింపులే రాజా మృతికి కారణంఅని, అక్రమకేసులతొ రాజా ఎంతొ ఒత్తిడికి లొనయ్యరని, అక్రమంగా 12 కేసులు పెట్టారని, టిడిపి నేతలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని చంద్రబాబు అరోపిం చారు. అయన వెంట రాష్ట్రపార్టీ అధ్యక్షలు కింజరపు అచ్చెన్నాయడుజిల్లా పార్టీ అధ్యక్షలు జ్యోతుల నవీన్‌కుమార్, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు, పెద్దాపురం శాసనసభ్యుడు నిమ్మకాయల చిన్నరాజప్ప, జ్యోతుల నెహ్రు యనమల కృష్ణుడు, వర్మ, జిల్లా టిడిపి నాయకులు పర్వత సురేష్ పోల్నాటి శేషగిరి టిఎన్‌టియసి ఉపాద్యక్షలు వెన్నాశివ, నియెజకవర్గయువత అద్యక్షడు కీర్తి సుభాష్, మండలపార్టీ అద్యక్షడు అమరాది సత్యన్నారాయణ, బద్దిరామారావు తదితరులు ఉన్నారు.

**నివాళులర్పించిన అధికారపార్టీ నేతలు**

ప్రత్తిపాడు నియెజకవర్గ టిడిపి ఇంచార్జ్ వరుపుల రాజా మరణవార్త తెలుసుకున్న జిల్లా వైఎస్సార్సీ నాయకలు తీవ్ర సంతాపం వ్యక్తంచేసారు. రోడ్డు భవనాల శాఖామంత్రి దాడిశెట్టి రాజా ప్రత్తిపాడు చేరుకోని వరుపులరాజా మృతిదేహం వద్ద నివాళర్పించారు. అదేవిదంగా జిల్లా వైఎస్సార్సీ అద్యక్షలు కాకినాడరూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, పర్వత పూర్ణచంద్రప్రసాద్, పెండెం దోరబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కాకినాడ ఎంపి వంగాగీత తదితరులు రాజా మృతదేహనికి పూలమాలలు వేసి నివాళర్పంచారు.

**పెదశంకర్లపూడిలొ అంత్యక్రీయలు:**

వరుపులరాజా పార్ధవదేహాన్ని ప్రత్యేకవాహనంపై ఉంచి వందలాది వాహనాల ర్యాలీగా పెప్రత్తిపాడు, రాచపల్లి, ఓమ్మింగి, ఉత్తరకంచి, లంపకలొవ, మిదుగా పెదశంకర్లపూడిలోగల రాజా వ్యవసాయక్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రల్లో అడుగడుగునా అయన పార్థవ దేహంపై పూలు జల్లి కన్నీటి పర్యంతమయ్యారు.



## కనువిందుచేసిన మలయప్ప దర్శనం

### శ్రీదేవిభూదేవిసమేతుడై తెప్పపై విహారం

**తిరుమల,మార్చి 5ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో పవిత్ర పుష్కరిణిలో ఏడుకొండల వేంకటేశ్వరునికి సాయం సంధ్యవేళ జరుగుతున్న సాలకట్ల తెప్పోత్సవాల్లో మూడవరోజు సాయంత్రం ఆదివారం రాత్రి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి సమేతుడై తెప్పపై వేంచేపుచేసి పుష్కరిణిలో విహరించారు. ఆదివారం సాయంత్రంవెంకన్న ఉత్సవమూర్తి మలయప్ప స్వామి ఉభయ దేవేరులతోకలసి ఆలయం వద్ద నుంచి మాడ వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవమూర్తి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. భక్తులు ఏడుకొండలవాడా గోవిందా అంటూ రెండుచేతులెత్తి తమను ఆశీర్వదించాలని మొక్కారు. పుష్కరిణి చుట్టూ దశావతారాలా విద్యుత్‌దీప కటౌట్లు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ తెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, గృహస్థభక్తులు పాల్గొన్నారు.



## వెంకన్న ఆశీస్సులందుకున్న జస్టిస్ విక్రమ్‌నాథ్

**తిరుమల, మార్చి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న జస్టీస్ కుటుంబానికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న న్యాయమూర్తి కుటుంబం తొలుత ధ్వజస్తంభానికి మొక్కరు. ఆనందనిలయం లోనికి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహూకరించారు.

## కాణిపాకంలో ఘనంగా మహాపూర్ణాహుతి

**కాణిపాకం, మార్చి 5 ప్రభాతవార్త:** సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీస్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఈనెల 3 నుండి 5 వరకు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము మహాయజ్ఞం కార్యక్రమంను చివరి రోజు ఆదివారం మహాపూర్ణాహుతి కార్యక్రమంను శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. లోక క్షేమం కోరుతూ దేశం సుభిక్షంగా వుండాలని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాణిపాకం ఆలయంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హవనమును విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాముల వారి పర్యవేక్షణలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, రుత్వికులు మూడు రోజుల పాటు జరగనున్న లక్షమోదక లక్ష్మీగణపతి హవనము మహాయజ్ఞంను శుక్రవారం నుండి నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈమేరకు చివరి రోజు ఆదివారం యాగశాలలో స్వామీజీల ఆధ్వర్యంలో మహాపూర్ణాహుతి కార్యక్రమంను నిర్వహించారు. ఉదయం స్వామీజీలు స్వామివారిని దర్శించుకున్న అనంతరం యాగశాలకు చేరుకుని యాగశాలలోని స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక హారతి కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా రుత్వికులు, అర్చకులు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ గణపతిపూజ, మణ్టపారాధన, మూలమన్త్ర జపము, మోదకహవనము, మహాపూర్ణాహుతి, మహా నివేదన, నీరాజనం కలశోద్వాసన పూజా కార క్రమాలను శాస్త్రోక్తంగా నిర్వమించారు. యాగశాలలో స్వామీజీల ఆధ్వర్యంలో మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం యాగశాలలోని ప్రధాన కలశాన్ని మంగళవాయిద్యాల నడుమ ప్రధాన ఆలయంలోకి తీసుకువెళ్ళి స్వామివారి మూలమూర్తికి అభిషేకించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. అలాగే అతిథిలకు మహదాశీర్వచనం, పూజలను దిగ్విజయంగా నిర్వహించిన పండితులు, అర్చ కులు, రుత్వికులకు ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు స్వామీజీలు లక్ష మోదక లక్ష్మీగణపతి హవనము విశిష్టత గురించి వివరించి దివ్య ఆశీస్సు లు అందజేశారు.



## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పెట్టుబడులన్నీ అంకెల గారడీనే

### జనసేన నేత మనోహార్ నాదెండ్ల

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్ అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ మనోహార్ నాదెండ్ల వ్యాఖ్యానించారు. ఆ మేరకు జనసేన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలయింది. విశాఖ పెట్టుబడుల సదస్సు ఓ అంకెల గారడీ అన్నారు. అంతా అభూత కల్పన న్నారు. రాష్ట్రానికి రూ.13లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయంటూ అబద్దాలు చెబుతున్నారన్నారు. ఇప్పటికే ప్రారంభమైన కంపెనీలను మళ్లీ ప్రారంభిస్తున్నట్లు కాగితాలపై చూపించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిన్న చేసిన 14 ప్రారంభోత్సవాల్లో 8 శ్రీసిటీలోనివేనన్నారు. కృష్ణపట్నం వద్ద స్టీల్ ప్లాంట్ కోసం గతంలోనే ఎంఒయు చేసుకుందన్నారు. ఇపుడు మరో దాన్ని మరోసారి చూపించారన్నారు. తిరుపతి, విశాఖలో ఓబరాయ్ సంస్థకు గతంలోనే భూములు కేటాయించగా, నిర్మాణాలు కుడా జరిగాయన్నారు. ఇప్పుడు విశాఖలో ఎంవోయూ చేసుకున్నారన్నారు. రూ.30వేల కోట్ల పెట్టుబడులు అంటూ ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి రాజధాని లేదని, సరైన నాయకత్వం కుడా లేదని, ఇలాంటి ప్రభుత్వంపై పెట్టుబడిదారుల్లో ఎలా నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రభుత్వం పెట్టుబడిదారుల సదస్సు పేరిట రెండు రోజుల్లో రూ.175 కోట్లు ప్రజాధనాన్ని తగలేసిందని విమర్శించారు. రాష్ట్ర ఐటీ మంత్రి కోడిగుడ్డును ఇంకా మర్చిపోలేక పోతున్నారని ఏద్దేవా చేసారు. వారి శాఖ విడుదల చేసిన ప్రకటనలు సీపుడ్ కోడిగుడ్లునుకుడా కలిపేసారని ఆరోపించారు. సీపుడ్ అంటే చేపలు రొయ్యలు అని తెలుసని, మరి కోడి గుడ్డు ఆ జాబితాలోకి ఎలా చేరిందని నాదెండ్ల ప్రశ్నించారు. దేశంలోనే సీపుడ్ ఎగుమతుల్లో రాష్ట్రం నెంబరు వన్ స్థానంలో ఉందని అసత్యాలు చెబుతున్నారన్నారు. ఇటువంటి మంత్రులు శాఖల్ని ముందుకు తీసుకుని వెళ్తున్నారని ఏద్దేవా చేసారు.

## 'దేవాంగులకు నామినేటెడ్ పోస్టు కేటాయించాలి'



**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఆ సమావేశములో రాష్ట్ర అధ్యక్షుడు దేవాంగ కర్ణ నాగరాజు మాట్లాడుతూ వస్త్ర రంగంలో ప్రధానమైన చేనేత కులంలో మొత్తం 19వర్గాల్లో ముఖ్యమైన ఎస్.టి.డి (సాలి, తొగట, దేవాంగ) కులముల్లో శాలీలు, తొగటలకు నేటి ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవులు ఇచ్చింది. మరి దేవాంగులకు ఎందుకు గుర్తించలేదు. పార్టీలలో సేవలందిస్తున్న మమ్మల్ని విస్మరించడం మీకు తగదు. తక్షణమే ఒకఎమ్మెల్యే నామినేటెడ్ పోస్టును దేవాంగులకు కేటాయించాలన్నారు. రాబోవు 2024 శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీలు మా దేవాంగు లకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించి, చీరాల, రాజ మండ్రి, పెద్దాపురం, పుట్టపర్తి మొదలగు నాలుగు నియోజకవర్గాల్లో మాకు అవకాశం కల్పించాల న్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హిందు పురం స్థానం దేవాంగులకే కేటాయించాలన్నారు. దేవాంగులకు ఉచిత పిజివిద్యతోపాటు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. చేనేత ప్రధానవృత్తి కావడం వలన చేనేతలకు నూలు కొనుగోలు దగ్గర నుండి వస్త్రం అమ్మకం వరకు పలుమార్లు దశల వారీగా జిఎస్టీ అమలు చేయడం వల్ల చేనేత నడ్డి విరుస్తున్నానన్నారు. చేనేత వస్త్రాలపై నేత ముడి సరుకులపై జిఎస్టీని ఎత్తి వేయాలన్నారు. అర్హత ఉన్న చేనేత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, ప్రభుత్వమే చర్యలు తీసుకొని సాంకేతిక కారణాలను సరిచేసుకొని అందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, కోశాధికారి ఉప్పు కనకరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, దేవాంగ కుల శ్రేయోభిలాషులు, ప్రతినిధులు రాష్ట్ర నలుమూలల నుండి హాజరయ్యారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలపై వినతులు



వైజాగ్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర యూనియన్ అద్యక్షుడికి వినతిపత్రం ఇస్తున్న సచివాలయ ఉద్యోగులు

**రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం విశాఖపట్టణంలో జరిగిన ఆత్మీయ సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఉద్యోగుల సంఘ అద్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డికి అల్లూరి జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ చెక్కా రమేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వినతిపత్రంలో సమస్యలు ఇలా ఉన్నాయి. సెల్ సిగ్నల్ సరిగాలేని కారణంగా బయోమెట్రిక్, ఫేసియల్ హాజరు మినహాయింపు, ఎన్నికల బియల్‌ఓల విధుల్లో మినహాయింపు, గ్రేడ్.5 పంచాయతీ కార్యదర్శికి డిడిఓ హోదా, స్పష్టమైన ప్రమోషన్ ఛానల్ కల్పించడం, ఏరియల్, ఇంక్రిమెంట్లు, బదిలీలు కల్పన, సిగ్నల్ లేని సచివాలయాలకు బియస్ఎన్ఎల్ సిగ్నల్ ఏర్పాటు, మహిళా పోలీసులకు రాత్రి విధుల్లో మినహాయింపు, రాజకీయ ఒత్తిడులు, దాడులు లేకుండా చూడటం, కారుణ్య నియామకాలు, రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని వారిని సర్వీసు రెగ్యులర్ చేయాలని వంటి సమస్యలను ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ చెక్కా రమేష్, వర్కింగ్ ప్రసిడెంట్ సోముల కిషోర్‌కుమార్, వైస్ ప్రసిడెంట్ పొట్టబోయిన శ్రీనివాస్‌దొర, సింహాద్రి, రామరాజు, గంగవరం, చింతూరు మండలాల సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో ఎంపి కేశినేని

**తిరుమల,మార్చి5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం ఎంపి కేశినేని నాని కుటుంబంతోకలసి వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**తిరుమల,మార్చి5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతామంచి జరగాలని ప్రార్థించినట్లు వైఎస్సార్సీ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### అనధికారిక కౌంటర్లకు అడ్డులేదు

# దేవస్థానం కౌంటర్లకు దిక్కులేదు



పాతాళ వినాయక ఆలయం ఎదురుగా రు.8.5లక్షలతో నిర్మించిన రాహుకేతుదోషనివారణ పూజల సామగ్రిని ప్యాకింగ్ చేసే భవనం

### ప్రారంభోత్సవాలకు నోచుకోని భవనాలు

**శ్రీకాళహస్తి,మార్చి 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం వ్యాపారసంస్థగా మారిపోతుంది. ఇక్కడ అనధికారిక కౌంటర్లు యుద్ధ ప్రాతిపదికపై వెలుస్తాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా కొంత కాలంగా ఆలయానికి సంబంధించిన స్థపద మండపం ఆవరణ అంతా వ్యాపారసంస్థలకు దేవస్థానం అనుమతించటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ దేవాదాయశాఖ అనుమతి లేకుండా అనధికారికంగా కౌంటర్లు వెలుస్తున్నాయి. అయితే దేవస్థానం లక్షలకు లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాల ప్రారంభోత్సవానికి సుమూహూర్తమే లేదన్నట్లు మారింది. ఈ గందరగోళ పరిస్థితి ఏమిటన్న చర్చచోటు చేసుకుంది.

**దేవస్థానం భవనాల ప్రారంభోత్సవం ఎప్పుడు?**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజల సామగ్రిని ప్యాక్ చేసే మండపం రాహుకేతుదోష నివారణ పూజలు రూ.750లు నిర్వహించే మండపం పక్కన ఉంది. అలాగే రాహుకేతుదోష నివారణ పూజాల టిక్కెట్లు (రూ.500లు, రూ.750ల)విక్రయించే కౌంటర్లు ఇక్కడే ఉన్నాయి. ఈ పూజా సామగ్రి స్టోర్స్‌కు పంపటానికి రూ.750ల పూజల మండపం ఎదురుగా ఉన్న క్యూలైన్లను దాటుకొని రావాల్సి ఉంది. దాంతో ఈ సమస్యలను గుర్తించిన దేవస్థానం అధికారులు, ఇంజనీరింగ్ శాఖ మంచినిర్ణయం తీసుకున్నారు. పాతాళ వినాయక ఆలయం ఎదురుగా రూ.8.5లక్షలతో ఓ భవనం నిర్మించారు. అలాగే మరో రూ.2.7 లక్షలతో రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు విక్రయించే కౌంటర్లను ఏర్పాటు చేసారు. నిర్మాణాలు పూర్తిఅయి నెలలు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. పాలకులు పట్టించుకోరు. అధికారులు స్పందించరు. సమస్యను గుర్తించిన అధికారుల స్పందన మంచిదే కానీ అమలు చేసిన నిర్ణయాన్ని అమలు చేయటంలో ఎందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారో అర్థం కావటం లేదు.

**అనధికారిక కౌంటర్లు యుద్ధ ప్రాతిపదికపై:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇ టీవల కాలంలో అనధికారిక కౌంటర్ల ఏర్పాటు చకచకా సాగిపోతుంది. కానీ అధికారిక కార్యక్రమాలు అమలులో జాప్యం చోటు చేసుకుంటుంది. మహాశివరాత్రికి గతంలో ఎన్నో ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసేవారు. అయితే ఈ ఏడాది ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో ప్రారంభోత్సవాలు అమలు జరగలేదు. దాంతో పలు ప్రతిష్టాత్మక నిర్మాణాలకు పూజలు నిర్వహించి చేతులు దులుపుకున్నారు. స్థపద మండపం, 2,3వ గేట్ల వద్ద దుకాణాలు ఇబ్బడిముబ్బడిగా ప్రారంభమౌతున్నాయి. కానీ దేవస్థానం లక్షలకు లక్షలు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు మాత్రం ప్రారంభోత్సవాలకు నోచుకోవటం లేదు.

**ఇఓ వివరణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్మించిన పాతాళ వినాయక ఆలయం ఎదురుగా ఉన్న కొత్త నిర్మాణాలకు సంబంధించి ఇఓ మురళీధర్‌రెడ్డిని వివరణ కోరగా నాలుగైదు రోజుల్లో ప్రారంభోత్సవం చేస్తామని వివరణ ఇచ్చారు. మహాశివరాత్రికి ముందే ప్రారంభించాలని భావించామని కానీ సాధ్యం కాలేదన్నారు.

## ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయలేదు, విజ్ఞప్తి చేసాం

### ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వంపై తాము రాష్ట్ర గవర్నర్‌కు ఎటువంటి ఫిర్యాదు చేయలేదని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ మీడియాకు తెలిపారు. ప్రభుత్వం తమను తప్పుగా అర్థం చేసుకుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లు ఫించనులు మొదటి తారీఖునే ఇవ్వాలని తాము గవర్నర్‌కు విజ్ఞాపన పత్రం అందజేసాం. అయితే ప్రభుత్వం ఆ పత్రాన్ని ఫిర్యాదుగా భావించిందని విచారం వ్యక్తం చేసారు. గవర్నర్‌ను తాము కలుసుకున్న తరువాత తమ సంఘం గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదని నోటీసులు జారీ చేసారన్నారు. ఎసిబి కేసులు ఎదుర్కొంటున్న వారిని విచారణ అధికారిగా పేర్కొన్నారని వ్యాఖ్యానించారు. కింది స్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. తాము ప్రజాస్వామిక హక్కులను అనుసరించే గవర్నర్‌ను కలిసామన్నారు. జీతాలు, పెన్షనులు సకాలంలో చెల్లించే విధంగా చట్టం చేయాలని విజ్ఞప్తి చేసామన్నారు.

ఇందులో తప్పేమీ ఉందో ఆలోచించాల న్నారు. ప్రభుత్వ వ్యవస్థలో ఉన్నప్పుడు జరుగు తున్న అంశాలపై గవర్నర్‌కు తెలియజేయడంలో తప్పులేదన్నారు. ఈ అంశంపై న్యాయపోరాటం జరుగుతుందన్నారు. సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్లు తప్పించి ప్రభుత్వంతో తమకు ఎలాంటి వైరుధ్యాలు లేవన్నారు. ఉద్యోగులు తమ విధుల విషయంలో రాజీపడరన్నారు. అయితే సమస్యల పరిష్కారం కోసం కార్యచరణ తప్పని సరిగా ఉంటుందన్నారు.

వార్త

ప్రభుత్వ చర్యలు తాత్కాలికం. ప్రజల మధ్య సంబంధాలు శాశ్వతం-జాన్ రస్కిన్

-సమ్మర్‌వెల్స్

# మారని పుతిన్ ధోరణి!

ఉక్రెయిన్‌పై తన దండయాత్రను నిరాఘాటంగా కొనసాగిస్తున్న పుతిన్ ఇంతటి భారీస్థాయిలో ప్రతిఘటనవస్తుందని తొలినాళ్లలో ఊహించలేదు. ఏడాది పూర్తయిన తర్వాత కూడా ఉక్రెయిన్‌ను తన దారికి తెచ్చుకోలేక పోయామని, ఇందుకు గల కారణాలను అన్వేషించుకోవడంలోనే నిమగ్నం అయ్యారు. ఇపుడు కొత్తగా ఆత్మాహుతి దాడులకు కొత్త ఎత్తుగడ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వాగ్నార్ వంటి తిరుగుబాటుదారులున్న అత్యంత క్రూరమైన ప్రైవేటు ఆర్మీ ఉక్రెయిన్‌లో ఉంది. సుమారు 50వేలమంది వరకూ ఈ ప్రైవేటు సైన్యం ఒపక్క యుద్ధంలో పాలుపంచుకుంటోంది. మరోవైపు నుంచి రష్యా సైనికబలగాలు,యుద్ధట్యాంకులు, వైమానిక దాడులు ఉక్రెయిన్‌పై రష్యా దారుణ మారణహోమం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఏదిఎలాఉన్నా యుద్ధం ముగించేందుకు మాత్రం పుతిన్ అంగీకరించడంలేదు. ఉక్రెయిన్ స్వాధీనంతోనే యుద్ధవిరమణ అన్నట్లుగా తన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సైతం ఈ యుద్ధ విరమణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, యుద్ధం వెంటనే నిలిపివేయాలని కోరుతూ తీర్మానాలు చేయడం, మానవహక్కుల ఉల్లంఘనలపై హెచ్చరికలు చేయడం వంటివి చేసినా ఎక్కడా పుతిన్‌లక్ష్యపెట్టలేదు. దీనికితోడు నాటో సైనిక దళాలనుంచి భారీఎత్తున ఉక్రెయిన్‌కు ఆయుధ సాయం అందుతుండటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తొలిసారి ఉక్రెయిన్‌లో పర్యటించడం, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్ కూడా ఉక్రెయిన్‌లో పర్యటించి అన్నివేళల్లోను అండగా ఉంటామని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మద్దతు ప్రకటించడం వంటి సంఘటనలను పుతిన్ ఎంతమాత్రం జీర్ణించుకోలేకపోయారనే చెప్పాలి. యుద్ధం కారణంగా సాయుధగ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది. వాగ్నార్ వంటిప్రైవేటు కంపెనీలతోపాటు అనేక ప్రాంతీయ బెటాలియన్లను పుతిన్ ఉక్రెయిన్‌కోసం ఏర్పాటు చేసుకున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విరమించేది లేదని, పాత రష్యా కూటమి ఆవిర్భావమే తన లక్ష్యం అంటూ ముందుకుపోతున్న పుతిన్ యుద్ధానికి అమెరికా, ఇతర పాశ్చాత్యదేశాలే కారణమని ప్రత్యారోపణలు చేస్తూ వచ్చారు. ఎలాంటి ప్రతిఘటన ఎదురయినా సరే ఎంత దూరం అయినా పుతిన్ మొండిగా వెళతారని ఆయన సన్నిహితులే చెపుతున్నారు. సైనిక ప్రతిఘటన తప్ప వేరే ఏదీ కూడా పుతిన్‌ను ఆపలేదని అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడంలో తన తప్పు ఎంత మాత్రం లేదని, కేవలం అమెరికా ఇతర పాశ్చాత్య దేశాలే కారణం అని వాదించారు. రష్యా,అమెరికా మధ్య అమలులో ఉన్న అణ్వాయుధ నియంత్రణ చిట్టచివరి ఒప్పందం రద్దుచేసుకోవాలని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇదే జరిగితే అణుయుద్ధం ముప్పు సైతం పొంచి ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పైగా ఈనిర్ణయం యుద్ధాన్ని ఆపాలన్న ఆలోచన కూడా పుతిన్‌కు లేదని తెలియజేస్తున్నట్లుగా ఉంది. రష్యాపై ఎనలేని ఆంక్షలు విధించడానికి కారణం ఆయన అనుసరిస్తున్న వైఖరే కారణమని పాశ్చాత్యదేశాలు భావిస్తున్నాయి. పుతిన్ అన్ని ఒప్పందాలను ఉల్లంఘించారని, రష్యా ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక ఒప్పందం, కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ ఏర్పాటుపై ఒప్పందం వంటివి అన్ని ఉల్లంఘించారని వాదిస్తున్నాయి. యుద్ధంచేస్తున్న ఉక్రెయిన్‌తో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు ఒప్పందం, యుఎన్ ఛార్టర్, 1975నాటి హెల్సింకి చట్టం, బుడాపెస్ట్ ఒడంబడిక, ఇలా అన్నీ ఆయన ఉల్లంఘించినవేనని అమెరికా వంటి దేశాలు ఆరోపిస్తున్నాయి. పైగా నాటోకూటమి తూర్పువైపు విస్తరించరాదన్న 1990నాటి ఒప్పందానికి కట్టుబడిలేవని కూడా ఇపుడు పుతిన్ ఆరోపిస్తున్నారు. అధ్యక్ష పదవికి వచ్చిన తొలినాళ్లలో నాటోను పెద్ద ముప్పుగా చూడని పుతిన్ ఉక్రెయిన్‌పై స్పందించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన ప్రతిభ, ప్రతిష్ట అంతరించిపోకుండా చూసుకునేందుకే ఇపుడు పుతిన్ పాత యుఎస్ఎస్ఆర్ కూటమిని తెస్తానని చెపుతున్నట్లుగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదేవిధంగా చైనా అధ్యక్షుడి తరహాలోనే రష్యాకు శాశ్వత అధ్యక్షుడిగా కొనసాగేందుకు రాజ్యాంగాన్ని సైతం మార్చే యత్నంచేసిన పుతిన్ ఇపుడు ఉక్రెయిన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి ఎంత మొత్తుకున్నా నిలిపివేస్తారని భావించడం అర్థరహితమేనని చెప్పకతప్పదు. పైగా ఇపుడు రానున్న ఎన్నికల కోసం ఆయన ఒక వేదికను కూడా సిద్ధం చేసుకుంటున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని భూతద్దంలో చూపిస్తున్నాయంటూ పాశ్చాత్య దేశాలపై ఎదురుదాడికి దిగుతున్నారు. యుద్ధం ప్రారంభించినప్పటి నుంచి లక్షలమంది రష్యన్లు దేశం వీడివెళ్లిపోయారు. యువకులు, నిపుణులు, మేధావులు, విద్యావంతులు ఎంతోమంది వీరిలో ఉన్నారు. వీరందరి వలసల కారణంగా ఆర్థికవ్యవస్థ కొంతమేర దెబ్బతింటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సేవల రంగం అడుగంటుతుంది. రష్యా ఆర్థికవ్యవస్థ మరింతగా క్షీణించిందనే చెప్పాలి. వీటికితోడు యుద్ధం మాటున రష్యాలో ఇపుడు సాయుధ గ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది. రష్యారక్షణ మంత్రిత్వశాఖకు ఇక్కడి ప్రైవేటు గ్రూపులతో ఒక విధంగా అంతర్యుద్ధమే నడుస్తున్నదని చెప్పాలి. దేశసుస్థిరతకు, అభివృద్ధికి ఈ ప్రైవేటు సైనికముఠాలు అడ్డంకులుగా మారతాయన్నది అక్కడి ప్రజల వాదన. ఎన్ని విమర్శలు వచ్చినా సరే ఇపుడు ఉక్రెయిన్‌తన దారికి తెచ్చుకోడానికే పుతిన్ మొగ్గుచూపుతున్నాడు. అందుకోసమే ఇపుడు ఆత్మాహుతి దాడులకు కొత్త కుట్రలు పన్నుతున్నట్లు బయట పడింది. అదే జరిగితే ఉక్రెయిన్ మరింత విధ్వంసానికి లోనవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.



బలహీనమైన, వివేకరహితమైన ప్రభుత్వానికి పరిపాలించే హక్కు ఉండదు. అట్టి ప్రభుత్వం వెంటనే ఆ స్థానాన్ని ఇతరులకు వదిలేయాలి.

మహాత్మాగాంధీ



పర్వతం ప్రదేశాన్ని మార్చిందంటే నమ్మవచ్చునేమో కాని, మనిషి తన ప్రవర్తనను మార్చుకున్నాడంటే మాత్రం నమ్మశక్యం కాదు.

మహామెట్

# ప్రజావాక్కు



## ఓటు హక్కు దుర్వినియోగం చేసుకోవద్దు!

రాష్ట్రంలో ఒకమంత్రికి ఆదాయం పన్నుశాఖబినామీ లావాదేవీలను ధృవీకరిస్తూ నోటీసులు జారీ చేసింది. మరో మంత్రికి, మాజీ మంత్రికి న్యాయస్థానాలు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీచేయడం చూశాం. అంటే పాలకులు,ప్రభుత్వం, అధికారులు చట్టాలపై ఏమాత్రం గౌరవం భయం లేకుండా పాలన కొనసాగిస్తున్నారు. ఈ విపరీత పోకడలతో న్యాయస్థానాల్లో కేసులు పెరిగిపోవడం, పరిష్కారానికి నోచుకోని దుస్థితి. కొద్ది రోజులక్రితం కేంద్ర న్యాయశాఖమంత్రి కేసులు పెరిగిపోవడానికి జడ్జీల తప్పుకాదు. వ్యవస్థల తప్పు అని చెప్పారు. నిజానికి వ్యవస్థల కంటే కూడా ఈ దుస్థితికి ప్రజలనే తప్పుపట్టాలి. ప్రలోభాలకు లొంగి ఏమాత్రం చట్టాలపై గౌరవం, భయం, వ్యక్తిత్వంలేని వారికి ఓట్లు వేసి అధికారం అప్పగించడం వలన వస్తున్న దుష్పరిణామాలపై అసలు కారణం. ఈ పోకడలతో భావితరాల ముందు దోషులుగా నిలబడక తప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కొడిగట్టిన దీపంలా ప్రభుత్వ విద్య

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలనుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాల తరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షల మంది,ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షలమంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. రాశిలోతప్ప వాసిలో ఎంతో వెనుకబడినదృశ్యమే.మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. ప్రాథమికస్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగుపర్చడం,పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడం సంస్థాగత లోపాలుఅనేకం. ప్రైవేట్‌పాఠశాలల్లో నాల్గవవంతుసీట్లను పేద పిల్లలకోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

## ర్యాగింగ్ నివారణ కమిటీలు అవసరం

రాష్ట్రంలోనిప్రతివిద్యాసంస్థలలో ఇంటర్మీడియేట్,డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, యూనివర్సిటీలలో,మెడికల్ కాలేజీలలో ఇంజినీరింగ్ కళాశాలలో తప్పనిసరిగా ర్యాగింగ్ నివారణ కమిటీలు ఏర్పాటుచేయాలి.రోజురోజుకు ఉన్నత విద్యాసంస్థలలో విద్యార్థులపై యాసిడ్ దాడులు,అత్యాచారాలు, వేధింపులు జరుగుతున్నాయి.విద్యార్థి సంఘాలు,లెక్చరర్స్,ప్రొఫెసర్స్, విద్యాశాఖ, పోలీసు శాఖ, మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## భద్రతా పర్యవేక్షణ ఏది?

రాష్ట్రంలో పలుకర్మాగారాల్లో ప్రమాదాలుచేసుకోంటున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. ఈ ప్రమాదాల్లో ఎంతోమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. వారి మీద ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయం. మరోవైపు ఇలా ప్రమాదాలు జరిగిన కర్మాగారాలు మూతపడటం, ఉత్పత్తి నిలిచిపోవడంతో ప్రభుత్వానికి పన్నులరూపంలో రావాల్సిన ఆదాయం లేకుండా పోతుంది. సమస్యకు మూలకారణం ప్రభుత్వం ఆయా కర్మాగారాల్లో భద్రతాచర్యల పర్యవేక్షణకు తగ్గినంత మంది సిబ్బందిని నియమించకపోవడం. ప్రమాదాలు జరిగిన తర్వాత కూడా నామమాత్రపుకంటితుడుపుచర్యలతో సరిపెడుతున్నారు. మౌలిక సమస్యలపై దృష్టిపెట్టకుండా పెట్టుబడులనుఆహ్వానించడం వల్లపెద్దగా ప్రయోజనంఉండదని పాలకులు తెలుసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ఎన్నికల కమిషన్

ప్రధానఎన్నికల అధికారి,మిగతా ఎన్నికల అధికారుల నియామకంపై సుప్రీంకోర్టు మంచిసూచన చేసింది. ఇంతవరకూ జరుగుతున్నట్టు ఇకపైప్రభుత్వం సిఫార్సు మేరకు వారిని నియమించడం కాకుండా ఒక ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సు మేరకు నియమించాలని చెప్పింది. ఆ ఉన్నతస్థాయి కమిటీలో ప్రధాని, పార్లమెంటులో ప్రతిపక్షనాయకుడు, ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. ఒకవేళ ప్రతిపక్ష నాయకుని హోదా ఏ పార్టీకి దక్కకపోతే ప్రతిక్షానికి చెందిన నేత సభ్యునిగా ఉంటారు. ఈ ప్రక్రియ ద్వారాప్రభుత్వం పాత్ర కుదించబడి, నియమించబడ్డ అధికారిపై ప్రభుత్వపు నీడపడడం తగ్గుతుంది. ఆయన తమని నియమించిన వారిపట్ల కృతజ్ఞత, రుణభారం తగ్గిస్వతంత్రంగా వ్యవహరించే వీలుంటుందన్నది న్యాయపాలిక భావన. ఇది మంచి ఆదేశం. ఈ ఆదేశాన్ని ప్రభుత్వం చట్టం రూపంలోకి తీసుకురావాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## నిధులు లేని కేటాయింపులు ఎందుకు?

రాష్ట్ర బడ్జెట్‌లో అనేకశాఖల్లో కేటాయింపులు జరిగినా పనులకు మోక్షం లభించని దుస్థితి. కారణం ఆర్థికశాఖ నిధులు విడుదల చేయకపోవడం! మరోవైపు చేసిన పనులకు చెల్లింపులు జరగక బకాయిలు పెరిగిపోతున్నాయి. పదకొండు నెలలు గడిచినా నిధులు విడుదల చేయలేని పరిస్థితి అంటే ఇక కేటాయింపులు ఎందుకు?అప్పుతెచ్చుకోవడానికా?మరలలెక్కకుమించి అప్పులు చేస్తున్నారు. ఈ డబ్బంతా ఎక్కడికిపోతుంది? పాలనలో పారదర్శకత, నిజాయితీ పూర్తిగా లోపించాయని చెప్పాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

# కార్పొరేట్ చదువులకు బలవుతున్న విద్యాకుసుమాలు

ప్రధానంగా ఇంటర్మీడియేట్ నుండి విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. విద్య అనేది భవిష్యత్తుకు కీలకం. దాంతో ఇంటర్మీడియేట్ విద్యార్థులపై ఒత్తిడి తీవ్రంగా ఉంటోంది. లేలేత నూనూగు మీసాలతో పలు విషయాలపై అయోమయంలో పడే వయస్సు అది. దేనిమీద కూడా స్పష్టత వచ్చే వయస్సుకాదు.పైగా బాహ్య ప్రపంచం అనేది లేకపోవడం. ఇతరులతో సామాజిక సంబంధాల్లోకి వచ్చే వెసులుబాటు లేకపోవడం వారిని అంతర్ముఖులుగా తయారు చేస్తోంది. చదువులో పోటీపడలేని నిస్సహాయ స్థితికి విద్యార్థులు చేరుకుంటున్నారు. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు వారికి చాయిస్ లేకుండా చేస్తున్నారు.చదవడమో, చావడమో అనే అంతిమస్థితికి వారిని నెట్టేయడమే అసలు కారణం.

తెలుగు రాష్ట్రాల్లో కార్పొరేట్ కళాశాలల ధనదాహానికి ముక్కుపచ్చలారని విద్యార్థుల జీవితాలు బలైపోతున్నాయి. తమ పిల్లలు ఉన్నతంగా చదువుకోవాలన్న తల్లిదండ్రులకు చివరకు పిల్లలే లేకుండాపోతున్నారు. కార్పొరేట్ కళాశాలల్లో సెంట్రల్ జైళ్లను తలపించే విధంగా విద్యావ్యవస్థ ఉండడంతో మానసిక ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నారు. విద్యార్థులు హాయిగా చదువుకోవాల్సిన సమయంలో తమ జీవితాలను అర్ధాంతరంగా ఆర్పేసుకుంటున్నారు. ఇలాంటి విద్యార్థుల బలవన్మరణాలకు కొన్ని కళాశాలలు అడ్డాలుగా మారుతున్నాయి. అయినా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలంటే మార్కులు,ర్యాంకులేకాదు ఆత్మహత్యలు, విద్యార్థుల మరణాలు కూడా వినిపిస్తాయి. చదువుల తల్లి సరస్వతి కొలువై ఉండాల్సిన కళాశాలల్లో మరణ మృదంగాలు మోగుతున్నాయి. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోలేక భవనాలపై నుంచి దూకి చనిపోయే విద్యార్థులు కొంత మందైతే, ఫ్యాన్లకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్న విద్యార్థులు మరికొంత మంది. ఇరుకిరుగు గదుల్లో చాలీచాలని అన్నం పెడుతూ రోజుకు 12గంటలు, 13 గంటలు చదివించేలా తయారైన కార్పొరేట్ కళాశాలల టైంటేబుల్ చూస్తే అమ్మో అనిపిస్తుంది.ఇటు వారిటైం టేబుల్‌కు అనుగుణంగా చదవలేక,అటు ఆ విషయాలను తల్లిదండ్రులకు చెప్పలేక చాలామంది విద్యార్థులు వారిలో వారే కుమిలిపోతున్నారు. మరికొంత మంది ఈ మానసిక ఒత్తిడి నుంచి విముక్తి కలిగించుకోవడం కోసం ప్రాణాలను తీసేసుకుంటున్నారు.ఒకటి కాదు రెండు కాదు తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా కార్పొరేట్ కళాశాలల్లో విద్యావిధానం మాత్రం మారడం లేదు. మార్కుల వేటలో చివరకు తమ ప్రాణాలను బలిపెడుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే విద్యాలయాలు కాస్త స్మశానాలుగా మారే పరిస్థితి ఉంది. ఎంతో మంది భావితరాల పౌరులు తమ భవిష్యత్తును కోల్పోయే పరిస్థితి నెలకొంటోంది. ఇప్పటికైనా ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోకపోతే ఇంకా చాలామంది పిల్లలు తమప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం అయిన గుంటూరు, విజయవాడ,విశాఖపట్నం లాంటిచోట్ల మొత్తం కూడా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు దండిగా వచ్చాయి. వాటి మధ్య పోటీ కూడా పెరిగింది. ఆ కాలేజీలకు ర్యాంకులు వస్తున్నాయనే ఉద్దేశంతో వాటినే తల్లిదండ్రులు ఎంచుకుని తమపిల్లలను వాటిలో చేరుస్తున్నారు. అయితే ఫలితాల కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీలు విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెడుతున్నాయి.పుస్తకాలు పట్టుకుని చదువుతూ ఉండడం,రోజువారీ లేదా వారంవారీ పరీక్షలు రాయడం మాత్రమే వారి జీవితంగామారిపోయింది.బాహ్య ప్రపంచంతో దాదాపుగా సంబంధాలు, ఓ నిర్బంధ జీవితాన్ని గడుపుతున్న పరిస్థితి ఉంది. దాంతో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు.ఈ ఒత్తిడివల్ల విద్యార్థులు కోల్పోతున్న మానసిక స్థైర్యాన్ని అటు తల్లిదండ్రులు కానీ, ఇటువిద్యాసంస్థలు కానీ పట్టించుకోవడం లేదు. అలా ఒత్తిడికి గురవుతున్న వారికి కళాశాలలో సైకాలజిస్ట్‌తో అవగాహన సదస్సు కార్యక్రమాలు విద్యాసంస్థలు నిర్వహించడం లేదు. తమ పిల్లలు డాక్టర్ కావాలని, ఐఐటి సీటు రావాలని ఆశతో తల్లిదండ్రులు కార్పొరేట్ కాలేజీల వైపు

ఎం. సోమేశ్వరరావు

మొగ్గుచూపుతున్నారు. ఇంతకముందు ఇంజినీరింగ్ చదువులపై మోజు చూపేవారు. కానీ ఇంజినీరింగ్ విద్య మామూలు డిగ్రీ విద్యాస్థాయికి దిగజారిపోయింది. లెక్కకు మించి ఇంజినీరింగ్ కాలేజీలు రావడంతో మామూలు విద్యార్థి కూడా ఎలాగో ఇంజినీర్ అవుతున్నాడు. దాంతో నిరుద్యోగం కూడా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను పీడిస్తోంది. దీంతో తల్లిదండ్రులకు డాక్టర్ చదువుపై మక్కువ పెరిగింది. అదేవిధంగా ఐఐటిపై కూడా మోజు ఉంది. తమ పిల్లల స్థాయిని అంచనా వేయకుండా వారి ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తల్లిదండ్రులు కార్పొరేట్ కాలేజీల్లోకి తమ పిల్లలను నెడుతున్నారు. పిల్లల అభిప్రాయాలను కూడా తల్లిదండ్రులు వినడానికి సిద్ధపడడం లేదు.దీంతో విద్యార్థులకు మరోదారి లేక తనువు చాలిస్తున్నారు. ప్రతిభ గల విద్యార్థులతో తమ పిల్లల



ను పోల్చుకోవడం కూడా తల్లిదండ్రులు చేస్తున్నారు. ఐఐటి వచ్చిన పిల్లను లేదా మెడిసిన్‌లో చేరిన పిల్లలను చూపించి తమ పిల్లలపై ఒత్తిడి పెంచుతున్నారు. ఇతరపిల్లలకు వచ్చేమార్కులను చూపించి తమ పిల్లలను తల్లిదండ్రులు నిలదీస్తున్నారు.దీంతో పిల్లలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇతరులతో పోల్చడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. మార్కులు సాధించకపోతే జీవితమే లేనట్లుగా తల్లిదండ్రులుభావిస్తున్నారు.దాంతో తమ పిల్లలను 24 గంటలు పుస్తకాలు ముందు పెట్టుకుంటే తప్పవారు శాంతించడం లేదు. టీవీలను, క్రీడలను అటకెక్కిస్తున్నారు. ఇది పిల్లలకు తల్లిదండ్రుల పట్ల వైముఖ్యాన్ని కూడా పెంచుతోంది. ఇందులో తల్లుల ఆగ్రహానికి పిల్లలు తీవ్రంగా గురవుతున్న విషయం కూడా కాదనలేం. కార్పొరేట్ విద్యాసంస్థలు పెట్టె ఒత్తిడివల్ల చాలా మంది పిల్లలు వ్యతిరేకిస్తున్నారు.ఆటలు, పాటలు,సరదాలు అన్నీదూరం. ప్రధానంగా ఇంటర్మీడియేట్ నుండి విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. విద్య అనేది భవిష్యత్తుకు కీలకం. దాంతో ఇంటర్మీడియేట్ విద్యార్థులపై ఒత్తిడి తీవ్రంగా ఉంటోంది. లేలేత నూనూగు మీసాలతో పలు విషయాలపై అయోమయంలో పడే వయస్సు అది. దేనిమీద కూడా స్పష్టత వచ్చే వయస్సుకాదు.పైగా బాహ్య ప్రపంచం అనేది లేకపోవడం. ఇతరులతో సామాజిక సంబంధాల్లోకి వచ్చే వెసులుబాటు లేకపోవడం వారిని అంతర్ముఖులుగా తయారు చేస్తోంది. చదువులో పోటీపడలేని నిస్సహాయ స్థితికి విద్యార్థులు చేరుకుంటున్నారు. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు వారికి చాయిస్ లేకుండా చేస్తున్నారు.చదవడమో, చావడమో అనే అంతిమ స్థితికి వారిని నెట్టేయడమే అసలు కారణం.వారికి నచ్చినరంగంలో కాలు పెడితే ఆ రంగంలో పిల్లలు తమప్రతిభను ప్రదర్శించి ఆరంగంలో ఎదుగుతారనే భావన తల్లిదండ్రుల మనసుల నుంచి దాదాపుగా తొలిగిపోయింది. తమ పిల్లల అభిరుచిని బట్టి, చదువులో వారి స్థాయిని బట్టి కోర్సులను ఎంచుకోవాలనే వివేకం పూర్తిగా నశించింది.అందరూ డాక్టర్, ఇంజినీర్లో, కాలేరనే వివేచనా శక్తిని కోల్పోతున్నారు. అందుకే కార్పొరేట్ కాలేజీల వెంటపడుతున్నారు. ఈ విద్యాసంస్థల్లో కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీ జరుగుతున్నా సరైన నిబంధనలను పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోకపోవడం, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్, ఐఐటి లాంటి పేర్లతో తల్లిదండ్రులని మభ్యపెట్టి వారిదగ్గర నుండి లక్షలాది రూపాయలు దండుకుంటున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. దీనితో విద్యార్థులకు ఈ పరిస్థితి నెలకొంది. ఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వాటిపై ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు జరిగిన సంఘటనలపై అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా ఈవిద్యాసంస్థల పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్ల వారికి మరింతగా ఆజ్యంపోస్తున్నారు.విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఆడే విద్యాసంస్థలపై అధికారులు కఠినమైనచర్యలు తీసుకున్నప్పుడుమాత్రమే ఇవి సాధ్యం.గతంలో విద్యాసంస్థలకు విశాలమైనఆటస్థలంఉండేది. క్రీడాపరికరాలు విద్యాసంస్థల్లో ఉండేవి. ఓ ఆటల పీరియడ్ కూడా ఉండేది. దానికో టీచర్ కూడా ఉండేవాడు.జనవరి 26 వస్తుందంటే సాంస్కృతి కార్యక్రమాల సందడి ఉండేది. వ్యాసరచన పోటీలు, వక్తృత్వపోటీలుండేవి. ఆటల పోటీలు ఉండేవి. ఇవన్నీ విద్యార్థులు ఆయా రంగాల్లో జాతీయ స్థాయిలోనో, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధిస్తారని కాదు.పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా ఎదగడానికి పనికివస్తాయని మాత్రమేఉండేవి.కానీ ఇప్పుడు అపార్టుమెంట్లలో కూడా విద్యాసంస్థలు నడుస్తున్నాయి. గాలీ వెలుతురు సోకని ఇరుకు గదులు. పిల్లలకు ఏ రకంగానూ ఊపిరాడని వాతావరణం ఉంటోంది. ఏం మాట్లాడితే ఏ ముప్పు వస్తుందో అనే భయం మధ్య విద్యార్థులు చదువుకొంటున్నారు. రేపు తమ తల్లిదండ్రులు కోరుకున్నట్లు సీట్లురాకపోతే తాము ఎదుర్కోబోయే పరిస్థితి ఏమిటనే భయాందోళనలకు గురవుతున్నారు. ఎదురు మాట్లాడడం కాదు, తమ అభిప్రాయాలను వెల్లడించడానికి కూడా అవకాశం లేని నిర్బంధ స్థితిని కార్పొరేట్ విద్యాసంస్థలు తయారు చేశాయి. గతంలో పదో తరగతి తర్వాత ప్రభుత్వ కాలేజీల్లో సీటు వస్తే అదృష్టంగా భావించేవారు. ఎయిడెడ్, ప్రభుత్వ కళాశాలలో సీటు వస్తే గోల్డ్‌మెడల్ సాధించినట్లుఉండేది. ప్రభుత్వ పాఠశాలల్లోనూ కాలేజీల్లోనూ చదివినవారు చాలామంది ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారు. పెద్దగా డబ్బులు ఖర్చు కాకుండా గ్రామాల్లో ఉన్నా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో చదివినవారు సమాజంలో ఉన్నతస్థాయికి చేరుకున్నవారు చాలా మందే ఉన్నారు. తమ పిల్లవాడు చదువులో రాణించలేకపోతున్నాడని భావించినప్పుడు తల్లిదండ్రులు వేరేరంగానికి పంపించేవారు.కానీ ఇప్పుడు కార్పొరేట్ భూతం ఆవహించిన పాడుకాలం దాపురించింది. దీన్ని గుర్తించి తమ పిల్లలను సంఘజీవులుగా మలుచుకోవాలనే కోరిక తల్లిదండ్రులకు కలగకపోతే పరిస్థితి మరింత విషమిస్తుంది. ●

# ఎన్ని చట్టాలున్నా మహిళకు భద్రత కరవే!

డాక్టర్ ముచ్చుకోట సురేష్‌బాబు

చట్టాల గురించి కనీస అవగాహన దేశంలో ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యం. మహిళలపై దాడులు, లైంగిక హింసలు, వేధింపులు, భౌతికంగా నిర్మూలించడంలాంటి అఘాయిత్యాల నిరోధించడానికి ఇండియన్ పీనల్ కోడ్‌తోసహా ఎన్నో చట్టాలు ఉన్నాయి. కానీ అనునిత్యం దేశంలో ఎక్కడో ఒక చోట వారి మాన ప్రాణాలను నిలువరించలేకపోతున్నాయి. చట్టాలు ఎంత పటిష్టంగా ఉన్నా ఉన్మాదం వంద రెట్లు అధికంగా ఉంది. గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సతిసహగమన చట్టం, పోక్సో యాక్ట్, నిర్భయ చట్టం, దిశా, అశ్లీలత వ్యతిరేక చట్టాలు ఎన్నివచ్చినా అమ్మాయిలపై అఘాయిత్యాలను, ప్రేమోన్మాదుల దాడులను, ఆసిడ్, లైంగిక దాడులను నివారించలేకపోయాయి.ఇప్పటికైనా లోపం ఎక్కడుందో గ్రహిస్తే మంచిది.రోజురోజుకు పేట్రేగిపోతున్న అశ్లీల సినిమాలు, సాహిత్యం, ప్రకటనలు,కట్టడి చేయలేని ప్రభుత్వాలు అనవసర విషయాల పట్ల శ్రద్ధ చూపించడం, కేవలం ప్రచార ఆర్భాటాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప చేసిందేమి లేదు. దిశ చట్టం అమలులోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే దాదాపు ఇరవై మంది అమ్మాయిలు హత్యకుగురయ్యారు. అంటే వార్తలకందని, నిరక్షరాస్యులైన అబలలు ఎందరో? 'నాకు దక్కనిది మరెవ్వరికి దక్కొద్దు అనే ధోరణి ఇప్పుడు యువతలో బాగా పెరిగిపోతోంది. అదో హీరోయిజంలా ఫీలవుతోంది. శ్రద్ధగా చదువుకొని లైఫ్‌లో సెటిల్ అవ్వాల్సిన వయసులో చెడు ధోరణిలో పయనిస్తోంది. తాము ఏం చేసినా పెద్దగా శిక్షపడేదేమీ ఉండదన్న ఆలోచనలో ఉన్నట్లుగా అర్థమవుతోంది. ముఖ్యంగా ఈ ధోరణి దేశంలోని యువతలో బాగా కనిపిస్తోంది. దేశంలో పెడతోవ పట్టిన యువకుల మైండ్‌లో ఇది బలంగా స్థిరపడిపోయినట్లుగా కనిపిస్తోంది.అందుకే ప్రేమ పేరిట అమ్మాయిలపై నిత్యం దాడులకు పాల్పడుతూనే ఉన్నారు. ఇటువంటి వారిపట్ల సంఘటనలు జరిగినప్పుడే సీరియస్‌గా పరిగణిస్తోంది ప్రభుత్వం. ఏదో కొద్ది రోజులు హడావిడి చేసి వదిలేస్తుండడంతో యువతలో ఆ పెడ ధోరణి నానాటికీ పెరుగుతోంది.తాజాగా ప్రేమోన్మాదానికి మరో యువతిబలైంది. తనకు దక్కని ప్రేమ ఇంకెవరికి దక్కకూడదన్న ఉన్మాదంతో తెలుగు రాష్ట్రాల్లో హింసాప్రవృత్తి నానాటికీ పెరిగిపోతోంది. పరువు, ప్రతీకారం అంటూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని హత్యలకు పాల్పడటం సర్వసాధారణమైంది. మనదేశం సామాజికంగా ఇంకా వెనుకబడే ఉంది. చదువు,సంపాదన కోసం ఆడపిల్లలను కుటుంబాలకు దూరంగా పంపడం, తమకు నచ్చని ప్రేమ వివాహాలు చేసుకున్న వారిపై హత్యాయత్నాలు చేయడం దారుణం. ప్రభుఉసంక్షేమ పథకాల భారాన్ని మద్యం అమ్మకాల ద్వారా పూడ్చుకోవాలని చూస్తుంటే విచ్చలవిడితనం, నేరప్రవృత్తి పెరుగుతుంది. ప్రభుత్వం తరపున ఇదే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తే భవిష్యత్తులో మరిన్నిహత్యలు తప్పవేమో.ఇప్పటికైనా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని స్పందించాల్సిన అవసరంఎంతైనా ఉందని దేశ ప్రజలు కోరుతున్నారు. మానవత్వం మరిచి క్రూరంగా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. ప్రభుత్వం ఎన్ని కఠినమైన చట్టాలు చేసినా,చుట్టూ ఉన్న సమాజం మనుషులలో మార్పురానిది ప్రయోజనం లేదు. ●

# సామాజిక మాధ్యమాల విషవలయంలో సమాజం!



మేకిరి దామోదర్

ఆధునిక సాంకేతికపరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక సామాజిక మాధ్యమాలు ఆరంభంలో స్వేచ్ఛాయుత భావ ప్రకటన సాధనాలుగా ప్రాచుర్యం పొందినాయి. ప్రజలమధ్య స్నేహ సంబంధాల నిలయంగా గుర్తింపు పొందినాయి. కానీ వాటిలో నేడు కుప్పలు తిప్పలుగా పొంగిపొర్లుతున్న అర్ధసత్యాలు, అసత్యాలు, తప్పుడు, అభ్యంతరకర సమాచారం, దృశ్యాలతో మురికి నీటి గుంటలను తలపిస్తున్నాయి. అంతేకాదు రాజకీయ ప్రేరేపిత పుక్కిటిపురాణాలు, కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేష వ్యాఖ్యానాలు రాజ్యాంగ వ్యవస్థలను కూడా వదలకుండా విలువ, స్వయం ప్రతిపత్తి తగ్గించే ఉద్దేశపూర్వక వ్యాఖ్యానాలకు వేదికలవుతున్నాయి. ప్రజాసంఘాల మధ్య వైషమ్యాలు ఏర్పడేలా నకిలీవార్తలు, మహిళా అల్పసంఖ్యాక వర్గాల జీవన, గౌరవ భద్రతలకు ప్రమాదం ఏర్పడేలా సందేశాలు సామాజిక మాధ్యమాల్లో నిత్యం స్వైరవిహారం చేస్తున్నాయి.రాజకీయ వర్గాలు వారి ప్రభావం కోసం, పాలకవర్గాలు అసమ్మతి స్వరాలను అణచివేయడానికి నిఘా నేత్రాలు, వేధింపులు, బూటకపు కథనాలను చూస్తున్నాం. సామాజిక మాధ్యమాలు ఏవైనా సరే వ్యక్తిగత గోప్యతకు తిలోదాకాలిస్తూ కట్టుతప్పుతున్న మాధ్యమాలను నియంత్రించడం అత్యవశ్యకమైంది. సామాజిక మాధ్యమాల ప్రవాహంలో నేటితరం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు,కంప్యూటర్ల వినియోగంలో అత్యధిక సమయం అంటే రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎక్కువ కాలం గడుపుతుండడంతో మానసిక రుగ్మతల పాలవుతున్నారు. విచక్షణ కోల్పోయి హింసాత్మక సంఘటనలకు వెనుకాడడం లేదు. అంతేకాదు సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక మాధ్యమాల మూలంగా మనుషుల మధ్య, కుటుంబాల మధ్య అంతరాలు పెరిగిపోతున్నాయి. ఈ సమస్య ఎంత తీవ్రతరమైందంటే పొద్దస్తమానం వాటిలోనే తలమునకలై వాటికి బానిసలవుతున్నారు. దాని ఫలితంగా బంధాలు, అనుబంధాలు విచ్ఛిన్నమవుతున్నాయి. విఘాతం ఏర్పడుతుంది. చిన్న,పెద్ద, ఆడ,మగ అనే తేడా లేకుండా అనారోగ్యం, మానసిక రుగ్మతలు, చదువులో ఆసక్తితగ్గి విలువైన భవిష్యత్తును కోల్పోతున్నారు. ముఖ్యంగా యువత వారి లక్ష్యాన్ని, వ్యక్తిగత కుటుంబ బాధ్యతలను విస్మరిస్తున్నారు. తమ అత్యంత విలువైన జీవితాలను వారిచేతుల్లో లేకుండా, సామాజిక మాధ్యమాల చక్రబంధంలో బంధీలవుతున్నారు.వాస్తవానికి ప్రజా సమూహాలు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండలేరా? విజ్ఞతతో ఆలోచించండి. మన చేతుల్లో మనం ఉన్నామా? ఒకసారి సమీక్షించుకోవాలి. వాటి భ్రమలో పడిపోయి విలువైన కాలాన్ని వృధా చేయడం వల్ల ఏం సాధించగలుగుతున్నాం ఆలోచించండి. వాటిలో పడిపోవాల్సిన అవసరంలేదు. వాస్తవాలు ఏమిటి అని విచక్షణతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. నేటితరం సమాజం మీ



చేతుల్లోనే మీరున్నారా!ప్రశ్నించుకోండి?రోజురోజుకు పెరిగిపోతున్న డిజిటల్ ఉపకరణాల వినియోగం మూలంగా సమాజానికి మంచి కన్నా చెడునే ఎక్కువగా అంటగడుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. సామాజిక మాధ్యమాలకు, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవుతున్న పిల్లలు,యువత వాస్తవ ప్రపంచానికిదూరంగా, బంధాలను బాధ్యతలను విస్మరిస్తున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అలాగే వారిలో సహజసిద్ధ సృజనాత్మకత, వినూత్నత, క్రియేటివిటీ తగ్గిపోతుంది. చదువుల, కెరియర్‌పట్ల ఆసక్తి సన్నగిల్లుతుంది.అంతేకాదుమానసిక ఒత్తిళ్లు, చికాకులు, ఆందోళనలు వంటి మానసిక రుగ్మతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తన యూట్యూబ్ ఛానల్‌కు వ్యూస్ పెరగలేదని, లైకులు, షేర్లు పెరగలేదని మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు వింటుంటే ఈ సమాజం ఎటుపోతుందని బాధేస్తుంది. ఏమి చేయలేమా? ఇంత తీవ్రంగా పెరిగిపోతున్న స్మార్ట్ తరగతులు పరాకాష్ఠకు చేరి నగరాలు,పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండాపోతుంది. నేటితరాన్ని వీటి భారీనుంచి కాపాడుకోవడానికి కొన్ని నగరాల్లో, పట్టణాల్లో ప్రత్యేకంగా స్మార్ట్‌ఫోన్ డి అడిక్షన్ సెంటర్లు పెట్టుతున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో ఆలోచించాల్సి ఉంది.సామాజిక మాధ్యమాలు స్మార్ట్‌ఫోన్లు, యాప్‌ల పుణ్యమా అని విపరీతమైన సమాచారం కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతుంది. అందులో నిజమేదో, అబద్ధం ఏదో, పనికొచ్చేది ఏదో, పనికిరానిదేదో తెలుసుకోలేకపోతున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రామ్ ఒక దాంట్లోనుంచి ఇంకా అకౌంట్లోకి సమాచారాన్ని తోసేస్తూ పనిని,సమయాన్ని వృధా చేస్తున్నారు. ఆ మాధ్యమాల వలలోపడి విలవిలాడుతున్నారు. సమాజమా మీచేతుల్లో మీరు ఉన్నారా! సామాజిక మాధ్యమాలలో బంధీ అయ్యారా ఆలోచించుకోండి. వీటిలోని సమాచారం ఏది మనకు ముఖ్యమో, ఏదికాదో దేనికి స్పందించాలో దేనికి స్పందించకూడదో తెలుసుకోవాల్సిందే మనమే. కనపడిన ప్రతిదాన్ని నమ్ముకుంటూ పోవడం కాదు. ఏది సత్యమో ఏది అసత్యమో తెలుసుకొని మసులుకోవాలి.మన చేతుల్లో మనం ఉన్నామా,మనం ఇంకొకరి చేతిలో కీలు బొమ్మగా మారినామా ప్రశ్నించుకొని పయనించాల్సి ఉంది. యుద్ధంలో వేలమంది వీరులను హతమార్చే వాడికన్నా తన మనసును తానుజయించే ఆధీనంలో ఉంచుకునేవాడే నిజమైన వీరుడు. తనను తాను వశపరుచుకోగలిగిన మనిషిని శత్రువులుసైతం ప్రభావితం చేయలేరు. అంతేకాదు అలాంటి వ్యక్తి విజయాలను అపజయాలుగా మార్చనూలేరు. కాలాన్ని వృధా చేయడమంటే నిన్ను నువ్వు దోపిడీ చేసుకోవడమే అనేవాస్తవాన్ని నేటితరం గ్రహించాలి. కట్టుతప్పుతున్న సామాజిక మాధ్యమాలను కఠిన చట్టాలతో నియంత్రించాలి. సమాజం ఆ మాధ్యమాల విషకౌగిలోంచి బయటపడి, విలువైన కాలాన్ని సద్వినియోగపరుచుకోవాలి. నేనెందు ఓడిపోతున్నాని మనిషి అడిగిన ప్రశ్నకు కాలంచెప్పిన సమాధానం. ఎండా, వాన, కాలరాత్రి, కఠినమైన పరిస్థితి. ఏదైనా రానీ నేడు ఆగక నడుస్తూనే ఉంటాను.అందుకే నేనెప్పుడూ ఓడిపోను. నువ్వు కూడా నాతో నడిచి చూడు ఎప్పటికీ ఓడిపోవు. అన్నదట కాలం. నిర్లక్ష్యంగా కాలాన్ని వృధా చేసే నేటితరమా ఒక్కసారి విచక్షణతో ఆలోచించండి. రాజుకైనా పేదకైనా, ధనవంతుడికైనా దరిద్రుడికైనా కాలం రోజుకు 24 గంటలే. దానిని సద్వినియోగపరుచుకోవాలి. అనవసర సామాజిక మాధ్యమాల విషకౌగిట్లో కాలాన్ని కరగనివ్వకండి. మీ విలువైన జీవితాలకు సార్థకత చేకూర్చండి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



## కనుల పండుగగా శ్రీఅనంత పద్మనాభ స్వామి తెప్పోత్సవం






13లో

# పెట్టుబడులకు ఏపీ ఆకర్షణీయ గమ్యస్థానం

### జీఐఎస్‌తో రాష్ట్రంలో 6 లక్షల ఉద్యోగాలు : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆకర్షణీయమైన గమ్యస్థానమని రెండు రోజుల క్రితం విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్‌లో పలు పారిశ్రామిక దిగ్గజ సంస్థలు 13.41 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్రం ఆర్థికాభివృద్ధి సాధించడంతోపాటు రాష్ట్రంలో యువతకు 6లక్ష పైగా ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. రికార్డు స్థాయిలో జరిగిన 378 ఒప్పందాలు రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని అన్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమయ్యే సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఉన్నత శిఖరాలకు చేరుకోనున్న రాష్ట్ర అభివృద్ధి విశాఖ జీఐఎస్-2023తో రాష్ట్ర స్వరూపమే మారునుందని విజయసాయిరెడ్డి అన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం ఉన్నత శిఖరాలకు చేరుకోనుందని అన్నారు. విశాఖ జీఐఎస్ ఘన విజయం సాధించడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అబివృద్ధి లో దూసుకుపోనుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని ఆయన అన్నారు.

# యాదవులకు ఉన్నత పదవుల్లో అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ వైసీపీ

### టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం సవేరా ఫంక్షన్ హాల్‌లో జరిగిన గ్రాడ్యుయేషన్ శాసనమండలి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషి చేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా టీటీడీ చైర్మన్ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కోఆర్డినేటర్‌గా వైవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైస్సార్సీపీ పార్టీ తరుపున బలపర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పార్టీ తరుపున పోటీ చేస్తున్న సీతంరాజు తరుపున పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో





గెలిపించి శాసనమండలిలో మన పార్టీ బలాన్ని మరింతగా పెంచాలని కోరారు. ఉత్తరాంధ్ర ప్రాంతం విశాఖపట్నంను ఎగ్జిక్యూటివ్ రాజధానికి ఎంతో అనువైన ప్రాంతం అని అన్నారు. యాదవులకు పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం సన్నిధి గొల్ల వంపారంపర్య హక్కుతో పాటు అనేక పదవులలో ఉన్నత అవకాశాలు కల్పించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి తోడుగా నిలివాలని తెలియజేశారు. విశాఖలో యాదవులకు మేయర్‌గా గొలగాని హరివెంకటకుమారికి ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం పెద్దలు నాయకులు, శాలువా వేసి గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి యాదవ ప్రతినిధులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాదవ పెద్దలు విశాఖ శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల యాదవులు యాదవ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించిన ఆడారి

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా గడప గడపకు తిరిగి విస్తృతంగా ప్రచారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ నిర్వహించారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ముత యమాంబ కాలనీ దయానందనగర్, రాజీవ్‌కాలనీ దయానందనగర్, రాజీవ్ కాలనీ, 56వ వార్డు నందు ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఆడారి శ్రీనివాసరావు, 56వ వార్డు అధ్యక్షులు వారితో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసిమార్చి





13న జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్సార్సీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని వారికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సచివాలయం కనీ వ్నర్లు, ఆర్పీలు, గృహసారధులు, మహిళలు నాయకులు, వాలంటీర్స్, కార్యకర్తలు యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

# న్యాయవాదుల కష్టాన్ని గుర్తించిన వ్యక్తి సీఎం జగన్మోహన్‌రెడ్డి

విశాఖపట్నం, మార్చి 5 ప్రభాతవార్త



న్యాయవాదల కష్టాన్ని తొలిసారిగా గుర్తించింది జగన్మోహన్‌రెడ్డి అని ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించి చూపించాలని వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మధ్యాహ్నం జిల్లా వైసీపీ న్యాయ విభాగం సర్వసభ్య సమావేశం సీతమ్మదారలోని క్షత్రియ కళ్యాణమండపంలో జరిగింది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన ప్రసంగించారు. న్యాయవాదల కష్టాలను గుర్తించి స్కీం ద్వారా గౌరవ వేతనాన్ని అందిస్తున్న తొలి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. దేశంలో ఈ విధంగా ఆలోచన చేసినవారు రాజశేఖర్‌రెడ్డి అని, తర్వాత జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా న్యాయవాద వృత్తిలో ఉన్నవారు చనిపోతే వారికి పరిహారం అందేలా జగన్ ఆలోచిస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. దేశ ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన పారిశ్రామికవేత్తలు ఎంఓయూలపై జగన పై నమ్మక ంతో సంతకం చేశారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికల్లో కూడా వైసీపీ గెలిపించి జగన్మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమం రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలకు తెలియజేయాలన్నారు జగన్ హయంలో శ్రీ సిమెంటు, బ్లూ స్టార్ వంటి పరిశ్రమలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఎన్నో ఇన్వెస్ట్మెంట్లు జరుగుతూ ఉంటే రాష్ట్రాన్ని అమ్మేస్తున్నారని కబ్జా చేసేస్తున్నారు. అంటూ ఎల్లో మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తనను గెలిపిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎంవివి సత్యనారాయణ, పంచకర్ల రమేష్‌బాబు, కె కె రాజు, వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు జిఎంరెడ్డి, విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ రాంబాబు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమోహన్, లీగల్సన్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి అధిక సంఖ్యలో న్యాయవాదుల తదితరులు పాల్గొన్నారు.

# నాయకా... ఎలా ఉన్నావ్వు... వైకాపా నేత వీసంను పలకరించిన మంత్రి బూడి

### సుధాకర్ గెలవాలి ... కష్టపడండి...



నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త

నాయకా ఎలా ఉన్నావంటూ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణను రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పలకరిస్తూ బాగున్నావా తమ్ముడంటూ దగ్గరకు తీసుకున్నారు. అనకాపల్లి నుంచి విజయవాడ వైపు మిగతా 7లో



# వైభవ్ విశేష జ్యూయలరీ కలెక్షన్ ప్రదర్శన



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

వైభవ్ జ్యూలయర్స్ లార్డ్స్ హాల్, డివి వెల్‌కమ్ హోటల్ గ్రాండ బే విశాఖలో నిర్వహించుచున్న విశేష ఉబర్ ఎక్స్‌క్యూసివ్ ఫైన్ జ్యూలరీ ప్రదర్శన, అమ్మకమును విశేష అతిధులు కస్టమర్లచే ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఇన్‌స్పైర్ట్ హ్యాండ్ క్రాఫ్టెడ్ క్యూరేటర్ డిజైనుల మిగతా 7లో



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

### విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు



విశాఖపట్నం , మార్చి 5, ప్రభాతవార్త



ఈనెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతీ ఒక్కరూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు నియోజకవర్గం పార్టీ శ్రేణులకు సూచించారు. ఈమేరకు మాధవధార మాధవస్వామి కళ్యాణ మండపంలో ఆదివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం అత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు చిక్కాల రామారావు, మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి ప్రతి ఒక్కరూ పనిచేసి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మిగతా7లో

### దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న

# కానిస్టేబుల్‌ను పరామర్శించిన సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



వాచ్‌మెన్ దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కానిస్టేబుల్‌ను విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ పరామర్శించారు. కాకానినగర్ సాయి ప్రియ అపార్ట్మెంట్ కాపలా దారునిగా ఉంటున్న గోపి నాథ్ మద్యం మత్తులో రూమ్‌ను విరగ్గొట్టి గొడవ చేస్తున్నట్లు దయల్ 100కు ఫిర్యాదు అందింది. ఈమేరకు ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ కృష్ణారావు, కిషోర్‌లు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. మద్యం మత్తులోహల్చల్ చేస్తున్న వాచ్‌మెన్‌ను వారించే ప్రయత్నం చేయగా అతని చేతిలో దాడికి గురయ్యారు. ఈ ఘటనలో ఒకరు తీవ్రమైన మిగతా 7లో

# రాష్ట్రంలో ఉద్యోగులను మోసం చేస్తున్న సీఎం జగన్

### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం మార్చి 5, (ప్రభాతవార్త)

రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మోసం చేస్తున్నారని మాజీ మంత్రి టిడిపి పొలిటీ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాకు ఒక్క వీడియోను విడుదల చేశారు. రాష్ట్రం విడిపోయినప్పుడు లోటు బడ్జెట్ వున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో సమన్వయంతో పని చేశారన్నారు. రాష్ట్రంలో మళ్లీ పరిపాలనలో నిలదొక్కు ఎందుకు.. ఎంతో సహకరించాడన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు ఉద్యోగులు ఎంతో సహకారంతో పని చేస్తున్నారని గుర్తించి, రాష్ట్రం విడిపోయిన తర్వాత హైదరాబాద్ నుంచి వస్తున్న ఉద్యోగులకు బస్సులు, రైతు వేయడంతో పాటు వారానికి మిగతా7లో

# కోడి చెత్తను అమ్ముతున్న అధికారపార్టీ వారిపై చర్యలు తీసుకోవాలి

### -సమాచార పరిరక్షణ సమితి



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

ప్రమాదకరమైన కోడి చెత్తను సేకరించి రొయ్యిల చెరువులకు అమ్ముకుంటున్న అధికార పార్టీ, వారికి సహకరిస్తున్న జీవీఎంసీ అధికారులపై చర ్యలు తీసుకోవాలని సమాచార పరిరక్షణ సమితి కన్వీనర్ కొమర కృష్ణకుమార్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆదివారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌నుంచి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ నగరంలో అనధికారికంగా అతి ప్రమాదకరమైన కోడి చెత్త వ్యాపారం యేధశ్చగా జరుగుతుందని అధికార పార్టీకి చెందిన వారే ఇందులో కీలక సూత్రధారులుగా మారి లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ చెత్తను నగరంలోని అన్ని చికెన్ సెంటర్ల నుంచి పెద్ద పెద్ద బొలారో వాహనాలలో సేకరించి చేపల చెరువులకు అమ్ముకుంటున్నారని 6నెలల్లో పెరగాల్సిన చాపలు, దీనిని తిని నెలా రెండు నెలల వ్యవధిలో పెరగడంతో పెంపకం దారులకు బాగా ఆదాయవనరులగా మారిందన్నారు. కాని ఆ చేపలు తిన్న ప్రజల రోగాలు బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని డాక్టర్లు హెచ్చరిస్తున్నారన్నారు. వాస్తవానికి ఈ చెత్తను సేకరించి కొమ్మాది దగ్గర గల మారికవలసలోని డంపింగ్ యార్డుకి తరలించడానికి కాంట్రాక్టర్లు ఉన్నప్పటికి అలా జరగడం మిగతా7లో

# భూకబ్జాలు కప్పి పుచ్చుకోవడానికి ఎమ్మెల్సీ ఓట్ల కోసమే సమ్మిట్

### మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖలో వైసీపీ నేతల చేస్తున్న భూదందా కప్పి పుచ్చుకోవడానికి ఎమ్మెల్సీ ఎన్నికలలో యువత ఓట్ల కోసం సమ్మిట్ నిర్వహించారని టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం టిడిపి జిల్లా కారా ్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఆరు నెలలు ముందే పాలసి ప్రకటించి సమ్మిట్ పెట్టారని ఏ విధమైన పాలసి ఇక్కడ ప్రకటించలేదని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్ళ సంక్షేమం అంటూ మరొకటి చూడలేదని కనీసం ఇప్పుడైనా అభివృద్ధి మీద దృష్టి పెట్టారని తెలిపారు. కాని ఇవ్వన్ని కార్యరూపం దాల్చాల న్నారు. టిడిపి హాయాంలో జరిగిన ఒప్పందాలను వైసీపీ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. లూలూ గ్రూప్, టెంపుల్ టన్ కంపెనీలకు మిగతా7లో

# నష్టపోయిన గిరిజన రైతులకు ఉపాధి కోల్పోకుండా సింహాచలం దేవస్థానం ఆవులను పంపిణీకి చర్యలు

**అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ వెల్లడి**

పాడేరు, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త



అక్టోబర్, నవంబర్ నెలల్లో పిడుగులు పడి పశువులు మృత్యువాత పడటంతో వాటితో ఉపాధి పొందుతున్న గిరిజన రైతులు ఉపాధి కోల్పోకుండా రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో పోలీస్‌శాఖ వినూత్న రీతిలో చనిపోయిన ఆవులు స్థానంలో ఆవులను అందజేసి గిరిజనరైతులకు అండగా ఉండేలా అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ఎన్నడూ లేని విధంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.దీంతో బాధిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే. .ఏజెన్సీలో అక్టోబర్,నవంబర్ మాసాల్లో పిడుగులు పడుతూ వర్షాలు కురుస్తూ ఉంటాయి.అయితే పిడుగుల దాటికి వందలాది పశువులు మృత్యువాత పడుతూ వాటిపై ఉపాధి పొందుతున్న గిరిజన రైతులు ఉపాధి కోల్పోతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ వస్తున్నారు.వీటిని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆవులను నష్టపోయిన రైతులకు ఏదో విధంగా సహాయం అందించాలనే దృఢసంకల్పంతో సింహాచలం దేవస్థానం ఉన్నతధికారులను అలాగే పశుసంవర్ధకశాఖ అధికారులను ఎస్పీ సంప్రదించి పిడుగుల దాటికి ఆవులు మృతి చెందటంతో వారికి రీ ప్లేస్‌మెంట్‌గా ఆవులనే అందించి వారికి ఉపాధికి సహకరించాలనే కోరారు.దీంతో సింహాచలం దేవస్థానం ఏజెన్సీ ప్రాంత వాతావరణానికి అనుకూలంగా ఉండే ఆవులను రైతులకు అందించడానికి దేవస్థానం అధికారులు అంగీకరించారు.దీంతో ఇటీవల పెదబయిలు మండలం ఇంజరి,చింతలవీధి తదితర మారుమూల గిరిజన గ్రామాల్లో పిడుగులు పడి ఆవులు మృత్యువాత పడ్డాయి.ఈ ఆవులను నష్టపోయిన సుమారు 50 గిరిజన కుటుంబాలను పోలీస్ శాఖ గుర్తించిందని వీరందరికీ 120 ఆవులను ఇందులో 75 ఫీమేల్ ఆవులు,45 మేల్ ఆవులను అందజేయడానికి నిర్ణయించామని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.గుర్తించిన 50 కుటుంబాలను ఎస్పీ సతీష్‌కుమార్ ప్రత్యేక ఆర్టీసి బస్సును ఏర్పాటు చేసి సింహాచలం పంపించారు.అక్కడ దేవస్థానం అధికారులు అందజేయనున్న 120 ఆవులను ప్రత్యేక వాహనంలో ఆయా గిరిజన రైతుల గ్రామాలకు ఆవులను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తరలించనున్నామని అయితే ఏజెన్సీ వాతావరణంకు అనుకూలంగా ఉండే ఆవులను సింహాచలం దేవస్థానం అందించనుందని ఎస్పీ సతీష్‌కుమార్ పేర్కొన్నారు.ఆవులను కోల్పోయిన గిరిజన రైతులకు ఉపాధితో పాటు భరోసాగా ఉండేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎస్పీ సతీష్‌కుమార్ తెలియజేసారు. ఈ విలేకరుల సమావేశంలో పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ పాల్గొన్నారు.

# యశోధ స్కూల్‌లో మెగా రక్తదాన శిబిరం



గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త

గాజువాక యశోద స్కూల్లో పల్లా కార్తీక్ హెల్పింగ్ హ్యాండ్స్ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి పల్లా కార్తీక్ మాట్లాడుతూ గాజువాకలో గల అమ్మ బ్లడ్ బ్యాంకు సహకారంతో బ్లడ్ క్యాంప్‌ను నిర్వహించామని తెలిపారు. రానున్న రోజుల్లో బ్లడ్ క్యాంపు కార్యక్రమాలతో పాటు, పలు సేవా కార్యక్రమాలతో పాటు, పలు సేవా కార్యక్రమాలు చేపట్టబోతున్నామని అలాగే పచ్చదనం పారిశుద్ధ్యం మీద పలు కార్యక్రమాలు చేయదలుచుకున్నామని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పల్లా శంకర్‌రావు, పల్లా పవన్, పల్లా కార్తీక్ హెల్పింగ్ యువత ట్రస్ట్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేపాడ చిరంజీవిని గెలిపించండి : పల్లా శ్రీనివాసరావు

గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త



పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో నిరంకుశ వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. భవిష్యత్తును అంధకారం చేసిన ఈ వైకాపా ప్రభుత్వానికి మార్చి 13న జరగబోవు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యంగా నిరుద్యోగ యువత తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని చెప్పారు. ఆదివారం 73వ వార్డు పరిధి ఆ దర్శగ్రౌండ్‌లో ప్రచారంలో భాగంగా ఓటర్లను కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రసాదుల శ్రీనివాస్, గాజువాక తెలుగు యువత అధ్యక్షులు బలగ బాలునాయుడు, నమ్మి సింహాద్రి, లక్ష్మీ నారాయణ, జ్యోతి వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేపాడ చింజీవిరావుకి మెదటి ఓటు ప్రాధాన్యతన ఇచ్చి గెలిపించాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ కోరారు. జీవీఎంసీ 87వ వార్డు పరిధి నిర్వాశిత కాలనీ లక్ష్మీపురం కాలనీ, అంబేద్కర్ కాలనీ, రామకృష్ణ పబ్లిక్ స్కూల్ వద్ద నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా అభివృద్ధి జరగాలంటే టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని మనం గెలిపించుకోవల్సిన బాధ్యత ఉందని ప్రస్తుత రాజకీయాలు కక్ష సాధింపులకే తప్ప అభివృద్ధి కోసం పాటుపడటం లేదన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, నిరుద్యోగులకి ఉపాధి కల్పన కోసం కృషి చేయగల సమర్ధుడు అని తప్పకుండా వేపాడ చిరంజీవిరావుకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో శిరసపల్లి బాబూరావు, బొండా అప్పలనాయుడు, ఎం.గోవింద, హనుమంతు, సీహెచ్ నూకరాజు, ఎ.పోలరావు, సుందరపు అప్పలరాజు, కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాజువాక మండల ఆర్యవైశ్య నూతన కార్యవర్గం ఏర్పాటు

గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త



గాజువాక ఆర్యవైశ్య సంఘం, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాజువాక మండల ఆర్యవైశ్య నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటయింది. అధ్య క్షులు గా గునిశెట్టి అప్పలసత్యనారాయణగుప్తా, ప్రధాన కార్యదర్శిగా కారుమూరి రామకృష్ణ, కోశాధికారిగా కట్ల సత్యానందం, గంట్యాడ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా సిరం రామారావు, కోశాధికారిగా చెరుకూరి వెంకటరమణ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా సంఘం అధ్యక్షులు కట్ల వెంకటసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నున్న మహేష్, ఆంధ్రప్రదేశ్ మహాసభ కార్యదర్శి గుండిన రఘునాధ గుప్తా విచ్చేశారు. అతిథులు సమక్షంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. పేదలను ఆదుకోవాలని, పేదవారికి సహాయం చేయాలని సూచించారు. వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు కొలుకూరి మండరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త

గాజువాక 100 అడుగుల రోడ్డులో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కార్యాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న టెలీకాలర్స్ పనితీరు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి పూర్ణచందర్రావు, 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, బ్రహ్మయ్య, శ్రీమతి వరంకసం ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# కాపు కళ్యాణమండపానికి ఆర్థికసాయం చేసిన బీజెపి నేత కెసిఆర్

గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త



గాజువాక పాత కర్ణవానిపాలెం శ్రీకృష్ణదేవరాయ నూతన ఏపీ కళ్యాణమండపానికి బీజెపి నేత, ఎయిర్ పోర్టు అడ్వైజరీ కమిటీ సభ్యులు కరణంరెడ్డి నర్సింగరావు 2లక్షల రుపాయల ఆర్థిక సాయం చేశారు. కళ్యాణ మండపం హెడ్ కమిటీ చైర్మన్ గుడివాడ అప్పన్న, గండం వెంకటరావు, కర్రి నాగేశ్వరరావులకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా అప్పన్న మాట్లాడుతూ కాపు సంఘం సీనియర్ నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు నూతన ఏపీ కళ్యాణ మండపం నిమిత్తం రెండు లక్షల రూపాయలు చెక్ ఇవ్వడాని పాత తల్లిదండ్రుల పేరు మీద మొత్తం 5లక్షలు ఇస్తారని హామీ ఇచ్చారని అన్నారు. కొన్నేళ్లగా కాపు కులంలో ఎవరికీ ఏ ఆపద వచ్చిన నేనున్నాని ముందుకు వచ్చి ఆదుకునే మొదటి వ్యక్తి నరసింగరావు అని కొనియాడారు. కరోనా సమయంలో మరణించిన కాపు కుటుంబ సభ్యులను కూడా ఆదుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు కర్రి నాగేశ్వరరావు, ఇందల ఈశ్వరరావు, జగదీశ్, శంకర్రావు, ప్రభాకర్రావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ ఇంటింటి ప్రచారం

గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త

టీడీపీ ఇంటింటా ప్రచారం ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని కోరుతూ విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త సాగాపు రామారావు ఇంటి నుండి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. పట్టభద్రులు అందరిని ఇంటింటికి వెళ్లి కలిసి మొదటి ఓటు ప్రాధాన్యతగా టీడీపీ అభ్యర్థి చిరంజీవిరావుకి వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పూర్ణచంద్ర, విజయకుమార్, లక్ష్మణరావు, డీవీ సత్యారావు, జగన్, కాలనీ పెద్దలు సత్యనారాయణ, మూర్తి, వెంకటేశ్వరరావు, నీలకంఠ, చెన్నయ్య, సూరిమోహన్ పాల్గొన్నారు.

# ప్రచారంలో జోష్ పెంచిన బీజెపి అభ్యర్థి ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్

**ఉక్కు కర్మాగారాన్ని అభివృద్ధి చేస్తా**

గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త



గాజువాక కూర్మన్నపాలెం రావులచెరువు వాకింగ్ ట్రాక్, ఉక్కునగరం తృష్ణ మైదానం క్రికెట్ స్టేడియం వద్ద ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్ తనకు మెదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఉక్కు కర్మాగారాన్ని గతంలో వాజ్‌పాయి ప్రభుత్వం 1333 కోట్లు ఇచ్చి ఆదుకుందని ప్రస్తుతం ప్రధాని మోదీ కూడా ఆదుకుంటారని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కేవలం బీజెపి వలనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు, కృష్ణంరాజు, శంకర్‌రావు, యల్లాజీరావు, శ్రీదేవి, శ్రీరామ్మూర్తి, ప్రసాద్‌శర్మ, రోహిణి, రాజేశ్వరి, పద్మ, శోభారాణి పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర అధ్యక్షులకు వినతులు

రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త



సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించాలంటూ ఆదివారం విశాఖపట్ట ణంలో జరిగిన ఆత్మీయ సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కాకర్ల వెంకటర్రామిరెడ్డికి అల్లూరి జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ చెక్కా రమేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వినతిపత్రంలో సమస్యలు ఇలా ఉన్నాయి. సెల్ సిగ్నల్ సరిగా లేని కారణంగా బయోమెట్రిక్, పేసియల్ హాజరు మినహాయింపు, ఎన్నికల బియల్ఓల విధుల్లో మినహాయింపు, గ్రేడ్.5 పంచాయతీ కార్యదర్శికి డిడిఓ హోదా, స్పష్టమైన ప్రమోషన్ చానల్ కల్పించడం, ఏరియల్, ఇంక్రిమెంట్లు, బదిలీలు కల్పన, సిగ్నల్ లేని సచివాలయాలకు బియస్ఎన్ఎల్ సిగ్నల్ ఏర్పాటు, మహిళా పోలీసులకు రాత్రి విధుల్లో మినహాయింపు, రాజకీయ ఒత్తిడులు, దాడులు లేకుండా చూడటం, కారుణ్యనియామకాలు, రెండేళ్ళు సర్వీసు పూర్తి చేసుకుని వారిని సర్వీసు రెగ్యులర్ చేయాలని వంటి సమస్యలను ఆవినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ చెక్కా రమేష్, వర్కింగ్ ప్రసిడెంట్ సోముల కిషోర్‌కుమార్, వైస్ ప్రసిడెంట్ పొట్టబోయిన శ్రీనివాస్‌దొర, సింహాద్రి, రామరాజు, గంగవరం, చింతూరు మండలాల సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నేత రాజా మృతి పట్ల నివాళులు



రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్‌చార్జి వరుపుల రాజా శనివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం రాజవొమ్మంగి మండలం నుండి టిడిపి నేతలు ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి గ్రామంలో రాజా నివాసానికి వెళ్ళి పార్థివదేహానికి నివాళులను అర్పించి కుటుంబీకులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, రాజవొమ్మంగి మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, రైతు అధ్యక్షులు పెదిరెడ్ల సత్యనారాయణ (సత్తిబాబు), కార్యకర్తలు మరిచర్ల శ్రీనివాస్,, ఊటా చిన్న, బంగారు కుశరాజు పాల్గొన్నారు.

# లోదొడ్డిలో జియో సెల్‌టవర్ నిర్మాణానికి ఏర్పాట్లు

రాజవొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచా యతీలో గల ఐదు గ్రామాల ప్రజలు సెల్ సిగ్నల్ లేక అనేక ఇబ్బందులు పడటం జరిగేది. లోదొడ్డి గ్రామంలో జియో సెల్‌టవర్ నిర్మాణానికి ఆదివారం సర్పం చ్, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, ఉపసర్పంచ్ బుటారి రాజబాబు, ప్రజా ప్రతినిధులు పూజలు చేసి పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అత్య వసర వైద్యసేవలకు 108 వాహనానికి ఫోన్ చేయాలన్నా 20 కి.మీ దూరం నడిచి సిగ్నల్ కోసం వెళ్ళవలసి వచ్చేదని అన్నారు. పేసియల్ హాజరు కోసం కొండలు ఎక్కుతున్నారన్నారు. ఈ సమస్యలను పలుమార్లు అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని రామారావు అన్నారు. సెల్ టవర్ నిర్మాణం పట్ల ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆనందాన్ని వ్యక్తం చేశారని రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, ఉపసర్పంచ్ బుటారి రాజబాబు, వార్డుమెంబర్లు జర్తా రాజబాబు, వెలు సూరి సుజాత, పొత్తూరి చిన్నమ్మి, పొత్తూరి సత్యనారాయణ, కొర్రాబు బాలమ్మ, చదల వెంకటరెడ్డి, పి.రాజబాబు, కె.సత్యనారాయణ, బి.కళ్యాణ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికపై నియోజకవర్గంలో ధూళి విస్తృత ప్రచారం



నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలోగల ఎస్‌రాయవరం మండలం రేవుపోలవరం, బంగారమ్మపాలెం అలాగే నక్కపల్లి మండల గ్రామాలలో పేట నియోజకవర్గబీజేపీ సమన్వయకర్త న్యాయవాదిధూళి నూకరాజు విస్తృతప్రచారం గావించారు. సీనియర్ నాయకులు బత్తుల నూకయ్యశెట్టి, ఎస్‌రాయవరం మండల పార్టీ ఉపాధ్యక్షులు దార్ల వెంకటరమణ, మండల పార్టీ ప్రధానకార్యదర్శి బొట్టా అప్పారావు తదితరుల సమక్షంలో ఆదివారం బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్‌కు ఓటువేసి గెలిపించాలని పట్టభద్రుల ఇళ్ళవద్దకు వెళ్ళి వీరంతా కోరారు. నియోజక వర్గంలో గల పట్టభద్రులు అందరివద్దకు బీజేపీ శ్రేణులు వెళ్ళి ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్ గెలుపు దిశగా శ్రమిస్తున్నట్లు ఈ సంధర్భంగా తెలియజేశారు.

# హత్యకేసులో ముద్దాయిలను తక్షణమే అరెస్టు చేయాలి



**సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్**

పాయకరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త

పిఎల్‌పురం గ్రామంలో దళితయువకుడు నాగేంద్రను హత్యచేసిన నిందు తులను తక్షణమే అరెస్టుచేయాలనిఅనకాపల్లి జిల్లా ఎస్‌పిని సుప్రీంకోర్టు న్యాయ వాది డిబిపి జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్‌ఆదివారం విడుదల చేసిన పత్రికాప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారప్రతిపక్ష పార్టీలు ఏకమై ఈ కేసునుతప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కేసులో 302 ఐబిసి సెక్షన్‌తోపాటు 120బి ఎస్సీఎస్టీ అలాగే 2018 సెక్షన్‌ల క్రింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.హత్యకు గురైన నాగేంద్ర కుటుంబానికి రూ 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా 3 ఎకరాల వ్యవసాయభూమి కుటుంభంలో ఒకరికి ప్రభుత్వఉద్యోగం ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని అనకాపల్లి జిల్లాకలెక్టర్‌నుడిమాండ్‌చేశారు. వైఎస్ఆర్‌సిపి జగన్‌పాలనలో దళితులకు రక్షణ లేదని ఆధిపత్య కులాలుదళితులను అమానుషంగా దాడులుచేసి చంపుతున్నా ప్రభుత్వ యంత్రాంగం అధికారపార్టీ శాసనసభ్యులు, ఎంపీ, మం త్రులు పట్టించుకోవడం లేదని దళితభాదితులపట్ల కులవివక్షత పాటిస్తూ అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. నాగేంద్ర కుటుంబానికి న్యాయంజరిగేవరకూ పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎండివో దెందుకూరి



నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎండివో దెందుకూరి సీతారామరాజు ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. కేంద్రంలో ఉన్న స్టాక్ రిజిస్ట్రార్‌ను, పరిశీలించిన అనంతరం బాలింతలకు, గర్భిణి స్త్రీలకు ఇచ్చే నెలవారి సరుకుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత ఉన్న మహిళలను గుర్తించి వారికి ప్రభుత్వం ఇచ్చే పోషకాహారాన్ని అందజేసేటట్టు చూడాలని అంగన్వాడీ టీచర్‌ను ఆయన ఆదేశించారు. అనంతరం ఉపమాకలోని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగన్న లే అవుట్లను పరిశీలించి అక్కడున్న లబ్ధిదారులతో మాట్లాడారు. ఆయన వెంట ఎఇ రాజు, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, ఇంజనీరింగు సిబ్బంది ఉన్నారు.

# వైకాపా విద్యార్థి నేతను కొప్పిశెట్టి హరిబాబును ఘనంగా సత్కరించిన వైకాపా రాష్ట్ర నేతలు

నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా వైకాపా విద్యార్థి విభాగపు అధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్సీ కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు నకపల్లి మండలం ఉపమాకకు చెందిన కొప్పిశెట్టి హరిబాబును నియమించడంతో శనివారం నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర నాయకులు, పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. అనకాపల్లి జిల్లాకు సమర్ధవంతమైన హరిబాబును నియమించారని, కష్టపడి పని చేయాలని మాజీ ఎమ్మెల్యే, పేట ఎన్నికల పరిశీలకులు చింతలపూడి వెంకట రామయ్య, మాజీ ఎమ్మె ల్సీ డివి సూర్యనారాయణరాజులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, జిల్లా మండల పార్టీ నాయకులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, పెంకుల రాజు, కర్రి పద్మ, అమల కంటి దేవి, గంటా తిరుపతిరావు, కంబాల అమ్మోరయ్య, పిక్కి పైడి తల్లి, కాకర వెంకట్రావ్, మనబాల తాతారావు, గొర్ల గోవిందు, వీసంరాజు, అల్లాడ కొండబాబు, వీసం శ్రీనివాసరావు, కొల్నాటి బుజ్జి, తాతాజీ, జి.బంగార్రాజు, వీసం సురేష్, కొక్కిర్లపాటి సురేష్ వర్మ, నవర నూకరాజు శర్మ, తోట సత్తిబాబు, తంగెళ్ల కృష్ణ, వెదుళ్లపాపారావు, తళ్లా భార్గవ్, కర్రిరాజుబాబు, వెదుళ్ల రమణలు ఉన్నారు.

# భయపెట్టి పిఎల్‌పురం హత్యకేసులో వాస్తవాలు

**- తప్పుతోవ పట్టించే ప్రయత్నం**

**- పోలీసులు కేసుల పేరుతో విలేకరి స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న వైనం**

**- పిఎల్‌పురం సర్పంచ్ వల్ల ప్రాణహాని ఉందని వార్త విలేకరి పోలీసులకు ఫిర్యాదు**

పాయకరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త



నిజాలు నిర్భయంగా రాస్తున్న వార్త దినపత్రిక విలేకరిపై పరువునష్టం వాటిల్లిందని ఇంటిపేరులో జరిగిన పొరపాటుపై ఖండన ఇచ్చినప్పటికీ కేసుపెట్టి విలేకరి స్వేచ్ఛకు భంగం కలిగించేవిధంగావ్యవహరిస్తున్న పిఎల్‌పురం సర్పంచ్‌పై చర్యతీసుకోవాలని వార్తవిలేఖరి జివిడిప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనకాపల్లి జిల్లా పిఎల్‌పురం గ్రామంలో ఓదళిత యువకుడు కాళ్ళూచేతులూ కట్టి దారుణంగా నూతిలో పడేసి హత్యచేసిన విషయం తెలిసిందే. అగ్రవర్ణాల పెద్దల హస్తం ఉందని దళితసంఘాలు పెద్దఎత్తున ఆందోళన చేయడంతో పోలీసులు ఆకోణంలో కూడా విచారణ ప్రారంభించిన విషయంతెలిసిందే. వార్త దినపత్రికలో ఈ హత్యకేసుకు సంభందించి రాసిన వార్తలో మేడిశెట్టిదివాణంనకుబదులుగా పడాల దివాణం అని ప్రచురింపబడింది. పిఎల్‌పురం గ్రామానికి చెందిన గ్రామసర్పంచ్‌వైసీపీనాయకుడు అసలుపేరు పడాలసోమన్నదొర అసలుపేరుతో పాటు తనను పడాలదివాణంఅని పిలుస్థారని వార్త విలేకరితో చెప్పడంతో తరువాత రోజున మేడిశెట్టిదివాణంనకు బదులుగా పడాలదివాణం అని తప్పుగా ప్రచురింపబడిందంటూ అని ఖండన కూడా ఇవ్వడం జరిగింది. ప్రభాతవార్త ఎప్పుడూ వాస్తవాలు వ్రాయడంలో భయాలకు తలొగ్గి వెనకడుగు వేయదు.అదేవిధంగా పొరపాటు జరిగితే ఒక అడుగు తగ్గి ఖండనలు సైతం ఇస్తుంది. అయితే ఖండనతో సంతృప్తిచెందని సోమన్నదొర తనపరువుకు భంగంకలిగింది అంటూపడాలసోమన్నదొరపేరుతో బ్రాకెట్లో దివాణం అనిరాసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దళితయువకుడు హత్యకేసులో వార్త దినపత్రిక వాస్తవాలను ప్రచురించడంలో అగ్రవర్ణానికి చెందిన సోమన్నదొర వార్త దినపత్రికలోగతంలో వచ్చిన వార్తలను ఆధారం చేసుకుని వార్త విలేకరిని మానసికంగా పోలీస్‌కేసు పేరుతోకృంగదీసే ప్రయత్నం చేస్తున్నారు. పిఎల్‌పురంలో ప్రతిసంక్రాంతికి కోడిపందాలు భారీఎత్తున జరుగుతాయి. ఈ నేపధ్యంలో సంక్రాంతి సమయంలో కోడిపందాలకు సై అంటున్న పందెంరాయుళ్లు నై అంటున్న పోలీసులు అనే శీర్షికన కథనం ప్రచురించిన విషయం తెలిసిందే.అప్పటికే సర్పంచ్‌గా పనిచేస్తున్న సోమన్నదొర కోడిపందాలు పెట్టించేందుకు ప్రయత్నంచేసినప్పటికీ పోలీసులు ఆగ్రామంలో తిష్టవేసి పందాలు జరగకుండా అడ్డుకున్నారు. అప్పటినుండి సోమన్నదొర వార్త విలేకరిపై కక్షపెంచుకున్నారని అందులో భాగంగానే హత్యకేసులోఅలియాస్‌గా పిలువబడే పడాలదివాణం అనే పేరును హైలెట్ చేసుకుంటూ అసలుపేరుపడాలసోమన్నదొర అయినప్పటికీ పోలీసులకు తప్పుడు పిర్యాదు చేసారు. దీనిపైకౌంటర్ కంప్లైంట్ వార్త విలేఖరి ప్రసాద్ సోమన్నదొరపై ఎస్ఐ రమేష్‌కు తన తోటివిలేకరులతో కలిసి వెళ్ళి ప్రసాద్ ఫిర్యాదు చేశాడు. వార్త విలేకరి తప్పుగా రాసేపేరు పట్ల ఖండన ఇచ్చినప్పటికీ గతంలో తనపై ఉన్న కక్షతో వచ్చిన ఖండనను పరిగణలోనికి తీసుకోకుండా ఈ కేసులో వాస్తవాలు వ్రాయకుండా మానసికంగా భయపెట్టేందుకుగాను తనకు సంభందంలేని పేరుతో తప్పుడు కంప్లైంట్ పోలీసులకు ఇచ్చారు. పిఎల్‌పురంసర్పంచ్ సోమన్నదొర పాతవార్తలు ఆధారంగా తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడేఅవకాశం ఉందని నాపై ఎలాంటిదాడి జరిగినా అందుకు సోమన్నదొర అతని అనుచరులే భాద్యులని వార్త విలేకరి పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. హత్య జరిగిన ప్రాంతంగాపేరొందిన పిఎల్‌పురం గ్రామంలో అదేగ్రామం నుంచి అగ్రవర్ణాలు ఏకమై తనపై దాడిచేసి ప్రాణాలకసైతం హానికలిగించే అవకాశం ఉందని అతనిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదులో వార్త విలేకరి పేర్కొన్నారు.

# చింతలపూడి వెంకటరామయ్యను సత్కరించిన వైకాపానేత వీసం

**కరపత్రం విడుదల చేసిన డివిఎస్**



నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గానికి వైకాపా ఎన్నికల పరిశీలకులైన మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్యను నక్కపల్లి మండలానికి చెందిన వైకాపా నాయకులు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే డివిఎస్ రాజును సత్కరించిన పార్టీ శ్రేణులు ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థి అయిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటును ఏవిధంగా వేయాలో అనేది కరపత్రాలు ఓటర్లకు ఆవిష్కరించి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, జిల్లా మండల పార్టీ నాయకులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, పెంకుల రాజు, కర్రిపద్మ, అమలకంటి దేవి, గంటా తిరుపతిరావు, కంబాల అమ్మోరయ్య, పిక్కి పైడితల్లి, కాకర వెంకట్రావు, మనబాల తాతారావు, గొర్ల గోవిందు, వీసంరాజు, అల్లాడ కొండబాబు,వీసం శ్రీనువాసరావు, కొల్నాటి బుజ్జి, తాతాజీ జి.బంగార్రాజు, వీసం సురేష్, కొక్కిర్లపాటి సురేష్ వర్మ, నవర నూకరాజు శర్మ, తోట సత్తిబాబు, తంగెళ్ల కృష్ణ, వెదుళ్ల పాపారావు, తళ్లా భార్గవ్, కర్రిరాజుబాబు, వెదుళ్ల రమణలు ఉన్నారు.

# సీతంరాజు గెలుపే మనందరి లక్ష్యం

**మాజీ ఎమ్మెల్యే డివిఎస్ రాజు**



నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థిగా విద్యావంతుడు, సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త పనిచేసినప్పుడు విజయం తథ్యమని మాజీ ఎమ్మెల్సీ, చోడవరం ఎన్నికల పరిశీలకులు డి.వి.సూర్యనారాయణరాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కళ్యాణమండపంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టభద్రులు, పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు8 ఈ రాష్ట్రం కోసం ఆయన కష్టపడుతున్న పరిస్థితి, విశాఖ రాజధాని ఏర్పాటు అభివృద్ధి ఓటర్లకు వివరించి ఓటు మొదటిది మన అభ్యర్థికి వేసేటట్టు చైతన్య పర్చాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గపు ఇన్‌చార్జి చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో మనకి పోటీగా ఉన్నవారు లేరని, అలా ఎనిమిది చోట్ల గెలిచామన్నారు. ఈ సీటు కూడా గెలుస్తున్నామని కాని మనం అన్ని చోట్ల ప్రతి ఒక్కరిని సచివాలయాల వారిగా కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు సీతంరాజు సుధాకర్‌కు వేసేటట్టు చూడాలన్నారు. ఈ ఎన్నికల్లో సచివాలయాల వారీగా నియమించిన కమిటీని వీసం రామకృష్ణ వివరిస్తూ వారం రోజుల పాటు సచివాలయాల వారిగా పూర్తి చేసి నక్కపల్లి మండలానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, జిల్లా మండల పార్టీ నాయకులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, పెంకులరాజు, కర్రిపద్మ, అమలకంటి దేవి, గంటా తిరుపతిరావు, కంబాల అమ్మోరయ్య, పిక్కి పైడితల్లి, కాకర వెంకట్రావు, మనబాల తాతారావు, గొర్ల గోవిందు, ఎల్లేటి సత్యనారాయణ, జిల్లా విద్యార్థి విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, వీసం రాజు, అల్లాడ కొండబాబు, వీసం శ్రీనువాసరావు, కొల్నాటి బుజ్జి, తాతాజీ, జి.బంగార్రాజు, వీసం సురేష్, కొక్కిర్లపాటి సురేష్ వర్మ, నవర నూకరాజు శర్మ, తోట సత్తిబాబు, తంగెళ్ల కృష్ణ, వెదుళ్ల పాపారావు, తళ్లా భార్గవ్, కర్రి రాజబాబు, వెదుళ్ల రమణలు ఉన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖపై జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ కన్నెర్ర

**ఇద్దరు ఉన్నతాధికారులను కమిషనర్ కార్యాలయానికి సరెండర్**

**జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ**



పాడేరు, మార్చి 5,ప్రభాతవార్త

అల్లూ్రి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ఇద్దరు ఉన్నతధికారులను అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో చర్చానీయంశంగా మారింది.వివరాల్లోకి వెళితే..అల్లూరి జిల్లా ఏజెన్సీలో శిశుమరణాలు పెరగటంతో పాటు చిన్నారులకు వేయవలసిన టీకా కార్యక్రమాలు వేయవలసిన విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా డిఐవో ప్రభావతిపై చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు.అలాగే ఏజెన్సీలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న పాడేరు జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లీలాప్రసాద్‌ను కమీషనర్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు.అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ శాఖల వారీగా అధికారుల పనితీరుపై ఆరా తీస్తూ చర్యలకు సిద్ధం అవుతున్న నేపధ్యంలో అల్లూరి జిల్లాలో పలు శాఖల్లో అలజడి మొదలైయింది.

# పండుగ శోభతో గ్రామాలు కళకళ

**పరవాడ మండలంలో 3 గ్రామ దేవతల పండుగ**

పరవాడ, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలో గ్రామ దేవతల పండుగ కార్యక్రమాలు ప్రారంభమైయ్యాయి. అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి ఎడాది నిర్వహించే గ్రామ దేవతల పండగకు పరవాడ, తాణాం, నాయుడుపాలెం గ్రామాలు ఆదివారం నుండి సందడిగా మారాయి. పరవాడ పైడిమాంబ అమ్మవారు, తాణాం పరదేశిమాంబ అమ్మవారు, నాయుడుపాలెంలో మూడు గ్రామాల ఆరాధ్య దేవత ముత్యాలమ్మ అమ్మవారి పండుగలు 7వ తేది మంగళవారం జరుగనున్నాయి.ఇక్కడ గ్రామ దేవతల పండుగ కార్యక్రమం 3 రోజుల పాటు భారీ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు , వీధుల్లో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ పూర్తి అయ్యాంది. గ్రామదేవతల పండుగ అయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

## వివేకా హత్య కేసులో అసలు దోషులను బయటపెట్టాలి

### మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్




అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి నరహంతక పాలనకు చరమ గీతం పాడుదాం-ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు ఆదివారం ఉదయం పార్లమెంట్ కార్యాలయంలో జగనాసుర రక్తచరిత్ర పుస్తకాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా నాగజగదీష్ మాట్లాడుతూ వివేకా క్రూర హత్యలో సూత్రధారులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా వారికి శిక్ష పడకపోతే నరహంతకులు విచ్చలవిడిగా రెచ్చిపోతారని, రాష్ట్రంలో ప్రజలు ధన, మాన,ప్రాణాలకురక్షణ ఉండదని, అందుకు సిబిఐ రాజకీయ ఒత్తిడులకు లోంగకుమా జాప్యం చేయకుండా వివేకా హత్యకేసులో దోషులను కోర్టుబోనులో నిలబెట్టాలని నాగజగదీస్ డిమాండ్‌చేశారు. ఇప్పటికే జగన్‌రెడ్డి పాలనలో అరాచకం పెరిగిపోయిందని, రౌడీలుగుండాలు విచ్చలవిడిగా రాష్ట్రంలో తిరుగుతున్నారని హత్యలు, మానభంగాలు క్రైమ్ పెరిగిపోతుందని, దీనికి జగన్‌రెడ్డి ప్రభుత్వం చేయూతనిస్తుందని నాగజగదీస్ వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. జగన్మోహనరెడ్డి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు పాలక పక్షంపై అనాలోచితమైన అర్ధరహితలమైన మోషపూరితమైన మాటలతో ఓట్లుకాజేసాడని అసలు దోషులను సిబిఐ ఇప్పటికే గుర్తించిందని వారందరూ జగన్మోహనరెడ్డి బంధువులేనని తేట తెల్లం అవుతుందని జగదీస్ అన్నారు. వివేకాహత్య కేసులో అసలు సూత్రధారాలను గుర్తించి దోషులను ప్రజలకు తెలియచేయాలని నారాసుర రక్తచరిత్ర అని ఎన్నికలకు ముందు ప్రచారం చేసి తెలుగుదేశంపార్టీపై నిందవేసి ఎన్నికల్లో లబ్దిపొందారని అబద్దపు మోసపూరిత ప్రచారాలు చేసినవారికి శిక్షలు పడాలని జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో 80వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు మరళీ పొలిమేర నాయుడు గుడాల సత్యనారాయణ సూరిశెట్టి శంకర్రావు సాలాపునాయుడు మళ్ళ గణేష్ బుద్ద మహాలక్ష్మీనాయుడు బుద్ద భువనేశ్వర్రావు చదరం శివఅప్పారావు బుద్ద శ్రీనివాసరావు, బొడ్డేడ శ్రీనివాసరావు పెంటకోట రమణ బొడ్డేడ నూకరాజు, దాడి కోటేశ్వరరావు, వానపల్లికోటేశ్వరరావు, పెంటకోట చంద్రరావు, పెంటకోట శివరాం విల్లూరి సుత్తిబాబు వానపల్లికోటేశ్వరరావు, పెంటకోట వరప్రసాద్, దాడిపరదేశినాయుడు, సూరిశెట్టి శివఅప్పారావు,బుద్ద విశ్వనాథం పాల్గొన్నారు.

## అనకాపల్లి నియోజకవర్గం తూర్పు కాపు సంఘ సమావేశం



అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

ఆదివారం శ్రీ హేమగిరి సత్యనారాయణ స్వామి వారి కొండ వద్ద అనకాపల్లి నియోజకవర్గ తూర్పుకాపు సంఘ సభ్యులు సమావేశం సంఘం అధ్యక్షుడు పలకారాము అధ్యక్షతన జరిగింది. డిసెంబర్‌లో తూర్పుకాపు ఫ్యామిలీ పిక్నిక్ ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి తూర్పు కాపు నాయకులకు, వన సమారాధనకు సహకరించినటువంటి తూర్పు కాపు కుటుంబ సభ్యులకు, కృతజ్ఞతలు తెలియచేస్తూ తీర్మాణం చేసారు. అనంతరం కార్యదర్శి ఎడ్ల త్రినాధరావు ఆదాయ-వ్యయాలు, వివరాలను సమావేశంలో సభ్యులకు వివరించారు. ఈసందర్భంగా ఇటీవల తూర్పు కాపు సోదరులు ద్వారపురెడ్డి పరమేశ్వరారావుని భారతీయ జనతాపార్టీ నుండి అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో డైరెక్టర్లుగా నియమించబడిన, డాక్టర్ జి.రామ్మూర్తిని అంట్యాకుల రత్నకుమారిని సంఘ సభ్యులు మెమెంటో అందచేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ కోశాధికారి సకలా గోవిందరావు, సంఘ సభ్యులు కోరుకొండ సాంబశివరావు, పాండ్రంకి సత్యారావు, పలకా సత్యనారాయణ, గొన్నా బత్తుల వెంకటరమణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, జాజుల రమేష్, కోరుకొండ రాఘవ, పప్పల ఆదినారాయణ, మద్దాల కూర్మారావు, చవితిన నర్సింగరావు, నల్లల సత్తిబాబు, కర్రి బాబి, పేరేపు రాంబాబు, బోడాలరాజు, బోండా శంకర్రావు, ఆర్టీసి సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు. బత్తుల వెంకటరమణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, జాజుల రమేష్ కోరుకొండరాఘవ, పప్పల ఆదినారాయణ, మద్దాల కూరా ్మరావు,చవితినర్సింగరావు, నల్లల సత్తిబాబు, కర్రి బాబి, పేరేపు రాంబాబు, బోడాల రాజు బోండా శంకర్రావు, ఆర్టీసి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షాకేంద్రంగా గురుకుల కళాశాల

### ఎంపిపి బడుగు రమేష్ కృషి ఫలితం-స్థానికుల హర్షం



కొయ్యూరు, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల బాలుర జూనియ కళాశాలకు కొత్తగా ఇంటర్మీయట్ పరీక్షాకేంద్రం మంజూరైంది. ఈమేరకు ఇంటర్మీ డియట్ బోర్డునుండి తగు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈనెల 15 నుండి 29వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్న విషయం విధితమే. గతంలో కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాలలో పరీక్షాకేంద్రం ఉన్నప్పటికీ అటుపై రద్దుకావడంతో గతరెండు సంవత్సరాలుగా ఇంటర్మీయట్ విద్యార్థులు మైదానప్రాంతమైన కృష్ణదేవిపేట వెళ్లి పరీక్షలు రాయాల్సి వచ్చేది. తాజాగా జిల్లల పునర్విభజన ప్రక్రియపూర్తయినందున అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని మండలానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు, అనకాపల్లిజిల్లా పరిధిలోని కృష్ణదేవిపేటలో పరీక్షాకేంద్రం ఉండటం నిబంధనలకు విరుద్ధమని భావించిన ఎంపిపి బడుగురమేష్‌బాబు ప్రత్యేకశ్రద్ధ వహించి ఉన్నతాధికారులపై ఒత్తిడితీసుకువచ్చి, ఎట్టకేలకు కాకరపాడు గిరిజనసంక్షేమ జూనియర్ కళాశాలలో మరలా పరీక్షాకేంద్రం మంజూరయ్యేలా కృషిచేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉండగా ఈనెల 15 నుండి కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాల పరీక్షాకేంద్రంలో అదే జూనియర్‌కళాశాలకు చెందిన బాలురు 215మంది, బాలికలు 60మంది, రాజేంద్రపాలెం కెజిబివికి చెందిన 62మంది మొత్తం 337మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఈమేరకు పరీక్షాకేంద్రంలో సిసికెమేరాల ఏర్పాటు తదితర పగడ్బంధీ ఏర్పాట్లుచేస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ సత్యరాజులు తెలిపారు.

## ఎంతఘోరం.. నిర్మాణమై ఏళ్లుగడిచినా కాని ప్రారంభం

### ఇదీ.. కొయ్యూరు నిత్యావసర వస్తు నిల్వ గిడ్డంగి భవన పరిస్థితి

కొయ్యూరు, మార్చి 5, ప్రభాతవార్త

అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం.. ప్రజానిధుల దుర్వినియోగానికి ప్రత్యక్ష సాక్ష్యం ఈ నిత్యావసరవస్తు నిల్వగిడ్డంగి భవనం. జిసిసిఎంఎస్ (జిసిసి) ద్వారా ప్రజలకు డిఆర్‌డిపోలద్వారా సరఫరాచేసే బియ్యం, పప్పులు, నూనె తదితర నిత్యావసరసరుకులను నిల్వ ఉంచేందుకు మండల కేంద్రంలో గొడౌన్‌లేక పోవడంతో మైదాన ప్రాంతమైన గొలుగొండ మండలం, కష్ణదేవి పేటలోగల ఎంఎల్‌ఎస్ పాయింటులోనే నిల్వఉంచి అక్కడ నుండే మండలంలోని డిఆర్‌డిపోలకు గత కొన్నేళ్లుగా సరఫరా చేస్తున్నారు. మండల కేంద్రంలో నిల్వగిడ్డంగి ఉండాలన్న ఉద్దేశ్యంతో ఐటిడిఎ ఉన్నతాధికారులు నిధులు వెచ్చించడంతో సుమారు ఏడేళ్లక్రితం మండలంలోని కాకరపాడు, రాజేంద్రపాలెం మద్యలో రూ.లక్షల ఐటిడిఎ నిధులతో భవనాన్ని నిర్మించారు. ఇది నిర్మించి, ప్రారంభానికి ముస్తాబుచేసి ఏళ్లుగడుస్తున్నా దీనిపై ఎవరూ కన్నెత్తిచూడలేదు. దీనితో ఏళ్లతరబడి ఈ భవనం ప్రారంభానికి నోచుకోక శిధిలావస్థకు చేరుకుంది. అసలు ఈ భవనం ఎందుకు నిర్మించినట్టో, ఎందుకు నిరుపయోగంగా వదిలేసినట్టో? తెలియక మండలవాసులు అయోమయానికి గురవుతున్నారు. ప్రస్తుతం జిల్లాల పునర్విభజన జరిగాకకూడా స్థానికంగా ఉన్న గొడౌన్‌ను వినియోగించుకోకుండా, అనకాపల్లి జిల్లాలో ఉన్న కృష్ణ దేవిపేట ఎంఎల్‌ఎస్ పాయింట్ నుండే మండలంలోని డిఆర్‌డిపోలకు నిత్యావసరసరుకులు సనఫరా చేయడం పట్ల విస్మయం వ్యక్తమవుతోంది. ప్రస్తుత ప్రజాప్రతినిధులైనా పట్టించుకుని, ఈ భవనాన్ని వినియోగంలోనికి తెచ్చి, ప్రజాధన ఖర్చుకు సార్ధకత చేకూర్చాలని పలువురు కోరుతున్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలి

5వపేజీ తరువాయి

ఈ ఎమ్మెల్సీ స్థానాన్ని గిప్టుగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీస్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, స్టాండింగ్ కమిటీ మెంబర్ సరిపిల్లి గోవింద్ బర్కత్ అలి, కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, ఆళ్ళ లీలావతి, శ్రీనివాసరావు, పి ఉషశ్రీన, కె కామేశ్వరి, వి ప్రసాద్ రెయ్యి వెంకటరమణ చల్లా రజిని, ఈశ్వరరావు, కెవియన్ శశికళ కోఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్ జివి రమణి, బాక్సర్ రాజు, కె వెంగళరావు, బులుసు, జగదీష్, పోతు సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మీ, పైడా రమణ, గుజ్జు, వెంకటరెడ్డి, షేఖ్ జుబేర్ కె పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాస్, రాష్ట్ర యాత కార్పొరేషన్ ఛైర్మన్ పిల్లి సుజాత, సీనియర్ నాయకులు, మహ్మద్ ఫరూకి, కిరణ్‌రాజు, పేడాడ రమణికుమారి, దేముడుబాబు మాస్టర్,కృష్ణారావు, మాస్టర్ బి రాధ, డైరెక్టర్లు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

### దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న

## కానిస్టేబుల్‌ను పరామర్శించిన సీపీ శ్రీకాంత్

5వపేజీ తరువాయి

గాయాలతో ప్రమాద స్థితిలో ఉండగా మరొకరికి స్వల్పగాయాలు అవడంతో మెరగైన చికిత్స కొరకు సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఈమేరకు నగర కమిషనర్ శ్రీకాంత్ ఆదివారం ఆసుప్రతికి వెళ్లి సదరు కానిస్టేబుల్ యోగక్షేమాలు తెలుసుకొన్నారు. వైద్యులు చికిత్స అందిస్తున్న విధానం రికవరీకి పట్టే సమయం కోసం ఆరా తీశారు. కానిస్టేబల్ కుటుంబం సభ్యులను పిల్లలను కలిసి ధైర్యం చెప్పారు.

## నాయకా... ఎలా ఉన్నావు... వైకాపా నేత వీసంను పలకరించిన మంత్రి బూడి

5వపేజీ తరువాయి

వెళుతున్న మంత్రి బూడి ముత్యాలనాయుడు కొద్ది సేపు నక్కప్లిలో ఆదివారం సాయంత్రం వెళుతుండగా కొద్దిసేపు ఆగారు. నీవు నాయకుడివి, నీకు అన్నీ తెలిసినవే అంటూ వీసంకు చెప్పారు. ఆ సందర్భంగా వీసం రామకృష్ణ, మండల పార్టీ నాయకులు పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీల ఆధ్వర్యంలో మంత్రి బూడిని సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, తళ్లా భార్గవ్, గొర్ల గోవిందు, కొలుకులూరి సురేష్ వర్మ, మాజీ సర్పంచ్‌లు ఎల్లేటి సత్యనారాయణ, వెదుళ్ల పాపారావు, వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ వీసం రాజు, అల్లాడ కొండబాబు, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, ముద్దా శ్రీను, కొల్నాటి నానాజీ, దేవవరపు సత్తియ్య, నూడిల్స్ శ్రీనివాసరావు, కొల్నాటి తాతాజీ, కర్రి బాబ్జీ, సురేష్, వీసం శ్రీనివాసరావులతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భూకబ్జాలు కప్పి పుచ్చుకోవడానికి ఎమ్మెల్సీ ఓట్ల కోసమే సమ్మిట్

5వపేజీ తరువాయి

చెందిన పారిశ్రామిక వేత్తలను వైసీపీ బెదిరించి ఇక్కడి నుంచి పంపించేసిందన్నారు. రూ.14 లక్షల కోట్లు రావడానికి కారణం వచ్చే ప్రభుత్వం టిడిపి అనే నమ్మకంతో పెట్టుబడి పెట్టారన్నారు. సమ్మిట్ లో భోజనాలు దగ్గర తన్నులాట కనిపించిందని, రాష్ట్ర పరువుమంట కలిపారని తెలిపారు. ఇదంతా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఈ హడావిడి అన్నారు. పరిశ్రమలను ఇక్కడి నుంచి తరిమేసిన వారు పరిశ్రమలు రావాలని కోరడం దారుణమని తెలిపారు. అమర్‌రాజా సంస్థ పెట్టుబడి పెడతాం అంటే సజ్జల పొమ్మన్నారని బహిరంగంగా చెప్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా జిఐఎస్ సమ్మిట్ నిర్వహించారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ రామకృష్ణ మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ విశాఖలో పరిపాలన రాజధానిగా చూపిస్తూ ఇక్కడ భూములను వైసీపీ నేతల దోచుకుంటున్నారన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఉద్యోగులు, నిరుద్యోగులు విద్యార్థులు విద్యార్థులు ఆవేదన చెందు తున్నారన్నారు. అలాగే పింఛన్ దారుల ఇబ్బందులు పడుతున్నారని సీపీఎస్ రద్దు అని చెప్పి ఇప్పటికీ హామీ నెలవేర్చలేదనవి తెలివపారు. సచివాలయ ఉద్యోగులు కూడా అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. విద్యావంతులు, మేధావులు అధికారంలోకి వస్తే సచివాలయ ఉద్యోగులను తీసేస్తారనే దు ష్ప్రచారం జరుగుతోందన్నారు. తనను గెలిపిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వైభవ్ విశేష జ్యూయలరీ కలెక్షన్ ప్రదర్శన

5వపేజీ తరువాయి

నాలుగు సరికొత్త కలెక్షన్స్ స్టార్ డస్ట్ మిరాజ్, రెస్ప్లెండెంట్ అవతారా, డిజైనర్ డైమండ్ జ్యూలరీని కస్టమర్లకి అందుబాటులో వుంచారు. విచ్చేసిన విశిష్ట అతిధులు మాట్లాడుతూ వైభవ్ సరికొత్త సేవలు డిజైన్‌లతో ఎప్పటికప్పుడు కాలనుగుణంగా ఆధునీకరణ చేసుకుంటున్నదని ఇలాంటి విశిష్టమైన ప్రదర్శన ఈ వివాహ పండుగ సమయాలలో ప్రదర్శించడం హర్షించదగిన విషయమని ప్రదర్శనలో ఉంచిన వివిధ డిజైన్‌ల జ్యూయలరీ తమ అభిరుచికి తగ్గట్టుగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైభవ్ సంస్థ చైర్‌పర్సన్ గ్రంధి మల్లికా మనోజ్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన మార్చి 6 సోమవారం సాయంత్రం 9 గంటలకు వరకు కొనసాగుతుందని వినియోగదారులు ఈ ప్రదర్శన వీక్షించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైభవ్ సంస్థ డెరెక్టర్ కీర్తన, సంస్థ డైమండ్ నిపుణులు సురేష్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జె రఘునాథ్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

### అనకాపల్లి జిల్లా మాదవ సంఘ అధ్యక్షుడు భరణికాన బాబూరావు పిలుపు




కశింకోట, మార్చి 5 ప్రభాతవార్త

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని అనకాపల్లి జిల్లా యాదవ సంఘ అధ్యక్షుడు భరణికాన బాబూరావు పిలువునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన కశింకోటలోని శ్రీనూకాంభిక పంక్షన్ హాలులో మండల స్థాయి యాదవ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గోని మాట్లాడుతూ యాదవులు అందరూ తమ పిల్లలను చదివించాలని సూచించాలరు. యాదవులకు జిల్లా సంఘం అండగా ఉంటాదని భరోసా ఇచ్చారు. యాదవులు చైతన్యం కావాలని అన్నారు. సంఘ సభ్యులు యాదవజాతి అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వక్తలు, జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు బందం వెంకటరమణ, పంచదార్ల సూరిబాబు, తుమ్మపాల ఎంపీటిసి పంచదార్ల కన్నారావు,పల్లా ఈశ్వరరావు, సీనియర్ యాదవ సంఘ నాయకుడు నంబారు సత్యారావు తదితరులు ప్రసంగించారు. అనంతరం జిల్లా యాదవ సంఘ అధ్యక్షుడు భరణికాన బాబూరావు, అనకాపల్లి మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ కరక సోమునాయుడు,కశింకోట వైస్ ఎంపీపీ నమ్మి మీనాగణేష్‌అను శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. జిల్లా అధ్యక్షుడు మండల కమిటీని నియమించారు. కశింకోట మండల యాదవ సంఘ అధ్యక్షునిగా కరక రాజు,కార్యదర్శిగా సారిపల్లి నాని, కోశాధికారిగా దాకారపు శ్రీను, గౌవర అధ్యక్షునిగా పంచదార్ల వెంటకరమణ, ఆర్గనైజింగ్ ప్రెసిడెంటుగా పల్లా రమణ, యూత్ ప్రెసిడెంటుగా పల్లా రాకేష్ తదితరులను నియమించారు. కరక సోమునాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కుండల రామకృష్ణ, వియ్యపు సింహాచలం, మొల్లి ప్రసాదు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅభయాంజనేయ స్వామివారి తీర్ధ మహోత్సవం



కశింకోట మార్చి 5,ప్రభాతవార్త

మండలంలోని ఉగ్గినపాలెం శివారు అమలోద్భవి హోటల్‌కు ఎదురుగా జాతీయరహదారి వద్ద గల ఉగ్గినపాలెం మాజీ సర్పంచ్ కలగా రామునాయుడు స్వగృహం వద్ద ఆదివారం ఘనంగా శ్రీఅభయాంజనేయస్వామివారి తీర్ధ మహోత్సవం రామునాయుడు వారి కుమారులు ఆద్వర్యంలో జరిగింది.స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా కోలాటములు, భజనలు నిర్వహించారు. మద్యాహ్నం, రాత్రి కూడా అన్న సమారాధన నిర్వహించారు. మండల ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు, మండల కోఆప్షన్ సభ్యుడు అద్దంకి సతీష్,జడ్.తుని సర్పంచ్ కొట్టె రాము,వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు తదితరులు శ్రీఅభయాంజనేయస్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో కలగా రామునాయుడు కుమారులు అప్పారావు, గోవింద,బాబ్జి, గణేష్,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వారపు సంతలో ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రచారం



కొయ్యూరు, మార్చి 5, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభకు మద్దతుగా ఆదివారం మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం వారపుసంతలో సిపిఎంనేతలు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభకు మొదటిప్రాధాన్యతా ఓటువేసి భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా అధికార, ప్రతిపక్షపార్టీలకు తగిన గుణపాఠం చెప్పినట్టవుతుందన్నారు. ఏజన్సీలో 1/70చట్టం, జిఓనెం.3 వంటి చట్టాలను అమలుచేయాలని, ప్రతిభగల అభ్యర్ధులను గెలిపించి చట్టసభలకు పంపితే మన చట్టాల అమలుకు కృషిచేస్తారని సిపిఎం, గిరిజనసంఘనేతలు అన్నారు. కార్యక్రమంలో గిరిజనసంఘం, సిపిఎం నేతలు ఎస్.సూరిబాబు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాష్ట్రంలో ఉద్యోగులను మోసం చేస్తున్న సీఎం జగన్

5వ పేజీ తరువాయి

ఐదు రోజుల పని దినాలు కల్పించారన్నారు. ఆనాడు ఉద్యోగులకు ఎన్నో మాయమాటలు చెప్పి. ఉద్యోగుల సహకారంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశారన్నారు. ఉద్యోగులను ఎన్నో అవమానాలకు గురి చేస్తున్నారన్నారు. మీ డిమాండ్ల కోసం వెళితే పోలీసులు చేత అడ్డుపడ్డారన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా జగన్మోహరెడ్డి హయంలో ఐఆర్ కంటే తక్కువగా ఫిట్మెంట్ ఇచ్చారని విమర్శించారు. టీడీపీ హయంలో ఫిట్మెంట్ 43 శాతం ఇస్తే 21 శాతానికి జగన్ ప్రభుత్వం తగ్గించి అన్యాయం చేశారన్నాడు. రిటైడు ఉద్యోగులకు రావల్సిన పింఛన్ సమయానికి ఇవ్వడం లేదన్నారు. దీంతో వారు మందులు కొనుక్కోవడానికి డబ్బులు లేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉద్యోగులు పిల్లల చదువుకోసం పెళ్లిళ్ల కోసం మిడెంట్‌ఫండ్ దాచుకున్న డబ్బు రూ 800 కోట్ల జగన్ ప్రభుత్వం వాడేసుకున్నారని దుయ్యబట్టారు. వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెబితే ఉద్యోగులందరూ రెండు చేతులతో ఓట్లేసి గెలిపిస్తే వచ్చిన తర్వాత ఏమి చేశారని ప్రశ్నించారు. దీనిపై మంత్రులు కమిటీ మాట్లాడటం లేదన్నారు. సిపి ఎస్. కాంట్రిబ్యూషన్ కింద ఎంప్లాయిస్ 10 శాతం: రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం కట్టాలని, దానిలో కూడా ప్రభుత్వం కట్టవలసిన 10 శాతం కట్టకుండా ఎంప్లాయిన్ కట్టిన డబ్బులన్ని వాడేసి తీవ్రంగా అన్యాయం చేశారని విమర్శించారు. ఒక్కొక్క ఉద్యోగికి జిల్లా నుండి 2 లక్షల 50 వేల వరుకు డిపాలు ఏరియన్స్ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంతో సుమారు 13 లక్షల ఉద్యోగులను మోసం చేశారన్నారు. ఇంత మందిని మోసం చేసిన జగన్మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటికి నుండి ఎన్నికలు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను తీసేసి సచివాలయ ఉద్యోగులతో నడిపిస్తామనడం ఉద్యోగులను తీవ్రంగా అవమానించడమేనన్నారు. పోలీసు వ్యవస్థను కూడా నిర్వీర్యం చేశారన్నారు. మీరు దాచుకున్న జనరల్ ఫండ్ కూడా వాడేశారన్నారు. వీటి ఆఫ్ అని చెప్పి మోసం చేశారన్నారు. 72 వేల మంది పోలీసులు ఉండాల్సి ఉండగా 60 వేల మంది మాత్రమే ఉన్నారన్నారు ఈ 60 వేల మందితో గొడ్డు చాకిరి చేయిస్తున్నారన్నారు. దేశంలో జనాభాకు తగ్గ పోలీసులు చేసి స్థానంలో ఉండన్నారు నాలుగు సంవత్సరాలుగా పోలీస్ రిక్రూట్మెంట్ లేదన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఉద్యోగస్తులు అర్దం చేసుకోవాలని కోరారు. దీనికోసం ఈనెల 13న జరిగి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేపాడు చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత చేసి గెలిపించి చట్టసభల్లో వాదించే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## కోడి చెత్తను అమ్ముతున్న అధికారపార్టీ వారిపై చర్యలు తీసుకోవాలి

5వపేజీ తరువాయి

లేదన్నారు.జివిఎంసీ సిబ్బంది వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అటువంటి అధికారులపై జీవీఎంసీ కమిషనర్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలతో పాటు న్యాయస్ధానాలను అశ్రయించి సమాచారహక్కు పరిరక్షణ సమితి ఆద్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమాచార పరిరక్షణ సమితి సభ్యులు ఈశ్వరరావు, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 11న లక్షమందితో మహాధర్నా - దళితసంఘాల హెచ్చరిక


### - దళిత యువకుడ్ని హత్యచేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి - దళిత సంఘాల డిమాండ్



పాయకరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త

పడాలవాని లక్ష్మీపురం గ్రామంలోని దళిత యువకుడు నాగేంద్ర హత్యకేసులో నిందుతుల్ని తక్షణమే అరెస్టు చేయకపోతే మార్చి 11వ తేదీన లక్షమందితో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్థామని దళిత సంఘాలనాయకులు జెడ్పీటీసి లంకసూర్యనారాయణ, పెదపాటిమేఘరంజన్, రవిసిద్దార్థ, తంతటి కిరణ్‌కుమార్, నెలపర్తిఅర్జున్ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం స్థానిక అంభేద్కర్‌పార్కు, పడాలవానిలక్ష్మీపురం గ్రామాల్లో సుమారు 40కిపైగా దళితసంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మూడుజిల్లాలకు సంభందించిన దళితసంఘాల నాయకులు హాజరయ్యారు. ఇటీవల పడాలవానిలక్ష్మీపురం గ్రామంలో దళిత యువకుడు నాగేంద్రను తాళ్ళతో కట్టి నూతిలో పడేసి అత్యంత పైశాచికంగా హత్యచేసిన విషయం తెలిసిందే. నాగేంద్రహత్యకేసులో అగ్రవర్ణాల ప్రమేయం ఉందని దళితసంఘాలతో పాటు నాగేంద్ర కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. హత్యజరిగి ఇన్నిరోజులు అవుతున్నా పోలీసులు నిందుతుల్ని ఇంతవరకూ అరెస్టు చేయకపోవడంపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. హత్యజరిగిన తరువాత ఒకటి రెండుపర్యాయాలు దళితసంఘాలు పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించి పోలీసులపై నిందుతుల్ని అరెస్టుచేయాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు రోజులు గడుస్తున్నా నిందుతుల్ని అరెస్టు చేయడంలో జాప్యం చేస్తున్నారని దళితసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. హత్యకు గురైన నాగేంద్రమీద ఆధారపడి తల్లితో పాటు ఇద్దరు అక్కలు జీవిస్తున్నారని నాగేంద్ర మృతితో వీరి కుటుంభం వీదిన పడ్డారని తక్షణమే ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. ప్రభుత్వం తక్షణం ఆర్ధికసహాయం ప్రభుత్వభూమి ఈ కుటుంబానికి ఇవ్వాలని దళితసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నియోజకవర్గంలో అగ్రవర్ణాల పెత్తనం పెరిగిపోయిందని ఎమ్మెల్యే గొల్లబాబూరావును సైతం అగ్రవర్ణాలు శాసిస్తున్నాయని వారిని వ్యతిరేకిస్తే దళిత ఎమ్మెల్యేను సైతం అగ్రవర్ణాలు లేనిపోని ఆరోపణలు చేసి నిందలు వేస్తున్నారని ఇది అగ్రవర్ణాలు నిందలు వేస్తున్నారని ఇది అగ్రవర్ణాలకు తగదని హెచ్చరించారు. దళితులపై ఇటీవల కాలంలో దాడులు పెరిగిపోయాయని దళితసంఘాలు ఇవన్నీ చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దళిత సంఘాలు చేస్తున్న ఆరోపణలపై ఒక అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి దళితులు ఏదిచెపితే అది వ్రాసేస్థారా అది కరెక్టుకాదంటూ దీనివల్ల మాకు పరువునష్టం వాటిల్లుతుందని విలేఖరిని ఫోన్లో అడిగిన సంధర్భాలు ఉన్నాయి. దళిత సంఘాలు ఇచ్చిన స్టేట్‌మెంట్లుకు ఖండన ఇవ్వడానికి ముందుకురాని ఓఅగ్రనాయకుడు విలేక రిని ఏవిధంగా వార్తలు వ్రాయాలో చెప్పడం విడ్డూరంగా ఉంది. ఈ దళిత సంఘాలు రౌండ్‌టేబుల్ సమావేశంలో రవిసిద్దార్థ, తంతటికిరణ్‌కుమార్, బోడపాటిశ్రీను, కశింకోట సత్తిబాబు, తాటిపాక లోవరాజు, ఇంజరపుసూరిబాబు, కెకుమార్, నెలపర్తి నాగరాజు, టిసతీష్, టికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన



మాకవరపాలెం మార్చి 5 ప్రభాతవార్త

మాకవరపాలెం ఎ.బి. చారిటబుల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేషమైన స్పందన వచ్చింది. ఈమేరకు ఆదివారం మండల కేంద్రం మాకవరపాలెం క్రీస్తు ప్రార్ధన సంఘం కొత్తవీదిలో పాల్‌పాస్టర్ చర్చినందు మెగా వైద్యశిబిరంతో పాటు రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణిచేసారు. చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు ఎం.ఎస్.స్వరూఫ్ ఆధ్వర్యంలో జరిగిన మెగా శిబిరాన్ని ఉద్దేశించి పాల్ పాల్‌పాస్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అర్ధిక స్థోమత, అందుబాటులేని వైద్యంకారణంగా ఏఒక్కరూ ప్రాణాపాయ స్థితికి రాకూడదని వైద్యశిబిరాలు ఏర్పాటుచేస్తున్న ఎపి చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ స్వరూఫ్ అభినందనీయులని కొనియాడారు. పట్టణ ప్రాంతానికే పరిమితమైన అధునిక వైద్యం ఇటువంటి మెగా వైద్యశిబిరాలు వలన గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పాల్ పాస్టర్ ప్రశంసించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వరూఫ్ మాట్లాడుతూ తమ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖపట్నంతో పాటు ఏజన్సీ ప్రాంతాల్లో పలు మెగా వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి ఎంతో రోగులకు ఉచిత వైద్యంతో పాటు అవసరమైనవారికి శస్త్రచికిత్సలు చేయించడం జరిగిందన్నారు. శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి తామే స్వయంగా విశాఖ ఆస్పత్రికి తీసుకువెళ్లి మెరుగైన వైద్యం అందించి తిరిగి తీసుకువచ్చే బాధ్యత చారిటబుల్ సంస్థ పూర్తి బాధ్యత తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జరిగిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు ముందుకు వచ్చి రక్తం దానం చేశారు. కార్యక్రమంలో క్రీస్తు ప్రార్ధనా సంఘం సభ్యులు కిరణ్‌బాబు జాన్‌బాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణార్థులకు సర్టిఫికెట్ల పంపిణి కార్యక్రమం



మాధవధార, మార్చి 5 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని సీతం కళాశాలలో ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణార్థులకు సర్టిఫికెట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పూర్వ పార్లమెంట్ సభ్యులు డా.బొత్సా ఝాన్సీలక్ష్మి, ధీర ఫౌండేషన్ చైర్మన్, ఫౌండర్ డా.బొత్సా సందీప్ పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 120 మంది పేద మహిళలను గుర్తించి వారికి ఉచితంగా 60 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. డా.బొత్సా ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ ఈ విధమైన స్వయం ఉపాధి కార్యక్రమాలు మహిళలకు కుటుంబ పోషణకు, ఆర్థిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు ధీర ఫౌండేషన్ ద్వారా అందిస్తామని చెప్పారు. మహిళలు అందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ధీర ఫౌండేషన్ చైర్మన్, ఫౌండర్ డా.సందీప్ మాట్లాడుతూ ధీర ఫౌండేషన్ ద్వారా నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా మహిళలకు వారి జీవనోపాధి నిమిత్తం స్వయం ఉపాధి కార్యక్రమాలు ఎల్లప్పుడూ నిర్వహిస్తామని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారికి కూడా నాణ్యమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి ధీర ఎల్లప్పుడూ కూడా ముందు ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో సమాజాభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. మహిళలు అందరికి కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ తీసుకున్న విద్యార్థులు తాము తయారు చేసిన వివిధ డిజైన్ల దుస్తులను సభికులందరికీ ప్రదర్శించారు. విద్యార్థులు మాట్లాడుతూ ట్రైనింగ్ ప్రోగ్రామ్ శిక్షణ బాగా జరిగిందని, కొంతమందికి ఉద్యోగాలు వచ్చాయని, కొంతమంది స్వయం ఉపాధి కల్పించుకున్నామని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. కేసలి అప్పారావు మాట్లాడుతూ మహిళలు అందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ ముఖ్యంగా మహిళలు వారి పిల్లలపట్ల ఎంతో జాగ్రత్తగా ఉండాలని వారిని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి సూచనలు సలహాలు ఇవ్వమని తెలిపారు. పిల్లలకు మొబైల్ ఫోన్స్ వాడకం వలన జరిగే అనర్థాలు గురించి తెలిపారు. ముఖ్యంగా పిల్లలు ఏ విధంగా చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారో వివరించారు. ధీర ఫౌండేషన్ డైరెక్టర్ పూజిత, సత్య విద్యాసంస్థల సంస్థల డైరెక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, ప్రోగ్రాం మేనేజర్ చక్రధర్, ఎం.రవికుమార్, పిడి మహేష్, సిఎస్ఓ సత్యనారాయణ, సీతం కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారిణి హారికను అభినందించిన గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి

ఏటిపాక, మార్చి 5 ప్రభాతవార్త



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రాజుపేట గ్రామానికి చెందిన మామిడి హారిక ఆల్ ఇండియా సి లంబం (కర్ర సాము) పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో తృతీయ స్థానం సాధించారు. ఇటీవల డిగ్రీ పూర్తి చేసిన హారిక విజయవాడలోని ఓ ప్రైవేట్ అకాడమీలో గ్రూపు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. మరోవైపు కర్ర సాములో శిక్షణ తీసుకొని ఏపీలో రాష్ట్రస్థాయి పోటీలలో విజయవాడలో పాల్గొని బంగారు పథకాన్ని సాధించారు. ప్రస్తుతం తమిళనాడులోని 24 నుంచి 27 వరకు నిర్వహించిన స్టిక్ ఫైట్, ఛాంపియన్‌షిప్ పోటీల్లో, సీనియర్ పోటీలలో 80 కేజీల విభాగంలో కాంస్య పథకాన్ని సాధించారు. ఈ గెలుపొందిన మామిడి హారికను ఏటపాక మండలం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ఈ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకొనుటమే కాకుండా శారీరక దృఢత్వాన్ని కూడా, పెంపొందించుకుంటూ ఉద్యోగానికి సంబంధించిన ప్రతి సర్టిఫికెట్‌తో పాటు ఈ స్పోర్ట్స్‌కు సంబంధించిన సర్టిఫికెట్స్‌ను కలిపి జత చేసినట్లయితే ఈ స్పోర్ట్స్ కోటాలో ఇతరుల కంటే ముందే ప్రిఫరెన్స్ ఉంటుందని తెలిపారు. ఈ రోజుల్లో మహిళలు ఇంట్లో నుంచి బయటికి ఒంటరిగా వెళ్లాలంటే భయపడే ఈ రోజుల్లో ఒక మంచి క్రీడ నేర్చుకొని దానిలో ప్రావీణ్యం పొంది దానిలో జాతీయ స్థాయి పథకాన్ని సాధించడంలో మామిడి హారికను అభినందించడంతోపాటు, దీనికి ఎల్లవేళలా కృషినందించినటువంటి హారిక తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందని అని అన్నారు. అట్లానే ఈసారి జరగబోయే ఇంటర్నేషనల్ పోటీలలో జిల్లాకు రాష్ట్రానికి జాతీయస్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు.



## వేపాడ చిరంజీవిని గెలిపించాలి

ముంచంగిపుట్టు, మార్చి 5 ప్రభాతవార్త

ఈ నెల 13న జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్యే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని గెలిపించాలని టీడీపీ ఓటర్లను కోరారు. ముంచంగిపుట్టు మండలం జర్రెల జర్జుల పంచాయితీలో టీడీపీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరుకు టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పాంగి శాస్త్రిబాబు టిఎన్ఎస్ఎఫ్ మండల అధికార ప్రతినిధి చిరంజీవి టీడీపీ మండల నాయకులు కొచ్చే రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిరావును గెలిపించాలి



ముంచంగిపుట్టు, మార్చి 5 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం కించాయిపుట్, కిలగడ పంచాయితీ పరిధిలో పలు స్కూళ్లో, గ్రామాలలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాలతో ఆదివారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ముంచంగిపుట్టు మండలం క్లస్టర్ 2 పరిధిలో 77 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లని కలిసి తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సామాన్యులకు అందనంత దూరంలో నిత్యావసర ధరలు పెంచి మధ్యతరగతి వాళ్లకు కరంటు, ఆర్టీసీ, పెట్రోల్ డీజిల్ రేట్లు విపరీతంగా పెంచి వాళ్ళు నెల రోజులు కష్టబడి సంపాదించిన జీతం సరిపోక అప్పుల పలు చేసి కడుపులు కొడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో తొలగించాలంటే తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ఇది ఒక పునాది కావాలని గ్రాడ్యుయేట్ ఓటర్స్‌కు తెలియజేసి ఓటు అడిగిన ముంచంగిపుట్టు మండల మహిళా నాయకురాలు కిల్లో సన్యాసమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పాంగి శాస్త్రిబాబు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, కిలగాడ సర్పంచ్ శంకర్ రావు, ప్రసాద్, మధు, నీలకంఠం పాత్రో, కూడా సుబ్రహ్మణ్యం, కిముడు రామదాసు, చిరంజీవి, చవిటియా గోపాల్ ఆధ్వర్యంలో కోరారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైక్లోతాన్ కార్యక్రమం



పీఎం పాలెం, మార్చి 5 ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం నుండి సైక్లోతాన్ (సైకిల్ ర్యాలీ) నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఆధ్వర్యంలో డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారితో కలిపి మహిళలందరూ ర్యాలీ సత్యం కూడలి వరకు చేసి అక్కడ మానవహారం చేసి సమాజంలో మహిళల ప్రాధాన్యత వారికి గల గుర్తింపు, ఆరోగ్యం పట్ల అవగాహన తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఇంటి గృహిణులే కాకుండా అన్ని రంగాలలో ఆధిక్యం ప్రదర్శించాలని, ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎనిమియాకు గురికాకుండా హెచ్‌బి శాతాన్ని పెంచుకోవాలని ఇంటిలో మిగతా కుటుంబ సభ్యులతో పాటు సమానంగా ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఈ సైక్లోతాన్ (సైకిల్ ర్యాలీ) చేయడం వలన శారీరక శ్రమతో పాటు మానసిక శాంతి లభిస్తుందని శరీరంలో అన్ని అవయవాలు నియంత్రణ లో ఉంటాయని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తెలియచేశారు. డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ మహిళలందరూ ప్రాతినిధ్యం ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఈ సైక్లోతాన్ (సైకిల్ ర్యాలీ) వలన శారీరక శ్రమతో పాటు ఆరోగ్యం చేకూరుతుందని, బేటీ బచావో–బేటీ పఢావో అను నినాదంతో ముందుకు పయనించాలని తెలిపారు. ఈ ర్యాలీలో కేన్సర్ వ్యాధి ముందుగా గుర్తించుకోవడం వలన ప్రాణాపాయం నుండి రక్షించుకోవచ్చునని, పొగాకు సంబంధించిన పదార్థాలు తీసుకోకూడదని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, తరచుగా సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యమే కాకుండా ఒత్తిడి తగ్గించడానికి తోడ్పడుతుందని రక్తపోటు నియంత్రిస్తుందని ఉత్సాహంగా ఉండడానికి దోహదపడుతుందని మంచినిద్రకు ఉపకరిస్తుందని అధిక క్యాలరీలను ఖర్చు చేస్తుందని ముఖ్యంగా కేన్సర్‌ను జయించడంలో సహాయపడుతుందన్నారు. డా.ఎస్.జీవన రాణి, డా.బి.ఉమావతి, విశాఖపట్నం అర్బన్, బి.నాగేశ్వరరావు, డెమో, రవిశంకర్, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ట్రైనీ నర్సులు, బి.నాగభూషణం, జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

పీఎం పాలెం, మార్చి 5 ప్రభాతవార్త



సత్య సాయి సేవ ఫౌండేషన్, ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా విశాఖ జిల్లా ఆనందపురం మండలంలో గల బాణాది గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో అసోసియేషన్ కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు, డా.కే.విజయ్ కుమార్, డా.ఝాన్సీరాణిలు 300 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. డా.సురేష్ మాట్లాడుతూ సీజనల్ జ్వరాలైన టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరం, అతిసారం, వ్యాధులపై అవగాహన కల్పించి అలాగే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని చెప్పారు. సామాజిక సేవలో భాగంగా తరచూ ఏదో ఒక ప్రాంతంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని, నిరంతర సేవలు అన్నివేళలా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఏదైనా వ్యాధి వచ్చినప్పుడు ప్రారంభంలో గుర్తించి తగిన వైద్యుని సంప్రదిస్తే ప్రాణాంతకం కాకుండా ఉం టుందని ట్రస్ట్ సభ్యులైన రాజేష్, కుమారు, కృష్ణమోహన్, కనకరాజు, నాయుడు పాల్గొన్నారు.

## నీళ్ళు ఇవ్వండి మహాప్రభో...?



చింతపల్లి మార్చి 5ప్రభాతవార్త

గడిచిన పది రోజులుగా సాయి నగర్ వీధిలో నీళ్లు లేక ఇబ్బందులు పాలవుతున్నామని సాయినగర్ వీధి వాసులు లబోదిబోమంటున్నారు. ఆ ప్రాంత మహిళలు లంబసింగి చిట్టమ్మ, గడుతూరి మణి, చల్లలక్ష్మి, వజ్రపు బాలమ్మ, లంబసింగి సన్యాసమ్మ, గెమ్మెల కృపావతి, గొర్రె మణిలు నీటి కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ కనీసం వంట వండుకోవడానికి కూడా నీరు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అదేవిధంగా కాలకృత్యాలు, వ్యక్తిగత అవసరాలకు ఆరుబయటకు వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా పోయిందన్నారు. గ్రామం నడిబొడ్డు నుండి వ్యక్తిగత అవసరాలకు వెళ్లాలంటే సుమారు పది కిలోమీటర్లు దూరం వెళ్లవలసిన అవసరం ఉందన్నారు. ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నారని చెపుతున్నా, ఒకరోజు మాత్రమే నాలుగు బకెట్లు అందించారన్నారు. పది రోజుల నుంచి నీటి సరఫరా చేయలేదని, ఆ నీళ్ళుకుటుంబ సభ్యులకు కనీస అవసరాలకు సరిపోవటం లేదని ఆరోపించారు. తమ సమస్యలను పరిగణనలోకి తీసుకుని నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఒకవేళ నీటిపారుదల శాఖ అధికారులకు ఫోన్ చేసినా స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత నీటిపారుదల శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పం దించి సాయి నగర్‌వీధితో పాటు చింతపల్లి గ్రామస్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని సాయి నగర్ వాసులు అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికీ పరిస్థితి ఇలా ఉంటే ఎండాకాలంలో నీళ్ళ కోసం ఎంత కష్ట పడాలో అధికారులు ఆలోచించాలని వారు తెలిపారు.

## విద్యుత్ ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

నర్సీపట్నం మార్చి 5 ప్రభాతవార్త



విద్యుత్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, వారికి జీతాలు, ఏరియర్స్ ప్రమోషన్లు సకాలంలో ప్రభుత్వం అమలు చేయడం లేదని, ఫలితంగా విద్యుత్ ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ అడ్వైజర్ కె.భాస్కరరావు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆదివారం నర్సీపట్నం డివిజన్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ విద్యుత్ ఉద్యోగుల నాలుగో మహాసభ ఎన్టీఓ హోమ్లో నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర రావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ సేవలను అందిస్తున్నాదన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం అన్యాయమన్నారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటు ఇవ్వడం ద్వారా ఉద్యోగులను ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా ఈ ప్రయత్నాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు డి.సత్తిబాబు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వం తన అధీనంలోకి తీసుకొని పెట్టుబడిదారులకు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తుందని, ఫలితంగా విద్యుత్ ఉద్యోగులు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కోవడం లేదన్నారు. తన సొంత ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వానికి వంత పాడుతుందని విమర్శించారు. ఇదే. కొనసాగితే రాష్ట్రంలో రాష్ట్రంలో ఉన్న వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలన్నింటిని తన అధీనంలో ఉంచుకోవాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా బుచ్చయ్య పేట సెక్టర్ ఎలక్ట్రికల్ లైన్మెన్ కనిశెట్టి నాగ అప్పారావు, సెక్రెటరీగా కలిమి వెంకటరవికుమార్ వీరిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ నర్సీపట్నం డివిజన్ ప్రెసిడెంట్ వేపాడ సత్యనారాయణ, అధ్యక్షులు సిహెచ్ఎల్ ప్రసాద్, సెక్రటరీ, యూనియన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జోనల్ కొండో కరాటే పోటీలో 26 మందికి పతకాలు



నర్సీపట్నం మార్చి 5ప్రభాతవార్త

నర్సీపట్నం రవీంద్రభారతి స్కూల్లో నిర్వహించిన జోనల్ కొండో కరాటే పోటీలలో 58 మంది విద్యార్థులు పాల్గొనగా 26 మంది పతకాలు సాధించారు. అండర్ 14 కేడర్ సబ్ జూనియర్ విభాగంలో బాలబాలికలు పోటీలు నిర్వహించారు. వీటిని నింజాస్ అకాడమీ వారు నిర్వహించగా నింజాస్ అకాడమీ విద్యార్థులు గొలుగొండ, తాళ్లపాలెం రోలుగుంట, పాయకరావుపేట నుండి క్రీడాకారులు పాల్గన్నారు. గెలిచిన విజేతలకు రవీంద్రభారతి స్కూల్ ఏజిఎం కెజివిఎస్ఎస్ఎన్.మూర్తి, ప్రిన్సిపాల్ స్రవంతి, శాప్ కోచ్ అబ్బు మెడల్స్ వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్ రిఫరీ యర్రా శేఖర్, కోచ్లు వేపాడ ప్రియాంక, పిఇటి గాయత్రి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి పోస్టర్లపై వైసిపి పోస్టర్లు అతికించడం ఓటమి భయమే

### నర్సీపట్నం బిజెపి మండలాధ్యక్షులు బోళెం శివ



నర్సీపట్నం మార్చి 5 ప్రభాతవార్త

నర్సీపట్నంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పివిఎన్ మాధవికి చెందిన పోస్టర్లపై వైసిపి అభ్యర్థి పోస్టర్లను కావాలనే ఓటమి భయంతో అతికిస్తున్నారని బీజేపీ నర్సీపట్నం మండలాధ్యక్షులు బోళెం శివ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఇప్పటికైనా ఇలాంటి పనులు మానుకోవాలని హితవు పలికారు. దీన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

## ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్ర శిక్షణా శిబిరం



మోతుగూడెం/చింతూరు, మార్చి5 ప్రభాతవార్త

ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో సేవా భారతి డా.పిబి గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ శిబిరాన్ని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరంలో ప్రథమ చికిత్స, స్వస్థ జీవన శైలి, గృహ వైద్యం అనే అంశాలపై ఆరోగ్య మిత్రులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యానికి సంబంధించిన చిట్కాలు, యుగ జబ్బులపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా శిబిరానికి వివిధ గ్రామాల నుండి సుమారు 40 మంది ఆరోగ్య మిత్ర కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళలకు వచ్చే వివిధ వ్యాధులు, పురుషులకు వచ్చే అనేక వ్యాధుల గురించి శిక్షణ ఇచ్చారు. వివిధ రకాల ఆయుర్వేద వైద్యంపై, మందుల గూర్చి తెలియజేశారు. ఆరోగ్య వ్యక్తి, కుటుంబం, గ్రామం అనే లక్ష్యంతో సేవా భావంతో దేశ వ్యాప్తంగా పనిచేసే ఆరోగ్య భారతి సంస్థ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ వైద్యం గురించి నాగాయలంక దీన దయాల్ ఆస్పత్రి వైద్యులు ఏ రాధ, ప్రథమ చికిత్స రోజువారి దైనందిన జీవితంలో వాడే మందులు గూర్చి చింతూరు సేవా భారతి వైద్యులు పి.బాలగంగాధర్ ప్రసాద్, ఏలూరులోని అల్లూరి సీతారామరాజు కాలేజీ ప్రొఫెసర్ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య భారతి అధ్యక్షులు ప్రొఫెసర్ డా.పి శ్రీనివాసరావు, నాగాయలంకలోని దీని దయ హాస్పిటల్ డా.ఏవీ ఎల్ నారాయణ ఆరోగ్య జీవన విధానం గురించి శిక్షణను ఇచ్చారు. మంగళగిరిలోని ఎన్నారై మెడికల్ కాలేజ్ డా.పి.విజయలక్ష్మి స్త్రీల వ్యాధులు గూర్చి శిక్షణ ఇచ్చారు. ఎర్రం పేటలోని కస్తూరిబా విద్యాలయం నందు 75 బాల రక్ష కిట్స్‌ను పంపిణీ చేశారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 45 మంది ఆరోగ్య మిత్రలకు కిట్స్ పంపిణీ చేశారు. సేవా ప్రముక్ ఆవుల సుబ్బారావు పాల్గొన్నారు.

## మత్స్యమడుగులమ్మ నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సమావేశం

జి.మాడుగుల, మార్చి 5 ప్రభాతవార్త



మండల శ్రీ మత్స్యమడుగులమ్మ నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సమావేశం ఆదివారం వై. కంఠవరం జలపాత సమీపాన జరిగింది. మండల శ్రీ మత్స్యమడుగులమ్మ నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా కాతా మాధవ రావు, కోశాధికారిగా బైలుపూడి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతావారు సంఘ సభ్యులుగా ఉంటారు. ఈ సమావేశానికి మండలంలో పలు ప్రాంతాల నుండి నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## కొండరాజుల పండుగకు హాజరైన ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్

దేవీపట్నం, మార్చి 5 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, దేవారం గ్రామపంచాయితీ, పోతవరం గ్రామంలో జరిగింది. ఆదివాసి (పురుషులు) మగవారు ఎంతో నిష్ట నియమాలతో జరుపుకునే పండుగ కొండరాజుల పండుగని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొండరాజుల పండుగను దేవీపట్నం మండలంలోని పోతవరం గ్రామంలో కొమరం అర్జున్ దొర జీడి మామిడి తోటలో వనదేవతలకు ఘనంగా నైవేద్యం సమర్పించి అనంతరం సంప్రదాయక పానీయాలు తీసుకుంటూ ఆదివాసి సాంప్రదాయ ఆటపాటలతో ఎంతో సంబరంగా జరిగిందన్నారు. అనంతరం గ్రామంలోని మగవారు (పురుషులు) అంత కలిసి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఆదివాసీలు ప్రకృతిని ఆరాధిస్తారు. కావున ప్రతి ఒక్కరూ ఆదివాసి సంస్కృతిని గౌరవిస్తూ ఆదివాసి సంప్రదాయాలు, ఆచారాలు కాపాడుతూ పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కలుం వెంకన్న దొర, సిహెచ్, విద్యాసాగర్, కారం శివ దొర, పల్లాల గోపి రెడ్డి, కలుం సూర్యప్రకాష్, పి.ఎం.సి చైర్మన్ తుర్రం రమేష్ దొర తదితరులు పాల్గొన్నారు.

## జామియా మసీదు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్



యలమంచిలి, మార్చి 5 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య పద్ధతిలో జామియా మసీదు ఎన్నికలు నిర్వహించాలని ముస్లిం యువత డిమాండ్ చేస్తున్నారు. యలమంచిలి పట్టణంలో ఆదివారం జామియా మసీదుకు చెందిన ముస్లిం యువత పెద్దలు స్థానిక ఎన్జీవో ఓమ్ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. జామియా మసీదుకు చెందిన యువత సయ్యద్ తౌసీఫ్ మాట్లాడుతూ మసీదు మేనేజింగ్ కమిటీ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని గత పాలకవర్గం 2020తో కాలపరిమితి పూర్తయిందని కానీ రెన్యువల్ చేసుకుంటూ పొడిగించుకుంటూ వస్తున్నారని ప్రధానంగా మసీదు అధ్యక్షుడు యలమంచిలి పట్టణంలో నివసించడం లేదని విశాఖపట్నంలో నిర్వహిస్తున్నారని అప్పుడప్పుడు వస్తున్నారని ఇక్కడ కొందరు మసీదు పర్యవేక్షణ చూస్తున్నారని వారికి నచ్చిన రీతిలో పర్యవేక్షణ జరుగుతుందని యలమంచిలి మసీదుకు చెందిన ఎటువంటి లెక్కలో చూపకుండా వక్ఫ్ బోర్డు ఆస్తిని దుర్వినియోగం చేస్తున్నారు. అటువంటిది లేకుండా తక్షణం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. షేక్ అజ్మీర్ వల్లి మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశామని దానికి సంబంధించి ఇద్దరు అధికారులు వచ్చి విచారణ చేశారని తక్షణం మసీదు ఎన్నికలను సీక్రెట్ బ్యాలెన్స్ పద్ధతిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా అధికారులకు యలమంచిలి పట్టణానికి సంబంధించిన జామియా మసీదు ఎన్నికలను సీక్రెట్ బ్యాలెట్ ద్వారా నిర్వహించాలని కోరుతున్నామని కానీ ఎవరూ పట్టించుకోవడంలేదని తెలిపారు. షేక్ అబ్దుల్లా షేక్ బషీర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ షేక్ హుస్సేన్, షేక్ బుఖారి షేక్ బషీరుద్దీన్, ఎండి అన్సర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు హెల్త్ కార్డులు

యలమంచిలి, మార్చి 5 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యంతో మున్సిపల్ కార్మికులకు మూడు సంవత్సరాలుగా హెల్త్ కార్డులు రాకపోవుట చేత రాష్ట్ర సంఘం జోక్యంతో యలమంచిలి మున్సిపల్ కార్మికులకు హెల్త్ కార్డులు వచ్చాయని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గని శెట్టి ఏసుదాసు తెలిపారు. యలమంచిలి పట్టణంలో ఆదివారం మున్సిపల్ కార్మికులతో సమావేశంలో ఏసుదాసు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా హెల్త్ కార్డులు రాకపోవడం చేత కార్మికులకు ఏం జరిగినా అన్యాయం అయిపోతామని రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏ రంగనాయకులు దృష్టికి తీసుకెళ్లగా ఈ నెల రెండవ తేదీన విజయవాడలో రాష్ట్ర ఈఎస్ఐ సమావేశంలో ఈఎస్ఐ సంస్థ నిలదీయుగా 6 నెలల క్రితం యలమంచిలికి చెందిన క్రాంతి ఈఎస్ఐ కార్డులు తీసుకెళ్లారని చెప్పారని ఆరు నెలలుగా మున్సిపల్ అధికారులు కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వకపోవడం దురదృష్టకరమని అదే విధంగా పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని బకాయి పడ్డ సబ్బులు నూనెలు ఇవ్వాలని శానిటేషన్ పరికరాలు తోపుడు బల్లులు బాగు చేయాలని ఏసుదాసు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై నూకరాజు సిహెచ్ వెంకటరమణ డి.మహేష్ ఈ చంద్రరావు వై దుర్గారావు వై నాగరాజు డి ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఈఎస్ఐ కార్డులు మంజూరు చేయాలి

యలమంచిలి, మార్చి 5 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల ఈఎస్ఐ కార్డులు గత మూడు సంవత్సరాలుగా మంజూరు కాలేదు మున్సిపల్ కార్మికులు ఆరోగ్య సమస్యలు ఎదురైతే ఈఎస్ఐ కార్డు ద్వారా చికిత్స చేసుకునే అవకాశం ఉంటుందని ప్రతి కార్మికుల దగ్గర నుంచి ప్రతి నెల ఈఎస్ఐకి సంబంధించి కొంతమంది కోత విధిస్తున్నారు కానీ నేటి వరకు కార్మికులకు ఈఎస్ఐ కార్డులు మంజూరు కాలేదని గత మూడు సంవత్సరాల నుండి ప్రతినెల ఈఎస్ఐ కార్డు సంబంధించిన కొంత మొత్తంలో జీతం నుండి రికవరీ చేస్తున్న కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం చాలా దారుణమని కార్మికులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఉద్యోగ నిర్వహణలో ఏదైనా ఆరోగ్య సమస్య ఎదురైతే పెద్ద మొత్తంలో ఒకేసారి చెల్లించుకోలేమని అందుకోసం ప్రతి నెల జీతం నుండి కొంత మొత్తంలో ఈఎస్ఐ కార్డుకు బదిలీ చేస్తున్నామని కానీ నేటి వరకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వకపోవడం చాలా దారుణమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం అధికారులు స్పందించి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరుచున్నారు.

## సీతంరాజు సుధాకర్ మద్దతుగా ప్రచారం



యలమంచిలి, మార్చి 5 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ ఉత్తరాంధ్ర అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్ మద్దతుగా ఆదివారం 13,14 వార్డుల్లో మున్సి పల్ వైస్ చైర్మన్ గుప్తా ఎంపీపీ బోధపు గోవిందు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతం రాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పట్టుభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు త్రినాథ్, కిరణ్, గణేష్, వైఎస్సార్సీపి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డస్ట్ బిన్‌లో చెత్త వేసే విధంగా చర్యలు తీసుకోవాలి

యలమంచిలి, మార్చి 5 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడలిలో చెత్తను రోడ్డుమీద వేయకుండా డస్ట్ బిన్‌లో వేసే విధంగా మున్సిపల్ అధికారులు స్టీల్ డస్ట్ బిన్‌లను కొనుగోలు చేశారు. కానీ వాటిని పూర్తి స్థాయిలో ఎక్కడ వినియోగించడం లేదని గత రెండు నెలల క్రితం 60 స్టీల్ డస్ట్ బిన్నులను సుమారు ఒక్కొక్కటి రూ.18 వేలు చొప్పున కొనుగోలు చేశారని ఇవి మున్సిపల్ గ్యారేజ్ లోనే ఉన్నాయని పట్టణంలోని ప్రధాన కూడలిలో ఈ స్టీల్ డస్ట్ బిన్నులను ఏర్పాటు చేయాలి కానీ కొన్ని ప్రాంతాల్లో పాత స్టీల్ డస్ట్ బిన్నులు విరిగిపోయి రోడ్డును పక్కన పడి ఉన్నాయని అవి అలాగే ఉన్నాయి కానీ వాటిని మార్చి కొత్తగా కొనుగోలు చేసిన వాటిని వాడకంలోకి తీసుకురాలేదని మరి మున్సిపల్ అధికారులు ముహూర్తాలు కుదరకో లేక అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో ఈ సమస్య ఏర్పడిందో తెలియడం లేదని లక్షల వెచ్చించి స్టీల్ డస్ట్ బిల్లులను కొనుగోలు చేసి వాటిని గ్యారేజ్ లోనే ఉంచుతున్నారు తప్ప వినియోగంలోకి తేవడం లేదని ప్రతిసారి యలమంచిలి మున్సిపాలిటీ ఏదో ఒక అవగాహన లోపంతోటే కొంతమంది అధికారులు విధులు నిర్వహిస్తున్నారని కొన్ని నెలల కిందట యలమంచిలి మునిసిపాలిటీలో జరిగిన అక్రమాలపై మున్సిపల్ వైస్ చైర్మన్, కొందరు సభ్యులు ఏకకంఠంతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారులు నిలదీశారు కానీ నెలలు గడిచిన తర్వాత కూడా అధికారుల్లో ఎటువంటి మార్పు జరగలేదని గుసగుసులు వినిపిస్తున్నాయి. స్టీలు డస్ట్ బిన్నులు కొనుగోలు చేసి గ్యారేజీలో ఉన్న వాటిపై మున్సిపల్ డిఈ వీరయ్యను వివరణ కోరగా కొద్ది రోజుల్లోనే వాటిని ఏఏ ప్రదేశాల్లో పెట్టాలో అక్కడ పెడతామని తెలిపారు. సచివాలయ శానిటరీ సెక్రటరీలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూచించిన ప్రదేశాలలో వీటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## రక్తదాన శిబిరం



భీమునిపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎ.ఎస్.రాజా బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఆదివారం ఉదయం 7వ రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ శిబిరాన్ని సి.హెచ్.వివేకానంద (ఏసీపీ దిశా పోలీస్ స్టేషన్, ఎండాడ, విశాఖపట్నం) ప్రారంభించగా, కె.లక్ష్మణమూర్తి (ఇన్స్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, భీమునిపట్నం) భీమిలి తహశీల్దార్ వేణుగోపాల్ పాల్గొన్నారు. దివిస్ స్టాఫ్, ఎలియన్ హొటల్ మేనేజ్ మెంట్ విశాఖపట్నం, వారి సభ్యులు, ఇతర ఔత్సాహికులు 80 మంది రక్తదానం చేశారని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కె.ఎస్.ఎన్. మూర్తి, కె.వి.భానోజీరావు, కె.శ్రీనివాసరావు, కె.చంద్రశేఖర్‌రావు, నరేంద్ర, సి.హెచ్.బాలకృష్ణ, తాటితురు ప్రభుత్వహైస్కూల్ ఉపాధ్యాయులు, కలిగొట్ల వారి కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధాశ్రమ పిల్లలకు అల్పాహారం

ఆనందపురం మార్చి 5 ప్రభాతవార్త



జై జవాన్ ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బోయపాలెంలో 30 మంది పేద పిల్లలకు వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. బోయపాలెంలో ఉన్న మెర్సీ ఫౌండేషన్ అనాధా శ్రమంలో 30 మంది పిల్లలకు భోజన ఏర్పాట్లు చేశారు. ఫౌండేషన్ సభ్యురాలు కుప్ప రామలక్ష్మి మాట్లాడుతూ జై జవాన్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మా ఫౌండేషన్ సేవ కార్యక్రమంలో సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ ముందు ముందు ఇంకా ఎన్నో సేవ కార్యక్రమాలు చేపడతామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, సెక్రెటరీ ముడసల కార్తీక్ ట్రెజరీ కుప్ప రామలక్ష్మి ఇమంది శ్రీనివాసరావు మెంబర్స్ కుప్ప శ్రీను కుప్ప అప్పారావు చుక్క గణేష్ లోకేష్ ఆనంద్ రాము శ్రీను కుప్ప రాజకుమార్ సంతోష్ రాము కుప్ప దుర్గారావు నర్సింగరావు వంశీ దివాకర్ రాజు రమేష్ ఎల్లయ్య ఫౌండేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్సీలతోనే నిరుద్యోగులకు న్యాయం

### – పార్టీ మండల కమిటి అధ్యక్షుడు ఆనంద్‌కుమార్



**నెల్లిమర్ల, మార్చి 5 ప్రభాతవార్త :** టీడీపీ ఎమ్మెల్సీల గెలుపుతోనే నిరుద్యోగులకు, పట్టభద్రులకు న్యాయం జరుగుతుందని టీడీపీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. మండలం లోని చంద్రంపేట, టెక్కలి గ్రామాల్లో ఆదివారం ఆనంద్‌కుమార్‌తో పాటు పార్టీ నాయకులు టిడిపి ఎంఎల్‌సి అబ్యర్ధి వేపాడ చిరంజీవిరావుకు మద్దతుగా ప్రచారం చేశారు. చిరంజీవిరావు చిత్రపటంతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ విద్యాధికుడు అయిన చిరంజీవిరావును గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. మెగా డిఎస్‌సి, జాబ్ క్యాలెండర్ తదితర హామీలు హామీలుగానే మిగిలిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంది సత్యనారాయణ, పార్టీ నాయకులు తాళ్లపూడి సన్యాసప్పుడు, వాళ్లె నాగేశ్వరరావు, బెల్లాన రాజినాయుడు, నేతేటి స్వామినాయుడు, విశ్వేశ్వరరావు, మొయిద సీతంనాయుడు తదితరులు పాల్గొన్నారు. నెల్లిమర్ల నగర పంచాయితీలో జరిగిన ప్రచార కార్యక్రమంలో నగర పంచాయితీ కమిటిపార్టీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, తెలుగుయువత అధ్యక్షుడు బయిరెడ్డికళ్యాణ్ చక్రవర్తి, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలే మీ ఆశయంగా ముందుకు సాగాలి




**బొబ్బిలి, మార్చి 5 ప్రభాతవార్త :** ఉన్నత శిఖరాలు సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పల నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాల 10వ తరగతి విద్యోలు సమావేశం స్థానిక కళాశాల భారతి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈసమావేశం కళాశాల ప్రిన్సిపాల్ కోట మురళీధర్ అద్యక్షతన నిర్వహించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2 వేల మంది ఒకే పాఠశాలలో చదువుచున్నారంటే ఈపాఠశాల సామద్యం ఎంతగొప్పదో తెలియ వస్తుంద న్నారు. మీ తల్లిదండ్రులు ఆశయాలు మీరు ఎల్లప్పుడు ఉత్తమమైన మార్గంతో ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరిక ఉంటుందని అది మీలో ఉందని అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐఐటి ,జిప్మర్, మెడిసన్ వంటి ప్రతిస్టాత్మక పోటీ ప్రపంచంలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూన్నరంటే మాతోటి ఉపాధ్యాయులు కృషి ఫలితమే అన్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రావు, డీన్ దుర్గారావు, ప్రసాదు, విశాఖ జోన్ ఎజిఎం సురేష్, రీజనల్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్‌పాల్గొన్నారు.

# జీవితం సేవకే అంకితం ఫర్ ద పీపుల్ చైర్మన్



**కొత్తవలస, మార్చి 5 ప్రభాతవార్త :** కొత్తవలస మండలం తుమ్మికా పల్లి గ్రామానికి చెందిన ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విశ్వనాథ హరికుమార్ ఆధ్వర్యంలో 35 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యవ సర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన వారు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చెరుకూరి నాగరాజు, రైల్వే రిటైర్డ్ ఎంప్లాయీస్ రమణ అదేవిధంగా ట్రస్ట్ సభ్యుడు సహకారంతో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం సభ్యుడు మాట్లాడుతూ వి. హరి కుమార్ చిన్న వయసులోనే ఇలాంటి సేవలు చేయడం చాలా గొప్ప విషయమని, ప్రతి పుట్టినరోజు వేడుకలు కూడా ఆడంబరాలకు పోకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని రానున్న రోజుల్లో మా ఆర్యవైశ్య సంఘం సభ్యుడు ఎటువంటి కార్యక్రమాలు అయినా ఈ ట్రస్ట్‌కు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ట్రస్ట్ చైర్మన్ వి. హరికుమార్ మాట్లాడుతూ పదిమంది వృద్ధులతో మొదలై 35 మందికి చేరుకున్న మా ట్రస్ట్ ఇంత దిగ్విజయంగా కార్యక్రమాలు చేస్తుందంటే కేవలం ట్రస్ట్ సభ్యుల సహాయ సహకారాల మాటలతో కొనియాడారు. ఒక సభ్యుడు చేరితే ఒక వృద్ధురాలు బతుకుతుందని ప్రతి ఒక్కరు ముందుకొచ్చి ట్రస్ట్ లో సభ్యుడు కావలసిందిగా కోరుకున్నారు. ఈరోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్యవైశ్య సంఘం పెద్దలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వృద్ధులకు నిత్యవసర సరుకులు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెరుకూరి నాగరాజు, విన్నకోట సతీష్, పూసర్ల సాయి, మామిడి రమేష్, పూసర్ల రామన్, తీగల గుప్తా, కోనగళ్ల సర్వేశ్వరరావు, విన్నకోట వరహాలు, ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవి, ట్రెజరర్ శ్రావణ్ కుమార్, సభ్యుడు గోవిందరావు, ప్రసాద్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సిగా సుధాకర్‌ను గెలిపించాలి

### – ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు



**నెల్లిమర్ల, మార్చి 5 ప్రభాతవార్త :** ఈ నెల 13వ తేదీన జరుగున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు తొలి ప్రాధాన్యతా ఓటును వేసి అత్యధిక మెజార్జీతో గెలిపించా లని ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పల నాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) కోరారు. మండలంలోని మొయిద, కొండగుంపాం గ్రామాల్లో ఆదివారం ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో బడ్డుకొండ, డాక్టర్ సురేష్‌బాబు పాల్గొని ఓటర్లను కలిసి ఓటు కోసం అభ్యర్థించారు. అలాగే సుధాకర్ ను గెలిపించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఒక లక్షా 60 వేల ఉద్యోగ నియామకాలను చేపట్టి సిఎం జగన్‌మోహనరెడ్డి చరిత్రసృష్టించారన్నారు. వైసిపి ఎంఎల్‌సిని గెలిపించడం ద్వారా నిరుద్యోగులకు భవిష్యత్తులో న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబల్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, నగర పంచాయతీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, చైర్‌పర్సన్ బంగారు సరోజిని, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ఆర్‌అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, నగర పంచాయితీ వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, పార్టీ నాయకులు అట్టాడ కనకారావు, అట్టాడ కృష్ణ, శ్రీను, లెంక గోవిందరావు, ఎడ్ల గోవిందరావు, పతివాడ అప్పన్న, పతివాడ అప్పారావు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా సీతంరాజు ఎన్నికకు కృషిచేయండి




**బొబ్బిలి, మార్చి 5 ప్రభాతవార్త :** మన ఎమ్మెల్సీ అబ్యర్థి సీతం రాజు సుధాకర్ ఎన్నికకు మనందిరి కృషి అవసరమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. అదివారం స్థానిక పార్టీ కార్యాలయ లంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వైఎస్‌ఆర్ పార్టీ అదిష్టానం నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండి సీతంరాజు గెలుపునకు, మెజారిటీ సాధనకు సైనికులవలే పనిచేయాలని అన్నారు. ఆయన గెలుపు మన ప్రస్తుత కర్తవ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణరావు, గొళగాని రమాదేవి, ఇంటిగోపాలరావు, విష్, చోడిగంజి రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### విజయనగరం రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన

# వాల్తేర్ డివిజన్ డిఆర్‌ఎం అనూప్ సేతుపతి



**విజయనగరం టౌన్, మార్చి 05 (ప్రభాత వార్త) :** విజయనగరం రైల్వే స్టేషన్‌ను వాల్తేర్ డివిజన్ డిఆర్‌ఎం అనూప్ సేతుపతి ఆదివారం పరిశీలించారు. రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత భారత్ పథకంలో భాగంగా వాల్తేర్ డివిజన్‌లో ఉన్న 16 రైల్వే స్టేషన్లు ఆధునీకీకరణ చేనున్నట్లు తెలిపారు. విజయనగరం రైల్వే స్టేషన్‌లో రోడ్లు ప్లాట్‌ఫారాలు వైఫై కనెక్షన్స్ ఇతర సదుపాయాలను కల్పించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పర్లాకిమిడి నుంచి విశాఖపట్నం వరకు ఉన్న వివిధ స్టేషన్‌లలో రోజువారీగా పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ప్రతి రైల్వే స్టేషన్‌లలో అత్యధికరణ పేరుతో చేపడుతున్న పనులు కోసం కేంద్రానికి నివేదిక పంపడానికి ఈ పరిచయం చేయడం జరుగుతుందని వివరించారు. ఇప్పటికే వారితో డివిజన్‌లో ఉన్న విశాఖ రైల్వే స్టేషన్‌ను సుందరీకరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం స్టేషన్ మాస్టర్ మురళీకృష్ణ విజయనగరం కమర్షియల్ డిపార్ట్‌మెంట్ నుంచి ప్రసాద్, కాశిబాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన చిన్నారి సురక్షతంగా తల్లి చెంతకు



**సాలూరు, మార్చి 5 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో అభం శుభం తెలియని చిన్నారి తప్పిపోయి రోడ్డు మీద ఏడుస్తూ ఉండడంతో పోలీసులు గమనించి వారి కుటుంబ సభ్యులకు సురక్షితంగా చేర్చిన ఘటన చోటుచేసుకుందని పోలీసులు స్థానిక విలేకరులకు తెలిపారు. ఆదివారం ఉదయం వారు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ వెంకటేశ్వర డీలక్స్ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి గుడి దగ్గర ఒక చిన్నారి తప్పిపోయి ఏడుస్తూ కనపడిందని చెప్పారు. వెంటనే ఆ పాపను టౌన్ పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కుటుంబసభ్యుల అడుగగా తల్లి కుమారి తండ్రి శంకర్రావు అని బదులు చె ప్పిందన్నారు. పాప దిరికి న ప్రాంతానికి వెళ్లి చిన్నారి తల్లిదండ్రుల గురించి ఆరా తీయగా సమాచారం తెలిసిందన్నారు. తరువాత చిన్నారి తల్లి లక్ష్మికి పాపను సురక్షితంగా అప్పజెప్పడంతో తప్పిపోయిన పాప కథ కు శుభం కార్డు పడ్డాది. ఎంతో బాధ్యతగా వ్యవహరిం చిన పోలీసులకు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించుకోండి

### – టీడీపీ నేత గొంపక్రిష్ణ



**శృంగవరపుకోట, మార్చి 5 ప్రభాతవార్త :** జరగనున్న ఉత్తరాంధ్ర పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే ముందు పట్టభద్రులందరూ ఒక్క సారి ఆలోచించు కోవాలని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు. ఆయన "ప్రభాతవార్త"తో మాట్లాడుతూ గడచిన మూడున్నరేళ్లలో రాష్ట్రంలో వైసీపీ పాలన ఏ రకంగా జరుగుతుందో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి శూన్యం, సంక్షేమం పేరుతో దోపిడీ, ఈరెండు ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో అమలు జరుగుతున్న అవినీతివంతమైన పాలన. ఇక వైసీపీ ప్రభుత్వ పాలనపై ఏవరైనా ప్రశ్నిస్తే కేసులు, అరెస్టలు, జైలు పాలు, ధర్నాలు, ర్యాలీలకు అనుమతులు లేవు. ఇలా అన్ని విధాలుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దౌర్జన్య, రాక్షసపాలన సాగిస్తుందన్నారు. మరి ఉద్యోగుల విషయానికొస్తే వైసీపీ ప్రభుత్వం ఉద్యో గుల పట్ల కఠినమైన వైఖరి అవలంభిస్తుందని తెలిపారు. గత ఎన్నికల్లో ఉద్యోగస్తులు వైసీపీ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ముఖ్యమైన పాత్ర పోషించారని ఇక అధికారంలోకి వచ్చేసరికి వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు చుక్కలు చూపిస్తున్నారని తెలిపారు. ఇక యువత భవిష్యత్తు విషయానికొస్తే అంతా అంధకారమే. కొత్త ఉద్యోగాల భర్తీ చేయడం లేదు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు లేదు, ఉపాధి కరువు, నిరుద్యోగంతో యువత భవిష్యత్తు నాశనమైందని కొందరు ఉపాధి కోసం వేరే రాష్ట్రాలకు వలసలు పోతుంటే ఇంకొందరు మద్యం, మాధకద్రవ్యాలకు అలవాటు పడి జీవి తాన్ని ముగించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రా భివృద్ధి, ఉద్యోగకల్పన, యువతకు ఉపాధి జరిగిందని ఇటు ఉద్యోగులకు అటు యువత భవిష్యత్తుకు టీడీపీపార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. అందువల్ల ప్రస్తుతం జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రు లందరూ ఓటు వేసే ముందు ఒక్క సారి ఆలోచించుకోవాలని యువనేత గొంపక్రిష్ణ తెలిపారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించండి: మాజీ ఎమ్మెల్యే



**కొత్తవలస, మార్చి 5 ప్రభాతవార్త :** మండలంలో రాజపాత్రుపాలెం గ్రామంలోని గ్రామదేవత శ్రీశ్రీశ్రీ రావాలమ్మ అమ్మవారిని శృంగవరపు కోట నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, కొత్తవలస మండలంలోని రాజపాత్రు పాలెం గ్రామ పెద్దలు, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో సాంప్రదాయ ప్రకారంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు సూచనలతో ఎస్.కోట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ శృంగవరపుకోట నియోజకవర్గ పరిధి, 9వ క్లస్టర్ కోఆర్డినేటర్ ఎం. సీతారామపాత్రుడు ఆధ్వర్యంలో కొత్తవలస మండలం, రాజపాత్రుపాలెం గ్రామములోని టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు మద్దతుగా నిరుద్యోగ పట్టభద్రులను, సహఉద్యోగులను, ఉపాధ్యాయులను కలిసి కరపత్రాలను ఇచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం భాగంలో ఓటు అడగడం జరిగింది. ఆ పట్టభద్రులకు టీడీపి ఎమ్మెల్సీ అభ్యర్థి కరపత్రమును ఇచ్చి మీ అమూల్యమైన ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పి మొట్ట మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి తెదేపా పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ రాష్ట్ర రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని భావితరాల భవిష్యత్ కోసం పట్టభద్రులందరూ ఆలోచించి మీ ఓటు హక్కు తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), టీడీపీ విశాఖ పట్నం పార్లమెంట్ బీసీసెల్ ఉపాధ్యక్షుడు బొబ్బిలి అప్పారావు మాస్టర్, కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకల శివ, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి డైరెక్టర్ పెదిరెడ్ల వీరపాత్రుడు, డి.కోటేశ్వరరావు, విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి కొరుపోలు అప్పారావు, టీడీపీ రాష్ట్ర అయ్యారక కన్వీనర్ బంగారు రమేష్, 9వ క్లస్టర్ కోఆర్డినేటర్ ఎం. సీతారామపాత్రుడు, విశాఖ టీడీపీ పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి విరోతు శివాజీ, కొత్తవలస మండల తెలుగు యువత అధ్యక్షులు కర్రీ చంద్ర శేఖర్ (చిన్నా), కొత్తవలస మండల తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గిడుతూరి నాగేశ్వరరావు, దన్నిన శ్రీను, బూత్ దన్నిన వెంకటరావు, జోజి, టీడీపీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, గొంప దుర్గ ఉమేష్, పొట్నూరు వెంకట రత్నాజీ, కొత్తవలస మండల టీడీపీ సీనియర్ నాయకులు, రాజుపాత్రుపాలెం గ్రామ కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రాములమ్మ పేరంటాలు తీర్థం

**కొత్తవలస, మార్చి 5 ప్రభాతవార్త :** మండలంలో పెగంటివారి పల్లెలో వెలసిన శ్రీరాములమ్మ పేరంటాలు అమ్మవారు తీర్థం ఘనంగా జరిగింది. ఈ తీర్థం మాత్రం పెనుగంటి కుటుంబాలు వారందరూ కలిసి చేస్తారు. మేజర్ పంచాయితీ ఉపసర్పంచ్ మంగవేని చెల్లయ్య అధ్వర్యంలో జరిగిన తీర్థంనకు మధ్యాహ్నం చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు బోజన ప్రసాదాలు ఏర్పాటు చేశారు. 12 గంటలనుంచి, నిమ్మలపాలెం గ్రామం మహిళలతో భజన కార్యక్రమం సుమారు 20మందితో జరిగింది. అదేవిధంగా అమ్మవారికి ఉదయం నుంచి దూప దీప నైవేద్యాలు జరిగాయి. సాయింత్రం 4గంటల నుంచి చిడతలు, భజనలు డప్పులు గ్రామీణ కళాకారులతో వివిధ వేషాలతో తీర్థం ఘనంగా జరిగింది. ఈ సాంస్కృతిక కార్యక్రమాలన్నీ నిమ్మలపాలెం గ్రామానికి చెందిన గొంప పోతునాయుడు పర్యవేక్షణలో జరిగాయి. సాయింత్రం 6 గంటల నుంచి విశాఖపట్నం వారిచే డాన్స్ బేబీ డాన్స్ ఉత్సాహంగా జరిగింది.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
సోమవారం, 06 మార్చి 2023

# పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### – మంత్రి బొత్స



**విజయనగరం, మార్చి 05 (ప్రభాత వార్త) :** పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సుజాత కన్వెన్షన్‌లో జరిగిన విజయనగరం నియో జకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో 17 వేల పైచిలుకు పట్టబద్రుల ఓటర్లు ఉన్నారని, వారితో నేరుగా మాట్లాడాలని వైయస్ ఆర్సీపీ బలపరిచిన సీతమ్ రాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఏ ఎన్నిక అయినా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. విజయనగరం నియోజక వర్గంలో పట్టభద్రుల ఓటర్లపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. విశాఖపట్నం పరిపాలన రాజ ధానిగా వస్తూ ఉండడంతో, దానిద్వారా విజయనగరం జిల్లా కూడా ఎంతో అభివృద్ధి చెందుతుంద న్నారు. వికేంద్రీకరణ మన విధానంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ దిశగా అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా రంజక పాలన సాగిస్తున్నారన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఈనెల 13 జరిగే పట్టభద్రుల ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా అభ్యర్థి విజయానికి కృషి చేయాలన్నారు. గత ఎన్నికల్లో సాక్ష్యం మున్సిపల్, మండల స్థాయి ఎన్నికలలో విజయం ద్వారా ప్రజలకు మరింత దగ్గర మయ్యామని, ఏ ఎన్నిక జరిగిన గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లాకు చెందిన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ, అవినీతికి ఆస్కారం లేకుండా జిల్లా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో పట్టబుద్రుల ఓటర్లకుగాను 20 పోలింగ్ బూతులకుగాను, ఐదు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో విజయనగరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, రాష్ట్ర పారిశ్రా మిక అభివృద్ధి మండలి డైరెక్టర్ సంగంరెడ్డి బంగారు నాయుడు, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడారు. నగర పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నగర డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇశరపు రేవతి దేవి, జడ్పిటిసి సభ్యులు కెల్ల శ్రీనివాస రావు, జోనల్ ఇన్‌ఛార్జులు కోలగట్ల తమ్మన్నశెట్టి, ముద్దాడ మధు, ముచ్చు శ్రీనివాసరావు, గుజ్జల నారాయణరావు, అల్లు చాణిక్య, ఎవర్న కుమారస్వామి, రెడ్డి గురుమూర్తి, బొద్దాన అప్పా రావు, కం టు బుక్తా తవిటి రాజు, కాళ్ల సూరిబాబు, బోడ సింగి ఈశ్వరరావు, తమ్ము, బాల బ్రహ్మారెడ్డి, కుమ్మరి గుంట శ్రీనివాసరావుతో పాటు ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా డివిజన్లో పార్టీ అధ్యక్షులు, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# మారుజాతర యాత్రకు పోటెత్తిన భక్తులు



**చీపురుపల్లి మార్చి 5 ప్రభాత వార్త:** ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మ వారి మారు జాతర మహోత్సవం ఆది వారం ఘనంగా నిర్వహించారు. తెల్ల వారు జామున నుంచే భక్తులు ఆలయం వద్ద అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మారు జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. చీపురుపల్లి పట్టణం, పరిసర గ్రామాల నుంచి సుమారు మూడువేల మంది భక్తులు హాజరై అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు. మారు జాతర సందర్భంగా ఎంపిపి ఇప్పిలి వెంకట నర్సమ్మ, అనంతం, జెడ్పీటీసీ సబ్యురాలు వలిరెడ్డి శిరీష, శ్రీనివాస నాయుడు, వైసీపీ నాయకుడు బెల్లాన వంశీ కృష్ణ, పావని దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రకృతి బెల్లం తయారు చేయు విధానంరైతులకు లాభదాయకం



**పాచిపెంట, మార్చి 5 ప్రభాతవార్త :** మాతుమూరు గ్రామంలో ప్రకృతి సేద్యంతో చెరుకు పంటను పండించి ఎటువంటి రసాయనికి పదార్థాలను వినియోగించు కుండ తయారు చేస్తున్న బెల్లం వంటకాలను ఆదివారం మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు పరిశీలించారు. పాచిపెంట మండలం మాతుమూరు గ్రామానికి చెందిన నూకల సోములు ప్రకృతి సేద్యం పద్ధతులలో చెరుకును గానుగ ద్వారా వచ్చిన చెరకురసాన్ని ఇను పతాయిలో వేసి బెల్లం తయారు చేయడం వల్ల రైతుకు లాభంతో పాటు గుర్తింపు దక్కిందనడంలో సందేహంలేదు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ తాను ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా కేవలం ద్రవ జీవామృతం నూనెల ద్రావణాలు జిల్లేడు కషాయం వంటి సహజ ఎరువులను మాత్రమే వాడుతూ ప్రకృతి సేద్య సిబ్బంది సూచనలను పాటిస్తూ బెల్లం తయారు చేస్తున్నానని తెలిపారు. తాను పండించిన బెల్లాన్ని ఇంటి వద్దనే విక్రయించడం వల్ల మంచి లాభం వస్తుందని చాలామంది తన వద్ద సహజ బెల్లం దిరుకుతుందని తెలుసుకుని ఇంటికి వచ్చి తీసుకుని పోతున్నారని సహజ పద్ధతులలో పండించడం వలన ఖర్చు కూడా బాగా తగ్గిందని ఆయన అన్నారు. పాచిపెంట మండలంలో గతంలో పనిచేసిన సి ఆర్ పి బూరాడ శ్రీనివాసరావు సరైన సలహాలు సూచనలు అందించారని తెలిపారు .తాను ప్రస్తుతం కేజీ బెల్లం యాభై రూపాయలు చొప్పున విక్రయిస్తున్నానని ఇది బయట మార్కెట్లో ఉన్న ధరతో సమానం అయినప్పటికీ తనవరకు మంచి లాభం వస్తుందని అంతేకాకుండా బయట వర్తకులకు అమ్మినట్లయితే 35 రూపాయల నుంచి 40 రూపాయలు మాత్రమే ధర పలుకుతుందని సహజ పద్ధతులలో ప్రకృతి చేద్యం ద్వారా సాగు చేపడితే వ్యవసాయం లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. సందర్భంగా తయారు చేస్తున్న బెల్లాన్ని వ్యవసాయ అధికారి ప్రకృతి సిబ్బంది యశోదమ్మ మరియు బాలకృష్ణ తో కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో విఎఎ దినేష్ పాల్గొన్నారు.

# తాగునీటి కోసం తహతహలాడుతున్న లోవరకండి



**మక్కువ, మార్చి 5 ప్రభాతవార్త :** మండలంలోని డిసిర్లాం గ్రామ పంచాయతీ పరిధిలో గల గిరిజన గ్రామమైన లోవరకండి తాగునీటి కోసం కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు. గ్రామంలో సుమారు 50 ఇళ్లు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవటం లేదని రక్షిత మంచినీటి పథకం బోరు బావులు పూర్తిగా పని చేయడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. నీటి కోసం సుమారు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న గోముఖీ నదికి వెళ్ళాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలియజేశారు. గ్రామ పెద్దలు గ్రామ దారిలో ఉన్న ఆయిల్ ఫామ్ తోట యజమానిని నీరు అడుగగా ఆయిల్ పాము రైతు గ్రామస్తుల మీద జాలితో తాగునీరు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు దృష్టి సారించి తాగునీటి సమస్యను తీరుస్తారని గ్రామస్తులు కోరుతున్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌కు

## మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

### – నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి విజ్ఞప్తి



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 5 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి కోరారు. నగరంలోని 11వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింట ప్రచారం ఆదివారం నిర్వహించారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్ళి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన సుధాకర్‌ను గెలిపించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆమె అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. వైసీపీ నాయకుడు వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వారిధిగా నిలిచారని చెప్పారు. పార్కుల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజానాయకుడుగా వీరభద్రస్వామి గుర్తింపు పొందుతున్నారని ఆయన తెలిపారు.

## నవధాన్యాలు సాగుతో అధిక దిగుబడులు



**గజపతినగరం, మార్చి 5 ప్రభాతవార్త :**

నవధాన్యాలు సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని గజపతి నగరం సబ్ డివిజన్ ప్రకృతి వ్యవసాయ శిక్షకులు బి.సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని పిడిశీల గ్రామంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఆనందరావు ఆదేశాల మేరకు గజపతి నగరం, బొండపల్లి మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడకం తగ్గించాలన్నారు. నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. సందర్భంగా సిబ్బందికి నవధాన్యాలు సాగుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఖరీఫ్ వరి పంటకు 45 రోజులు ముందు నవధాన్యాలు వేయడం వల్ల భూమి గుల్ల బడుతుందని..నీటిని బాగా పీల్చుకుటుందని తెలిపారు. దీనివల్ల రబీలో నీటి ఎద్దడికి పంట నిలబడుతుందన్నారు. భూమిలో సేంద్రియ కార్బనం పెరిగి సూక్ష జీవులు వృద్ధి చెంది సహజ పద్దతిలో పంటకు పోషకాలు అందిస్తాయ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండ్రంకి ప్రకాష్, సంతోషి, పిడిశీల గ్రామం పత్తిగుళ్ల హేమ, అప్పలనాయుడు, రవి, వేణు, సత్తి రాజు రైతులు పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే ఆరోగ్య రక్షణ



**వీరఘట్టం, మార్చి 5 ప్రభాతవార్త :**

వ్యాయామంతోనే ఆరోగ్య రక్షణ ఉంటుందనీ ప్రతీ ఒక్కరూ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఉమామహేశ్వరి అన్నారు. ఆదివారం ఆయుష్మాన్‌భవ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది, విద్యార్థులచే సైకిల్ ర్యాలీని నిర్వహించి అవగాహన కల్పించారు. గుండెపోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు, నిరోదానికి మంచి ఆహారపు అలవాట్లు సైక్లింగ్, యోగా వంటివి దోహదపడతాయన్నారు. వీటిపై ప్రజలు ఆసక్తిని పెంచుకుని ఆచరించ గలిగితే వాటి నిరోదానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఆధునిక కాలంలో యంత్రీకంగా జీవనాన్ని కొనసాగిస్తున్నారనీ, అయితే చక్కటి ఆరోగ్యాన్ని పొందేందుకు కూడా కొంత సమయాన్ని కేటాయించాలని అన్నారు. రోగ నిరోధకశక్తిని పెంపొందించుకోవాలంటే ఎటువంటి ఆహారాన్ని తీసుకోవాలి, ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఆదిలక్ష్మి,ఎంఎల్‌హెచ్‌పిలు జి.కావ్య, భాగ్యరాధ, అనూష, స్టాఫ్‌నర్స్ చిన్నమ్ముడు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు మహిళే ఆలంబన : కుసుమంచి సుబ్బారావు



**విజయనగరం, మార్చి05 (ప్రభాత వార్త) :**

మానవ మనుగడకు మహిళే ఆలంబన అని కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమంచి సుబ్బారావు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం జీయర్ కాంప్లెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ, కుసుమంచి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిగా, చెల్లిగా, అనురాగవల్లిగా పురుషుని జీవితంలో ప్రతీ మలుపులో మహిళ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఎపి గ్రంథాలయ సంఘం మహిళా విభాగం జిల్లా కార్యదర్శి గిరిజా ప్రసన్న మాట్లాడుతూ స్త్రీలు పూజించేప్రదేశంలో దేవతలు కొలువైయుంటారన్నారు. స్త్రీ శక్తి సమన్విత అని నాటి కల్పనా చావ్లా నుండి నేటి స్మృతి మంథాన వరకు ఎంతో మంది స్ఫూర్తి ప్రదాతలున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యారంగం నుండి డాక్టర్ స్వప్నహైందవి, నృత్య రంగం నుండి డాక్టర్ బి.రాధికారాణి, సేవారంగం నుండి ఊహా మహంతి, సంగీత రంగం నుండి ఉషాకామేశ్వరి, జర్నలిజం నుండి పద్మ, న్యాయవాద రంగం నుండి పద్మజలను గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షులు గురుప్రసాద్, కుసుమంచి సుబ్బారావులు ఘనంగా సత్కరించి అభినందించారు.

## చురుగ్గా సాగుతున్న రహదారి పనులు



**వేపాడ, మార్చి 5 ప్రభాతవార్త :**

వేపాడ మండలంలో అతి ప్రధానమైన సోంపురం అనందపురం ఆర్ అండ్ బి రహదారి పనులు చురుగ్గా సాగుతున్నాయి. దీంతో దశాబ్దాల కాలంగా ఉన్న సమస్య పరిష్కారం అవుతుందని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిలువెత్తు గోతులతో అధ్వానంగా ఉన్న ఈ రహదారిపై రాకపోకలు సాగించడానికి ఈ ప్రాంత ప్రజలు అనేక అవస్థలు పడేవారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి మేరకు రహదారి అభివృద్ధికి 39 కోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం ఆ మేరకు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం 16.6 కిలోమీటర్ల రహదారి పనులను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో పనులను ముమ్మరం చేశారు. ప్రస్తుతం రాత్రింభవళ్లు పనులను శరవేగంతో చేస్తున్నందున తమ సమస్య అతి త్వరలో తీరుతుందన్న ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, జిల్లా నేతలకు, మండల ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా ఈ ప్రాంతీయలంతా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## నేటి నుంచి శ్రీసీతారామస్వామి డోలాయాత్ర ప్రారంభం



**సంతకవిటి, మార్చి 5 ప్రభాతవార్త :**

మండలంలో గుల్ల సీతా రాంపురం గ్రామంలో ఐదు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామ స్వామి ఆలయంలో డోలా యాత్ర మహోత్సవాలు సోమవారం నుంచి వైభవంగా ప్రారంభిస్తున్నారు. ఆలయ ధర్మకర్త బొబ్బిలి రాజ వంశీ యులు శ్రీకృష్ణ రంగారావు ఆధ్వర్యంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఈ జాతర మహోత్సవాలు ప్రారంభం కానున్నాయని సర్పంచ్ రావు రవీంద్ర తెలిపారు. సోమవారం ఉత్తర కళ్యాణ మండపం లోకి ఏకశిలా విగ్రహంపై ఉన్న సీతారాముల విగ్రహాన్ని భారీ ఊరేగింపుతో తీసుకువచ్చి భక్తుల దర్శనార్థం ఉత్తర కళ్యాణ మండపం వద్ద సోమవారం సాయంత్రం వరకు ఉంచడం జరుగుతుందని తెలిపారు. జాతర మహోత్సవానికి ఉత్తరాంధ్ర నుంచి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారన్నారు.

# వేట షురూ!



### – ప్రవేశాలకు కళాశాలల ఆరాటం!! – అధ్యాపకులకు లక్ష్యాలు!!!

### – ప్రచారంలో నువ్వానేనా!!!!

**విజయనగరం, మార్చి 5 ప్రభాతవార్త :**

ప్రవేశాలపై ప్రైవేటు కళాశాలలు కసరత్తు ప్రారంభించాయి. విద్యార్థినీ విద్యార్థుల ప్రవేశాల నిమిత్తం ఎవరికి వారు వ్యూహారచనలు చేస్తున్నారు. బృందాలు సిద్ధమయ్యాయి. వేట మొదలైంది. ఇంటర్ కళాశాలలు పదోతరగతి విద్యార్థినీ విద్యార్థుల కోసం, అలాగే డిగ్రీ కళాశాలలు ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులు కోసం సంచారం ప్రారంభించారు. ఇప్పటికే పలు కళాశాలల అద్యాపకులు బృందాలుగా ఏర్పడి ఊళ్ళపై పడ్డారు. ఎవరికి వారు పోటాపోటీగా ప్రవేశాలు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఎవరి పరిధిలో వారు 'ప్రత్యేక ఆఫర్లు' ఇస్తున్నారు.

**పాపం అధ్యాపకులు!**

వెంకి పెళ్లి సుబ్బిచావుకొచ్చిందన్న చందంగా తయారైంది ప్రైవేటు కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకుల పరిస్థితి. అధ్యాపకులుగా రాబోయే సంవత్సరంలో కూడా కొనసాగాలంటే ప్రవేశాలే ప్రామాణికం. ఇందుకోసం ప్రైవేటు కళాశాలలు ప్రతీ అధ్యాపకునికి ప్రవేశాలు లక్ష్యాన్ని నిర్ణయించాయి. ఒక్కొక్క అధ్యాపకుడు కనిష్టంగా పది, గరిష్టంగా యాభై వరకు ప్రవేశాలు చేయాలి. ఇది ఆ అధ్యాపకునికి ఇచ్చే నెల జీతంపై ఆధారపడి ఉంటుంది. అదీ కూడా ఆ నెల జీతం పది నెలల, 12 నెలల అన్నదానిపై కూడా ప్రవేశాల లక్ష్యం ఉంటుంది. 12 నెలలు జీతం చెల్లించాలంటే తప్పనిసరిగా 25 ప్రవేశాలు చేయాల్సిందే. ఇప్పటికే దాదాపు అన్ని కళాశాలలు రెండు విడతలు ప్రత్యేక అంతర్గత సమావేశాలను నిర్వహించుకున్నారు. ఎవరెవరు ఎన్నెన్ని ప్రవేశాలు చేయాలో నిర్ణయించారు. జిల్లా అంతా ఒకసారి అవలోకనం చేసుకున్నారు. ప్రస్తుతం జిల్లా అంతటా ఇంటర్, డిగ్రీ కళాశాలలు విస్తరించాయి. తమ పరిధిలోకి వచ్చే నగరాలు, గ్రామాలను సిద్ధం చేసుకున్నారు. నగరాలలో వీధులవారీగా విభజించారు. గ్రామాల వారీగా మరో విభజన జరిగింది. ఒక్కొక్క బృందంలో ఇద్దరు అధ్యాపకులు ఉంటారు. ఉదయం, సాయంత్రం వారు ఆయా ప్రాంతాలు కలియతిరగాలి. ఇంటర్ అధ్యాపకులు అయితే పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులను, డిగ్రీ అధ్యాపకులైతే ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులను గుర్తించాలి. వారి తల్లిదండ్రులతో మాట్లాడాలి. తమ కళాశాల గురించి డబ్బా కొట్టాలి. ఇందుకోసం కరపత్రాలు కూడా పంచుతారు.

**సై!**

ప్రవేశాల విషయంలో కళాశాలల మధ్య తీవ్రమైన పోటీనే ఉంది. ప్రవేశాల ప్రచారంలో ఎలాంటి నియమనిబంధనలు ఉండవు. నీతినియమాలకు అవకాశం లేదు. సాధారణంగా ఏదైనా ఒక ప్రాంతానికి ప్రవేశాలు నిమిత్తం వెళుతున్నప్పుడు ఆ ప్రాంతంలో తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను కలిసి, వారి సహయాన్ని తీసుకుంటారు. కొన్ని కళాశాలల వారు ఉద్దేశ్య పూర్వకంగా వేరే కళాశాలల విద్యార్థినీ విద్యార్థులను కలిసి మరీ ప్రచారం చేస్తారు. ఒక కళాశాల అధ్యాపకులు వెళ్ళిన ఇళ్లకే ఇంకో కళాశాల వారు వెళతారు. తమ కళాశాలలో ఉన్న సౌకర్యాలు గురించి, విద్యాప్రమాణాలు గురించి కాకుండా తాము పోటీగా భావిస్తున్న పోటీ కళాశాలల్లో లోపాలను ఎత్తి చూపడమే ధ్యేయంగా పెట్టుకుంటారు. ఇటువంటి సందర్భాల్లో ఆయా కళాశాలల అధ్యాపకుల మధ్య వాగ్వివాదాలు చోటు చేసుకోవడం కద్దు. ఒక్కొక్కసారి ఎదురెదురు పడినప్పుడు దాదాపు ఘర్షణ వాతావరణమే నెలకొంటుంది.

**వివరాలు సిద్ధం!**

కాగా, దాదాపు అన్ని కళాశాలల వారు తమకు అవసరమైన విద్యార్థినీ విద్యార్థుల వివరాలను సిద్ధం చేసి ఉంచుకున్నారు. ప్రైవేటు పదోతరగతి పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల వివరాలను ఇప్పటికే ఇంటర్ కళాశాలల వారు సిద్ధం చేశారు. అలాగే ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల వివరాలను డిగ్రీ కళాశాలల వారు సేకరించి ఉంచారు. ఆ వివరాలు ప్రకారమే ప్రచారం జరుగుతుంది. ప్రచారానికి వెళ్ళే బృందాలతో సంబంధం లేకుండా మరో బృందం ఆయా విద్యార్థినీ విద్యార్థులకు ఫోన్ల ద్వారా తమవంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు.

**కార్పొరేట్‌హవా!**

కాగా, ప్రచారం విషయంలో కూడా కార్పొరేట్ కళాశాలలదే పైచేయిగా ఉంది. ఇప్పటికే ఆ కళాశాలల వారు ఒక విడత ప్రచారాన్ని పూర్తి చేశారు. పేరుపొందిన పాఠశాలలను ఎంచుకుంటారు. అందులో బాగా చదివే విద్యార్థినీ విద్యార్థులను వడపోస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా పబ్లిక్‌రిలేషన్ ఆఫీసర్ (పిఆర్‌ఒ) పేరున కొంతమందిని నియమిస్తారు. వారు తెల్లవారుజాము ఐదు గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఇదే పనిలో ఉంటారు. ఎవరినీ వదలరు. ఎవరినీ క్షమించారు. రోజుకి ఐదుమందినైనా తమ వలలోకి తీసుకుంటారు. వారికి వచ్చే ప్రతిఫలం కూడా అదేస్థాయిలో ఉంటుంది. కొన్ని కళాశాలలు కూడా పిఆర్‌ఒలను ప్రత్యేకంగా నియమించాయి. సదరు కళాశాలల నిర్వాహకులు నిసిగ్గుగా తమకు కావాల్సింది అత్యధిక ప్రవేశాలు చేసే అధ్యాపకులే గాని, పాఠాలు బోధించేవారు కాదని స్పష్టం చేశాయంటే ఎంత దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయో గ్రహించవచ్చు.

**తాయిలాలు!**

ప్రచారంలో భాగంగా కళాశాలలు అటు పాఠశాలలకు, ఇంటర్ కళాశాలలకు ఇటు పిఆర్‌ఒలకు ప్రత్యేక తాయిలాలను ఇస్తాయి. పిఆర్‌ఒలకు నెల జీతం ఉంటుంది. అది కాకుండా ప్రోత్సాహక బహుమతులను కూడా ఇస్తారు. అలా కాకుండా ఇంటర్ విద్యార్థులను ఇచ్చే పాఠశాలలకు, డిగ్రీ విద్యార్థులను ఇచ్చే ఇంటర్ కళాశాలలకు ప్రత్యేకంగా బహుమతులు ఇస్తారు. ఏదో ఒకరోజు విద్యార్థినీ విద్యార్థులను కలిసి వారికి పరీక్షలు రాసుకునే అట్టలను, పెన్‌లను బహూకరిస్తారు. అక్కడ పనిచేసే ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు ఉపయోగపడే బహుమానం ఇస్తారు. పాఠశాల, కళాశాలల నిర్వాహకులకు బల్లలు, బోర్డులు బహూకరిస్తారు. ఇలా ఎవరికి ఇవ్వాల్సింది వారికి ఇచ్చి తమకు కావాల్సిన పిల్లలకు గాలం వేస్తారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**పార్వతీపురం, మార్చి 5 ప్రభాతవార్త :**

రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, ప్రధాని కార్యదర్శి బి.నాగభూషణరావు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. మండలం పెదమరికి పంచాయతీ కొత్త చందలింగి, పాత చందలింగి గ్రామాలలో ఈ కార్యక్రమానికి స్త్రీ ప్రసూతి నిపుణులు డాక్టర్ యాళ్ల పద్మజ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ యాళ్ల రజిని ప్రియ హాజరయ్యారు. గర్భిణీలకు, మహిళలకు, చిన్నపిల్లలకు, ముసలి వారితో పాటు అందరికీ వైద్య తనిఖీ నిర్వహించి వైద్య సేవలను అందించారు. వీరికి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఆ గిరిజన గ్రామాలలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలు, ప్రజలు రక్తహీనతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగింది. దీనికి డాక్టర్ పద్మజా తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరు మంచి ఆహారం తినాలని, మీరు పరిశుభ్రంగా ఉండాలని, చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా పరచాలని సూచించారు. ఆ యా గ్రామాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంబంధించిన 60 హైజానిక్ కిట్స్ ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజలందరికీ దుప్పటలను, టవల్లను, చీరలను, చిన్నపిల్లలకు డ్రస్సులను, యువతి యువకులకు డ్రస్సులను ఇవ్వడం జరిగింది. అలాగే చిన్నపిల్లల చదువు కోసం 25 పలకలు, బలపాలు ఇవ్వడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరికి బిస్కెట్ల ప్యాకెట్లను ఇవ్వడం జరిగింది. నువ్వుండలు, పప్పు ఉండల ప్యాకెట్లను ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో మేనేజ్‌మెంటు కమిటీ సభ్యుడు బోటు రామకృష్ణ, కోశాధికారి పెంటపాడు సూర్యరావు శాశ్వత సభ్యుడు, స్వచ్ఛంద కార్యకర్తలు, జిల్లా కోఆర్డినేటర్ యమ్మల జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిపించాలి

### – స్వతంత్ర అభ్యర్థి రామకృష్ణ



**రాజాం, మార్చి 5 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల శాసన మండల సభ్యులు ఎన్నికలకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆనెపు రామకృష్ణను గెలిపించాలని మండల ప్రాదేశిక సభ్యులను, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు, కౌన్సిలర్లును తమ ఓటును ఆనేపు రామకృష్ణనిపై వేసి గెలిపించాలని రాజాం ఒక హోటల్లో జరిగిన విలేకరి సమావేశంలో చెప్పడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై మండిపడుతూ తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగాన్ని పూర్తిగా కృంగదిక్కి విలువలు లేకుండా చేస్తున్న ముఖ్య మంత్రిపై విమర్శలు గుప్పించారు. రాజాం నుండి పాలకొండ వెళ్లే రహదారులు పూర్తిగా పాడైనవని వాటి మరమ్మతులు చేయడానికి ఏ ఒక్క రాజకీయ నాయకుడు ముందుకు రాలేకపోవడంతో తీవ్రంగా మండిపడ్డారు. నేనే గాని గెలిస్తే నా సొంత డబ్బులతో రాజాం రోడ్లను బాగు చేస్తానని విలేకరి సమావేశంలో చెప్పారు. ఈ ప్రభుత్వంలో సర్పంచులకు ఎటువంటి నిధులు కేటాయించిక పోవడంతో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగట్లేదని ఎద్దేవా చేశారు. గ్రామ వాలంటీర్లకు ఇస్తున్న గౌరవ వేతనంతో పోల్చుకుంటే పోతే ఎంపీటీసీలకు, సర్పంచ్‌లకు గౌరవ వేతనం చాలా తక్కువ అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంఘం అధ్యక్షులు శాసపు రమేష్ కుమార్, టాంకల కన్నంనాయుడు, పార్లమెంటరీ బిసి సెల్ కార్యదర్శి పిల్లా.సత్యంనాయుడు,తూర్పు కాపు సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న పసివాడిని ఆదుకోండి



**వంగర, మార్చి 5 ప్రభాతవార్త :**

బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న పసివాడికి సహాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పెద్ద మనసుతో ఆలోచించి పేదవాడు, పసివాడి ప్రాణాలకు సమిధలు కండి. మండలంలోని గీతనాపల్లి గ్రామానికి చెందిన వాలంటీర్ జనార్ధనరావు, సరోజినీలకు 3 నెలలు క్రితం జన్మించిన దీక్షిత్‌కుమార్‌కు బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ మేరకు వైద్యులు నిర్ధారణ చేశారు. విశాఖలో రెయిన్బో హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. సర్జరీ చేయాలని డాక్టర్‌లు చెప్పగా, తల్లిదండ్రులు పేదవారు కావడంతో వారు, ఆర్థిక సహాయాన్ని కోరుతున్నారు. మనసుపెట్టండి,పసివాడి ప్రాణాలకు సమిధలు కండని, ఎవరైనా హెల్ప్ చేయాలనుకుంటే ఫోన్ నెంబర్ 9603095465 కె. జనార్ధనరావు కి ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ అభ్యర్థిని గెలిపించండి : ఎంపీ



**చీపురుపల్లి మార్చి 5 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శాసన మండలి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజయనగరం పార్లమెంట్ సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ కోరారు. వైసీపీ అభ్యర్థి తరుపున ప్రచారంలో పాల్గొన్న బెల్లాన చంద్రశేఖర్ పట్టణం లోని హడ్కో కాలనీ, పాత గవిడివీధి తదితర ప్రాంతాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, టెలికాం బోర్డు సభ్యుడు ఇప్పిలి తిరుమల, పతివాడ రాజారావు, కొమ్ము చిరంజీవి, ఒమ్మి రమేష్, ముల్లు పైడిరాజు, అప్పికొండ అధిబాబు, కెళ్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలు అంబేద్కర్ ఆశయాలుగా నిలవాలి



**గుర్ల, మార్చి 5 ప్రభాతవార్త :**

దళిత వాడలు అంబేద్కర్ ఆశయాలు అనుగుంగా నిలవాలని జిల్లా ఎయిమ్ కన్వీనర్ కెల్ల భీమారావు అన్నారు. ఆదివారం గరిడ మధుర బడారిపేట గ్రామంలో బాబాసాహెబ్ అంబెద్కర్ విగ్రహం నిర్మాణం కోసం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధితి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరు వారు కొందరు వారు కాదు అన్నారు. ప్రపంచం మేధావి ఆశీయాలు తో యువత ముందు నడవాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అదే ఎయిమ్ వ్యవస్థాపకులు పీవీ సునీల్ కుమార్ ఐపిఎస్, డీజీపీ ఆలోచన విధానం అన్నారు. దళితవాడ పంచాయతీ సాధన దిశగా పనిచేయడం జరుగుతుందన్నారు. దీనికి యువత కృషి చేయాన్నారు. గ్రామం దళిత ప్రజలు ఐక్యతతో ఉండి అంబేద్కర్ విగ్రహం నిర్మాణం పనులు త్వరగా పనులు మొదలు పెట్టాలి అన్నారు. పైడిరాజు మాస్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆసియాలు తో ప్రజలు అందరు నడవాలన్నారుగౌరవ అధితులు.కెల్ల గ్రామం ప్రధానకార్యదర్శి, ఉపాధ్యాయులు మైలపిల్లి పైడిరాజు గారు,గుర్ల మండలం ఎయిమ్ పబ్లిసిటీ సెక్రటరీ ఎంప్లాయిస్ ఉనికూరి గౌరీ,. బడారిపేట గ్రామ మాజీ ఎంపీ టిసి, రైల్వే ఎంప్లాయిస్ పొట్నూరు అప్పన్న పొట్నూరు పైడి వెంకటేశ్వర్లు బిల్లాన అప్పారావు గారు బిల్లాన రాము, బడారిపేట గ్రామం ఎయిమ్ కన్వీనర్ బి. ఆదినారాయణ,గ్రామ యూత్ కమీటీ బిల్లాన గోవిందారావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం



**విజయనగరం క్రైం, మార్చి 5 ప్రభాతవార్త :**

కోరుకొండ రైల్వేస్టేషన్ -విజయనగరం పట్టణ సమీపంలో లోకోషెడ్ సమీపంలో ఆదివారం 25 నుంచి 30 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు విజయనగరం రైల్వే పోలీసులు గర్తించారు. మృతుడు కాలిన గాయాలతో మృతి చెందాడు. ఆ వ్యక్తి రైల్వే హై వోల్టేజ్ కరెంటు తీగలను తాకడం వల్ల మృతి చెందాడని రైల్వే పోలీసులు బావిస్తున్నారు. మృతుడుకి కుడి చేయి అంగవైకల్యంగా ఉండి కుడి చేయలేదు. వ్యక్తి ఆచూకీ తెలియరాలేదు. మరిన్ని వివరాలకు 9666555214 సంప్రదించాలని రైల్వే పోలీసులు కోరారు.

## శాసనమండలిలో సామాన్యుని గళం వినిపించాలి

**చీపురుపల్లి మార్చి 5 ప్రభాత వార్త :**

త్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో పట్టభద్రుల సమస్యలపై శాసనమండలిలో నిలదీయగల సత్తా ఉన్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఓటర్లకు అభ్యర్థించారు. పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ఆయన ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పట్టభద్రుల ఇంటికి వెళ్లి టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయునిగా, అధ్యాపకునిగా సుధీర్గ కాలం పనిచేసి ఎంతోమంది యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించిన చిరంజీవిరావుకు పట్టభద్రులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, ఆరతి సాహు, రెడ్డి లక్ష్మణ, వెంపడాపు లక్ష్మనాయుడు, చైతన్య, సప్ప సూరప్పడు, బుంగ సంతోష్ పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంట ఉన్నారు

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ మద్దతుతో పట్టభద్రుల స్థానానికి పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ విజయం ఖాయమని ఉపముఖ్యమంత్రి అన్నారు. దేవరాపల్లి మండలం తారువ మారేపల్లి, పెదనందిపల్లి, చిన్ననందిపల్లి, నాగయ్యపేట గ్రామంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఆయన పాల్గొన్నారు. మునుపెన్నడూ చూడని అభివృద్ధి సంక్షేమం వైఎస్సార్సీపీ ప్రభుత్వం వల్ల సాధ్యమైందని పార్టీ బలపర్చిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్‌ను నేతలు కోరారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనకు పట్టభద్రులంతా బాసటగా నిలవాని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూరె బాబురావు సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఘటాలు ఊరేగింపు



ఆరిలోవ, మార్చి 5, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు పాత డైయిరీఫారంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకొని ఆదివారం ఆలయ కమిటీ నిర్వహాకులు ఘటాలు ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి హాజరై ఘటాలు ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే అమ్మవారికి పండుగ ముందు శ్రీమతాలతో సమూహికంగా ఘటాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం అనవయతీగా వస్తుందని, అమ్మవారి ఊరేగింపులో తన పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పతివాడ వెంకటలక్ష్మి, రావయమ్మ, ధనలక్ష్మి, ఎస్ఐజీ నగర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీతా భవన్‌లో నక్షత్రమాల

## భక్తులచే సామూహిక శ్రీవిష్ణుసహస్రనామ పారాయణ



జగదాంబ, మార్చి 5, ప్రభాతవార్త

వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీగీతాభవనంలో శ్రీగీతాప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీగీతా ప్రచార సమితి ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా లోకకళ్యాణార్థం నక్షత్రమాల పేరిట 27 నక్షత్రాలకు గాను 27సార్లు భక్తులందరిచేత సామూహికంగా శ్రీవిష్ణుసహస్రనామం పారాయణం చేయించారు. ముందుగా శ్రీగీత మందిరంలో వేంచేసిఉన్న విశ్వరూప సహిత శ్రీకృష్ణార్జున ప్రతిష్ట మూర్తులకు, గోసహిత శ్రీకృష్ణ భగవానుని ఉత్సవ మూర్తికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక ఉత్సవానికి అతిధిగా విచ్చేసిన బ్రహ్మశ్రీ కలగా మురళీకృష్ణ భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీవిష్ణసహస్రనామం పారాయణం చేయడం వల్ల విశ్వశాంతి కలగడమే కాకుండా పాల్గొన్న భక్తులకు సకల శుభాలు కలుగుతాయని అన్నారు. శ్రీగీతాప్రచారసమితి గత 50 సంవత్సరాలుగా నిర్వహించిన ఆధ్యాత్మిక ఉత్సవాలను ప్రశంసించి కమిటీ సభ్యులకు ఆశీస్సులు అందచేసారు. విచ్చేసినభక్తులకు తీర్థప్రసాదాలు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీగీతాప్రచార సమితి గౌరవ అధ్యక్షులు ఎండూరి కృష్ణమూర్తి అధ్యక్షులు సిహెచ్.వివ్వేశ్వరరావు, ప్రధానకార్యదర్శి జి.జగన్ మోహన్‌రావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, కార్యదర్శి ఎం.వనజాదేవి, శ్రీగీతా ప్రచారసమితి ప్రతినిధులు జి.విఆర్ ప్రసాద్, జి.లక్ష్మీనరసింహం, శ్రీవిష్ణు సహస్రనామ సంకీర్తన సత్సంగం సభ్యులు అధికసంఖ్యలో భక్తులు, పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు.

# కళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు కళారంగానికి చేసిన సేవలు చిరస్మరణీయం



జగదాంబ, మార్చి 5, ప్రభాతవార్త

నగరానికి చెందిన కళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు శతజయంతోత్సవ ప్రారంభ వేడుకలు డాబాగార్డెన్స్‌లో అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగింది. సహాధ్యక్షురాలిగా కథా, కవిత, నవలా రచయిత్రి అధ్యక్షురాలు పెన్మత్స లలితావాశిష్ట వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సెంచూరియన్ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య జిఎస్ఎన్ రాజు హాజరయ్యారు. గౌరవ అతిధి ప్రధమ పూర్వ ప్రధాన కార్యదర్శి, విశాఖసాహితి మల్లాప్రగడ రామారావు, విశిష్ట అతిధిగా ప్రముఖ రచయిత, విశాఖ సాహిత ఉపాధ్యక్షులు, డి.వి.సూర్యారావు మాష్టారు, ఆత్మీయ అతిధి చైతన్య సమితి అధ్యక్షులు, విశాఖ సాహితి సభ్యులు బి.వి.అప్పారావు అతిధులచే జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి సెంచూరియన్ యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ కళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు కళారంగానికి, సాహితీ రంగానికి, నాటకరంగానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు పెన్మత్స లలితావాశిష్ట వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ తప్పనిసరి

ఆరిలోవ, మార్చి 5, ప్రభాతవార్త

బాధ్యతలు అదేవిధంగా దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలు గల ప్రతి వ్యక్తికి లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలనే ఆలోచనతో భారత్ దేశంలోనే దిగ్గజ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటిగా పేరొందిన హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్. హెచ్‌డీ ఎఫ్‌సీ లైఫ్ గ్యారంటీడ్ ఇన్‌కమ్ ఇన్సూరెన్స్ ప్లాన్ అందిస్తుంది. ఈ ప్రొడక్టు భరోసాతో కూడిన, సాధారణ, పన్ను రహిత ప్రయోజనాలను అలాగే మరణం సంభవించినప్పుడు ఖచ్చితమైన ప్రయోజనాలను అందిస్తుందని యాజమాన్యం తెలిపారు.

# వేపాడ చిరంజీవిని గెలిపించండి



ఆరిలోవ, మార్చి 5, ప్రభాతవార్త

ఈనెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం స్థానిక 12వ వార్డు ఆరిలోవ, దుర్గానగర్, నెహ్రూనగర్, రాజేంద్రనగర్‌లో టీడీపీ వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెదేపా ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి వేపాడ చిరంజీవిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, క్రిస్టియన్ సెల్ తిమోతీ, రవి తదితర ముఖ్యనాయకలు పాల్గొన్నారు.

# డెంటల్ కేర్‌ను ప్రారంభించిన మేయర్, వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్

ఆరిలోవ, మార్చి 5, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు శ్రీకాంత్‌నగర్‌లో ఆదివారం కందూర అమూల్య నూతనంగా నెలకొల్పిన శ్రీడెంటల్‌కేర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరై వాళ్ళు చేతుల మీదుగా డెంటర్ కేర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాం

## - ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

## : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చారని వీటిని ప్రజలకు వివరించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిని గెలిపించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కోరారు. ఉత్తరాంధ్ర పట్టభద్రులు నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న సీతంరాజు సుధాకర్ విజయానికి న్యాయవాదుల కృషి చేయాలని ఆయన కోరారు. స్థానిక సీతమ్మధారలోని క్షత్రియ కళ్యాణమండపంలో వైఎస్ఆర్సిపీ న్యాయవిభాగ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రదెడ్డి నాయకత్వం ఆయన మీద ఉన్న నమ్మకంతో దేశ నలుమూలల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధం వ్యక్తం చేశారని 13వేల కోట్ల రూపాయలు పెట్టుబడులకు సంబంధించి ఎంఒయులు కుదుర్చుకుందామని అమర్నాథ్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సాధించిన ఈ విజయం పట్ల మారు మాట్లాడలేని ప్రతిపక్షాలు ఏ విమర్శ చేయలేక ఎలా నిందించాలో చూస్తున్నారని ఆయన అన్నారు. సంక్షేమం కోసం డబ్బులు ఖర్చు పెట్టి అభివృద్ధిని పక్కన పెట్టారన్న ప్రతిపక్షాలు విమర్శలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనపై ఉందని న్యాయవాదులకు ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేనన్ని సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారు. కాబట్టే ఆయన గురించి రాష్ట్రమంతా మాట్లాడుకుంటున్నారని అన్నారు. ఏ వర్గాన్ని విమర్శించకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన ను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. మరో 15, 20 సంవత్సరాలు తర్వాత వేరే ప్రభుత్వం వచ్చినా జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను తొలగించలేదని అమర్నాథ్ అన్నారు. రైతు భరోసా కేంద్రాలు వెల్నెస్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీలు వంటివి ఏర్పాటు చేసి జగన్మోహన్‌రెడ్డి ప్రముఖులు మన్ననలు పొందుతున్నారని ఆయన చెప్పారు. ఇటీవల యూకే ననుంచి వచ్చిన కౌన్సిల్ జనరల్ మన రాష్ట్రంలోని గ్రామాల్లో పర్యటిస్తూ రైతు భరోసా కేంద్రం చూసారని సుమారు మూడు గంటల పాటు అందులో కూర్చుని కేంద్రం గురించి తెలుసుకున్నారని అమర్నాథ్ వివరించారు. న్యాయవాదలు ఎమ్మెల్సీ ఎన్నికలలో కీలక పాత్ర పోషించాలని సీతంరాజు సుధాకర్ విజయానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని మంత్రి అమర్నాథ్ అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త

కణితి ఉన్నత పాఠశాలలో 2004-05వ సంవత్సరం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకున్నారు. ఈ కలయికలో నాటి ఉపాధ్యాయులుని పిలిచి సత్కరించారు. నాటి తీపి గుర్తులు నెమరవేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాయుడు, శ్రీనివాస్, రమణ, నూకరాజు, సుధామాధురి, గణేష్, పూర్వ విద్యార్థులు మాటూరు రాము, ఆకుల పరదేశమ్మలక్ష్మీ, ఇంజరపు శ్రీను, రాంబాబు, కుమార్, సతీష్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# 63వ వార్డులో టీడీపీ విస్తృత ప్రచారం

గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం 63వ వార్డులో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవికి మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించాలంటూ విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షురాలు తోట రత్నం విస్తృత ప్రచారం చేశారు. ప్రతీ పట్టభద్రుని వద్దకు వెళ్లి చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థి సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించండి



గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించాలని 72వ వార్డు వైసీపీ ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థి కాబట్టి వివేకవంతుడు, విద్యావంతుడు అయితేనే చేస్తారని అన్నారు. కార్యక్రమంలో సంతోష్, పద్మ, వరలక్ష్మి, వాసవినాయుడు, పరీదుల శ్రీనివాస్, దీప్తి, మధు, కుమార్‌సాయి, అప్పలరాజు, నాగమణి, సచివాలయ గృహసారథులు పాల్గొన్నారు.

# అలరించిన మెలోడి సినీ సంగీత విభావరి

## కళాసేవకుడు భూపతిరావుకు సత్కారం



జగదాంబ, మార్చి 5, ప్రభాతవార్త

మెలోడి క్రియేటర్స్ సినీ సంగీత సంస్థ అధ్యక్షుడు సిహెచ్‌వి సత్యనారాయణ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సూపర్‌స్టార్ కృష్ణ నటించిన చిత్ర గీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహించారు. దీనిలో భాగంగా కడలి, సాత్విక పాడిన కాపురం కొత్తకాపురం, హేమంత్‌కుమార్, జ్యోతి పాడిన తనివి తీరలేదే, మెలోడీ సత్యనారాయణ, నిహారిక పాడినిది కలయని నేననుకోనా..., ఫణీంద్ర, రాజేశ్వరి పాడిన ఆకాశంలో ఒకతార, పుండరీకుమార్, శౌలజమెరాజ్ పాడినఅటుపానుపు, వివిచారి, శైలజ పాడిన మనసు తీరా నవ్వులు, ప్రభాకర్ పాడిన కలచెదిరింది, భూపతిరావు, పాడిన ఓ చిన్నదాన, కడలి వీరాస్వామి పాడినకదిలింది విప్లవాగ్ని వంటి రప్రజాదరణ పొందిన కృష్ణ గీతాల హధురంగా ఆలపించారు. రాధారాణి వ్యాఖ్యానం ఆకట్టుకుంది. ముందుగా ఎయు విశ్రాంత రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు హాజరై కళాసేవకుడు భూపతిరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సంగీత ప్రియులు, కళాసంస్థల ప్రతినిధులు కొణతాలరాజు, చెన్నా తిరుమలరావు, మహమ్మద్‌ఖాన్, పెబ్బిలి రవికుమార్, మేడా మస్తాన్‌రెడ్డి, చెన్నా తిరుమలరావు, గంటిమురళీ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా కుబేర పూజ

జగదాంబ, మార్చి 5, ప్రభాతవార్త



వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వాసవిక్లబ్ వైజాగ్ క్యాపిటల్‌కపుల్స్ ఆధ్వర్యంలో టౌన్ కొత్తరోడ్డు దరి జల్లూరి నర్సుబాయమ్మ చైత్రీ ప్రాంగనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై 108 మంది దంపతులచే కుబేర పూజ సాంప్రదాయ రీతిలో అత్యంతవైభవంగా అర్చకులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగాపూజాది కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 108 మంది దంపతులు పూజాధికాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ప్రసంగిస్తూ కుబేర పూజ నిర్వహించడం వల్ల లక్ష్మీకటాక్షం కలుగుతుందన్నారు. పాల్గొన్న వారికి దారిద్ర్యం తొలగి ఐశ్వర్యం కలుగుతుందన్నారు. కుబేర పూజ నిర్వహించిన నిర్వాహకులను ప్రశంసించారు. వాసవి సంస్థ జోన్‌చైర్మన్‌పి.రమేష్ వాసవిక్లబ్ వైజాగ్‌క్యాపిటల్ కపుల్స్‌కమిటీ ప్రతినిధులు జి.కృష్ణ, ఎస్.ఉదయనాగరాజు, ఎస్‌దేవి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

# సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందాం

## మైనార్టీ ముఖ్య సమావేశంలో ఫరూఖీ



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖ ముస్లిం మైనార్టీ నాయకులతో వైసీపీ రాష్ట్ర మైనార్టీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్.ఫరూఖీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐహెచ్. ఫరూఖీ మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖ ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మైనార్టీల ఆత్మీయ సదస్సు ఏర్పాటు చేసి సీతంరాజు సుధాకర్



గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సదసు ్స విజయవంతం చేయుటకు ముఖ్యనాయకులకు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ షబ్బం అఫ్రోజ్ కో-ఆప్షన్ సభ్యులు షరీఫ్ వార్డు మైనారిటీ అధ్యక్షులు జుబేర్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ సకీనా మైనారిటీ నాయకులు మగ్బూల్ బాబ్జీ ముస్తఫా నవాబ్ దేవర కొండ (ఇబ్రహీం) ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వేత్తలు సమాజానికి ఇతోధికంగా సహకారం అందించాలి

## భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు



విశాఖపట్నం మార్చి 5, ప్రభాతవార్త

పారిశ్రామిక వేత్తలు ముఖ్యంగా దేశ కార్పొరేట్ రంగం సామాజిక బాధ్యతగా సమాజానికి ఇతోధికంగా సహకారం అందించాలని భారతమాజీ ఉపరాష్ట్రపతి ఎమ్. వెంకయ్యనాయుడు పిలుపు నిచ్చారు. విశాఖలోని ఐటీ హిల్ పై ఫ్లూయింట్ గ్రిడ్ సంస్థ ఆవరణలో ఆదివారం జరిగిన కార్పొరేట కనెక్షన్స్ బిజినెస్ కాన్ క్లేవ్‌లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్ని పాల్గొని ప్రసంగించారు. దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. రానున్న కాలంలో ప్రపంచంలోనే తృతీయ బలమైన ఆర్థిక శక్తిగా ఎదగనున్నదని పేర్కొన్నారు. అమెరికా తరువాత స్టార్టప్‌ల సంఖ్య అధికంగా దేశంలోనే ఉందన్నారు. భారతీయ సమాజం మేధోపరంగా ప్రపంచంలో ఉన్నత స్థానంలో ఉన్నదని, నూతన విద్యావిధానం అందుకు ప్రోత్సాహం కలిగించే దిశలో ప్రయాణిస్తోందన్నారు. ఈ ఏడాది దేశంలో జరగనున్న జి 20 సమావేశాలలో భారతదేశం పర్యావరణ ఆర్థిక నేరగాళ్ళ అప్పగింత వంటి అంశాలతోపాటు వసుదైక కుటుంబకం వినాదాన్ని ప్రపంచానికి చాటాలన్నారు. సంపద పెంచుకోకుండా పంచుకుంటూపోతే అప్పలకు వడ్డీలు కట్టాలని అవసరార్థులకు చేయి అందించాలి తప్ప భుజం ఎక్కించి మోయకూడదన్నారు. సమాజంలో శాంతిని పెంపొందించాలి దాన్ని కాపాడుకోవాలి వ్యాపారంలో సహితం నైతిక విలువలు పాటించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డివి సోమయాజలు మాట్లాడుతూ ఆర్థిక ప్రగతితో పాటు కార్పొరేటర్ సామాజిక బాధ్యతతో పారిశ్రామికవేత్తలు వ్యవహరించాలన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించండి

## టిడిపి అధ్యక్షుడు కర్రి దసంద్ర



అగనంపూడి, మార్చి 5, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశాఖ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు ఆదేశాలమేరకు గాజువాక నియోజకవర్గం 85వ వార్డు దిబ్బపాలెం గ్రామంలో వారుడ అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్స్‌అందరిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం సత్యారావు, రాష్ట్రబిసి ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, పార్లమెంటరీ సెక్రటరీ గంతకోరు అప్పారావు, ప్రధానకార్యదర్శివిందుల రాజు, శీరంశెట్టి బాబ్జి , పొన్నగంటి వెంకటరమణ, మేడిశెట్టి వెంకటేస్, డొక్కా రమేష్, ఈగల నరసింగరావు, ఎలమంచిలి వీరప్పారావు, ఈగల కన్నారావు, ఉరికూటి పెదపాటి శివరామకృష్ణ, కర్రి చినరాజు, అరమపిన్ని కొండలరావు, శీరంశెట్టి జగదీష్, ఎలమంచిలి రమణ, పచారిరాము, కుందా వంశీ తదితరులు పాల్గొన్నారు.



గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, ఎమిలీజ్వాలా దంపతులకు వివాహో వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న 69వ వార్డు వైసీపీ ఇంచార్జి, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు. (గాజువాక, ప్రభాతవార్త)

# ఉర్రూతలూగించిన సినీసంగీత విభావరి



జగదాంబ, మార్చి 5, ప్రభాతవార్త

స్వరమాలిక, నటరత్న కల్చరల్ అసోసియేషన్ సంయుక్త నిర్వహణలో ఆదివారంసాయంత్రం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి సంగీత ప్రియులను ఉర్రూతలూగించింది. ఈ కార్యక్రమాన్ని విశ్రాంత అదనపు ఎసిపి మహమ్మద్‌ఖాన్, సోషల్ మీడియా స్టేట్‌చైర్మన్ సన్‌మూర్తి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయకులు భయ్యా శ్రీనివాస్, ఆంజనేయ రెడ్డి, హేమంత్ అనేక హుషారైన గీతాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగాధర్, వెంకటేస్ గాయనీమనులు పేరీ గీత,రమణి, శైలజ, రేణుక,లావణ్య, లయ తదితరులు పాల్గొన్నారు.

# మెగా మెడికల్ క్యాంపునకు పోటెత్తిన ప్రజలు



జగదాంబ, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖపట్నం స్మార్ట్ సిటీ లయన్స్‌క్లబ్ డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపునకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన ప్రజలకు ఉచితంగా షుగర్, బిపి, కంటిపరీక్ష, దంత పరీక్ష, జనరల్ ఫిజిషియన్‌తో వైద్యపరీక్షలు, క్యాన్సర్ అవేర్‌నెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా లయణ్స గవర్నర్ లయన్ ఎం.ఉషారాజు, జోన్ చైర్‌పర్సన్ లయన్ ఎస్.రోహినిరాజు, క్యాబినెట్ సెక్రటరీ లయన్ యు.జానకిదేవి, క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఎం.త్రినాధరావు, సెక్రటరీ లయన్‌వి.వల్లికుమారి, ట్రెజరర్ లయన్ ఐ.సత్యనారాయణరాజు, లయన్ ఎం.గోపాలకృష్ణ, లయన్ ఎం.డి.ఖాన్, లయన్‌ఎం.విజయలక్ష్మి, లయన్ సిహెచ్ రవి,లయన్ డాక్టర్ లక్ష్మణ్, లయన్ డి.శ్రీదేవి,, డాక్టర్ లయన్ శ్రీరామ్‌మూర్తి,లయన్ యు.ప్రకాష్, డిసిడి, విరాజ్ లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డి.గోపాలరాజు, జోనల్ చైర్మన్ లయన్ స్వతంత్ర కుమార్ హాజరై ప్రజలకు ఉచిత వైద్య సేవలందించారు.

## చైతన్య కళాశాలలో విద్యార్థుల కొట్లాట



ఆనందపురం మార్చి 5 ప్రభాతవార్త

ఆనందపురం భీమిలి క్రాస్ రోడ్ సమీపంలో శ్రీ చైతన్య జేఈఈ కళాశాలలో విద్యార్థుల మధ్య కొట్లాట తీవ్ర గాయాలకు దారి తీసింది. శ్రీ చైతన్య జేఈఈ అకాడమీ నందు ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్య రూము మారే విషయంలో గొడవలు పడి, అందులో కొంత మంది విద్యార్థులు గ్రూపులుగా విడిపోయి కొట్టుకున్నారు. వారిలో పడాల సాయి ఆర్నెపల్లి హరీష్, కాకర్ల చందు, కళ్లికొట్ట అజయ్, తెలంగాణ బాలు ఒక గ్రూపు గాను, బొబ్బిలి మోహన్, జడల జయప్రకాష్ పిట్ట కోటేశ్వరరావు, కౌశిక్, మోహన్ రెండో గ్రూపు గాను రూము మారే విషయంలో గొడవ పడ్డారు. ముందుగా రాత్రి ఆరు గంటల సమయంలో కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ క్రాంతి విషయం తెలుసుకొని ఇరువర్గాలకు సర్ది చెప్పి పంపించారు. మరల 11:30 సమయంలో ఇరువర్గాల మధ్య కర్రలతో దాడి చేసుకుంటూ తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారందరినీ ఉజ్వల హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వీరిలో జడల జయప్రకాష్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

## పద్మనాభం ఆర్ఎంపి వైద్యులకు అవగాహన తరగతులు

పద్మనాభం, మార్చి 5 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో ఉన్న గోస్తని స్కూల్లో పద్మనాభం మండల ఆర్ఎంపి అధ్యక్షులు రాలి అప్పారావు ఆధ్వర్యంలో ఆర్ఎంపి వైద్యులకు వైద్యులకు అవగాహన తరగతులు నిర్వహించారు, అవగాహన తరగతులలో భాగంగా విశాఖపట్నం సిటీలో ఉన్న హాస్పిటల్ డా.ఎ.నవీన్ కుమార్ పద్మనాభం ఆర్ఎంపి వైద్యులకు గ్యాస్ట్రిక్ ఫైల్స్ పిస్తుల పిసర్స్ వ్యాధుల గురించి విలువైన చక్కటి అవగాహన తరగతులను చెప్పారు. ఈ అవగాహన తరగతులకు మండలంలో ఉన్న ప్రతి ఆర్ఎంపీ డాక్టర్ వైద్యుడు హాజరయ్యారు.



## బాధితులకు ఆర్థిక సహాయం

భీమునిపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

వల్లందపేట వాస్తవ్యులు మామిడిపాక నారాయణరావు సన్నాఫ్ జగన్నాథం తన ఉదారతని చాటుకున్నారు. తన వంతు నలుగురికి సహాయం చేయాలని మంచి గుణంతో ఈ మధ్యకాలంలో చిట్టివలస జూట్ మిల్ క్వార్టర్స్‌లో విక్రమ్ అప్పారావు అనే కార్మికుడు యాక్సిడెంట్లో కాలు పోగొట్టుకొని దాతల సహాయం అర్థించగా వెంటనే స్పందించిన మామిడిపాక నారాయణరావు వల్లందపేట గ్రామ వాస్తవ్యులు మీరు మంచి మనసుతో విక్రమ్ అప్పారావు అనే కార్మికుడికి రూ.5వేలు మందులు ఖర్చు కోసం ధన సహాయం చేశారు. వీరు చల్లగా ఉండాలని సహాయం పొందిన విక్రమ్ అప్పారావు అనే కార్మికుడు అతను తల్లి వయో వృద్ధురాలు సత్యవతి దీవించారు.

## వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

భీమునిపట్నం, మార్చి 5 ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు ఆదివారం 1వ జీవీఎంసీ పరిధిలో గల పోలింగ్ బూత్ నంబర్ 295,296, 297 ప్రాంతాలైన చిట్టివలస, వెలంపేట, సప్తగిరి థియేటర్ ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఓటర్లు కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయినటువంటి డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. 1వ జీవీఎంసీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిలక నర్సింగ్ రావు, మద్దుల దేవుళ్ళు, 1వ జీవీఎంసీ యువత అధ్యక్షులు గరే సదనంద పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నిక ప్రచార సమావేశం



భీమునిపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవంతి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచార సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మూడు జిల్లాల కో–ఆర్డినేటర్ టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి అవంతి శ్రీనివాస రావు పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యఅతిథులను గౌరవప్రదంగా సన్మానించారు. సమావేశంలో భాగంగా విచ్చేసిన అశేష గ్రాడ్యుయేట్‌లకి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని పరిచయం చేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అవంతి శ్రీనివాసరావు అభ్యర్థించారు. ముఖ్య అతిథి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించే అవినీతి లేని గడప గడపకు వాలంటీర్ వ్యవస్థ ద్వారా అందించే సంక్షేమ పథకాలు అమలు పాలనే వైసిపి అభ్యర్థి గెలిపించేలా చేస్తాయని గ్రాడ్యుయేట్‌లు ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు మొదటి ప్రాధాన్యత ఓటుగా సీతంరాజు సుధాకర్‌కి వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ అలాగే భీమిలి నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా అవంతి ద్వారా తెలియపరచాలని తక్షణమే తగుచర్యలు చేపట్టి పరిష్కారం చేస్తానని మాట్లాడారు. అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ 13న జరిగే మొదటి ప్రాధాన్యత ఓటు సీతంరాజు సుధాకర్‌కి వేసి ఎందుకు గెలిపించాలంటే విశాఖకి రాజధానితో పాటు మొన్న నిన్న జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమెట్‌లో పలు పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టడం ముందుకు రావడం అందరికి తెలిసిన విషయమేనని దాని వలన భీమిలి నియోజకవర్గంకి అత్యదిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దీని వలన అవంతి శ్రీనివాసరావు ద్వారా భీమిలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అలాగే వెనుకబడిన ఉత్తరాంధ్రలో నిరుద్యోగులకు ఉపాధి హామీ కలుగడంతో పాటు అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు దోహదం పడుతుందని అధికారంలో ఉన్న పార్టీకి ఓటేస్తే దాని వలన ఎంతో ఉపయోగం ఉంటుందన్న విషయం మన ఉత్తరాంధ్ర మన అభివృద్ధి అనే ఆలోచనతో సీతంరాజు సుధాకర్‌ని గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కానుకగా ఇచ్చే బాధ్యత అందరికీ ఉందన్నారు. కనుక ఎవరూ ఎలాంటి అలసత్వం చూపకుండా సైనికులు వలే ప్రచారం చేసి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాట్లాడారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు, అభ్యర్థి సీతంరాజు సుధాకర్, పలు ఎన్‌జివోలు గ్రాడ్యుయేట్‌లు ఓటు హక్కు కలిగిన నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి

విఆర్ పురం, మార్చి 5, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్ళాలని, రంపచోడవరం ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులను ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రం రేఖ పల్లి గ్రామంలో మాదిరెడ్డి ప్రసాద్ బాబు నివాస గృహంలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో ఏర్పాటుచేసిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎంఎల్ఏ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ ధనలక్ష్మి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణ ఇచ్చారు. ఈ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు మీ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి, ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా, ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించాలని సూచించారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వ్యత్యాసం సైతం ప్రజలకు వివరించాలన్నారు. ఇంటింటా, ప్రతి ఇంట జగన్ చిత్రపటం ఉండాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడానికి వెళ్ళే సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటా, ప్రతి ఇంట ముఖ్యమంత్రి జగన్ చిత్ర పటంతో కూడిన స్టిక్కర్ అతికించాలని, తద్వారా ప్రజా మద్దతు కూడగట్టి మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొని రావాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసిపి రాష్ట్ర నాయకులు జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి, అధికారులు ఆదివారం సింహాచలం రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ పనులకు సంబంధించి అధికారులకు సూచనలు ఇచ్చారు.

## మూగజీవుల పాలిట శాపంగా మారిన వరద వండ్రు

### మృత్యువాత పడుతున్న మూగజీవులు



వి.ఆర్.పురం, మార్చి 5,ప్రభాతవార్త

గోదావరి వరద ఆనవాళ్ళు మూగజీవుల పట్ల మృత్యు కూపాలుగా మారుతున్నాయి. గత జూలై, ఆగష్టు, సెప్టెంబర్ మాసాల్లో గోదావరి వరదలు వి.ఆర్.పురం మండలాన్ని ముంచెత్తిన విషయం తెలిసిందే. అప్పటి వరదల సమయంలో ఆస్తి, ప్రాణ, మూగజీవుల ద్వారా జరిగిన నష్టం ఊహకందనిదని వరదల సమయంలో వరదల్లో చిక్కుకొని వందలాది పశువులు మృత్యువాత పడ్డాయి. అప్పట్లో వచ్చిన వరదలకు పొల్లాల్లో పేరుకొనిపోయిన వండ్రు, ప్రస్తుతం పొలాల్లో మేతకు వెళ్తున్న మూగ జీవులను బలితీసుకుంటుంది. మడుగుల వెంట పచ్చదనం చూసుకుంటూ మేతకు వెళ్తున్న పశువులు, మునుపెన్నడు లేని విధంగా వచ్చి చేరిన వండ్రుఊబిలో చిక్కుకొని బయటకు వచ్చే మార్గంలేక మరణిస్తున్నాయని రైతులు చెప్తున్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే, రానున్న వేసవి నేపథ్యంలో పశువులను కట్టడి చేయకుండా పొలాలవైపు వెళ్ళగొడితే, గ్రామాల వెంబడి వండ్రు ఊబిలో చిక్కుకొని పశువులు పెద్ద సంఖ్యలో మృత్యువాతపడే ప్రమాదం లేకపోలేదని పాడిపశు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాలలో వైద్య శిబిరం

రంపచోడవరం, మార్చి 5 ప్రభాతవార్త



రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాలలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి వినిశ్చలానాందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు రెండు వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించినారు. వీరిలో అవసరమైన వారికి, రక్తపరీక్షలు 60మందికి, 8మందికి థైరాయిడ్ పరీక్షలు 5గురికి ఇసిజిలు, ఎక్స్‌రేలు 13మందికి, ఫిజియోథెరపీలు 7గురికి చేసినట్లు స్వామీజీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డా.తలారి వెంకట సుబ్బారావు, డా.రాయుడు శ్రీనివాస్, డా.సంపత్ కుమార్, రామకృష్ణ మిషన్ క్యాంప్ కో–ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్, సిహెచ్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన రోగులకు వారి సహాయకులకు అన్న వితరణ చేసినట్లు స్వామీజీ తెలిపారు.

## విజయలక్ష్మికి ఉత్తమ యోగా ఉపాధ్యాయిని పురస్కారం

అరకులోయ మార్చి 5, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ పీవోగా పనిచేస్తున్న అధ్యాపకురాలు వై.విజయలక్ష్మికి ఉత్తమ యోగ ఉపాధ్యాయునిగా పురస్కారం లభించింది. విజయనగరం జిల్లా, గజపతినగరం మండలం, గంగచోళ్లపెంట శ్రీ జ్ఞానానంద ఆశ్రమ పితాధీపతి శ్రీ యోగానంద భారతి స్వామి ఆధ్వర్యంలో 93వ పార్వతీ, పరమేశ్వర కళ్యాణ మహోత్సవం వేడుకలలో భాగంగా ప్రాంతీయ యోగా సమ్మేళనం నిర్వహించారు. సూర్య యోగా ఫౌండేషన్, సెంటర్ ఫర్ యోగా అండ్ మెడిటేషన్ (సిమ్) సంస్థ డైరెక్టర్, అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారి వై.విజయలక్ష్మికి ఉత్తమ యోగా ఉపాధ్యాయినిగా పురస్కారం ప్రధానం చేశారు. జ్ఞాపికను, ధృవపత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ కారణం లుగేంద్ర పిల్లై, డా.ఎ.ఇందుమణి, న్యాయవాది శీర వాసుదేవరావు, సిమ్ వ్యవస్థాపకులు బి.రామకృష్ణ తదితర యోగా ప్రముఖులు పాల్గొన్నారు. కాగా ఉత్తమ యోగ ఉపాధ్యాయినిగా పురస్కారం అందుకున్న వై.విజయలక్ష్మిని, మహిళ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సి.హెచ్.రామకృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

## అరకులోయలో పర్యటించిన ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చిరంజీవి చౌదరి

### అటవీ శాఖ ఈకో టూరిజం పనులు పరిశీలన

అరకులోయ మార్చి 5 ప్రభాతవార్త



అరకులోయ అటవీశాఖ రేంజ్ పరిధిలో ఆదివారం ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, అటవీ శాఖకు చెందిన ఇన్‌చార్జి ముఖ్య అటవీ సంరక్షణ అధికారి (హెచ్ఓఎఫ్ఎఫ్) చిరంజీవి చౌదరి పర్యటించారు. అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం అరకు రేంజ్ అంజోడా ప్లాంటేషన్ ఫారంను సందర్శించి అక్కడ జరుగుతున్న ఈకో టూరిజం పనులను పరిశీలించారు. ఈకో టూరిజం పనులు ఎప్పటి లోగా పూర్తవుతాయి. ఏఏ పనులు చేపడుతున్నారో తదితర విషయాలను స్థానిక అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాగా పర్యటనలో మొదటిరోజు అరకులోయ అటవీ శాఖ కార్యాలయం ప్రాంగణంలో స్థానిక అటవీశాఖ రేంజర్ శ్రీనివాసరావు నేతృత్వంలో ఏర్పాటుచేసిన కమర్షియల్ నర్సరీ, ఆర్నమెంటల్‌ను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో పాడేరు డీఎఫ్ఓ వినోద్ కుమార్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించండి : ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు, మార్చి5,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జగనన్న బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని పాడేరులో సుండ్రుపుట్టు, లోచలిపుట్టు గ్రామాలలో గ్రాడ్యుయేట్స్, ఉద్యోగులను కలసి సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు(1)ను వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కోరారు. మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, ఎంపీటీసీ చిట్టెమ్మ, జిల్లా ఎస్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గొట్టేటి మహేష్, యువజన అధ్యక్షులు కొట్టగుల్లి కొండాజీ, సోషల్ మీడియా కన్వీనర్ అల్లాడ నాగేష్, ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్ళి నాగేంద్ర, సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్నదోర, మినుముల కన్నపాత్రుడు, లకే సత్యవతి, దన్నేటిపలాసి రాంబాబు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ గెలుపుకై విస్తృత ప్రచారం

పాడేరు, మార్చి5,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు పాడేరు జిల్లా పాడేరు మండల కిండంగి, కాడెలి పంచాయితీ గ్రామంలో గల 50 మంది పట్టభద్రులు కలిసి బీజేపీ ఎంఎల్‌సి అభ్యర్థి పివిఎన్ మాధవ్‌కి 13న జరగబోయే ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో 1 ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల ఇన్‌చార్జీలు కురుసా రాజారావు, సల్ల రామకృష్ణ, మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర ఆధ్వర్యంలో కరపత్రాలతో ఆదివారం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వర రావు పట్టభద్రులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువత నిరుద్యోగులకు ఉపాధి కొరకు ఎన్నో నిధులు ఇచ్చిన ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయటం లేదని చెప్పడం జరిగింది. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ సర్వతో కేంద్ర మంత్రి పర్యాటక శాఖ కిసాన్ రెడ్డి ద్వారా 75 కోట్లు గిరిజన ప్రాంతాల్లో పర్యాటక శాఖ అభివృద్ధి కొరకు నిధులు మంజూరుకు పాటు పడ్డారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు,రాష్ట్ర గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కోన్ సీమా ఇన్‌చార్జ్ పెనుమాక రవి కుమార్, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల్ పాత్రుడు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి కుంజం సత్యనారాయణమ్మ, పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర, మండల యువ మోర్చా పాంగి సురేష్, ఓబీసీ మోర్చా మండల బి.కొండబాబు, రంపచోడవరం నియోజకవర్గ నాయకులు శివ, పాడేరు నాయకులు పాల్గొన్నారు.

## చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో మినుములూరులో

## ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



### మహిళలు ఆత్మ విశ్వసంతో అభివృద్ధి : సంస్థ డైరెక్టర్ మాలిని

పాడేరు, మార్చి5,ప్రభాతవార్త

చైతన్య స్రవంతి డైరెక్టర్ మాలిని ఆధ్వర్యంలో మినుములూరు కార్యాలయం అవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో చైతన్య స్రవంతి సంస్థ డైరెక్టర్ మాలిని మాట్లాడుతూ మహిళలకు విజ్ఞానం, ఆర్థిక స్వావలంబన ఉంటే ఎలాంటి సమస్యలైనా పరిష్కరించుకోగలరని, ఆత్మ విశ్వాసంతో అభివృద్ధి సాధించగలరని ఆమె అన్నారు. అతిథులుగా వచ్చిన మినిస్ట్రీ ఆఫ్ ఎం.ఎస్.ఎం.ఈ. ప్రతినిధులు డా.కె.ఎల్.ఎస్. రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ అప్పికొండ, శ్రీను అసిస్టెంట్ డైరెక్టర్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఎం.ఎస్.ఎం.ఈ. స్కిల్ డెవలప్మెంట్ స్కీం ద్వారా గార్మెంటు మేకింగ్ శిక్షణ పొందిన మహిళలను వారు అభినందించారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు డైరెక్టర్ మాలిని ప్రతినిధులు అందచేశారు. శిక్షణ తీసుకుని ఆగిపోకుండా టీం అందరు వ్యాపారవేత్తలుగా ఎదగాలని, తగిన గైడెన్స్ ఇవ్వడానికి సంస్థ సిద్ధంగా ఉన్నామని డైరెక్టర్ మాలిని స్పష్టం చేశారు. పంచాయితీ సర్పంచ్ సంకెల చిట్టెమ్మ, ఆర్క్ సంస్థ ప్రసాద్, చైతన్య స్రవంతి నుండి రాజకుమార్, మాతోట మార్క్స్ సీఈఓ లోచాలి ధనుంజయ, మహిళలు దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

పద్మనాభం మార్చి 5 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బాందేపురం గ్రామంలో ఫిబ్రవరి 17న దళిత మహిళలపై జరిగిన దాడి సంఘటనపై అధికారుల చర్యలు తీసుకోవాలని తీసుకొని ఎడల జాతీయ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఫిర్యాదు చేస్తామని జాతీయ దళిత రాజకీయ పోరాట సమితి జాతీయ దళిత నాయకుడు, అఖిల భారత మానవహక్కుల సంఘం జిల్లా ప్రతినిధి కొత్తలి గౌరీ నాయుడు తెలిపారు.

## కళకళలాడుతున్న ఉపమాక వెంకన్న ఆలయం

నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త





మండలంలోని ఉపమాక దేవస్థానం వేంకటేశ్వరస్వామి కల్యాణ శోభతో కళకళలాడుతుంది. శుక్రవారం అర్ధరాత్రి స్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఏడో తేదీ పౌర్ణమి రోజు కూడా విశేష కార్యక్రమాలు, చక్రస్నానం, రథోత్సవం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. కళ్యాణోత్సవాన్ని తిలకించలేని అనేక ప్రాంతాలకు చెందిన భక్తులు ఉపమాక ఆలయానికి రికార్డు స్థాయిలో తరలివస్తున్నారు. ఆదివారం కూడా అనేక దూరప్రాంతాల నుంచి వేల సంఖ్యలోనే భక్తులు ఉపమాక వచ్చారు. దీంతో ఆలయంలో వున్న క్యూ లైన్లన్నీ నిండిపోయాయి. ఉపమాక గ్రామంలో మరో 15 రోజుల పాటు ఉత్సవాలు సందర్భంగా తీర్థం కొనసాగుతుంది. ఇక్కడి జాతరలో ఇంటికి కావల్సిన అనేక రకాల సామగ్రి కొనుగోలు చేయడం, స్వామివారిని దర్శించుకోవడం కోసం భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో అనేక ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు కూడా తమ కుటుంబాలతో కలిసి ఆలయానికి వచ్చారు.

## భక్తులకు భారీ ఎత్తున అన్న సమారాధన



నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త

కాకినాడ జిల్లా దుగ్గాడకు చెందిన శంకర్ అనే భక్తుడు ఆదివారం ఉపమాక ఆలయానికి దర్శనం నిమితం పలు ప్రాంతాల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. టీటీడీ ఉపమాక ఆలయంపైనా, భక్తుల సదుపాయాల కల్పనపై చిన్నచూపు చూస్తుండడంతో పలువురు దాతలు తమ ఉదారతను చాటుకుంటున్నారు. దీనిలో భాగంగా దూర ప్రాంతాల నుంచి వెంకన్న దర్శనం కోసం వచ్చే భక్తుల ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో దుగ్గాడకు చెందిన భక్తుడు శంకర్ సుమారు 5వేల మంది భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేసి, ఎంతో మంది భక్తులు, గ్రామస్తుల అభిమానాన్ని చూరగొన్నారు. ఈ సందర్భంగా ఉపమాక డీఆర్‌బీ గురుభవానీ పీఠం తరపున అన్నదాత శంకర్‌ను దుర్గా మాత శేషవస్త్రం, చిత్రపటంతో ఘనంగా సత్కరించారు. ఒకే వ్యక్తి వేలాది మందికి అన్నదానం చేయడం చాలా గొప్ప విషయమన్న ఆయన్ని ప్రశంసించారు. ఇందులో కొప్పిశెట్టి సత్యనారాయణ, పీఆర్టీయు జిల్లా ప్రతినిధి డీవీఎస్ రావు, నరిశే హరిబాబు, గోర్స శ్రీనివాసరావు, కక్కిరాల శ్రీనివాస రావు, గురుభవానీ దవరసింగి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నను దర్శించుకున్న డీఈవో

నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త



ఉపమాక దేవస్థానాన్ని ఆదివారం జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకటలక్ష్మమ్మ దర్శించుకున్నారు. ఆమెకు ప్రముఖ తెలుగు పండితురాలు డాక్టర్ గాయత్రీదేవి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కల్యాణ వేంకటేశ్వరుడు, క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామిని దర్శించుకున్నారు. డీఈవో వెంకటలక్ష్మమ్మ పేరుతో ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

### వెంకన్న ఆలయం వద్ద అఘోరా సందడి

ఉపమాక వెంకన్న ఆలయం వద్ద ఆదివారం అఘోరా సందడి చేశారు. అఖండ సినిమా విడుదలైన సమయంలో నర్సీపట్నం ఏరియాలో థియేటర్ల హడావుడి చేసిన అఘోరా ఉపమాక ఆలయం వద్ద ఆదివారం కనిపించాడు. శరీరానికి విబూది రాసుకుని, మెడలో రుద్రాక్షలు, కపాల మాల ధరించిన అఘోరాను చూసేందుకు పిల్లలు ఎంతో ఆసక్తి కనబర్చారు. కాస్సేపు అతను శంఖారావం చేశాడు. రుద్రాక్ష మాలలతో పాటు, చేతిలో కీ–పేడ్ ఫోన్, ఇయర్ ఫోన్స్‌తో కనిపించడం విశేషం.

## అగ్ని ప్రమాదంలో జీడి మామిడి దగ్ధం...అపార నష్టం



నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని కాగిత సమీపంలో ఆదివారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఇక్కడ ఉన్న మామిడి, జీడితోటల్లో మంటలు రావడంతో సుమారు 6 ఎకరాల్లో తోటలో కాలిపోయాయి. ఇందులో టేకు చెట్లు కూడా ఉన్నాయి. ప్రస్తుతం తోటలు పూత, పిందితో ఉన్నాయి. దీని కారణంగా లక్షల్లో నష్టం వచ్చినట్లు బాధితులు వాపోతున్నారు. మంటలను బాధితులతో పాటు అగ్నిమాపక సిబ్బంది కలిసి అదుపు చేశారు. బాధితుల్లో దేవవరపు సూర్యనారాయణ, దేవవరపు రామారావు పోతంశెట్టి గోవిందరావు పోతంశెట్టి సూర్యుని పోతంశెట్టి వెంకటరమణ దేవవరపు రాము దాడిశెట్టి సంజీవ్, రమణలు ఉన్నారు.

## గ్రామ దేవతకు వెండి కిరీటం బహూకరణ





ఎస్.రాయవరంమార్చి 5 ప్రభాతవార్త

కొరుప్రోలు గ్రామదేవత నూకాంబికా అమ్మవారికి వెండికిరీటంను దాతలు బహుకరించారు. ఆదివారం ఉదయం గ్రామసర్పంచ్ కొరపాటి గోపాలం, పిఏసిఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు నేతృత్వంలో దాత యిందుకూరి బంగారమ్మ కుటుంబసభ్యులు కిరీటంను అందచేశారు. రెండుకేజీల ఆరు వందల గ్రాముల వెండి సుమారు రెండులక్షల నలభై ఆరువేల రూపాయలు విలువ చేసే ఈ కిరీటంను వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అమ్మవారికి అలం కరించారు. అమ్మవారి ఆలయానికి మరొక దాత చేకూరి సత్యన్నారాయణరాజు అలియాస్ అన్నవరంరాజు పదివేల రూపాయలు శ్రీసీతారామస్వామి ఆలయానికి మరొక పదివేలు రూపాయలు వితరణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మురళీకృష్ణ, ఆలయ ట్రస్టీ కొంగరరాజు, మాజీ ఎంపిటిసి చేకూరి వరహాలరాజు ప్రత్తిపాటి పెదసత్తిబాబు, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి కళాకారునికి ఉప్మాకలో ఘనసత్కారం

నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా గరివిడికి చెందిన కూచిపూడి నృత్యకళాకారిణి ఆముక్తమాల్యద ఆదివారం రాత్రి ఉపమాక ఆలయం వద్ద చేసిన నృత్యప్రదర్శన ఆహూతులను ఎంతగానో ఆకట్టుకుంది. దాదాపు గంటసేపు ఆముక్తమాల్యద సంస్కృతం, తమిళకీర్తనలకు సంబంధించి నృత్యప్రదర్శన చేశారు. ఇంటర్మీడియట్ చదివిన కాండూరు ఆముక్తమాల్యద తల్లిదండ్రులు సీతారామాచార్యులు, కౌముది తల్లిదండ్రులతో కలిసి ఉపమాక ఆలయం వద్ద ప్రదర్శన ఇచ్చారు. గత ఏడాది కూడా ఆముక్తమాల్యద ఉపమాక క్షేత్రంలో కూచిపూడి నృత్యప్రదర్శన చేశారు. ప్రస్తుతం తల్లిదండ్రులతో కలిపి తాను విశాఖలో వుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ గాయత్రీదేవి, ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు. గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, పీఆర్టీయు జిల్లా ప్రతినిధి డీవీఎస్ రావు, నక్కపల్లి హైస్కూల్ కమిటీ చైర్పర్సన్ కర్రి పద్మ, గోర్స శ్రీనివాసరావు, గురు భవానీ దవరసింగి రాంబాబు ఆముక్తమాల్యదను దుశ్శాలువాలు, శేషవస్త్రాలతో సత్కరించి, ఉపమాక దుర్గాభవానీ పీఠం చిత్రపటాన్ని బహూకరించారు.

## సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం పనిచేయండి : ఉప ముఖ్యమంత్రి బూడి

నక్కపల్లి, మార్చి 5 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ శాఖ మాత్యులు బూడి ముత్యాలనాయుడు పార్టీ శ్రేణులకు సూచించారు. విజయవాడ వైపు వెళ్తూ ఆదివారం మధ్యాహ్నం నక్కపల్లిలో కొద్దిసేపు ఆగిన మంత్రి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆయన్ను కలిశారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై రామకృష్ణ చేస్తున్న ప్రచారంపై ఆయన అభినందించారు. గెలుపు మనదేనని ప్రతి ఒక్కరిని కలవాలని అన్నారు.



## పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



పాడేరు, మార్చి5,(ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ కుటుంబసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఎస్పీ సతీష్ కుమార్ కుటుంబ సభ్యులను అమ్మవారి గర్భగుడి లోకి తీసుకు వెళ్లి వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ అందజేశారు.

## మిరియాలు కిలో రూ.500 :జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మార్చి 5,(ప్రభాతవార్త)

మిరియాలకు ధర బాగా పెరిగిందని, టోకు, రిటైల్ మార్కెట్లో కూడా అధిక డిమాండ్‌తో పాటు అధిక ధరలకు అమ్మకాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు మిరియాలను కిలో రూ.500 లకు తక్కువ అమ్మవద్దని రైతులకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని వ్యాపారులతో నేరుగా చర్చించి రూ.500లకు తక్కువ కాకుండా అమ్మకాలు జరపాలని సూచించారు. అంతర్జాతీయంగా డిమాండ్ పెరిగిందని, ఎన్‌సిబి ఎక్స్ మార్కెట్లో డిమాండ్ ఉన్న విషయం రైతులు గుర్తించి కిలో రూ.500లు పైబడి అమ్మాలని విజ్ఞప్తి చేశారు. సంతలు, బహిరంగ ప్రదేశాల్లో, అమ్మకాలు చేసే రైతులు ఈ విషయం గుర్తించాలని కోరారు. గతంలో ఇదే మిరియాలు కిలో రూ.400 మించి అమ్మలేక రైతులు కొంతమేర నష్టపోయే పరిస్థితి నుండి ప్రస్తుత డిమాండ్, ధర పెరగడంతో వారికి కొంత ఉపశమనం కలుగుతుందని కలెక్టర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ విజయానికి నక్కలపుట్‌లో ఇంటింటి ప్రచారం

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ

పాడేరు,మార్చి 5,(ప్రభాతవార్త)



పట్టభద్రుల సమస్యలు, ఉత్తరాంధ్ర అభివృద్ధికి బీజేపీ మాధవ్ కృషి చేయడం జరుగుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ గెలిపించాలని పాడేరు మండలం కించంగి పంచాయితీ సేరుబయలు, నక్కలపుట్, వర్తనపల్లి లో పాడేరు బీజేపీ మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ బీజేపీ అభ్యర్థి పివిఎన్ మాధవ్‌ని గెలిపించాలని విస్తృతంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీతోనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పాఠశాలలు అభివృద్ధికి నిధులు సర్వశిక్ష అభియాన్ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పేరు మార్చి జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా నేరుగా రైతులకు వారి ఖాతాలో వేస్తే జగన్మోహన్ రెడ్డి రెండవ రోజు బటన్ నొక్కి ప్రజలను మోసం చేస్తున్నారని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. పివిఎన్ మాధవ్ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని టూరిజం అభివృద్ధికి రూ. 75కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం అని అందుకే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి బీజేపీ అభ్యర్థిని మాధవ్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా కోనసీమ జోనల్ ఇన్‌చార్జి రవికుమార్ పెసుమాక, బీజేపీ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కుంజ సత్యనారాయణమ్మ, మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర, మండల యువ మోర్చా అధ్యక్షులు పాంగి సురేష్, పాడేరు మండల యువ మోర్చా అధ్యక్షులు, శివ తదితరులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్

## రాష్ట్ర ప్రచారకమిటీ సభ్యుడుగా కొట్టగుల్లి రామారావు ఎన్నిక

పాడేరు,మార్చి5,(ప్రభాతవార్త)



పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ రాష్ట్ర 13వ కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులుగా కొట్టగుల్లి రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మండవ కుటుంబరావు, రాష్ట్ర అధ్యక్షుడు డివి సత్యనారాయణ, కె.పాల్‌రాజ్, కె.శ్రీహరిరావు, బి. మారన్న, ఎ.శ్రీనివాసరావు, కె.కృష్ణ మోహన్, జి.వి.రమణ, రాష్ట్రంలో వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ప్రచారకమిటీ సభ్యుడిగా నియమించినందుకు రామారావు పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లా యూనియన్ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## అలరిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు

నక్కపల్లి, మార్చి 5 (ప్రభాతవార్త)

ఉపమాక క్షేత్రంలో వెంకన్న కళ్యాణోత్సవాల్లో ఎంతో మంది చేస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా అలరిస్తున్నాయి. నక్కపల్లి మండలంలోని ఉపమాక, వేంపాడు, జానకయ్యపేట తదితర ప్రాంతాల్లో కోలాటంలో శిక్షణ పొందిన బాలికలతో పాటు, జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలకు చెందిన మహిళా కోలాట సమాజాలకు చెందిన వారంతా వెంకన్న సన్నిధిలో తమ ప్రదర్శనలు ఇచ్చూ భక్తుల మన్ననలు పొందుతున్నారు. ఈ ప్రదర్శనలు తిలకించేందుకు భక్తులు ఉత్సాహం కనబరుస్తున్నారు. అన్నమయ్య కీర్తనలు, అనేక భక్తిపాటలకు అనుగుణంగా చేస్తున్న కోలాట ప్రదర్శనలు అబ్బురపరుస్తున్నాయి.

## మురికివాడల్లా మండల కేంద్రాలు..

### పేరుకుపోతున్న చెత్త పట్టించుకోని పంచాయితీ కార్యదర్శులు

గూడెంకొత్తవీధి, మార్చి 5 (ప్రభాతవార్త)



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ అపరిశుభ్రంగా ఉండడంతో దోమల బెడద ఎక్కువయ్యి అనారోగ్యాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. పరిశుభ్రతపై ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న పరిశుభ్రతపై తీవ్ర జాప్యం జరగడంతో మురికివాడల్లా మండల కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రంలో పైపైన మాత్రమే పరిశుభ్రతపై చర్యలు తీసుకుంటున్నారు తప్ప పూర్తి స్థాయిలో పరిశుభ్రత బాధ్యతలు చేపట్టడం లేదని పంచాయితీ కార్యదర్శులు పట్టించుకోపోవడం వల్లే అపరిశుభ్రత ఏర్పడుతుందని ఆరోపిస్తున్నారు. డ్రైనేజీలు శుభ్రం చేయమని స్వీపర్లను అడిగితే మాకు సంబంధం లేదని సమాధానం ఇస్తున్నారని మండల వాసులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయితీ అధికారులు స్పందించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఆలస్యంగా ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మరణించిన బాలుడు

### కుటుంబ సభ్యుల నిర్లక్ష్య ధోరణితో వైద్యం అందక మృతి చెందినట్లు ధృవీకరించిన వైద్య సిబ్బంది

గూడెంకొత్తవీధి మార్చి 5 (ప్రభాతవార్త)



గూడెంకొత్తవీధి మండలంలో గుండలపనస గ్రామానికి చెందిన కొర్ర శివ(6) అనే బాలుడు ఆడుకుంటూ పడిపోవడంతో తీవ్ర అస్వస్థత గురయ్యాడు. అది తెలుసుకున్న జీకేవీధి కో-ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్ చొరవతో అంబులెన్స్ సహాయంతో చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖపట్టణం కెజిహెచ్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. బాలుడు మృతికి కుటుంబ సభ్యుల నిర్లక్ష్యమే కారణమని గత నాలుగు రోజుల క్రితమే జరిగిన సంఘటనను ఎవరికి తెలియకుండా ఇంట్లో పెట్టడమే కారణమని, బాలుడికి సుమారుగా నాలుగు రోజుల నుండి ఆహారం సరిగ్గా అందించలేని కారణంగా వైద్యానికి బాలుడు సహకరించలేదని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

## సీతంరాజు విజయం ఖాయం : డిప్యూటీ సిఎం బూడి

మాడుగుల మార్చి5 ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి మద్దతుతో ఉత్తరాంధ్ర శాసనమండలి పట్టభద్రుల స్థానానికి పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ విజయం ఖాయ మని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఆదివారం దేవరాపల్లి మండలం తారువ, మారేపల్లి, పెదనందిపల్లి, చిన్న నందిపల్లి, నాగయ్యపేట గ్రామాలలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్ట భద్రులకు కరపత్రాలు అందజేసి సీతంరాజును గెలిపించాలని పట్టభద్రులంతా ముఖ్యమంత్రి జగన్ వెంట ఉన్నారని, మునుపెన్నడూ చూడని అభివృద్ధి సంక్షేమం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వల్ల సాధ్య మైందని, పార్టీ బలపర్చిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యు యేట్లను కోరారు. సీఎం జగన్ పాలనకు పట్టభద్రులంతా బాసట నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బూరె బాబురావు సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా శ్రీ అనంతపద్మనాభస్వామి తెప్పోత్సవ కార్యక్రమం

పద్మనాభం మార్చి 5 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పద్మ గ్రామంలో వెలిసిన శ్రీ అనంతపద్మనాభ స్వామి కళ్యాణ వార్షికోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా అనంతపద్మనాభ స్వామి దేవస్థానం వారు నిర్వహించారు. ముందుగా ఆలయంలో ఉన్న విగ్రహ మూర్తులను తీసుకువచ్చి పల్లకిలో ఉంచి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సీతారామాంజనేయులు మంత్రోచ్చారణల మధ్య గాలిగోపురం నుండి ఊరేగింపుగా మంగళ వాయిద్యాలు సన్నాయి మేళాల మధ్య శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ అనంతపద్మనాభ స్వామి వారిని గాలిగోపురానికి తూర్పు దిశగా మహిళల కోలాటాలతో ఊరేగింపుగా భక్తుల నామస్మరణముతో కన్నయ్య కోనేరులో సిద్ధంగా ఉన్న హంస వాహమునకు దగ్గరకు తీసుకుని వచ్చారు కోనేరును కనీవినీ ఎరుగని రీతిలో విద్యుత్ దీపాలతో అలంకరించిరి హంస వాహనములోనికి విగ్రహమూర్తులను ఉంచి మూడుసార్లు కోనేరు చుట్టూ మూడుసార్లు ప్రదర్శన చేశారు. సుమారు 60 సంవత్సరముల తర్వాత జరుగుతున్న తెప్పోత్సవ మహత్తర కార్యక్రమాన్ని తిలకించుటకు జిల్లా నలుమూలల నుండి భక్తుల తండోపతండాలుగా వచ్చుటచే పద్మనాభం గ్రామమంతయు రహదారులతో నిండిపోయినది. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మహా పీఠాధిపతి శ్రీ శ్రావణ చైతన్య చిన్న స్వామి వారు మరియు పద్మనాభం మండల ఎంపీపీ కే రాంబాబు పద్మనాభం సర్పంచ్ టి పాప పద్మనాభ ఎంపీటీసీ కే లక్ష్మి మండలంలో ఉన్న వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రభుత్వ అధికారులు వాలంటీర్లు పాల్గొని శ్రీ అనంతపద్మనాభ స్వామి తెప్పోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జయప్రదం చేశారు. భక్తుల సహకారంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ అనంతపద్మనాభ స్వామి కళ్యాణోత్సవ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలను 60 సంవత్సరముల తర్వాత అందరూ తెప్పోత్స కార్యక్రమాన్ని తిలకించుటలో ప్రధాన పాత్ర పోషించిన పద్మనాభం ఎంపీపీ రాంబాబు కృషిని ప్రజలందరూ కొనియాడారు.

## దేశం అభ్యర్థి వేపాడను గెలిపించండి

మాడుగుల మార్చి 5 ప్రభాతవార్త



త్వరలో జరగనున్న ఉత్తరాంధ్ర శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి,మాడుగుల నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు గొల్లపల్లి సూర్యారావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలో గల కే కోటపాడు గ్రామంలో పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉత్తరాంధ్రలో సమస్యలపై పోరాటం చేసి వాటి పరిష్కారానికి తగు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇందుకు విద్యాధికుడైన గొల్లపల్లిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంత ఉందని చెప్పారు. సందర్భంగా ఉత్తరాంధ్ర సమస్యలపై కే కోటపాడు మండలంలో గల పట్టబద్రులతో చర్చించారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఇన్‌చారి పివిజి కుమార్, సీనియర్ నాయకులు పైల ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు. కే కోటపాడు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, గ్రాడ్యుయేట్ ఓటర్స్ మహిళలు పాల్గొన్నారు.

## వాకపల్లిలో విజయవంతమైన వైద్య శిబిరం



మాడుగుల మార్చి 5 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరపల్లి మండలం వాకపల్లి గ్రామంలో చీడికాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. విశాఖకు చెందిన అను న్యూరో కేరడిక్ సైన్సెస్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించే ఈ శిబిరంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సుకుమార్ కార్డయాలజీ డాక్టర్ స్టాలిన్ ఫిజిషన్ డాక్టర్ భవానిశంకర్ న్యూరాలజిస్ట్ వారి సిబ్బంది శిబిరానికి వచ్చిన రోగులకు బి.పి..షుగర్.. ఈసావో.. గుండె స్కానింగ్ జబ్బులకు ఉచితంగా తనిఖీలు నిర్వహించారు. సమారు 152 మందినీ తనిఖీ చేసి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పుట్టా నానాజి,సెక్రటరీ మేడిశెట్టి శ్రీను, ట్రెజరర్ శ్రీనాదు పరమేశ్వరావు జాయింట్ సెక్రటరీ పుట్టా ఈశ్వరరావు వాసవి వాసవి క్లబ్ నాయకులు అంతర్జాతీయ డైరక్టర్ శ్రీనాదు శ్రీను, క్యాబినెట్ కార్యదర్శి శ్రీనాదు మాధవ, రీజియన్ చైర్మన్ కందుకూరి నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ పుట్టా మల్లికార్జునరావు, క్లబ్ సభ్యులు సత్యారావు నాగభూషణం అప్పారావు కొండలరావు వెంకటేశ్వరరావు, లక్ష్మనరావు, దేముల్లు, దొరబాబు, సతీస్, రాంకుమాం, వరహామూర్తి డి శ్రీను, కే శ్రీను, పి సతీష్, రఘు చిన్నారావ రామకృష్ణ నాగేశ్వరరావు ఈశ్వరరావు రాంబాబు, వెంకటరావు తదితర క్లబ్ సభ్యులందరు పాల్గొన్నారు. క్యాంపు కోఆర్డినేటర్ ఎన్ దేముడు బాబు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## సీతంరాజు సుధాకర్ విజయానికి కృషి చేయండి

చోడవరం మార్చి 5 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బల పరిచిన ఎంఎల్‌సి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి పార్టీ జిల్లా అధ్య క్షుడు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ విస్తృత ప్రచారం నిర్వహి స్తున్నారు. ఆయన రోజువారి వాకింగ్ సమయంలో కూడా పట్టభద్రులను కలిసి మద్దతు కోరారు. ఆదివారం ప్రచార కార్యక్రమంలో భాగంగా చోడవరం నియోజకవర్గంలో గల చోడవరం బుచ్చయ్యపేట రావికమతం మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి పట్టభద్రులతో సమావేశం ఏర్పాటు చేసి సీతమ్మ రాజుని గెలిపించాలని కోరుతున్నారు. దానిలో భాగంగా చోడవరం మండలం దుడ్డిపాలెం, వెంకన్నపాలెం, రావికమతం మండలం తోటకూర పాలెం, బుచ్చయ్యపేట మండలం బంగారమెట్ట, దిబ్బిడి, పెద్ద మదిన, చిన్న మదిన, గుణ్ణంపూడి, కొండపాలెం గ్రామాల్లో పట్టభద్రులతో ప్రచారం నిర్వహించి తొలి ప్రాధాన్యత ఓటు సీతంరాజు సుధాకర్ కు వేసి గెలిపించాలని తద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పట్టభద్రులు పాల్గొన్నారు.

## యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా కే నాగప్పారావు

చోడవరం మార్చి 5 ప్రభాతవార్త



ఈపీడీసీఎల్ యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ నర్సీపట్నం డివిజన్ అధ్యక్షునిగా స్థానిక ఈపీడీసీఎల్ లైన్ ఇన్స్పెక్టర్ కనిశెట్టి నాగప్పారావు ఎన్నికయ్యారు. ఆదివారం నర్సీపట్నంలో నిర్వహించిన యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ మహాసభ సందర్భంగా డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా నాగప్పారావు కార్యదర్శిగా కే రవి నియమితులయ్యారు. డివిజన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన నాగప్పరావును ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు భాస్కరరావు, వేపాడ సత్యనారాయణ, ప్రేమ చంద్రశేఖర్, బిఎంఎల్ నాయుడు, రమేష్ తదితరులు అభినందించారు.

## అపురూపం వారి కలయిక.. 46 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు



చోడవరం మార్చి5 ప్రభాతవార్త

అపురూపం వారి కలయిక. ఎవరు ఎక్కడున్నారో తెలియని పరిస్థితుల్లో, ఎవరు ఏం చేస్తున్నారు అర్థం కాని రీతిలో, ఒకటి కాదు రెండు కాదు 46 ఏళ్ల తర్వాత ఆ మిత్రులు తమ చదువుకున్న ప్రాంతాన్ని వేదికగా ఎంచుకొని కలుసుకున్నారు. నిజంగా ఇది అపూర్వమే. 1975 77 సంవత్సరంలో చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుకున్న విద్యార్థులు అందరూ ఆదివారం ఆత్మీయ కలయిక నిర్వహించుకున్నారు. తాము చదువుకున్న కళాశాలనే వేదికగా చేసుకుని సమావేశం అయ్యారు. ఈనాల తర్వాత కలుసుకున్న వారందరూ ఆనందంతో పరవశించి పోయారు. ఎవరు ఎక్కడున్నారు ఏం చేస్తున్నారు వారి కుటుంబ పరిస్థితి ఆర్థిక పరిస్థితి పిల్లలు బాగోగులు స్థిర నివాసం ప్రస్తుత పరిస్థితి వంటి వాటి విషయాల గురించి ఒకరికొకరు తెలుసుకొని ఆప్యాయంగా గడిపారు. ఆనాడు కళాశాలలో జరిగిన ముచ్చట్లను చెప్పుకుంటూ, అధ్యాపకులను స్మరించుకుంటూ ఉల్లాసంతో ఉత్సాహంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు గడిపారు. అవకాశం ఉన్నంతవరకు ఎప్పటికప్పుడు కలుసుకోవాలని వారు నిర్ణయించుకోవడంతో పాటు ఆపదలో ఉన్న మిత్రులను ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. స్థానిక మిత్రులైన ఆర్గనైజర్ లు ఏవీఎస్ ప్రసాద్, ఒవిజి కృష్ణారావు, పి సాంబ, గణేష్, జీవి సత్యనారాయణ, గొర్లి చంద్రశేఖర్ తదితరులు ఈ కార్యక్రమం నిర్వహణకు కృషి చేశారు. వారందరికీ మిగిలి మిత్రులు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో గల వివిధ ప్రాంతాలలో సిరపడ్డ మిత్రులందరికీ ఈ కార్యక్రమానికి హాజరై ఆనందపడ్డారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

చోడవరం మార్చి 5 ప్రభాతవార్త



అక్రమంగా ఆటోలలో తరలిస్తున్న గంజాయిని 5 గురు ముద్దాయిలను ఎస్సై బి అప్పలనాయుడు ఆదివారం పట్టుకున్నారు. అంజన్న సమాచారం మేరకు చోడవరం చుక్క వారి కల్లాల్లు వద్ద 112 కేజీల గంజాయిని స్వాధీన పరుచుకుని రెండు ఆటో లను, ఒక మోటారసైకిల్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. చోడవరం ఇన్స్పెక్టర్ కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



చోడవరం మార్చే 5 ప్రభాతవార్త

వారి ఆత్మీయ కలయిక 20సం.ల తర్వాత తాము చదువుకొని కళాశాలలో ఆ పూర్వ విద్యార్థులు కలుసుకొని ఆనందంతో పరవశించి పోయారు. చోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుకున్న 2001- 2003వ సంవత్సరం పూర్వ విద్యార్థుల కలయిక చోడవరం మండలం అడ్డూరి సమీపంలో గలశ్రీ మజ్జి గౌరమ్మ తల్లి ఆలయం దగ్గర ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి అధ్యాపకులైన డాక్టర్ నడుపురి దేముడు మాస్టారు,మురళీధర్ మాస్టారు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు. అలాగే వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ విద్యార్థులు హాజరై ఆత్మీయంగా పలకరించుకుంటూ... స్నేహితులు అందరూ కలిసి సంతోషంగా ఆనందంగా గడిపారు. వారి వారి ప్రస్తుత పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అందరూ విద్యార్థులు కలిసి సామాజిక సేవా దృక్పథంతో చీడికాడ మండలం అప్పలరాజు పురంలో ఉన్న శ్రీ లలితా దేవి వృద్ధాశ్రమానికి తమ వంతు సహాయకంగా కొంత మొత్తాన్ని అందజేసి తమ సేవ నిరతిని చాటుకున్నారు. ఇలా దాదాపుగా 20 సంవత్సరాల తర్వాత అందరూ స్నేహితులు కలవడం వలన ఎంతో సంతోషంగా ఉందని అందరు విద్యార్థులు చెప్పడం జరిగింది. అలాగే ఆటపాటలతో ఉపన్యాసాలతో చాలా సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులను సత్కరించుకున్నారు.

## వాసవి యూత్ క్లబ్ సమావేశం



మాడుగుల మార్చి 5 ప్రభాతవార్త

చోడవరం వాసవి యూత్ క్లబ్ సమావేశం ఆదివారం మాడుగుల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరు మణికుమార్ అధ్యక్షతన జరిగింది. సెక్రెటరీ కేతవరపు రామకృష్ణ ట్రెజరర్ పూసర్ల కిరణ్ వైస్ ప్రెసిడెంట్ కల్లేపల్లి గున్న శెట్టి తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఈ సంవత్సరం నిర్వహించాల్సిన క్లబ్బు కార్యక్రమాలు ఎలా చేయాలి ప్రతి కార్యక్రమాన్ని ప్రతి సభ్యునికి ఎలా చేరవేయాలి అన్నదానిపై చర్చ జరిగింది ప్రతి డైరెక్టర్, పాలకవర్గ సభ్యులు వారి సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామని తెలియజేశారు.

## ఘనంగా మోదము పాదాల తీర్థ మహోత్సవం



మాడుగుల మార్చి 5న ప్రభాతవార్త

ఈ ప్రాంత ఇలవేల్పు శ్రీ మదకొండమ్మ అమ్మవారి పాదాల తీర్థ మహోత్సవము ఆదివారం ఘాట్ రోడ్డు జంక్షన్లో ఘనంగా జరిగింది. ఘాట్ రోడ్డు వర్తక సంఘం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాల నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఘాట్ రోడ్డు పరిసర ప్రాంతాల ప్రజలు అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రేసుగుర్రాలు పోటీలు, ఎడ్లబండ్లు పోటీలను ఎంపీపీవీ రామ ధర్మజ, మండల అధ్యక్షుడు టివి రాజారాం ప్రారంభించారు. గెలుపొందిన వారికి సాయంత్రం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# తీరు మార్చుకోండి..

≫ న్నట్లు పేర్కొన్నారు. ఇది మన దేశ ప్రజాస్వామ్య విలువలకు కలిగించడమే తప్ప మరోటి కాదన్నారు. 2014 నుంచి ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరు,వాటి ప్రతిష్ట మసకబారేలా చేసిందని, దీంతో పాటు ఆ సంస్థల స్వయంప్రతిపత్తి,నిష్పాక్షికతపై ప్రశ్నలను లేవనెత్తిందని, వీటిపై భారత ప్రజలకు నానాటికి విశ్వాసం సన్నగిల్లుతూనే ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రా యమే అత్యున్నతమైనది, వేరే పార్టీ భావజలానికి అనుకూలంగా ప్రజలు తీర్పు ఇచ్చినప్పుడు ప్రజలు ఇచ్చిన ఆదేశాన్ని గౌరవించి తీరాలని విపక్ష నేతలు పేర్కొన్నారు.

దర్యాప్తు,విచారణల పేరుతో సుదీర్ఘకాలం పాటు ఉద్దేశపూర్వకంగా వేటాడి వెంటాడి ఎటువంటి అధా రాలు లేకుండానే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగే షన్(సిబిఐ) ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడి యాను ఫిబ్రవరి 26 అరెస్ట్ చేసిందని, సిసోడియాపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనమని, రాజకీయ కుట్రతో కూడినవని, వారి అక్రమ అరెస్ట్ దేశ వ్యాప్తంగా ప్రజలను ఆగ్రహానికి గురి చేసిం దన్నారు. పాఠశాల విద్యలో గొప్ప సంస్కరణలను తీసుకొచ్చిన మనీష్ సిసోడియా ప్రపంచ వ్యాప్త గుర్తింపును పొందారని వారు పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టే లక్ష్యంతో చేపట్టే దురుద్దేశ పూర్వక దర్యాపు లేదా చర్య (విచ్- హాంట్)కు తార్కాణంగా మనీష్ సిసోడియా అరెస్ట్ నిలిచిందన్నారు. నిరంకుశ బిజెపి పాలనలో, భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలకు ముప్పు వాటిల్లిందని అనుమానిస్తున్న ప్రపంచానికి మనీష్ సిసోడియా అక్రమ అరెస్ట్ వారి అనుమానాన్ని నిజం చేసిందన్నారు. నరేంద్రమోడీ పరిపాలనలో 2014 నుంచి దర్యాప్తు సంస్థల చేత కేసులు నమోదు చేసి,అరెస్ట్ చేయబడటం, దాడులకు గురికావడం, విచారించబడిన మొత్తం ప్రముఖ రాజకీయ నాయకుల్లో ఎక్కువగా ప్రతిపక్షానికి చెందినవారే వున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... వీరిలో బిజెపిలో చేరిన ప్రతిపక్ష రాజకీయ నాయకుల కేసుల పరిశోధనలో దర్యాప్తు సంస్థలు సంయ మనంతో ఉదారంగా వ్యవహరిస్తున్నాయని విపక్షాల నేతలు ఆరోపించారు. ఉదాహరణకు 2014,2015 సంవత్సరాల్లో శారదా చిట్ ఫండ్ కుంభకోణం కేసులో కాంగ్రెస్ మాజీ సభ్యుడు,ప్రస్తుతం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వశర్మపై సిబిఐ, ఈడీ విచారణ జరిపాయని, అయితే ఆయన బిజెపిలో చేరిన తర్వాత కేసు దర్యాప్తు నీరుగారిపోయిందని పేర్కొన్నారు. 'నారద స్టింగ్ ఆపరేషన్' కేసులో తృణమూల్ కాంగ్రెస్(టిఎంసీ) పార్టీకి చెందిన మాజీ నాయకులు సువేందు అధికారి,ముకుల్ రాయ్‌లపై,సిబిఐ,ఈడీలు వెంటాడినప్పటికీ,అసెంబ్లీ ఎన్నికల సమయంలో వారు బిజెపిలో చేరిన తర్వాత ఈ కేసులో ఎలాంటి పురోగతి నమోదు కాలేదన్నారు. ఇంకా ఇలా చెప్పు కుంటూ పోతే మహారాష్ట్రకు చెందిన శ్రీనారాయణ్ రాణేతో సహా అనేక ఉదాహరణలున్నాయని పేర్కొ న్నారు. 2014 నుంచి ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడం,కేసులు నమోదు చేయడం,అరెస్ట్ చేయడం వంటి సంఘటనలు గణనీయంగా పెరిగా యన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్(రాష్ట్రీయ జన తాదళ్), సంజయ్ రౌత్(శివసేన), ఆజంఖాన్( సమా జ్‌వాదీ పార్టీ), నవాబ్ మాలిక్, అనిల్ దేశ్‌ముఖ్ (ఎన్సీపీ), అభిషేక్ బెనర్జీ(టిఎంసీ) మొదలైన ప్రముఖ ప్రతి పక్షనేతలు కేంద్ర దర్యాప్తు సంస్థలను ఇదే విధంగా ఎదుర్కొన్నారు. ఈ సంఘటలను పరిశీలిస్తే.... కేంద్రంలోని పాలక వర్గానికి అనుబంధ విభాగాలుగా కేంద్ర దర్యాప్తు సంస్థలు పనిచేస్తున్నాయనే అనుమానం కలుగుతుందన్నారు. ఇలాంటి అనేక సందర్భాలలో నమోదైన కేసులు, అరెస్ట్‌లు వాటి సమయ సందర్భాలను పరిశీలిస్తే ఎన్నికల్లో లబ్ది పొందడమే లక్ష్యంగా ఈ దాడులు సాగుతున్నాయని, అవి రాజకీయ ప్రేరేపితమైనవని స్పష్టంగా అర్థమౌతున్నదని తెలిపారు. ప్రతిపక్షాలను అణచివేయడం, అడ్డు తొలగించుకోవడం కోసమే ప్రతిపక్ష పార్టీలకు చెందిన కీలక నేతలను లక్ష్యంగా చేసుకున్నారని,అందుకోసమే బిజెపి కేంద్ర ప్రభుత్వం 'దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తున్నదన్న ఆరోపణకు బలం చేకూరుస్తున్నదని తెలిపారు. నరేంద్రమోడీ ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర దర్యాప్తు సంస్థల జాబితా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)కి మాత్రమే పరిమితం కాలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా నడుస్తూ, దర్యాప్తు సంస్థలు తమ ప్రాధాన్యతలను మార్చుకున్నాయని ఆరోపించారు. ఎస్‌బిఐ,ఎల్ఐసి సంస్థలకు కలిగిన నష్టం గురించి అంతర్జాతీయ ఫోరెన్సిక్ ఆర్థిక పరిశోధన సంస్థ ఒక నివేదిక ప్రచురించిందని తెలిపారు. తమ షేర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో రూ.78.000 కోట్లకు పైగా ఒక నిర్దిష్ట సంస్థలో పెట్టుబడిగా పెట్టడం వల్లనే ఎస్‌బిఐ,ఎల్ఐసి సంస్థలు నష్టపోయినట్లు ఆ సంస్థ తన నివేదికలో స్పష్టం చేసిందన్నారు.ప్రజా ధనాన్ని దుర్వినియోగప రిచినప్పటికీ,సంబంధిత సంస్థల ఆర్థిక అవకతవ కలపై దర్యాప్తు చేయడానికి కేంద్ర ఏజెన్సీలు ఎం దుకు ముందుకు రావడం లేదు? అని ప్రశ్నించారు. అంతేగాక, దేశ ఫెడరలిజానికి వ్యతిరేకంగా యుద్ధం చేపట్టేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇంకో వ్యవస్థను ఉసిగొల్పుతున్నట్లు అనిపిస్తున్నదని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా గవర్నర్ల కార్యాలయాలు రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాష్ట్రాల పాలనకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. గవర్నర్లు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశపూర్వకంగా అణగదొక్కుతున్నారని తెలిపారు. బిజెపియేతర పార్టీలు పాలన సాగిస్తున్న తమిళనాడు, మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్,పంజాబ్, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్లు,ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్లు కేంద్రం,రాష్ట్రాల మధ్య విభేదాలను పెంచే వాళ్లుగా,సహకార సమాఖ్య స్ఫూర్తికి ప్రమాదకా రులుగా తయారయ్యారని తెలిపారు. సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందని, అయినప్పటికీ, రాష్ట్రాలు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శిస్తూ రాజ్యాంగ విలువలను పాటిస్తు న్నాయని పేర్కొన్నారు. గవర్నర్ల వ్యవస్థ అనుసరిస్తున్న సమాఖ్య వ్యతిరేక వైఖరి పర్యవ సానంగా,నేడు భారతదేశ ప్రజలు ప్రజాస్వామ్యంలో గవర్నర్ల పాత్ర ఏమిటని ప్రశ్నించడం ప్రారంభించారని తెలిపారు.

## విజయవాడ-హైదరాబాద్ హైవేపై గ్యాస్ సిలెండర్ల లారీకి నిప్పంటుకుని ప్రమాదం

**జగ్గయ్యపేట, మార్చి 5, ప్రభాతవార్త :** గ్యాస్ సిలెండర్లతో హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీకి నిప్పంటుకోగా డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్న సంఘటన ఒకటి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి సమీపంలో జరిగింది. శనివారంరాత్రి ఈప్రమాదం జరిగింది. లారీ క్యాబిన్‌లో మంటలు రాగా డ్రైవర్ వెంటనే దిగిపోయి ప్రాణాన్ని రక్షించుకున్నాడు. సమాచారం తెలుసుకున్న వెంటనే జగ్గయ్యపేట అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాదు సంఘటనా స్థలానికి చేరుకుని నిప్పు లారీ వెనుకగల గ్యాస్ సిలెండర్లకు అంటుకోకుండా విశేష పరిశ్రమ చేశారు. మంటలను ఆర్పివేయటంతో ఘోర ప్రమాదం తప్పిపోయింది. లారీలో మంటలు ఎలా వచ్చాయి, అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు.

# బసవతారకరామ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం:1గా 'బ్రీత్' టైటిల్ పోస్టర్

నందమూరి జయకృష్ణ బసవతారక రామ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1గా తన కుమారుడు చైతన్యకృష్ణను హీరోగా పరిచయంచేస్తూ వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వంలో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రం టైటిల్ పోస్టర్‌ను నందమూరి కళ్యాణ్‌రామ్ లాంచ్ చేశారు. ఈచిత్రానికి బ్రీత్ అనే టైటిల్‌ను ఖరారుచేశారు.. ఈసందర భంగా



నందమూరి కళ్యాణ్‌రామ్ మాట్లాడారు. బసవతారక రామ క్రియేషన్స్‌పై ప్రొడక్షన్ నెం1 సినిమా బ్రీత్ టైటిల్‌ను లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాతో మా పెదనాన్న నందమూరి జయకృష్ణ గారు నిర్మాతగా పరిచయంఅవుతున్నారని అన్నారు. మా అన్నగారైన నందమూరి చైతన్యకృష్ణగారు ఈసినిమాతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారని తెలిపారు. టైటిల్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉందని అన్నారు. ఇది ఎమోషనల్ థ్రిల్లర్‌గా ఉంటుందన్నారు. ఈచిత్రం ప్రేక్షకులం దరినీ అలరిస్తుందని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని పేర్కొన్నారు. నిర్మాత నందమూరి జయకృష్ణ మాట్లాడుతూ, బ్రీత్ ఎమోషనల్ థ్రిల్లర్ అన్నారు. చైతన్య ప్రధాన పాత్రలో నటించారని, సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. ఈచిత్రంలో చైతన్యకృష్ణకు జోడీగా వైదిక సెంజలియా నటించారు.. మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు.

# సినీరంగంలో తొలితరం కృష్ణుడు రఘురామయ్య

ఈల పాటలోని మాధుర్యాన్ని తెలుగు ప్రజలకు అందించిన తొలితరం కృష్ణుడు ఈలపాట రఘురామయ్య అని తెలంగాణ ఎమ్మెల్సీ, తొలిశాసన సభస్పీకర్ సిరికొండమధుసూదనాచారి అన్నారు. ఆదివారం బేగంపేటలోని కుందంబాగ్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో జరిగిన ఈలపాట రఘురామయ్య 122వ జయంతి సభలో ఆయనముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భం




గా ఈలపాట రఘురామయ్య బాటలో ఈలపాట గాయనిగా విశేషాదరణ పొందిన ఈలపాట గాయనిని సత్కరించి ఈలగాన సరస్వతి బిరుదును ప్రదానంచేశారు. ఈసందర్భంగా మధుసూదనా చారి మాట్లాడారు.. ఈలపాట ఒక వినూత్న ప్రక్రియ అన్నారు. నేటితరం గాయనీగాయకులు రఘురామయ్య స్ఫూర్తితో ఈలపాట సాధన చేయటం సంతోకరమని అనానరు. ఈలపాట విశిష్టత ఈ తరానికి తెలియకపోవచ్చని, కానీ పాతతరంలో ఈలపాటకు ఎందరో అభిమానులు ఉన్నార న్నారు. సుప్రసిద్ధ రంగస్థల నటులు పద్యగాయకులు అక్కిరాజు సుందర రామ మూర్తి మాట్లాడుతూ రఘురామయ్య ఎంత గొప్ప గాయకుడో అందరికీ తెలుసనిఅన్నారు. ఆయన వేసిన కృష్ణ పాత్ర రంగస్థలంలో విశేష ఆదరణ సొంతంచేసుకుందన్నారు. ఎండోమెంట్స్ మాజీ జాయింట్ కమిషనర్ ఎల్.వెంకట్ చారీ, ఆకృతి సుధార్, విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మదన్‌మోహన్, పలువురు రంగస్థల నటీనటులు పాల్గొన్నారు.

# కృష్ణతత్వాన్ని అద్భుతంగా చాటేలా 'అరి'

పేపర్ బాయ్ చిత్రంతోప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో రూపొందిన కొత్తచిత్రం 'అరి'. ఆర్వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి , శేషు మారంరెడ్డి నిర్మిస్తున్నారు. అనసూయ భరద్వాజ్, సాయికుమార్, సుమన్, ఆమని, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాసరెడ్డి, చమ్మక్‌చంద్ర తదితరులు నటించారు. వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఆకట్టుకునే అంశాలతో రూపొందుతున్న సినిమా 'అరి'.. ఈచిత్రానికి



సంబంధించితాజాగా ప్రముఖ గాయని మంగ్లీ పాడిన తొలిపాటను విడుదల చేశారు. కాసర్ల శ్యామ్ గీతాన్నిరాశారు. అనూప్‌రూబెన్స్ సంగీతం అందించారు. శ్రీకృష్ణుడుపై సాగే అద్భుతమైన మెలొడీగా ఆకట్టుకుంటోంది.. ఈ గీతాన్ని తెలంగాణలోని మొదటి హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్ ప్రెసిడెంట్ సత్య గౌరవ్ చంద్రదాస్ చేతులమీదుగా ఈ పాటను రిలీజ్ చేశారు. ఈసందర్భంగా నటుడు సాయికుమార్ మాట్లాడారు.. పవిత్రమైన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువుగారి చేతులమీదుగా ఈ పాటను విడుదలచేయటం చాలా సంతోషంంగాఉందన్నారు. దర్శకుడు జయ శంకర్ మంచికాన్సెప్ట్‌తోవచ్చారన్నారు.. అరిషడ్వర్గాల నేపథ్యంలో తీసిన మా నిర్మాతలకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నానని అనానరు. ఈసినిమాలో తాను కూడ మంచిపాత్ర చేశానని అన్నారు. ప్రేక్షక దేవుళ్ల ఆశీస్సులతో ఈచిత్రం ఘనవిజయంసాధించాలని కోరుకుంటు న్నానని అన్నారు. కార్యక్రమంలో గేయ రచయిత కాసర్ల శ్యామ్, నిర్మాత శేషు మారంరెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్‌నాయర్, నటి, యాంకర్ అంజలి, హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్ ప్రెసిడెంట్ సత్యగౌరవ్ చంద్రదాస్, దర్శకుడు జయశంకర్ మాట్లాడారు. ఈమూవీ ఇప్పటికేచిత్రీకరణ పూర్తిచేసు కుంది. మరిన్ని వివరాలను త్వరలోవెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# దర్శకుడు తేజ 'అహింస' రిలీజ్ డేట్

వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను అందుకునన క్రియేటివ్ జీనియస్ డైరెక్టర్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్‌ఫుల్ లవ్, యాక్షన్‌ఎంటర్‌టైనర్




అహింస మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. అలాగే ఆర్పీ పట్నా యక్ సంగీతం అందిస్తు న్నారు. మేకర్స్ అహింస రిలీజ్ డేట్‌ను ప్రకటిం చారు. ఏప్రిల్ 7న ప్రపంచ వ్యాప్తం గా థియేటర్లలో విడుదల కానుంది.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సినిమాకు సంబంధించిన డిఫరెంట్ యాస్పెక్ట్స్ కన్పిస్తున్నాయి.. ప్రమోషన్లను త్వరలో ప్రారంభిస్తారు..




# 'మరోసారి తన స్పెషాలిటీ చాటుకున్న స్టార్‌హీరో

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్.. ఆయన సాధించిన విజయాలు తెలిసిందే. తాజాగా సెల్ఫీ అనే సినిమాతో ప్రేక్షకులముందుకు వచ్చారు. ఇదిలా ఉండగా, చాలా రియాలిటీ షోల్లో అక్షయ్ పాల్గొంటారనే సంగతితెలిసిందే. తాజాగా ఓ కార్యక్రమంలో అక్షయ్‌కుమార్ డాన్స్ చేశారు.



తాను స్టార్‌అనే అటిట్యూడ్ ఆయనలో ఎక్కడా కన్పించదు.. అంతేకాదు స్టేజ్‌పై డాన్స్ చేయా లని అడిగితే కాదనకుండా చేస్తా రు. అంతేకాదు తాజాగా ఆయన తన స్పెషాలిటీని మరోసారి నిరూపించు కున్నారు. ఎంటర్‌టైనర్స్ టూర్‌లో భాగంగా అమెరికా అట్లాంటాలో బాలీవుడ్ సెలబ్రిటీలు స్టేజ్ పెర్ఫామెన్స్ ఇచ్చారు. ఇందులో అక్షయ్ కూడ ఉన్నారు. నోరా ఫతేహితో కలిసి ఎరుపురంగు లెహంగా వేసుకుని స్టేజ్‌పై డాన్స్‌చేసి అందర్నీ ఆశ్చర్య పరిచారు.. దీనికి సంబంధించిన వీడియో ఇపుడు సోషల్‌మీడియలో వైరల్ అవుతోంది.. ఒకస్టార్ హీరో సింపుల్‌గా లేడీస్ డ్రెస్ వేసుకుని స్టేజ్‌పై డాన్స్‌చేయటం ఆసక్తికరం అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# నా పాత్రలో మంచి,చెడూ రెండూ ఉన్నాయి: రానా దగ్గుబాటి


బాబాయ్‌అబ్బాయి వెంకటేష్, రానా తొలిసారి కలిసి నటించిన వెబ్‌సిరీస్ రానానాయుడు.. గ్రిప్పింగ్ కథాంశం, హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు, పవర్‌హౌస్ పెర్ఫామెన్స్‌లు ఉన్న ఈసిరీస్ ఈనెల 10 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. ఈసిరీస్‌లో వెంకటేష్,రానా తండ్రీకొడు కులుగా నటిస్తున్నారు. ఇద్దరూ పోటీపోటీగా పాత్రలు చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌సిరీస్‌పై ఆసక్తి పెంచింది.. తాజాగా ఈసిరీస్‌లో తనపాత్ర గురించి విశేషాలను రా



నా పంచుకున్నారు. నేను సాధారణంగా గుడ్‌లేదా బ్యాడ్ పాత్రలను చేస్తుంటాను.. కానీ రానా పాత్రలో ఈరెండూ కలిసి ఉంటాయి.. రానా డార్క్‌లైఫ్ గడుపుతుంటాడు..కానీ తన కుటుంబాన్ని పోషించటానికి కూడ కష్టపడతాడు.. పేరు తప్పిస్తే, ఆ పాత్రతో నాకు పెద్దగా సారూప్యత లేదని అన్నారు.. రానాకు సంక్లిష్టమైన గతం ఉంది.. తను కోపాన్ని చాలా తీవ్రంగా ప్రదర్శిస్తాడు.. ఇది నాకు సవాలుగా అన్పించింది.. ఎందుకంటే నేను సాధారణంగా ప్రశాంతంగా ఉంటాను. అదృష్టవ శాత్తూ మా బాబాయ్, నాకు ఆఫ్‌స్క్రీన్ కూడ మంచి బాండింగ్‌ఉంది.. వైరం ఉన్న పాత్రలో మెప్పించటం ఒక సవాల్‌తో కూడుకున్నప్పటికీ మేం కేవలం రానా, నాగా పాత్రలు , వాటి మధ్య ఉండే ఆవేశం, భావోద్వేగాలపై దృష్టిపెట్టాం..' అంటూ రానా పేర్కొన్నారు.

# ఉపేంద్ర, కిచ్చా సుదీప్ 'కబ్జ' ట్రైలర్

బాలీవుడ్ షెహన్‌షా అమితాబ్ బచ్చన్ ఇండియన్ రియల్‌స్టార్ ఉపేంద్ర పాన్‌ఇండియా మూవీ కబ్జ. ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. తెలుగు, కన్నడ, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ట్రైలర్‌ను అమితాబ్‌విడుదలచేసి సినిమా సక్సెస్ కావాలనియూనిట్‌కు అభినందనలు తెలిపారు. కబ్జ పాన్‌ఇండియా మూవీగా మార్చి17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఆర్ చంద్రు దర్శక,నిర్మాణంలో సిద్దేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ఆనంద్ మోషన్ పిక్చర్స్, ఇన్‌వెనియో అరిజన్, బ్యానర్‌పై కబ్జ చిత్రం రూపొందింది.. దీన్ని తెలుగులో ప్రముఖ నిర్మాత ఎన్.సుధాకర్



రెడ్డి సమర్పకుడిగా హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ సినిమా స్ పతాకాలపై రిలీజ్ చేస్తున్నారు.. బిగ్‌బి అమితాబ్ బచ్చన్, కబ్జ ట్రైలర్‌ను చూసి ఇంప్రెస్ అయ్యా రు. సినిమాడైరెక్టర్ చంద్రుని కలవాలనుకుంటున్నానని అన్నారు. దీంతో దర్శకుడు ఆర్. చంద్రు ముంబై వెళ్లి అమితాబ్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. అయిదు భాషల్లో ట్రైలర్‌ను అమి తాబ్ రిలీజ్ చేసి మేకింగ్ గురించి అప్రీషియేట్ చేశారు.. అన్ని భాషల నుంచి కబ్జ ట్రైలర్‌కు మంచి స ్పందన వస్తోంది.. ఈచిత్రంలో ఉపేంద్ర, సుదీప్, శివరాజ్‌కుమార్ నటించారు. 1960 కాలంలో జరిగిన అండర్ వరల్డ్ కథాంశంతో ఈచిత్రాన్నిరూపొందించారు. ఇందులో ఉపేంద్ర గ్యాంగ్‌స్టర్ పాత్రలో కన్పించనున్నారు.

# టైగర్ నాగేశ్వరరావు తాజా కబుర్లు

మాస్ మహారాజా రవితేజ తొలి పాన్‌ఇండియాచిత్రం టైగర్ నాగేశ్వరరావు.. ఈ ఏడాదివిడుదల కానున్న క్రేజీ ప్రాజెక్టుల్లో ఇదొకటి.. వంశీ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై నిర్మాత అభిషేక్ అగర్వాల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలు, అత్యు న్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 5 ఎకరాల స్థలంలో సినిమా కోసం స్టువర్టుపురం గ్రామాన్ని రూపొందించటానికి భారీ బడ్జెట్‌ను కేటాయించారు. కాగా



శనివారం రాత్రి వైజాగ్‌లోయూనిట్ చివరి షెడ్యూల్‌ను ప్రారంభించింది. చివరిషెడ్యూల్‌లోకోర్ టీమ్‌పై కీలక సన్నివేశాలనుచిత్రీకరిస్తున్నారు. సినిమా అనౌన్స్‌మెంట్ చేసినప్పటి నుంచి క్యూరియాసిటీ పెంచింది.. ఇప్పటికే విడుదలైన టైటిల్‌తోపాటుప్రీలుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. టైగర్ నాగేశ్వరరావు స్టూవర్టుపురంలోని గజదొంగ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతోంది.. 1970 నేపథ్యంలో సాగే కథ ఇది.. ఈ పవర్‌ఫుల్ పాత్ర పోషించేందుకు రవితేజ కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. ఇదివరకు ఎన్నడూచూడని విధంగా సరికొత్త బాడీ లాంగ్వేజ్, యాసతో అలరించ నున్నా రు. ఈసినిమాలో రవితేజ సరసన నూపుర్ సనన్ గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# హిల్ ఏరియా నేపథ్యంలో సాగే కథ


సంతోష్ శోభన్, మాళవిక నాయర్, రాజేంద్రప్రసాద్ , గౌతమి, రావు రమేష్, నరేష్ వికె, బివి నందినిరెడ్డి , స్వప్న సినిమా, క్రేజీ కాంబినేషన్‌లో అన్ని మంచి శకునములే.. అనే మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కోసం వీరంతా కలిసి పనిచేశారు. ఇప్పటికే విభిన్నమైన పాత్రలుచేసి తన ప్రతిభ చాటిన సంతోష్ శోభన్, నందిని రెడ్డి గతచిత్రం ఓ బేబీ బ్లాక్ బస్టర్ కాగా, స్వప్న సినిమాస్ ఎవడే సుబ్రహ్మణ్యం, మహానటి, సీతారామం వంటి క్లాసికల్ హిట్‌లను అందిం చింది. టీజర్‌ను విడుదల చేసిన యూనిట్ ప్రమో షన్స్‌ను ప్రారంభించింది.. సీతా రామం స్టార్ దుల్కర్ సల్మాన్ టీజర్‌ను విడుదల చేశారు. రెండు విభిన్నమైన, ప్లజంట్ కుటుం బాల ను, వారిమధ్య అందమైన బృం దాన్ని టీజర్ పరిచయం చేస్తుంది.. ఈనెల 78 సెకన్ల వీడియోలో భావోద్వేగాలతో కూడిన రోలర్ కోస్టర్ రైడ్‌లా ఉంది. హిల్ ఏరియా నేపథ్యంలో సాగే కథ ఇది.. విజువల్స్ బ్యూటిఫుల్‌గా ఉన్నాయి. సంతోష్ శోభన్, మాళవిక నాయర్ మెయిన్‌లీడ్ చాలా బాగుం ది.. రాజేంద్రప్రసాద్, రావు రమేష్, నరేష్, గౌతమి, షావుకారుజానకి ప్రజన్స్ కంప్లీట్ నెస్‌ను తీసుకొ చ్చింది..ప్యూర్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌లుచేయటంలో పేరొందిన



నందిని రెడ్డి అందమైన భావోద్వే గాలతో కూడిన మరో బ్రీజీ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌తో ముందుకు వచ్చారు. సన్నీ కూర పాటి కెమెరా తీరు ఆకట్టు కుంది.. మిక్కీ జేమేయర్ సంగీతం అందించారు.. మిత్రవిందా మూవీస్ తో కలిసి ప్రియాంక దత్ చిత్రాన్ని నిర్మించారు. దావూద్ స్క్రీన్‌ప్లే అందించారు. సమ్మర్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటిగా మే 18న సినిమా విడుదల చేస్తామని టీజర్ ద్వారా మేకర్స్ ప్రకటించారు.

# 'ఇఎంఐ ఈ అమ్మాయి' ట్రైలర్

ప్రపంచంలో అన్ని వస్తువులు ఇఎంఐలో దొరుకుతున్నాయి.. అలాగే అమ్మాయి కూడ ఇఎంఐలో దొరికితే ఎలా ఉంటుందనేదే ఇఎంఐ ఈ అమ్మాయి..అని మేకర్స్ తెలిపారు. దొంతు బుచ్చయ్య బమ్మిడి సంగీత సమర్పణలో శ్రీ అవదూత వెంకయ్యస్వామి ప్రొడక్షన్స్ పతాకంపై నోయల్‌సేన్, బిగ్‌బాస్ ఫేమ్ భానుశ్రీ, చమ్మక్‌చంద్ర, సత్తిపండు, ధనరాజ్ తిదతరులు నటిస్తున్నారు. దొంతు రమేష్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ డి.రమేష్ గౌడ్ ఈచిత్రాన్ని నిర్మించారు. అన్ని కార్యక్ర మాలు పూర్తిచేసుకుని ఈనెల 10న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. దర్శకుడు నవీన్ మేడారం, అజయ్ సామ్రాట్, గోపీ గణేష్, నిర్మాత బుర్రా ప్రశాంత్ గౌడ , హీరో నిమ్మల శ్రీరామ్, నటి సంగీత, నటి సంధ్య జనక్, జర్నలిస్టు



ప్రభు, నిర్మాత కీర్తి లత గౌడ్, నటుడు దిల్ రమేష్, సునాని సుధాకర్, గంగాధర్, నవీన్, క్రిష్, దర్శకుడు తండ్రి దొంతు బుచ్చియ్య, ఈస్ట్‌వెస్ ఎంటర్‌టైన్‌మెంట్ రాజీవ్, మోడల్ ఉదయశ్రీ, బింబిసారచైల్డ్ ఆర్టిస్టు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. చిత్రసమర్పకుడు దొంతు బుచ్చయ్య మాట్లా డుతూ, వివిధ దశల్లో అమ్మాయిలు ఎదుర్కొనే రకరకాల సమస్యలను కథాంశంగా తీసుకుని రూపొందించిన చిత్రమ న్నారు. సినిమా చేయటానికిన చాలా ఇబ్బంది పడ్డామని అన్నారు. అందరూ సపోర్ట్ చేయటంతో చాలా బాగా వచ్చిందన్నారు. ఈనెల10న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబో తోందని తెలిపారు. దర్శకుడు దొంతు రమేష్ మాట్లాడుతూ, సినిమా చాలాబాగా వచ్చింద న్నారు. రాజీవ్, బుర్రా ప్రశాంత్‌గౌడ్ గార్లుచాలా సపోర్ట్‌చేశారన్నారు. అందరినీ ధన్యవాదాలు అని అన్నారు. కార్యక్రమంలో హీరో నోయల్, హీరోయిన్ భాను తదితరులుమాట్లాడారు.



## చట్టం జగన్ చుట్టమా

గార, మార్చి 5 ప్రభాతవార్త

చట్టం ఏమైనా జగన్ చుట్టమా అని రూరల్ మండల టీడీపీ నాయకులు గొండు శంకర్ అన్నారు. శనివారం గారలో టీడీపీ పట్టభద్రుల ఎంఎల్‌సి నాయకులు వేపాడ చిరంజీవికి మద్ధతుగా ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనాడు రాష్ట్రంలో జరుగుతున్న ఆరాచక పాలనపై ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజధాని సమస్య కోర్టులో ఉన్నప్పటికి విశాఖ పరిపాలన రాజధాని అనడం ఎంత వరకు సమంజసమని అలాగే గతంలో చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఒప్పందాలను తుంగలో తొక్కి ఇప్పుడు కొత్త పరిశ్రమలు ఏర్పాటుతో ఒప్పందాలు ప్రజలను మోసగించడమేనని అన్నారు. నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజల సమస్యలు ఇప్పుడు గుర్తుకొచ్చాయని ఆయన అన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో జగన్‌ను సిఎం చేసినందుకు అందరినీ మోసం చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు జగన్‌కు బుద్ధి చెప్పేందుకు పట్టభద్రుల ఎంఎల్‌సికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ పి.వి.రమణమూర్తి, బి.వెంకటప్పారావు, గుండ రమణమూర్తి, గొండు భాస్కరరావు, కోరాడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి గెలుపునకు కృషి చేయాలి

మందస, మార్చి 5 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మందస మండలంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆదేశాల మేరకు సొండిపూడి, మూలి పాడు, బైరి సారంగపురం, పితాతొలి గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి, విద్యావేత్త ఎందరో విద్యార్థులను తన విద్యాబుద్ధులతో ఉద్యోగులుగా ఉన్నత శిఖరాల్లో నిలిపిన డాక్టర్ వేపాడ చిరంజీవిరావును మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో బావన దుర్యోధన, జి.కె.నాయుడు, తమ్మినేని ధనుంజయ, గొర్ల హరీష్, చింతాడ లక్ష్మీనారాయణ, కొనారీ సింహాద్రి, అల్లుమల నారాయణ, సురేష్, కొండపల్లి నారాయణ, తులసీరావు, వెంకటరావు, మట్ట మాధవరావు, కొర్రాయి గోపాల్, గొరకల చిన్నయ్య, బాడ పొలయ్య, అప్పలస్వామి, గొరకల జగ్గారావు, చింతాడ ఏకాంబరం, అన్నెపు నారాయణ పాల్గొన్నారు.



## ప్రమాదంలో యువకుడు మృతి

మందస, మార్చి 5 ప్రభాతవార్త

మండలం పొత్తంగి గ్రామానికి చెందిన శేషగిరి అనే యువకుడు పాలకొండ మండలం అట్టలి జంక్షన్ వద్ద కల్వర్టును ఢీకొని కారు ప్రమాదంలో మరణించాడు. పార్వతీపురంలో శుభకార్యానికి వెళ్లిన శేషగిరి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని, పాలకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రచారంలో స్పీడ్ పెంచిన ఎంపీపీ



సోంపేట, మార్చి 5 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలంటూ సోంపేట మండలం ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ మేరకు సోంపేట పట్టణంలో గల సంస్కారభారతి విద్యాసంస్థలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియెట్, డిగ్రీ కళాశాలనందు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బలపర్చిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో దాసుతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే సీతంరాజును గెలిపించాలి

### వైకాపా మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని



ఆమదాలవలస, మార్చి 5 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంవైపు నడవాలన్నా, వలస వెళ్లిన రైతు కూలీలు మళ్లీ తిరిగి వచ్చి జిల్లాలో హాయిగా బ్రతకాలన్న వైఎస్సార్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని వైఎస్సార్‌పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. ఆదివారం మండలంలో కొత్తవలస, ఎన్‌టివాడ, జి.కె.వలస, కొరపాం గ్రామాల్లో పర్యటించి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సుధాకర్‌ని గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా ఓటర్లకు పోలింగ్ బూత్ నంబర్‌తో పాటు పూర్తి వివరాలు కలిగిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్ట ఆనందరావు, ఎంపిటిసి ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు, సోమరాజు తేజేశ్వరరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాధం, జి.మహేష్, సిహెచ్.కృష్ణ, కన్నంబాబు, బగ్గు కుమారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవనమహాలక్ష్మి దేవాలయ ప్రతిష్టా మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న సిరిపురం

కొత్తూరు, మార్చి 5 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం గూనభద్ర గ్రామంలో శ్రీశ్రీశ్రీ వన మహాలక్ష్మి సమేత లక్ష్మినారాయణ దేవాలయ ప్రతిష్టా మహోత్సవ వేడుకలకు పాతపట్నం నియోజకవర్గ నేత ప్రముఖ పారిశ్రామిక మరియు విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ పెదకోట సాధుబాబుల ఆహ్వానం మేరకు ఆదివారం హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరైన సిరిపురంకు సర్పంచ్ సాధుబాబు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. అనంతరం దేవాలయంలో వన మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు చేపట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గూనభద్ర ఆర్ఆండ్ కాలనీ సర్పంచ్ పెద్దకోట సాధుబాబు, యర్రంకి వెంకటరావు, బట్రి ఆనందరావు, పెద్దకోట సింహాచలం, సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, దారపు గోవిందరావు, మామిడి చిన్నబాబు, లింగాల వెంకట కృష్ణారావు, నాగాలపల్లి నాగేశ్వరరావు తదితర సిరిపురం మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## మహాసింగిగూడ మామిడితోటలో పేకాటరాయుళ్ల అరెస్ట్

కొత్తూరు, మార్చి 5 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మహాసింగి గూడ గిరిజన గ్రామ మహాసింగిగూడ మామిడితోటలో ఆదివారం కొంత మంది పేకాటరాయుళ్లు పేకాట ఆడుతుండగా ముందస్తు సమాచారం తెలుసుకున్న కొత్తూరు సీఐ, ఎస్సైలు ఆర్.వేణు గోపాల్ మరియు ఎం.గోవిందలు తమ సిబ్బందితో కలిసి మాటు వేసి రైడ్ చేసి పట్టుకున్నట్లు కొత్తూరు ఎస్సై ఎం.గోవింద విలేకర్లకు తెలిపారు. ఈ ఘటనలో 8 మంది పాల్గొనగా ఏడుగురు పట్టుబడ్డారు. మరొకరు పారిపోయినట్లు తెలిపారు. రైడింగులో పేకాటరాయుళ్ల నుంచి రూ.14800 రూపాయలు స్వాధీనపర్చుకుని ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే వారి వద్ద నుంచి ఐదు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై గోవింద తెలిపారు. ఈ ఘటనతో మండలంలోని పేకాటరాయుళ్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్లు పలువురు చర్చించుకోవడం విశేషం. దీంతోపాటు కొత్తూరు సీఐ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో నాటుసారా విక్రయదారుల కేసులు ముమ్మరంగా పెరగడం అందరికీ తెల్సిందే. కొత్తూరు సీఐ, ఎస్సైల ద్వయం మండలంలో నాటుసారా అమ్మకందారులు, పేకాటరాయుళ్లపై పంజా విసరడంతో బెంబేలెత్తిపోవడం మండలంలో చర్చనీయాంశంగా మారిందనడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. పేకాట రాయుళ్ల దాడిలో కొత్తూరు సీఐ, ఎస్సైల వెంట సిబ్బంది కూడా ఉన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించండి

మెళియాపుట్టి, మార్చి 5 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండల కేంద్రంలో రాజావీధి, రెడ్డివీధి, పొందరవీధి, భాగ్యనగర్‌వీధి,మెయిన్‌రోడ్డు, ఎస్సీ వీధి, వేణుగోపాలస్వామి తదితర వీధుల్లో సుమారుగా 80 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపర్చిన వైఎస్సార్‌సీపీ తరుపున ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి పిలుపు మేరకు 1వ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవల్సిందిగా కోరుతూ స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు మరియు మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి, పెద్దపద్మాపురం ఎంపీటీసీ ప్రతినిధి ఉర్లాన రుషి, బాజాపురం సర్పంచ్ పి.చంద్రరావు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు నల్లయ్యరెడ్డి, దుక్క నాగరాజురెడ్డి, దుక్క శంకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రమణ మరియు మెళియాపుట్టి గ్రామ గ్రాడ్యుయేట్స్ ఈ ప్రచార కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు జరిగింది.

## సుమారు 38 బడ్డీలను తొలగించేందుకు అధికారులకు గ్రీన్‌సిగ్నల్

ఆమదాలవలస, మార్చి 5 ప్రభాతవార్త

జిల్లాలో ఆమదాలవలస పట్టణంలో ప్రభుత్వ స్థలాలను దుర్వినియోగం చేసుకుని చిన్నచిన్న వ్యాపారాలు బడ్డీలు, షాపులు నిర్మించుకున్న సుమారు 38 బడ్డీలను తొలగించేందుకు అధికారులకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు తెలిసింది. పట్టణ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న వాటితో పాటు పలు చోట్ల నిర్మాణాలు చేసిన వాటిని కూడా తొలగించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే వారు మున్సిపాలిటీ చెల్లించవల్సిన పన్ను చెల్లించినందున, ముందుగా నోటీసులు అందించి వాటిని తొలగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటుచేసిన ఆరుబడ్డీలు, ఖాళీ స్థలాన్ని ఆక్రమించి టీ దుకాణం నడుపుతున్న షాపులకు సంబంధించి అన్ని వివరాలు సేకరిస్తున్నారు. వీటన్నింటికీ నోటీసులు ఇచ్చి తొలగించాలని లేక ఆక్రమణ కమిటీ తీర్మానాన్ని అనుసరించి తొలగించాలని అంశంపై న్యాయ సలహాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. [illegible] ఇది గమనించిన ఉన్నత అధికారులు పురపాలక సంఘ కమిషనర్‌కి నుంచి అందిన సూచనల మేరకు అధికారులు, పాలకుల సమన్వయంతో వ్యవహరించి సమస్యను పరిష్కరించనున్నట్లు [illegible]. బ్రతుకు తెరువు కోసం కొంత మందికి అవకాశం కల్పిస్తే మరి కొంత మంది ఆక్రమణలు నిర్మాణాలు చేపట్టడంతో అధికార పార్టీ నాయకులు గుస్సా చెందారు. దుర్వినియోగంపై కొంత మంది మేధావులు, ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. [illegible] దీంతో ఆ దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. దీనిపై అధికారులు చర్యలు చేపట్టి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎంజీఆర్ ఆధ్వర్యంలో చాపర యువకులు టీడీపీలో చేరిక



పాతపట్నం, మార్చి 5 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలం చాపర గ్రామానికి చెందిన యువకులు టీడీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీలో చేరారు. వారిని ఎంజీఆర్ క్యాంపు కార్యాలయంలో కండువాలు వేసి ఎంజీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు కూడా అండగా ఉంటూ, వారికి భవిష్యత్తులో ఎటువంటి అవసరం వచ్చినా కుటుంబ సభ్యుడిగా ఉంటానని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వారసత్వం, వలస నాయకత్వాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం యువకులు మాట్లాడుతూ ప్రజా సేవకుడైన ఎంజీఆర్‌తో మా ప్రయాణమని, రానున్న ఎన్నికల్లో ఆయనని ఎమ్మెల్యేగా గెలిపించడానికి కృషి చేస్తా_మని తెలిపారు. ఇదివరకే ఎంతో మంది నాయకులు నాయకులు చేతుల్లో నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఎటువంటి అభివృద్ధి జరగలేదని వారు తెలిపార

## సీతంరాజు సుధాకర్‌కు ప్రధాన్యత



జలుమూరు, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని శ్రీముఖలింగంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలికి జరగుతున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ బలపర్చిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటును కల్పించవల్సిందిగా అభ్యర్థించిన ఎంపిపి వాన గోపి, మండల వైసిపి అధ్యక్షులు కనుసు సీతారాం పాల్గొన్నారు. ఆదివారం శ్రీముఖలింగంలో ఉన్న 64 మంది పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓటును వినియోగించుకోవల్సిన విధానం పట్ల అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ తమ్మన్న గారి సతీష్, ఎంపిటిసి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక సలహాదారు పైడి విఠల్‌రావు, చల్లవానిపేట పిఏసిఎస్ డైరెక్టర్ బసవ రమణమూర్తి, వైసీపీ సీనియర్ నాయకులు మోహనరావు, లక్ష్మణరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్ గెలుపుకు కృషి చేయాలి

పాతపట్నం, మార్చి 5 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం జెడ్పీటీసీ లింగాల ఉష, ఎంపిటిసిలకు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా మరియు ప్రచారం నిర్వహించి వారికి రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ మరియు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జ్ మామిడి శ్రీకాంత్ బ్యాలెట్ నమూనా అందజేసి ఉత్తరాంధ్ర వైఎస్సార్ సీపీ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకు కృషి చేయాలని సూచించారు.

## టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి

కోటబొమ్మాళి, మార్చి 5 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకు పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయీ బ్రాహ్మణుల పార్లమెంటరీ కమిటీ కన్వీనర్ కుప్పిలి వెంకటరావు కోరారు.ఆయన ఆదివారం స్థానిక నాయీబ్రాహ్మణులతో కలిసి నాయీబ్రాహ్మణులవీధి, మెయిన్‌రోడ్డులో గల పట్టభద్రుల ఓటర్లను కలిసి తమ ఓటును టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో జిల్లాలకు ఒకస్టడీ సర్కిల్, ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు విద్యార్థులకు ఫీజు సకాలంలో చెల్లించే విధంగా కృషి, ఆంధ్రా యూనివర్శిటీలో పర్మనెంట్ నియామకాలు చేపట్టే విధంగా కృషితో పాటు నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాలు తదితర సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తారని వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయీబ్రాహ్మణ ఉపాధ్యక్షులు నౌగాపు నాగరాజు, మాజీ వార్డు సభ్యురాలు నౌగాపు సుశీల, నౌగాపు అరవింద్, పలువురు పట్టభద్రులు పాల్గొన్నారు. ౦ 1:

## వ్యాయామంతోనే ఆరోగ్య రక్షణ

వీరఘట్టం, మార్చి 5 ప్రభాతవార్త

వ్యాయామంతోనే ఆరోగ్య రక్షణ ఉంటుందనీ ప్రతీ ఒక్కరూ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఉమామహేశ్వరి అన్నారు. ఆదివారం ఆయుష్మాన్‌భవ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది, విద్యార్థులచే సైకిల్ ర్యాలీని నిర్వహించి అవగాహన కల్పించారు. గుండెపోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు, నిరోధానికి మంచి ఆహారపు అలవాట్లు సైక్లింగ్, యోగా వంటివి దోహదపడతాయన్నారు. వీటిపై ప్రజలు ఆసక్తిని పెంచుకుని ఆచరించ గలిగితే వాటి నిరోధానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఆధునిక కాలంలో యంత్రీకంగా జీవనాన్నికొనసాగిస్తున్నారనీ, అయితే చక్కటి ఆరోగ్యాన్ని పొందేందుకు కూడా కొంత సమయాన్నికేటాయించాలని అన్నారు. రోగ నిరోధకశక్తిని పెంపొందించుకోవాలంటే ఎటువంటి ఆహారాన్ని తీసుకోవాలి, ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఆదిలక్ష్మి,ఎంఎల్‌హెచ్‌పిలు జి.కావ్య, భాగ్యరాధ, అనూష, స్టాఫ్‌నర్స్ చిన్నమ్ముడు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

వీరఘట్టం, మార్చి 5 ప్రభాతవార్త

మండలం యువెంకంపేట పంచాయతీ పరిధి వెంకమ్మ సాగరం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ఎ.దిలీప్ యు.వెంకంపేట గ్రామం నుంచి వస్తుండగా వెంకమ్మసాగర్ దగ్గర నుంచి ఎదురుగా ఇంకొక ద్విచక్ర వాహనం వచ్చి ఢీకొనడంతో దిలీప్ అరుణ్‌కుమార్‌కు గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో 108 వాహనం ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన ఇద్దరు వ్యక్తులకు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

## ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన వుండాలి

పాలకొండ, మార్చి 5 ప్రభాతవార్త



ప్రస్తుత సమాజంలో ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన వుండాలని, తద్వారా వారి న్యాయపరమైన సమస్యలకు మార్గం సుగమం అవుతుందని, చట్టాలపై అవగాహన కల్పించే బాధ్యత న్యాయవ్యవస్థ, పోలీస్ వ్యవస్థపై ఎంతైనా వుందని పాలకొండ జూనియర్ సివిల్ జడ్జ్ ఎ. విజయ్‌రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అంపిలి గ్రామంలో పాలకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు అధిక ప్రాధాన్యత అందించే క్రమంలో వారి ఆత్మరక్షణకు, రక్షణకు అవసరమైన చట్టాలు వున్నాయని, అటువంటి చట్టాలపై మహిళలకు అవగాహన కలిగిననాడే సమాజంలో స్త్రీలకు సంపూర్ణ రక్షణ కలుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఈ న్యాయవిజ్ఞాన సదస్సులో పలువురు వక్తలు, అడ్వకేట్‌లో పలు అంశాలను తెలిపారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షులు రౌతు సత్యన్నారాయణ, శ్రీకాకుళం అడ్వకేట్‌లు సరలా కుమారి, విజయలక్ష్మి, పాలకొండ సబ్‌ఇన్‌స్పెక్టర్ బి.శివప్రసాద్, సర్పంచ్ లోలుగు విశ్వేశ్వరరావు, వైస్‌ఎంపిపి వి.అనీల్, లాయర్ మునుస్వామి, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రైల్వే పనులను పరిశీలించిన డిఆర్ఎం

ఆమదాలవలస, మార్చి 5 ప్రభాతవార్త

శ్రీకాకుళం రోడ్డు స్టేషన్ అభివృద్ధి పనులలో భాగంగా వాల్తేరు డిఆర్ఎం అనూప్‌కుమార్ శతపతి ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో విశాఖపట్నం నుంచి వచ్చారు. రైల్వేస్టేషన్‌లో దిగిన తర్వాత రైల్వేస్టేషన్ పరిసరాలు, రైల్వే బుకింగ్ వద్ద ఉన్న షెడ్‌ను పరిశీలించారు. అలాగే వాహనాలకు పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే అధకారులతో ఆయన మాట్లాడుతూ కలకత్తా రైల్వేస్టేషన్ నూతనంగా నిర్మించిన సందర్భంగా ఆ మోడల్ వచ్చేందుకు అధికారులు పరిశీలించాలని సూచించారు. అధునాతన సాంకేతికతను వినియోగించి నిర్మాణం చేసిన కోల్‌కత్తా స్టేషన్ మాదిరిగా ఎంపిక చేసిన రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ లోపల ప్రాంతాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈయనతో పాటు వాల్తేరు డివిజన్ రైల్వే అధికారులు శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ మేనేజర్ ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పనులను పరిశీలించిన డిఆర్ఎం



ఆమదాలవలస, మార్చి 5 ప్రభాతవార్త

శ్రీకాకుళం రోడ్డు స్టేషన్ అభివృద్ధి పనులలో భాగంగా వాల్తేరు డిఆర్ఎం అనూప్‌కుమార్ శతపతి ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో విశాఖపట్నం నుంచి వచ్చారు. రైల్వేస్టేషన్‌లో దిగిన తర్వాత రైల్వేస్టేషన్ పరిసరాలు, రైల్వే బుకింగ్ వద్ద ఉన్న షెడ్‌ను పరిశీలించారు. అలాగే వాహనాలకు పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే అధకారులతో ఆయన మాట్లాడుతూ కలకత్తా రైల్వేస్టేషన్ నూతనంగా నిర్మించిన సందర్భంగా ఆ మోడల్ వచ్చేందుకు అధికారులు పరిశీలించాలని సూచించారు. అధునాతన సాంకేతికతను వినియోగించి నిర్మాణం చేసిన కోల్‌కత్తా స్టేషన్ మాదిరిగా ఎంపిక చేసిన రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ లోపల ప్రాంతాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈయనతో పాటు వాల్తేరు డివిజన్ రైల్వే అధికారులు శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ మేనేజర్ ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరాధాకాంత స్వామి డోలోమహోత్సవం

కోటబొమ్మాళి, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీరాధాకాంత స్వామి డోలో మహోత్సవాలు ఆదివారం నుంచి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈనెల 7 మంగళవారం వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. మొదటి రోజు ఆదివారం సాయంకాలం 7 గంటల నుంచి స్వామి వారి తిరువీధి కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. తర్వాత కామదహనం, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం పూజా కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు మంగళవారం ఉదయం నుంచి పూజా మరియు భజన కార్యక్రమాలు, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించగలరని వారు కోరారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## కమ్యూనిస్ట్ నేత సర్దార్ మార్పు పద్మనాభం జయంతి

ప్రభాతవార్త-పాతపట్నం



సర్దార్ మార్పు పద్మనాభం కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. ఆయన 5 మార్చి 1896లో శ్రీకాకుళం జిల్లాలోని మందస మండలానికి చెందిన బిన్నల మదనాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించారు. జాతీయోద్యమ కాలంలో మందస ఎస్టేట్ కాంగ్రెస్ సంఘ అధ్యక్షునిగా, జిల్లా రైతు సంఘం అధ్యక్షునిగా, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లాలో జరిగిన పలు ఉద్యమాల్లో అగ్రభాగాన నిలిచారు. గాంధీజీ పిలుపు మేరకు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఆనాడు ఇచ్ఛాఉరం నుంచి మద్రాసు వరకు జరిగిన రైతు రక్షణ పాదయాత్రలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న కారణంగా ఆయనకు బ్రిటిష్ వారు రెండున్నరేళ్ల జైలుశిక్ష విధించారు. 1940 లో పలాసలో జరిగిన చరిత్ర ప్రసిద్ధి గాంచిన రెండవ అఖిల భారత కిసాన్ మహాసభల నిర్వాహకుల్లో ఆయన ముఖ్యులు. ఈ సభలో జమీందారుల దిష్టిబొమ్మల్ని తగులబెట్టి రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఆ తర్వాత కొద్ది రోజులకే గుడారి రాజమణిపురంలో బ్రిటిష్ ప్రభుత్వం రైతులపై కాల్పులు జరిపింది. వీరగున్నమ్మతో పాటు నలుగురు రైతు నాయకులు మృతి చెందారు. ఇందులో పద్మనాభం ప్రత్యక్షంగా పాల్గొని బ్రిటిష్ పోలీసులకు ఎదురొడ్డి ధైర్యసాహసాలను ప్రదర్శించారు. జమీందార్లు ఈయనపై కసితో పెట్టిన కేసుల ఫలితంగా రెండున్నరేళ్ల జైలుశిక్ష అనుభవించాడు. గుడారి రాజమణిపురం కాల్పుల తర్వాత ఆయన గానుగుల తరుణాచారి, బెందాళం గవరయ్య వంటి రైతు సంఘ నాయకులు శ్రామిక రాజ్య దృక్పదాన్ని అనుసరించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు

మరలా జైలుశిక్ష అనుభవించాడు. బల్లారి జైలులోనే ఆయన కమ్యూనిస్టు ఉద్యమాలపై

ఆకర్షితులయ్యారు. మందస కాల్పుల సంఘటన తర్వాత ఆయనను అఖిల భారతకాంగ్రెస్ కమిటీ సర్దార్ బిరుదు ఇచ్చి సత్కరించింది. 1944లో జైలు నిర్భందం నుంచి బయటికి వచ్చిన తర్వాత ఉత్తరాం ధ్రలో అరుణ పతాక ఆశయాలను ప్రచారం చేసి కట్టుబడిన తొలి కమ్యూనిస్టుగా ఆయన చరిత్రలో నిలిచారు. లక్ష్యసిద్ధికి పోరాటం:తెలంగాణలో సాయుధ రైతాంగ పోరాటం ఉవ్వెత్తున సాగుతున ్న కాలంలో పద్మనాభం భార్య వియోగాన్ని పొందినా ఆ పోరాట స్ఫూర్తితో 1947-48లో జమీందారీ వ్యవస్థ రద్దును కోరుతూ పోరాటం చేశారు. దాంతో అప్పటి భారత ప్రభుత్వం 1948 జూన్‌లో అరెస్ట్ చేసి కడలూరు జైలులో నిర్భందించింది. శత్రు శిబిరంలోనైనా ఉగ్ర నరసింహుడ్నే అని రుజువు చేస్తూ 1949లో రాజకీయ ఖైదీల హక్కుల కోసం జైలు అధికారులతో పోరాటం చేసిన ధీరుడు పద్మనాభం. పోలీసులు తీవ్ర చిత్రహింసల వల్ల క్షయవ్యాధిగ్రస్తుడై కడలూరు జైలునుంచి 1051 ఫిబ్రవరిలో విడుదలయ్యారు. కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం మేరకు 1952, 1955 సంవత్సరాల్లో సోంపేట నుంచి అసెంబ్లీకి పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1953లో టెక్కలిలో సత్యాగ్రహం 19రోజులు నడిపి విజయాన్ని సాధించారు.

**నిస్వార్థపరుడు:** రోజురోజుకీ తన ఆరోగ్యం క్షీణిస్తున్నా ఆర్థికంగా అవస్థ పడుతున్నా చలించలేదు. శ్రీకాకుళం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి అహర్నిశలు శ్రమించారు. కడలూరు జైలు డిటెన్యూలు చందాలు వసూలు చేసి తనిక 500 పంపిస్తే ఆ డబ్బును పార్టీ నిధికి అప్పగించిన నిస్వార్థపరుడు. ఎంతో దారిద్ర్యాన్ని అనుభవించి కోట్లాది శ్రమజీవుల బాగు కోసం ఉద్యమించిన కార్యదీక్షాపరుడు పద్మనాభం. నేటి తరం హృదయాల్లో సర్దార్ మార్పు పద్మనాభం తాతగా చెరగని ముద్ర వేసిన రైతాంగ ఉద్యమ మార్గదర్శి మార్పు పద్మనాభం. 1920లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన నాటి నుంచి తన తుది శ్వాస విడిచే వరకు ప్రజా ఉద్యమాల్లో నిజాయితీగా నిలబడ్డారు. చివరికి 1966 జనవరి 14న సంక్రాంతి రోజు తన జన్మస్థలమైన బిన్నల మదనాపురంలో అమరత్వం పొందారు. నమ్మిన సిద్ధాంతం పట్ల విశ్వాసం, నిర్భందాన్ని లక్ష్యపెట్టని ధైర్యం, నిస్వార్థం, కార్యదీక్ష, పట్టుదల, నిజాయితీ మార్పు పద్మనాభంకు మిగిలిన ఆస్తి.

## ఒక్క అవకాశం ఇచ్చి చట్టసభలకు పంపించండి

ఇచ్ఛాపురం, మార్చి 5 ప్రభాతవార్త



స్థానిక సంస్థల కోటాలో శాసనమండలి సభ్యునిగా ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి, రాష్ట్ర గ్రీనింగ్ కార్పోరేషన్ చైర్మన్ నర్తు రామారావు అన్నారు. 15వ వార్డు వైసిపి నాయకులు పిలక విజయభాస్కర్‌రెడ్డి ఇంటిలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెడ్పీటిసి, వైస్ ఎంపీపీలు, వైస్ ఛైర్‌పర్సన్, ఛైర్‌పర్సన్‌లతో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోపార్టీకి చెందిన ప్రతినిధులు 666 మంది ఉన్నారని సభ్యులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, జిల్లా పబ్లిసిటి సెల్ అధ్యక్షులు తాడి ఆదిరెడ్డి, సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపిపి బోర పుష్ప, వైస్‌ఛైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, స్వచ్ఛంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ కృష్ణ రౌళో, పిఏసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, కడియాల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

ఇచ్ఛాపురం, మార్చి 5 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి కోరారు. 12, 13, 7, 8 వార్డులలో పర్యటించి పట్టభద్రుల ఓటర్లను కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రంగాల శ్రీనివాస్‌రెడ్డి, లోపింటి తారకేష్‌రెడ్డి, కాయ శ్రీను, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్ బెల్లుపడ కాలనీ, 15వ వార్డు తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్నెల సంతోష్‌కుమార్, సాలిన జగదీష్, మల్లా వైకుంఠరావు, పైల నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు. బొడ్డబడ, తులసిగాం, బలరాంపురం గ్రామాల్లో మండల తెలుగుదేశం నాయకులు సహదేవ్‌రెడ్డి, శంకరనారాయణ, వాసుదేవ్, అర్జున్, హేమరాజు, బైరాగి, పద్మనాభం, ఢిల్లీ, తదితరులు ప్రచారం నిర్వహించారు.

## అలరించిన నృత్యాలు




ఇచ్ఛాపురం, మార్చి 5 ప్రభాతవార్త

శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన నిత్య కళారాధన సాంస్కృతిక కార్యక్రమం అలరించింది. స్థానిక స్వేచ్ఛా నృత్య తరంగిణి కళాకారులు నృత్యప్రదర్శన అందించారు. అధ్యక్షులు కె.గోవిందరావు, కోశాధికారి దాలమ్మ ఆధ్వర్యంలో డాన్స్‌మాస్టర్ మంగి దివ్య పర్యవేక్షణలో కుమార్, సూర్య, భవానీ, సంగీత, భార్గవి, వర్షిత, శ్రీహిత, చంద్రలహరిలు ప్రదర్శన ఇచ్చారు. పిఆర్‌ఓ శ్రీనివాసరావు, ఇఓ లవన్న, తదితరులు మెమెంటోలు అందజేశారు.

## తైక్వాండో క్రీడల్లో పదోన్నతి

ఇచ్ఛాపురం, మార్చి 5 ప్రభాతవార్త



స్థానిక టూరిజం పార్కు ఆవరణలో నిర్వహిస్తున్న తైక్వాండో శిక్షణలో పదోన్నతులు అందించారు. ఎల్లో బెల్ట్ కోసం 30మంది గ్రీన్ బెల్ట్ కోసం 8 మంది, బ్లూ బెల్ట్ 8 మంది, రెడ్‌వన్ బెల్ట్ 13 మంది పదోన్నతి పొందారు. మొత్తం 59 మంది బెల్ట్‌లకు అర్హత సాధించగా వైఎస్సార్ కళ్యాణమండపం ఆవరణలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, జిల్లా పబ్లిసిటీ సెల్ అధ్యక్షులు తాడి ఆదిరెడ్డి, టౌన్ ఎస్సై గోవిందరావు, మోడల్ స్కూల్‌ప్రిన్సిపాల్ శివప్రసాద్, సుగ్గు ప్రేమ్‌కుమార్, కృష్ణయ్య, గిరిబాబు, పిలక విజయభాస్కర్‌రెడ్డి, ఆశి చిరంజీవులు రెడ్డి, ఆనెం ప్రసాద్, తదితరులు విద్యార్థులను, కోచ్ దుర్గాప్రసాద్‌ను అభినందించారు.

## ఎన్నికల దృష్ట్యా సరిహద్దులో ముమ్మర తనిఖీలు



పాతపట్నం, మార్చి 5 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నిబంధనలు రావడంతో పాతపట్నం ఎస్సై ఎన్.కామేశ్వరరావు ఒరిస్సా ఆంధ్రా బోర్డర్‌లో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతున్నారు. ఒడిశా నుంచి ఆం ధ్రాలోకి మద్యం తరలించకుండా, ఓటర్లను ప్రభావితం చేసేందుకు గాను ఎవరైనా అక్రమంగా డబ్బు (నగదు) రవాణా చేసేందుకు గాను ప్రయత్నాలు జరిపితే ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు నిరోధించేందుకు గాను ఉమర్ తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## అతివేగంతో ప్రయాణం చేస్తే కేసులే

పాతపట్నం, మార్చి 5 ప్రభాతవార్త

పాతపట్నం జాతీయ రహదారిపై వాహనదారులు అతివేగంతో ప్రయాణం చేయడం వల్ల ఎదుటివారి ప్రాణాలకు ముప్పు కలిగే ప్రమాదం ఉందని అలాగే సొంతంగా కూడా ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఉన్నాయని అది చట్టరీత్యా నేరం కావున వాహనదారులపై కేసులు నమోదు చేసి వాహనాలపై జరిమానాలు విధించడం జరుగుతుందని ఎస్సై ఎన్.కామేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఒడిశా రాష్ట్రం, గుసాని బ్లాక్, జూరాజ్‌పూర్‌కు చెందిన సునీల్‌ప్రధాన్ అనే యువకుడు అతివేగంతో ప్రయాణం చేస్తున్న వాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**CHANGE OF NAME**

I, Service No.JC-311285W Sub-Maj **Seepana Lakshmana Rao** of Unit Director General Naval Project, Naval Base Post, Visakhapatnam-14, have changed my Daughter & Son name from **S.VIDHYA PRAVALIKA** to **SEEPANA VIDHYA PRAVALLIKA** (Daughter) & from **S.VIJAY VARDHAN** to **SEEPANA VIJAY VARDHAN** (Son), made affidavits both dt 22 Feb 2023 sworn before notary Godaba Ramulu at Srikakulam.

**CHANGE OF NAME**

I, **S. ANASUYA** spouse of No JC-311285W Sub-Maj **Seepana Lakshmana Rao** residing at House No. 2/112 Vill-Venkatapuram, PO-Fareedpeta, Dist-Srikakulam, Andhra Pradesh-532410 have changed my name from **S. ANASUYA** to **SEEPANA ANASUYA** vide affidavit dt. 22 Feb., 2023 sworn before notary Godaba Ramulu at Srikakulam.

6-3Pg10:Layout 1 3/6/23 12:46 AM Page 1





# సానియా స్టార్ ఛాంపియన్: కెటిఆర్

## జర్నీ మొదలు పెట్టిన చోటే ముగించిన సానియా

## ఫేర్‌వెల్ మ్యాచ్‌లో టెన్నిస్ క్వీన్ కంటతడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5:** టెన్నిస్ క్రీడలో ఎందరో రాణించేందుకు ప్రేరణగా స్టార్ ఛాంపియన్ సానియా మీర్జా నిలిచారని రాష్ట్ర మున్సిపల్,ఐటీ,పరిశ్రమల శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. జనవరిలో టెన్నిస్ కేరియర్‌కు వీడ్కోలు పలికిన భారతీయ టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా కోరిక మేరకు హైదరాబాద్‌లో ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫేర్‌వెల్ మ్యాచ్ ఆదివారం సాయంత్రం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెటిఆర్‌తో పాటు క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజర య్యారు. ఈ సందర్భంగా సానియా మీర్జాకు జ్ఞాపికను అందజేసి మంత్రి కెటిఆర్ మాట్లాడారు. అంతకు ముందు... తాను ఓనమాలు నేర్చుకొన్న ఎల్‌బీ స్టేడియంలో స్థానిక అభిమానుల కేరింతలు,చప్పట్ల మధ్య వీడ్కోలు మ్యాచ్‌లో హుషారుగా ఆడారు. మ్యాచ్ పూర్తయిన తర్వాత సానియా మీర్జా ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. 20 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో జరిగిన సంఘ టనలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టారు. కాగా, ఈ మ్యాచ్‌లో గతంలో తాను జోడీ కట్టిన గ్రాండ్స్లామ్ చాంపియన్లు రోహన్ బోపన్న,ఇ వాన్ డోడిగ్,మాటెక్ శాండ్స్,కారా బ్లాక్,మరియన్ బర్తోలీలతో సానియా పోటీ పడింది. తన ట్రేడ్ మార్క్ షాట్లతో అభిమానులను అలరించారు. సానియా చివరి మ్యాచ్ కావడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో ఎల్బీ స్టేడియానికి తరలి వచ్చారు. చప్పుట్లు,కేరింతలతో సానియాను ఉత్సాహపరిచారు.

**ఇక భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దేందుకే నా సమయం..**

మ్యాచ్ అనంతరం సానియా మిర్జా మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. బ్యాడ్మింటన్ తరహాలో టెన్నిస్ లోనూ సమర్థమైన వ్యవస్థ నిర్మితం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఇక భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దం కోసం తన సమయాన్ని వెచ్చిస్తానని ఆమె చెప్పారు. వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు రావడానికి పాలనలో భాగస్వామిని కావాలనుకొంటున్నా, సినిమా రంగం వైపు అడుగులు వేయాలని అనుకోలేదని, బాలీవుడ్ అవకాశం వచ్చినా తిరస్కరించానని మిర్జా వెల్లడించారు. తన కుమారుడు ఇజాన్‌కు బ్యాడ్మింటన్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. వింబుల్డన్ జానియర్ ఛాంపియన్‌షిప్ నెగ్గి తొలిసారి ఇక్కడకు వచ్చినప్పు లభించిన అపూర్వ స్వాగతం తన జీవితంలో మరువలేని ఘట్టమని వివరించారు. సొంత గడ్డపై నన్ను ఎంతగానో అభిమానించే ఫాన్స్ మధ్య తుది మ్యాచ్‌తో కేరీర్‌కు వీడ్కోలు పలకాలని ఎంతగానో కోరకున్నా,గొప్ప ప్రయాణాన్ని పూర్తి చేసుకుని మొదలు పెట్టిన చోటికి వచ్చానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ డాక్టర్ అంజనేయగౌడ్, క్రీడా శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ మహమ్మద్ అజరుద్దీన్, సిక్సర్ల కింగ్ యువరాజ్‌సింగ్, సీతారామం హీరో దుల్కర్ సల్మాన్‌తో పాటు పలువురు ప్రముఖులు ఈ మ్యాచ్ ప్రత్యక్షంగా వీక్షించారు.సానియా మీర్జా తల్లిదండ్రులు, చాముండేశ్వరినాథ్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు, హీరోలు మహేశ్‌బాబు, అల్లు అర్జున్, ఎఆర్ రహమాన్, సురేష్ రైనా, జహీర్‌ఖాన్, ఇర్ఫాన్ పఠాన్‌తో పాటు మరికొందరు ప్రముఖులు హాజరయ్యారు.

# గుజరాత్ జెయింట్స్‌కు దడ పుట్టించిన లెఫ్ట్‌హ్యాండ్ బౌలర్ సైకా ఇషాక్!



**ముంబయి, మార్చి 5:** మహిళల ప్రీమియర్ లీగ్ తొలి మ్యాచ్‌లో ఓ అమ్మాయి అందరి దృష్టినీ ఆకట్టుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ జట్టుపై హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని ముంబయి ఇండియన్స్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 207 పరుగులు చేయగా, గుజరాత్ జెయింట్స్ 64 పరుగులకే కుప్పకూలింది. దాంతో, 143 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఘన విజయం అందుకుంది. గుజరాత్ జెయింట్స్‌ను తక్కువ పరుగులకే ఔట్ చేయడం వెనుక ముంబయి ఇండియన్స్ జట్టులోని బౌలర్ల కృషి కీలకమైంది. అందులోనూ ఓ అమ్మాయి బౌలింగ్ తీరు గుజరాత్ జెయింట్స్‌ను గడగడలాడించింది. ఆ అమ్మాయి పేరు సైకా ఇషాక్..3.1 ఓవర్లలో 11 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీసింది. దాంతో, ఎవరా సైకా ఇషాక్ అంటూ నెటిజన్లు వెతకడం ప్రారంభించారు.

సైకా ఇషాక్.. బెంగాల్‌లోని ఓ దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్, లెఫ్ట్‌హ్యాండ్ ఆర్థోడాక్స్ బౌలర్ అయిన 27 యేళ్ల ఇషాక్..టీమిండియా తరఫున ఇప్పటివరకూ ఆడలేదు. ఇండియా డి ఉమెన్, ట్రైల్ బ్లేజర్స్, బెంగాల్ అండర్ 19,బెంగాల్ అండర్ 23, ఇండియా ఎ ఉమెన్ జట్ల తరఫున ఆమె ఆడింది. 2022లో జరిగిన టి 20 ఛాలెంజ్ టవర్నమెంట్‌లో ట్రైల్ బ్లేజర్స్ తరఫున కూడా ఆమె ఆడింది. సీనియర్ ఉమెన్ టి 20లో బెంగాల్ తరఫున పంజాబ్‌తో ఆడినపుడు భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌తోపాటు యాస్తికాభాటియా వికెట్లను పడగొట్టిన రికార్డు ఆమెకుంది. 2021 డిసెంబర్ 24న ఇండియా సితో ఆడిన ఓ మ్యాచ్‌లో ఆమె తన సామర్థ్యాన్ని మొదటిసారి క్రికెట్ ప్రపంచానికి చూపింది. ఆ మ్యాచ్‌లో అమేలియా కెర్రీ, హేలీ మాథ్యూస్‌లాంటి అంతర్జాతీయ స్పిన్నర్లను కూడా ఇషాక్ ఫేడవుట్ చేసి సత్తా చాటింది. అంతేగాక, ఆ మ్యాచ్‌లో ఇషాక్ ఐదు ఫోర్లతో వేగంగా 24 పరుగులు చేసి అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆ ఒక్క మ్యాచ్‌లో ప్రదర్శనతో ఇషాక్ రాత్రికి రాత్రే స్టార్‌గా అవతరించింది. ఇప్పుడు ముంబయి ఇండియన్స్ జట్టు కోసం ఆమెను రూ.10 లక్షలకు కొనుగోలు చేశారు.

# నాలుగో టెస్టుకూ ఆసీస్ కెప్టెన్ స్మితేనా..?



**అమ్మదాబాద్, మార్చి 5:** బోర్డర్..గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్..ఆస్ట్రేలియా జట్ల మధ్య నాలుగో టెస్ట్ ఈ నెల 9న అమ్మదాబాద్‌లో ప్రారంభం కానున్నది. ఇప్పటివరకూ జరిగిన మూడు టెస్టుల్లో.. వరుసగా రెండు టెస్టుల్లో టీమిండియా విజయం సాధించగా, ఇండోర్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో మాత్రం ఆసీస్ గెలిచింది. కాగా, నాలుగో టెస్ట్‌కు ఆసీస్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించేది ఎవరు అన్న దానిపై ఇంకా స్పష్టత రానప్పటికీ..మూడో టెస్ట్‌కు స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించిన స్టీవ్ స్మిత్‌పైనే మరోసారి ఆ బాధ్యత మోపనున్నట్లు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా జట్టుకు రెగ్యులర్ కెప్టెన్ అయిన పాట్ కమిన్స్ రెండో టెస్ట్ తర్వాత స్వదేశానికి వెళ్లాడు. దాంతో, మూడో టెస్ట్‌కు స్మిత్ సారథ్యం వహించాడు. అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లిని చూసేందుకు కమిన్స్ సిడ్నీ వెళ్లాడు. కమిన్స్ ఇంకా అక్కడే ఉన్నాడు. దాంతో, నాలుగో టెస్ట్‌కు స్టీవ్ స్మిత్ మరోసారి స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 9నుంచి 13 వరకు అమ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో జరిగే నాలుగో టెస్ట్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధం చేశారు.

**నాలుగో మ్యాచ్‌ని తిలకించనున్న ఇద్దరు ప్రధానులు**

తన సొంత రాష్ట్రంలో, అదీగాక తన పేరుతో నిర్మించిన స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌ని తిలకించేందుకు ప్రధాని మోడీ హాజరు కానున్నట్లు చెబుతున్నారు. ఆ స్టేడియంలో ప్రధాని మోడీ.. క్రికెట్ మ్యాచ్‌ని తిలకించడం ఇదే మొదటిసారి కాగలదని కూడా అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఆయనతోపాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ కూడా నాలుగో మ్యాచ్‌ని తిలకించేదుకు రానున్నట్లు తెలుస్తోంది. మూడు రోజుల భారత పర్యటన కోసం మార్చి 8న ఆల్బనీస్ రానున్నారు. మార్చి 11న ఆయన భారత ప్రధాని మోడీతో కలిసి మ్యాచ్ తిలకించనున్నట్లు ఆస్ట్రేలియా ప్రభుత్వం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. భారత, ఆస్ట్రేలియన్లకు క్రికెట్ పట్ల ఉన్న అనురక్తి, స్నేహం సుదీర్ఘమైనదని ఆ ప్రకటనలో గుర్తు చేశారు.

# రాయల్ ఛాలెంజర్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం

## 60 పరుగుల ఆధిక్యంతో గెలుపు.. 223 పరుగుల భారీ స్కోర్‌తో రికార్డు

## కెప్టెన్ మెగ్‌లానింగ్ 72, షఫాలీ వర్మ 84 పరుగులతో రాణింపు



**ముంబయి, మార్చి 5:** మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపిఎల్ 2023)లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసింది. కెప్టెన్ మెగ్‌లానింగ్(43 బంతులకు 14 ఫోర్లతో 72 పరుగులు), షఫాలీ వర్మ(45 బంతులకు 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 84 పరుగులు) అర్ధ శతకాలతో జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఈ భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 163 పరుగులకే పరిమితమైంది. రాయల్ జట్టులోని స్మృతి మంధాన(23 బంతులకు 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో 35 పరుగులు),హీథర్ నైట్(34 పరుగులు), ఎల్లీస్ పెర్రీ(31 పరుగులు), మెగన్ స్కట్(30 పరుగులు) మాత్రమే చెప్పుకోదగిన స్కోర్ చేశారు.

ఢిల్లీ బౌలర్లలో తారా నోరీస్ ఐదు వికెట్లు, ఆలిస్ కాప్సే రెండు, శిఖాపాండే ఓ వికెట్ తీశారు. రాయల్ తరఫున బౌలింగ్‌లో హీథర్ చెప్పుకోదగిన ప్రతిభ కనబరిచింది. వరుస బౌండరీలతో విరుచుకుపడిన ఢిల్లీ బ్యాటర్లు షఫాలీ, మెగ్‌లానింగ్‌లను ఒకే ఓవర్‌లో ఔట్ చేయడం కొంత ఊరటనిచ్చింది. లానింగ్ క్లీన్‌బౌల్డ్ కాగా, షఫాలీ..వికెట్ కీపర్ రిచాఘోష్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేపట్టిన మెరిజన్నే 39 పరుగులు, జెమీమా 22 పరుగులతో రాణించారు. మొత్తమ్మీద ఢిల్లీ జట్టు 223 పరుగులతో ఓ రికార్డు నెలకొలిపింది. డబ్ల్యూపిఎల్ 2023కు సంబంధించి మొదటిరోజు 207 స్కోర్‌తో విజయం సాధించిన ముంబయి ఇండియన్స్‌కన్నా ఢిల్లీ క్యాపిటల్స్ అధిక స్కోర్ చేయడం గమనార్హం.

# విజయానికి వారెట్ బఫెట్ సూత్రాలు!

**ముంబై, ఫిబ్రవరి 5:** స్టాక్ మార్కెట్లో వారెన్ బఫెట్ అంటే తెలియని ఇన్వెస్టర్ ఉండరు. అంతటి గొప్ప వ్యక్తి, బిలియనీర్. ఆయన చెప్పే సూత్రాలను పాటిస్తూ, పెద్ద మొత్తంలో ఆర్జించే ట్రేడర్స్ ఉన్నారంటే ఆయన విలువేంటో అర్థం చేసుకోవ



చ్చు. యేడాదికోసారి ఇన్వెస్టర్లకు ఆయన సలహాలు ఇస్తుంటారు. ఓ లేఖ ద్వారా తన ఆలోచనలు, సూచనలను పంచుకుంటూ ఉంటారు. దానిపై మార్కెట్లో పెద్ద చర్చ నడుస్తుంది. పెట్టుబడిదారులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వారెన్ బఫెట్ లేఖను వార్షిక నివేదికతో పాటు తన కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే విడుదల చేసింది. కోకో-కోలా, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ కంపెనీల్లో తన పెట్టుబడుల గురించి ఆయన అందులో పేర్కొన్నారు. 2.6 బిలియన్ డాలర్లను రెండు దశాబ్దాల్లో 47 బిలియన్లుగా ఎలా మార్చారో వివరించారు. 1994 ఆగస్టు నాటికి 400 మిలియన్ల కోకో-కోలా షేర్లను కొనుగోలు చేసి ఏడేళ్లు గడచినట్లు బఫెట్ చెప్పారు. అప్పటికి వాటి విలువ 1.3 బిలియన్ డాలర్లుగా ఉందని వెల్లడించారు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లోనూ దాదాపు ఇదే మొత్తాన్ని పెట్టినట్లు తెలిపారు. అదే యేడాది కోకో-కోలా నుంచి 75 మిలియన్ డాలర్లను క్యాష్ డివిడెంట్ కింద అందుకున్నట్లు లేఖలో వెల్లడించారు. 2022 నాటికి ఆ డివిడెంట్ విలువ 704 మిలియన్ డాలర్లకు పెరిగినట్లు తెలిపారు. వయసు ఏ విధంగా పెరుగుతుందో అలాగే యేడాదికేడాది డివిడెండ్ కూడా పెరుగుతూ వచ్చినట్లు చెప్పారు. కేవలం తాము త్రైమాసికానికి ఒకసారి వస్తున్న ఆదాయాన్ని లెక్క వేసుకోవడం తప్ప, చేసింది ఏమీ లేదన్నారు. భవిష్యత్తులో ఈ షేర్ల విలువ ఎలా ఉంటుంది అనే విషయాన్ని పెట్టుబడి పెట్టక ముందు క్షుణ్ణంగా పరిశీలించి, విలువ పెరుగుతుందని ముందే ఊహించినట్లు వివరించారు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ విషయంలోనూ దాదాపు ఇదే విధంగా జరిగినట్లు బఫెట్ వెల్లడించారు. 1995లో దాదాపు 1.3 బిలియన్ డాలర్లతో షేర్లు కొన్నట్లు చెప్పారు. 41 మిలియన్ డాలర్ల నుంచి మొదలైన వార్షిక డివిడెండ్, 302 మిలియన్లకు పెరిగాయన్నారు. కొన్న విలువతో పోలిస్తే ఇది అంతపెద్ద మొత్తం కానప్పటికీ, స్టాక్ విలువ పెరగడంలో డివిడెండ్ల పాత్ర ఎంతో ఉందని గమనించాలని సూచించారు. ఈ సంవత్సరాంతానికి కోక్‌లో పెట్టుబడి విలువ 25 బిలియన్ డాలర్లు కాగా, అమెక్స్ విలువ 22 బిలియన్లకు చేరినట్లు పేర్కొన్నారు. వీటి నికర విలువ తన కంపెనీలో హోల్డింగ్స్‌లో దాదాపు 5శాతం ఉందని స్పష్టం చేశారు. అయితే ఇదే మొత్తాన్ని అమెక్స్, కోకో-కోలాలో కాకుండా 30యేళ్ల హై గ్రేడ్ బాండ్స్‌లో పెట్టినట్లయితే బెర్క్‌షైర్‌లో వాటి విలువ కేవలం 0.3శాతం మాత్రమే ఉండేదన్నారు. 1990లలో ఈ పని చేసి ఉంటే, 2022 నాటికి పెట్టుబడిగా పెట్టిన అదే 1.3 బిలియన్ డాలర్ల సంపద మాత్రమే మిగిలేదని చెప్పారు. అప్పటి లాగానే ఇప్పటికీ 80 మిలియన్ డాలర్ల వార్షిక ఆదాయం మాత్రమే పొందగలిగే వాడినని స్పష్టం చేశారు. కాబట్టి పెట్టుబడి పెట్టే ముందు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, షేర్ విలువ పెరుగుదలను అంచనా వేయాల్సిన అవసరంఉందని సూచించారు. అప్పుడే పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్‌కు సరైన విలువ పొందవచ్చని హితవు పలికారు.

# ఇకపై డిపాజిట్ల సేకరణ బ్యాంకులకు సవాలే

**ముంబై, మార్చి 5:** మార్జిన్లపై ఒత్తిడిపడకుండా డిపాజిట్లను సమీకరించుకోవడం బ్యాంకులకు సవాలేనని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ సంస్థ అభిప్రాయపడింది. రుణాలకు నిధుల కేటాయింపుల్లో కొత్త నమూనాకు మారుతుండడం కూడా వాటికి సవాలేనని పేర్కొంది. ఆర్థిక వ్యవస్థకు ఎంతో ముఖ్యమైన బ్యాంకింగ్ రంగంపై వచ్చే ఆర్థిక సంవత్సరానికి న్యూట్రల్ రేటింగ్ కొనసాగిస్తున్నట్లు తెలిపింది. బ్యాలన్స్ షీట్లు బలంగా ఉండడంతోపాటు రుణాలకు వ్యవస్థలో అధిక డిమాండ్, వడ్డీరేట్లలో స్థిరత్వంతో, 2023-24లో బ్యాంకుల ఆర్థిక కొలమానాలు మెరుగుపడతాయని అంచనా వేసింది. డిపాజిట్లలో వృద్ధి వచ్చేఆర్థిక సంవత్సరంలో 9-11 శాతం మధ్య ఉంటుందని పేర్కొంది. పోటీ వాతావరణంలో డిపాజిట్ల రేట్లను సవరించడం కొనసాగుతూనే ఉంటుందని, 2022 మార్చి నుంచి బ్యాంకులు రూ.5లక్షల కోట్ల నగదు లభ్యతను సాధించాయని తెలిపిది. 2022 డిసెంబరు నాటికి బ్యాంకింగ్ రంగంలో రుణాల వృద్ధి 18.8 శాతంగా ఉందని, కానీ డిపాజిట్లలో వృద్ధి 11.8శాతంగానే ఉండడం, నిధుల అవసరాలను తెలియచేస్తోందని పేర్కొంది. రుణాల వృద్ధి కంటే, డిపాజిట్ల రాక తక్కువగా ఉండడంతో, ఇది రేట్ల పెరుగుదలకు దారితీస్తుందని అంచనా వేసింది. ఆర్‌బిఐ రేట్ల సవరణతో అటు డిపాజిట్లు, ఇటు రుణాలపైనా 2శాతం మేరకు బ్యాంకులు పెంపును అమలు చేసినట్లు తెలిపింది. గతేడాది మే నుంచి ఆర్‌బిఐ రెపోరేటును 2.5శాతం మేర బ్యాంకులు పెంపును అమలు చేసినట్లు తెలిపింది. గతేడాది మే నుంచి ఆర్‌బిఐ రెపోరేటును 2.5శాతం మేర పెంచడం విదితమే. బ్యాంకులు తమ రుణ వితరణ డిమాండ్‌ను చేరుకునేందుకు అవి హోల్‌సేల్ డిపాజిట్లు, బల్క్ డిపాజిట్లపై ఆధారపడుతున్నట్లు వెల్లడించింది. సూక్ష్మ రుణ సంస్థలు కరోనా సమయంలో తగిలిన గట్టి ఎదురుదెబ్బ నుంచి బయటకు వచ్చాయని, ఇండియా రేటింగ్స్ మరో నివేదికలో పేర్కొంది. అయితే రానున్న 12-18 నెలల కాలంలో సూక్ష్మ రుణ పరిశ్రమ ముందు రెండు కీలక రిస్కులు ఉన్నట్లు ఇండియా రేటింగ్స్ నివేదిక తెలిపింది. ఇందులో ఒకటి ద్రవ్యోల్బణం కాగా, రెండవది ఎన్నికలకు సంబంధించి పరిణామాలని తెలిపింది. అయితే హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలకు గడ్డుకాలం ఎదురైంది. పెరుగుతున్న వడ్డీరేట్లు, ప్రాపర్టీ ధరలు గృహాల అందుబాటుపై ప్రభావం చూపిస్తోందఇ. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరంలో హెచ్‌డిఎఫ్‌సిల రుణాల వృద్ధి కొత తగ్గి 12.3 శాతానికి పరిమితం అవుతుందని ఇండియా రేటింగ్స్ తెలిపింది. ఇందుకు సంబంధించి ఓ నివేదికను విడుదలచేసింది. ఈ అంశాలకు తోడు పెరుగుతున్న ద్రవ్యోల్బణం కూడా రుణ గ్రహీతల నగదు ప్రవాహంపై ప్రభావం చూపిస్తున్నట్లు పేర్కొంది.

# రూ.5,700 కోట్ల నిధుల సేకరణకు గ్రీన్‌కో

**న్యూఢిల్లీ, మార్చి 5:** పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలో ఉన్న హైదరాబాద్ కంపెనీ గ్రీన్‌కో రూ.5,700 కోట్ల నిధులను సమీకరించింది. సింగపూర్‌కు చెందిన జిఐసి, జపాన్ కంపెనీ ఓరిక్స్ కార్పొరేషన్, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో పాటు (ఎడిఐఎ) సంస్థ వ్యవస్థాపకులు అనిల్ చలమలశెట్టి, మహేష్ కొల్లి ఈ మొత్తాన్ని సమకూర్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ఈక్విటీ నిధులను 25 గిగావాట్‌అవర్ కంటే అధిక నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉండే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌లకు ఉపయోగిస్తామని గ్రీన్‌కో గ్రూప్ జెఎండి మహేష్ కొల్లి వెల్లడించారు. తాజాగా అందుకున్న పెట్టుబడిలో జిఐసి 51శాతం, ఓరిక్స్ 16, ఎడిఐఎ14, వ్యవస్థాపకులు 13శాతం సమకూరినట్లు తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలో ప్రముఖ సంస్థల్లో ఒకటైన గ్రీన్‌కో గ్రూప్ ఖాతాలో భారత్ 15 రాష్ట్రాల్లో 7.5 గిగావాట్ల సామర్థ్యం గల సౌర, పవన, జల విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి.




# వాణిజ్యం

# 5 లక్షల పైన చెక్కులకు రీ-వెరిఫికేషన్ తప్పనిసరి: పిఎన్‌బి


**న్యూఢిల్లీ, మార్చి 5:** చెక్కులకు సంబంధించిన మోసాల నుంచి వినియోగదారులను రక్షించేందుకుగానూ ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) రూ.5 లక్షల కంటే ఎక్కువ విలువైన మొత్తాల చెక్కులకు చెల్లింపులు చేసేందుకు, సదరు చెక్ ఇచ్చిన వ్యక్తి నుంచి కీలక వివరాల పునఃధ్రువీకరణ తప్పనిసరిఅని పిఎన్‌బి తెలిపింది. పాజిటివ్ పే సిస్టమ్ (పిపిఎస్)లో భాగంగా ఏప్రిల్ 5 నుంచి ఇది అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అధిక విలువ కలిగిన చెక్కుల విషయంలో మోసాలు జరగకుండా బ్యాంకు ఖాతాదారులను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకు వెల్లడించింది. పిపిఎస్ సదుపాయాన్ని ఉపయోగించుకోవడంలో తుది నిర్ణయం ఖాతాదారుదే ఉంటుంది. కానీ రూ.5 లక్షలు లేదా అంతకు మించి విలువున్న చెక్కులకు పిపిఎస్ తప్పనిసరి చేయడంపై బ్యాంకులు నిర్ణయం తీసుకోవచ్చని ఆర్‌బిఐ మార్గదర్శకాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగానే గతేడాది మార్చిలో పిఎన్‌బి రూ.10 లక్షల కంటే ఎక్కువ విలువైన చెక్కులకు పిపిఎస్ విధానం తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా దీన్ని రూ.5 లక్షలకుపైగా చెక్కులకు అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ విధానం వల్ల చెక్కుల చెల్లింపుల కోసం వినియోగదారులు బ్యాంకు అకౌంట్, చెక్‌నంబర్లు, చెక్‌ఆల్ఫా కోడ్, ఇష్యూ తేదీ, విలువ మొత్తం, ఎవరికి చెల్లింపులు చేయాలో సదరు వ్యక్తి పేరు వంటి వివరాలను తెలియచేయాలి. చెక్ క్లియరింగ్ కోసం పంపడానికి 24 గంటల ముందుగా ఈ వివరాలను బ్యాంకుకు తెలియచేయాల్సి ఉంటుంది. ఇంటర్నెట్, మొబైల్, ఎస్ఎంఎస్ బ్యాంకింగ్,




లేదా అకౌంట్ ఉన్న బ్రాంచ్ ద్వారా వివరాలు ఇవ్వొచ్చు. ఎన్‌పిసిఐ రూపొందించిన ఈ పిపిఎస్ విధానం ద్వారా అధిక విలువైన చెక్ వివరాలను పునః ధృవీకరణ చేయడం ద్వారా బ్యాంకులు తమ వద్ద ఉన్న వివరాలతో సరిపోల్చుకున్న తర్వాతే చెక్ క్లియర్ చేసి చెల్లింపులు చేస్తాయి.

# ఆటోమొబైల్స్‌కు తీరని చిప్ సమస్యలు

**న్యూఢిల్లీ, మార్చి 5:** కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో వాహనాల పరిశ్రమకు మొదలైన సెమీ కండక్టర్ల కష్టాలు ఇంకా పూర్తిగా తీరలేదు. గతంతో పోలిస్తే తీవ్రత కొంత తగ్గినా ఇప్పటికీ చిప్‌ల కొరత వెన్నాడుతూనే ఉంది. దీంతో ఆర్డర్లు పుష్కలంగా ఉన్నా ఆటోమొబైల్ కంపెనీలు ఉత్పత్తిని పెంచుకోలేకపోతున్నాయి. ఫలితంగా పెండింగ్ ఆర్డర్లు పేరుకుపోతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా ఆటోమొబైల్ కంపెనీలు దాదాపుగా ఇవే విషయాలను ప్రస్తావించాయి. రెండో త్రైమాసికంతో పోలిస్తే మూడో త్రైమాసికంలో పరికరాల సరఫరాపరమైన సమస్య స్వల్పంగా పెరిగిందని మారుతీ సుజుకి ఇండియా (ఎంఎస్ఐఎల్) పేర్కొంది. మూడవ త్రైమాసికంలో దాదాపు 46వేల వాహనాలను ఉత్పత్తి చేయలేకపోయినట్లు తెలిపింది. ఎలక్ట్రానిక్ పరికరాల లభ్యతపై స్పష్టత లేకపోవడంతో ఉత్పత్తి ప్రణాళికలు వేసుకోవడం సవాలుగా మారిందని ఎంఎస్ఐఎల్ వివరించింది. దీనితో మూడు త్రైమాసికం ఆఖరు నాటికి 3,63,000 వాహనాల ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయ,ఇ వీటిలో 1,19,000 ఆర్డర్లు ఇటీవల ప్రవేశపెట్టిన మోడల్స్‌వే ఉన్నట్లు కంపెనీ పేర్కొంది. ఎంఅండ్ఎం కూడా దాదాపు ఇదే పరిస్థితి ఎదుర్కొంటోంది. కొత్తగా ఎలక్ట్రిక్‌వాహనాల తయారీ కోసం తెలంగాణ, మహారాష్ట్రలో దాదాపు రూ.11 వేల కోట్లతో పెట్టుబడి ప్రణాళికలను ప్రకటించినప్పటికీ ప్రస్తుతమున్న ప్లాంట్ల సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థల్లో ఆటంకాలే ఇందుకు కారణమని కంపెనీ ఈడీ రాజేశ్ జెజూరికర్ వెల్లడించారు. స్కార్పియో, ఎక్స్‌యుపి 700 వంటి వాహనాల తయారీలో దాదాపు 200 రకాల సెమీకండక్టర్ చిప్స్ అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంఅండ్ఎం వద్ద 2,66,000 వాహనాలకు ఆర్డర్లు ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.